సంపుటి–7, సంచిక 1
15వ శాసనసభ
సమావేశము–V

వెల : రూ. 25–00
03 డిసెంబర్, 2020
గురువారం (నాల్గవ రోజు)
(శక సంవత్సరము–1942
కార్తీకం – 18)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.గం.9.00లకు)	....	01–01
2.	గౌరవ సభాపతిచే ప్రకటన (గౌ. సభ్యులకు కొవిడ్ పరీక్షల కొరకు శాసనసభ ప్రాంగణంలో డిస్పెన్సరీని ఏర్పాటు చేయడం గురించి)	....	01–01
3.	సభా సమక్షంలో ఉంచబడిన పత్రములు	....	01–01
4.	ప్రభుత్వ బిల్లుపై చర్చ, ఆమోదం 1. The Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020.	....	02–04
5.	గౌ. సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తు నుంచి తిరస్కరించి వచ్చిన బిల్లు గురించి) 1. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 (L.A. Bill No. 20 of 2020)	....	04–04
6.	ప్రభుత్వ బిల్లులపై చర్చ, ఆమోదం 2. The Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children Bill, 2020. 3. The Andhra Pradesh Land Titling Bill, 2020 4. The Andhra Pradesh Municipal Laws (Second Amendment) 2020.	....	04–26
7.	స్వల్పవ్యవధి చర్చ (ప్రత్యక్ష ప్రయోజన బదిలీ మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు మహిళా సంక్షేమ ప్రభుత్వ పథకాల గురించి)	....	26–43
8.	వాయిదా తీర్మానం – తిరస్కరణ (రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి)	....	43–43

9. స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు మరియు సభా కార్యక్రమం 44-90

10. ప్రతిపక్ష సభ్యుల సస్పెన్షన్ (ఒక రోజు నిమిత్తం తేది. 03.12.2020) 91-92

11. గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తులో ఆమోదం పొందిన బిల్లుల గురించి) 92-92

1. The Andhra Pradesh Fish Feed, Quality Control Bill, 2020 (L.A. Bill No. 16 of 2020).
2. The Andhra Pradesh Aqua Culture Seed Quality Control (Amendment) Bill, 2020 (L.A. Bill No. 17 of 2020)
3. The Andhra Pradesh Fisheries University Bill, 2020 (L.A. Bill No. 18 of 2020)
4. The Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 (L.A. Bill No. 19 of 2020).

12. స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు 92-156

13. ఆదాయ, వ్యయ అంచనాలు (2020-21) సభకు సమర్పణ 156-157

14. స్వల్పవ్యవధి చర్చ కొనసాగింపు 157-197

15. గౌరవ సభాపతిచే ప్రకటన (శాసనపరిషత్తు తిరస్కరించి పంపిన బిల్లు గురించి) 197-198

16. సభ వాయిదా (సా.గం.7.36ని.లకు) 198-198

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి	:	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శులు	:	శ్రీ ఎం. విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి (డా.) వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
		శ్రీమతి జి. భారతలక్ష్మి
		శ్రీ ఆర్. శ్రీనివాసరావు
		శ్రీమతి వై. వి. రజని
		శ్రీ వి. విశ్వనాథం
		శ్రీ ఎం. ఈశ్వరరావు
చీఫ్ రిపోర్టర్	:	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

గురువారం, డిసెంబరు 3, 2020

(సభ ఉ.9.00గంటలకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

* * *

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

All the Hon'ble Members are informed that provision for Covid-19 tests and post Covid-19 medical assistance has been made at the dispensary in the Legislature Building.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (టెక్కలి) : సార్, ముఖ్యమంత్రి గారితో సహా అందర్నీ మాస్కులు పెట్టుకోమని చెప్పండి. ఒక ఎంఎల్ఏకు ఇబ్బంది వచ్చింది. ఎంత దారుణం. ప్రభుత్వం irresponsible గా వ్యవహరిస్తోంది.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అందుకేనా మీరు సెషన్ని 10 రోజులపాటు జరపాలని సూచించారు. ప్రతీదీ విమర్శేనా? కూర్చోండి.

All the papers included in the agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. "A copy of the 4th Annual Report of Andhra Pradesh Greening and Beautification Corporation for the year 2018-19, as required under section 395 of the Companies Act, 2013."
2. "The copies of Annual Accounts of Andhra Pradesh Food Processing Society for the years 2015-16, 2016-17 and 2017-18 as required under By-Law No.8 of the Andhra Pradesh Food Processing Society."
3. "A copy of the Notification issued in G.O.Ms.No.23, Transport, Roads & Buildings (TR-I) Department, dated 1st December, 2020, as required under Section 212(3) of the Motor Vehicles Act, 1988."

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైకు లేకుండా) : వాయిదా తీర్మానం చదవండి సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): తప్పనిసరిగా announcement చేస్తాను.

GOVERNMENT BILLS

1. THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (AMENDMENT) BILL, 2020

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science & Technology to move the motion for taking into consideration the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020.

SRI BALINENI SRINIVASA REDDY (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY): Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ బాలినేని శ్రీనివాసరెడ్డి (వాసు) (SRI BALINENI SRINIVASA REDDY): అధ్యక్షా, విద్యుత్ చట్టం, 2003 అమలుకు ముందు విద్యుత్ సరఫరా పరిశ్రమ, మూడు శాసనములు అనగా భారత విద్యుత్ చట్టము, 1910, విద్యుత్ (సరఫరా)చట్టము, 1948, విద్యుత్ నియంత్రణ కమీషన్ల చట్టము, 1998 అనే మూడు చట్టాల ద్వారా నియంత్రించబడినది.

భారత విద్యుత్ చట్టము, 1910, భారతదేశములోని విద్యుత్ సరఫరా పరిశ్రమ కొరకు మౌలిక స్వరూపాన్ని రూపొందించింది. అది అప్పుడు శైశవాస్థలో ఉండినది. సదరు చట్టమును, ప్రైవేటు లైసెన్సుదారుల ద్వారా విద్యుత్ పరిశ్రమ వృద్ధికి ఉద్దేశించడమైనది మరియు అది ఒక నిర్దిష్ట ప్రాంతంలో విద్యుత్ సరఫరా చేయగలగియుండిన లైసెన్సుదారులకు వీలు కల్పించింది. విద్యుత్ సరఫరాకు సంబంధించి తీగలను వేయడం మరియు ఇతర పనుల కొరకు ఒక చట్టబద్ధమైన స్వరూపాన్ని కూడా అది రూపొందించింది.

ఉత్పత్తి, ప్రసారం మరియు పంపిణీలో ప్రైవేటురంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధానంతో మరియు నియంత్రణ బాధ్యతలను ప్రభుత్వము నుండి వేరుచేసి నియంత్రణా కమీషన్లకు అప్పగించు ఉద్దేశముతో ప్రస్తుతమున్న విద్యుత్ శాసనములకు బదులుగా ఒక కొత్త శాసనమును తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. విద్యుత్ బిల్లు, 2001 పార్లమెంటు ఉభయ సభలచే ఆమోదింపబడి 2003, మే 25వ తేదీన మాన్యశ్రీ భారత రాష్ట్రపతి ఆమోదాన్ని పొందింది మరియు అది విద్యుత్ చట్టము, 2003 (2003లో 36వది)గా శాసన సంపుటిలో చేరింది. తత్ఫలితంగా మరియు తదనుసారంగా భారత విద్యుత్ చట్టము, 1910, విద్యుత్ (సరఫరా) చట్టము, 1948, విద్యుత్ నియంత్రణ కమీషన్ల చట్టము, 1998 లను రద్దు చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లైసెన్సుదారులచే విద్యుచ్ఛక్తికి సంబంధించి కొన్ని అమ్మకములు మరియు వినియోగంపై సుంకం విధించుటకొరకై ఒక చట్టము తేది.01.04.1939 నుండి అమలులో

ఉన్నది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టం, 1939లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము(బి)(i) లైసెన్సుదారుని, "విద్యుత్తును సరఫరా చేయుటకు భారత విద్యుత్ చట్టము, 1910 లోని భాగము-II క్రింద లైసెన్సునీయబడిన కంపెనీ లేదా స్థానిక ప్రాధికార సంస్థతో సహా ఎవరేని వ్యక్తి లేదా విద్యుత్ సరఫరా చేయుటకు సదరు చట్టములోని 28వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్ర ప్రభుత్వ మంజూరు పొందిన కంపెనీ లేదా స్థానిక కంపెనీ లేదా స్థానిక ప్రాధికార సంస్థతో సహా ఎవరేని వ్యక్తిగా నిర్వచిస్తుంది. ఈ లైసెన్సుదారు నిర్వచనము, రద్దు చేయబడిన భారత విద్యుత్ చట్టము, 1910 (3వ పరిచ్ఛేదము లైసెన్సుల గ్రాంటు) నకు అనుగుణముగా ఉన్నది. ఆ విధంగా విద్యుత్ చట్టము, 2003తో మిళితమవుతూ లైసెన్సుదారుని తిరిగి నిర్వచించడమైనది మరియు అందుచేత ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (బి)(i)ను సవరించాలని ప్రతిపాదించడమైనది.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1), రైల్వే మరియు కేంద్ర ప్రభుత్వము కాకుండా వినియోగదారులకు లైసెన్సుదారు ద్వారా అన్ని విద్యుచ్ఛక్తి అమ్మకములపై యూనిట్ ఒక్కింటికి ఆరు పైసల రేటు చొప్పున విద్యుత్ సుంకం విధించుటకు వీలు కల్పిస్తుంది. అన్ని విద్యుచ్ఛక్తి అమ్మకంపై యూనిట్ ఒక్కింటికి ఆరు పైసల రేటు చొప్పున విద్యుత్ సుంకం, 1994 నుండి అమలులో ఉన్నది మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు గణనీయంగా కలుగు రెవెన్యూ నష్టాన్ని పూరించడానికై దానిని పెంచవలసిన అవసరమున్నది. అంతేకాకుండా, విద్యుత్ రంగానికి సహాయాన్ని అందించవలసిన సామాజిక బాధ్యతను ప్రభుత్వము కలిగివుంది మరియు లభ్యంగా ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకొనుట ద్వారా రెవెన్యూను పెంచుకొనుట అనివార్యమైనది. ఇతర రాష్ట్రాలలో అంటే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిషా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, గుజరాత్ మరియు కేరళలో విద్యుత్ సుంకం ప్రస్తుత వినియోగ చార్జీలపైన ఉన్నది. అందుచేత, ఆరు పైసలకు ప్రతిగా వేరు వేరు వినియోగదారు కేటగిరీలకు ఆయా సమయాలలో ప్రభుత్వం అది సూచించిన రేటుకు సుంకం విధింపు రేటును సవరించాలని ప్రతిపాదించడమైనది.

కనుక ప్రభుత్వం, ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 2(బి)(i) మరియు 3(1) పరిచ్ఛేదములకు సవరణలను ప్రతిపాదించాలని నిర్ణయించింది.

ఈ బిల్లుపై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

"The motion was adopted and Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Energy, Forests, Environment, Science & Technology to move the motion for passing the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020.

SRI BALINENI SRINIVASA REDDY (MINISTER FOR ENERGY, FORESTS, ENVIRONMENT, SCIENCE & TECHNOLOGY): Sir, I beg to move:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Electricity Duty (Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council. In accordance with Rule - 153(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 (L.A.Bill No.20 of 2020) as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 1st December, 2020 and transmitted to the Andhra Pradesh Legislative Council for the consideration at its sitting held on 2nd December, 2020 the APLC has negatived and rejected the said Bill.

2. THE ANDHRA PRADESH DISHA (SPECIAL COURTS FOR SPECIFIED OFFENCES AGAINST WOMEN AND CHILDREN) BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Home and Disaster Management to move the motion for taking into consideration the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME AND DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT. MEKATHOTI SUCHARITHA) : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ దిశ బిల్లు మహిళలు మరియు చిన్నారుల మీద జరిగే ప్రత్యేక నేరాల పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక న్యాయస్థానముల బిల్లు, 2019, తేది.13.12.2019 న మన శాసనసభ ఆమోదించింది.

ఉ.9.10

అదే విధంగా 16.12.2019 నాడు మన శాసనమండలిలో కూడా ఆమోదించుకుని, మన మాన్యశ్రీ గవర్నర్ గారు మన రాజ్యాంగంలోని అధికరణం 254(2) ప్రకారం భారత రాష్ట్రపతి గారికి 02.01.2020 నాడు పంపించడం జరిగింది. అందులో కొన్ని మార్పులు చేసి బిల్లును తాజాగా ప్రవేశపెట్టాలనే ఉద్దేశంతో నిన్న సదరు బిల్లును రద్దుచేసి ఈరోజు కొన్ని మార్పులతో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టడం జరుగుతోంది. ఈ దిశా చట్టం అనేది ప్రత్యేకించి మహిళలు మరియు చిన్నారుల మీద జరిగిన స్పెసిఫైడ్ అఫెన్సెస్ మీద ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. దర్యాప్తును 7 రోజుల్లో పూర్తి చేయాలి, విచారణను 14 రోజుల్లో జరిపించాలి, 21 రోజుల్లో శిక్షలు ఖరారు చేయాలని ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. దానికి అనుగుణంగా ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 18 దిశా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇన్‌వెస్టిగేషన్ స్పీడ్‌గా జరగడం కోసం ప్రత్యేకంగా ఒక డిఎస్‌పి స్థాయి అధికారిని నియమించడం జరిగింది. అంతేకాకుండా ఎక్కడైతే దిశా పోలీస్ స్టేషన్లు పని చేస్తున్నాయో, ఉమెన్ అండ్ చైల్డ్ ఫ్రెండ్లీ స్టేషన్లుగా ఐఎస్ఓ సర్టిఫికెట్లను పొందడం కూడా జరిగింది. అంతేకాకుండా దిశా ఎమర్జెన్సీ ఎస్ఓఎస్ యాప్‌ను 8, ఫిబ్రవరి 2020 నాడు ప్రవేశపెట్టడం జరిగింది. ఈ యాప్‌ను దాదాపు 12 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకోవడం జరిగింది. ఈ యాప్ ద్వారా గత ఎనిమిది నెలల్లో 98,380 మంది వారి అభ్యర్థనలను పంపించడం జరిగింది. ఈ దిశా యాప్ ద్వారా వచ్చిన కేసుల్లో దాదాపు 390 కేసులకు 7 రోజుల్లోనే ఛార్జ్ షీట్‌ను ఫైల్ చేయడం కూడా జరిగింది. అంతేకాకుండా త్వరితగతిన మనం విచారణను పూర్తి చేయడానికి అవసరమైన ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలను పెంపొందించుకోడానికి తిరుపతి, విశాఖపట్నం, మంగళగిరి ప్రాంతాల్లో మూడు ల్యాబొరేటరీలను స్థాపించడం జరుగుతోంది. దానికి సంబంధించిన ఉద్యోగుల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేయడం కూడా ఇప్పటికే జరిగింది. అంతేకాకుండా ఏదైనా నేరం జరిగినప్పుడు ఆ నేరాన్ని త్వరితగతిన విచారించడం కోసం ఎక్స్‌క్లూజీవ్‌గా 8 POCSO కోర్టులను 11 ప్రత్యేక న్యాయస్థానాల ఏర్పాటు దిశగా మనము అడుగులు వేస్తున్నాము. ఇప్పటికే 700 పోలీస్ స్టేషన్లలో ఉమెన్ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు

చేయడం జరిగింది. ఎందుకంటే స్టేషన్‌కి వెళ్లిన మహిళలు ఎవరికి కూడా అసౌకర్యం కలుగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ చర్యలన్నీ చేపట్టడం జరుగుతోంది. అంతేకాకుండా ప్రతి దిశా స్టేషన్ నిమిత్తం 18 కస్టమైజ్డ్ మిని-బస్సులను ఏర్పాటు చేయడం జరిగింది. ఎందుకంటే ఆ నేరం జరిగిన ప్రాంతానికి వెళ్లి కేసు దర్యాప్తును సక్రమంగా చేయడానికి ఈ ఏర్పాట్లన్నీ చేయడం జరిగింది. అంతేకాకుండా బాధితులకు ఒన్‌స్టాప్ సెంటర్‌లో ఎఫ్ఐఆర్‌ని నమోదు చేయడానికి ప్రత్యేకంగా ఒక ఎస్సై స్థాయి అధికారిని నియమించడం జరిగింది. అంతేకాకుండా ఆ ఒన్‌స్టాప్ సెంటర్లలో సైకో సోషల్ కౌన్సిలింగ్ ఇవ్వడానికి మెడికో లీగల్ అసిస్టెన్స్ ఇవ్వడానికి టెంపరరీ షెల్టర్లను ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ఎవరైతే గవర్నమెంటు మెడికల్ ప్రాక్టీషనర్స్ ఉంటారో వాళ్లందరికీ ఈ మెడికో లీగల్ కేసులను ఏ విధంగా హ్యాండిల్ చేయాలనే విషయంలో శిక్షణనివ్వడం కూడా జరిగింది. ఈ దిశా చట్టానికి జాతీయ స్థాయిలో నాలుగు స్కాచ్ అవార్డులు రావడం కూడా జరిగింది. ఈ దిశా యాక్ట్, దిశా కమాండ్ కంట్రోల్, దిశా ఇన్వెస్టిగేషన్ వెహికల్, దిశా పోలీస్ స్టేషన్లు వీటికిగాను మనం ఈ అవార్డులను పొందడం జరిగింది. అంతేకాకుండా దిశా చట్టం వచ్చిన తర్వాత నమోదైన కేసుల విషయంలో త్వరితగతిన విచారణ జరిపిస్తూ ఇప్పటికే 3 కేసుల్లో ఉరి శిక్షను ఖరారు చేయడం జరిగింది. ఒక కేసు ఏడు సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో ఒక చిన్నారి పాప మీద జరిగిన దానికి. తర్వాత జరిగిన రెండు కేసులు ఏవైతే ఉన్నాయో, ఒకటి చిత్తూరు జిల్లాలో ఒక చిన్నారి పై అత్యాచారం అనంతరం హత్య చేసిన కేసులో కేవలం 5 నెలల్లోనే ఉరి శిక్షను ఖరారు చేయించగలిగాము. అంతేకాకుండా విజయవాడలో కూడా ఒక చిన్నారి అత్యాచారం హత్య జరిగిన కేసు విషయంలో ఉరి శిక్ష వేయడం జరిగింది. అంతేకాకుండా 20 మందికి జీవిత ఖైదును విధించడం జరిగింది. ఇవన్నీ ఆయా కేసుల్లో సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆ దిశగా మహిళలకు భద్రతను కల్పించడం కొరకు ఏర్పాటు చేసిన ఈ చట్టం సత్ఫలితాలను ఇస్తుందని తెలియజేస్తూ ఏవైతే సవరణలు ఉన్నాయో సభను ఆమోదించాల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 be taken into consideration."

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : డిస్కషన్ లేదా సార్?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ముందు పేర్లను పంపిస్తే నేను ఖచ్చితంగా అవకాశం ఇస్తాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : మీరు అడగాలి కదా సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మేమెందుకు అడుగుతాము. బిల్లు ప్రతులు మీ దగ్గర ఉన్నాయి కదా! ఏ బిల్లు మీద ఎవరు మాట్లాడతారో మీరు ఫైనలైజ్ చేసి ఆ సభ్యుల పేర్లను నాకు పంపించాలి.

(అంతరాయం)

ఇక్కడ హౌసులో మూవ్ చేశాము, హౌస్‌లో బిజినెస్ ఉంది. ఏ రోజు ఏ బిజినెస్ ఉందనేది మీరు కూడా చదువుకుంటున్నారు. ఇందులో బిల్స్ ఏమున్నాయనేది మీకు తెలుసు. దాని మీద మా పార్టీ నుంచి ఈ సభ్యుడు మాట్లాడతాడని వారి పేర్లను నాకు మీరు పంపించాలి. లేనప్పుడు గౌరవ మంత్రిగారు స్టేట్‌మెంటు ఇచ్చిన తర్వాత ఫర్దర్ బిజినెస్‌లోకి నేను ముందుకు పోతాను. ముందుగా మీరు పేర్లను పంపించినట్లయితే మీకు ఛాన్స్ ఇస్తాను. ప్రతి చిన్న దానికి ఆర్గ్యుమెంటు ఎందుకు చేస్తున్నారు?

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was adopted and Clauses 2 to 12, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Home and Disaster Management to move the motion for passing the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020.

SMT. MEKATHOTI SUCHARITHA (MINISTER FOR HOME & DISASTER MANAGEMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Disha (Special Courts for Specified Offences against Women and Children) Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and Bill was Passed.

3. THE ANDHRA PRADESH LAND TITLING BILL, 2020

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minster (Revenue-- Stamps & Registration) to move the motion for taking into consideration the Andhra Pradesh Land Titling Bill, 2020.

SRI DHARMANA KRISHNA DAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION) : Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Titling Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా)ః డిస్కషన్ లేకుండా బిల్లు పాస్ చేయడమేమిటి సార్.

(అంతరాయం)

MR.SPEAKER: The entire House is witness in this particular aspect. నేను అప్పటికీ మీకు చాలా స్పష్టంగా చెప్పాను. మీరు మాట్లాడాలి అనుకున్నప్పుడు ముందు పేర్లు ఇవ్వండని.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా)ః పేర్లు ఇచ్చాం సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఎప్పుడు ఇచ్చారు? మీరు పేర్లు ఇచ్చి ఉంటే అవకాశం ఇస్తాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా)ః మళ్లా పంపిస్తాను సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇప్పుడా బిల్లు పాస్ అయ్యే దానికి మధ్యలో ఎలా తీసుకుంటాను.

(అంతరాయం)

I am not deviating from the procedures. అది కరెక్టు కాదు. అచ్చెన్నాయుడు గారు మీరు ముందు పేర్లను పంపించాలి. మీరు బిల్స్‌ను చూసుకున్న తర్వాత ఇదిగో ఈ బిల్లు మీద ఫలానా మా సభ్యుడు మాట్లాడతాడని వారి పేర్లను మాకు పంపించాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా)ః డిస్కషన్ లేకుండా బిల్లు పాస్ చేసుకోవడానికి మీరెందుకు సార్ ఇక?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): పేర్లను పంపించడం మీ బాధ్యత.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) (మైక్ లేకుండా): పంపించాను సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇప్పుడా పంపించేది, బిల్లు పాసైయ్యేదానికి ముందా?

(అంతరాయం)

ఉ.9.20

దయచేసి వినండి. మీరు ఈ బిల్లు పైన మాట్లాడాలనుకుంటే సభలో ఆమోదం పొందే సమయంలో పేర్లు పంపిస్తే సరిపోదు. ముందుగానే పంపించుకోవాలి. పేర్లు ఎప్పుడు పంపించారు, నేను అడిగిన తరవాత పంపించారు. బిల్లు పైన మంత్రి గారు ముఖ్యోద్దేశాలన్నీ చెప్పి బిల్లు కన్సిడరేషన్‌కు వెళ్లే ముందా మీరు పేర్లు పంపేది.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : డిస్కషన్ లేకుండా బిల్లును ఎట్లా పాస్ చేస్తారు, సార్......

MR. SPEAKER: We are for it. We are for the discussion. That is the reason why the House is summoned. That is not correct..

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : డిస్కషన్ లేకుండా బిల్లు పాస్ చేస్తే మీకే చెడ్డ పేరు వస్తుంది సార్.......

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సరే, వస్తే రానీవ్వండి. చెడ్డ పేరు వస్తే నేనే మోస్తాను.

డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి (DR. DOLA SREEBALA VEERANJANEYA SWAMY) (కొండేపి): చర్చకు భయపడి పారిపోతున్నారు సార్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అవును పారిపోతున్నారు. పారిపోయేపాట్లైతే సభ ఎందుకు పెడతాం. పారిపోయే వాళ్లమైతే సభలో బిల్లును ఎందుకు పెడతామయ్యా?

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (కొడాలి నాని) (SRI KODALI SRIVENKATESWARA RAO) (KODALI NANI): పారిపోవడం వాళ్ల పేటెంట్.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రాజేంద్రనాథ్ గారూ...

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, అజెండాలో క్లియర్‌గా మెన్షన్ అయి ఉంది. వాళ్లందరు కూడా అనుభవం ఉన్న వాళ్లే. అనుభవం ఉన్న వాళ్లు కాబట్టి it is their responsibility and duty. వాళ్ల పార్టీ విప్ వచ్చి మీతో కరస్పాండ్ అయి, మీ దగ్గరకు వచ్చి

వాళ్ల పార్టీ తరఫున స్పీకర్స్ లిస్ట్ ముందస్తుగానే ఇవ్వాల్సిన బాధ్యత ఉంది. ఒకవేళ కరస్పాండెన్స్‌లో ఇంకా అవసరం అని భావిస్తే చీఫ్ విప్ గారు హౌస్‌లో ఉన్నారు కాబట్టి వారితో కన్సల్ట్ అయి, they can give the list. పేర్లు ఇవ్వకుండా, లిస్ట్ ముందుగా మీకు అందించ కుండా ఊరికె అధికార పక్షం పారిపోతుంది, పారిపోతున్నారని అంటే, అసలు ఎవరు పారిపోతున్నారు? ఎందుకు పారిపోతారు? నిన్న వాళ్లే కాదా, పారిపోయింది. అనవసరంగా సగానికి సగం మంది సభ నుండి పారిపోయినారు.

MR. SPEAKER: I am not deviating from the procedure.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : ప్రతి దానికి ఆయనకు మైక్ ఇస్తారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ప్రతి దానికి నాకు మైక్ ఇస్తారని అచ్చెన్నాయుడు గారు అంటున్నారు. Fortunately or unfortunately, it happens to be that I am Legislative Affairs Minister, దానికి నేనేమి చేయాలి.

MR. SPEAKER: He is the Minister for Legislative Affairs. House procedures మీద క్లారిఫికేషన్ ఇచ్చారు తప్ప మరేమిలేదు. మీరు ముందు పేర్లు ఇచ్చి ఉంటే, మీకు అవకాశం ఇచ్చేందుకు వీలుపడేది. బిల్లు పూర్తి అయిపోయే సమయంలో మధ్యలో వచ్చి పేర్లు ఇచ్చారు. అది ఎంత వరకు సబబు, చెప్పండి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : చర్చ లేకుండా బిల్లు పాస్ చేసుకుని పోతుంటే దేనికి సార్, శాసనసభ........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): దయచేసి కూర్చోండి. Yes..... సురేష్ గారూ........

డా. ఆదిమూలపు సురేశ్ (DR. AUDIMULAPU SURESH): అధ్యక్షా, అచ్చెన్నాయుడు గారు చైర్‌ను ఉద్దేశించి మాట్లాడుతున్నారు. మీరే పేర్లు అడగాలి కదా, మీరు పేర్లు అడగకుంటే ఎట్లా అనే రీతిలో మిమ్మల్ని ఉద్దేశించి వారు ప్రశ్నిస్తున్నారు. సార్, ఆయన మొదటిసారి అసెంబ్లీకి రావడంలేదు. మూడు, నాలుగు పర్యాయాలు శాసనసభ్యుడిగా ఉన్నారు. వాళ్ల పార్టీ తరఫున విప్ ఉంటారు. విప్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారితో మరియు ఛీఫ్ విప్ గారితో కోఆర్డినేట్ చేసుకోవడానికి వీలు ఉండే విధంగా అవకాశం ఉంటుంది. ప్రతిపక్షపార్టీ తరఫున ఉన్న విప్‌ను అవసరానికి వాడుకోకుండా కేవలం వెల్‌లోకి రావడానికి, పోడియమ్‌ను చుట్టుముట్టడానికి, స్పీకర్ గారిని అడ్డుకునేటువంటి అనవసర విషయాల్లో మాత్రమే వాడుకుంటున్నారు. అందుకేనా విప్ ఉండేది? అధికార పక్షం ఒక బిల్లును సభలో ప్రవేశపెడుతున్నప్పుడు బిల్లు Introduction ఉంటుంది, బిల్లు Consideration ఉంటుది, డిస్కషన్ తరవాత బిల్లు పాసింగ్ అనే ప్రొసీజర్ ఉంటుంది. మూడు

దశల్లో బిల్లు పాసింగ్ అనేది ఉంటుంది. కానీ అచ్చెన్నాయుడు గారు బిల్లు కన్సిడరేషన్ సమయంలో తన స్థానం నుండి నిల్చొని మిమ్మల్ని ఉద్దేశించి మీరు పేర్లు పంపమని మమ్మల్ని అడగవచ్చు కదా, పేర్లు పంపమని మీరే చెప్పొచ్చు కదా అనే రీతిలో చైర్‌ను ప్రశ్నించమేమిటి?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడు గారూ... There are certain procedures, I don't want to deviate from the procedures. Please sit down. I am going to next Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : మేము పేర్లు పంపించాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు పేర్లు ముందుగానే పంపించి ఉంటే, తప్పకుండా అవకాశం ఉండేది. ఇప్పుడు వీలు పడదు. దయచేసి కూర్చోండి. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, మేం వాకౌట్ చేసి వెళ్లిపోతాం. ఒక నిమిషం సమయం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఉప ముఖ్యమంత్రి గారూ...... ముఖ్యోద్దేశాలు చెప్పండి.

....

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైట్లింగ్ బిల్లు 2020 లాంటి చట్టాన్ని భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా మన రాష్ట్రం ప్రవేశపెడుతోంది. ఇదొక చారిత్రాత్మకమైన నిర్ణయం. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రంలోని భూమి హక్కులకు, కొనుగోలుదారులకు పూర్తి భరోసా కల్పిస్తూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని బిల్లును రూపొందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చరిత్రను తిరగ వ్రాస్తున్నారు. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే, జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు నిర్వహించిన మహా సంకల్ప పాదయాత్ర సందర్భంగా తను చేసిన 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్రలో ప్రజల నుంచి స్వీకరించిన వినతుల్లో ఎక్కువ శాతం భూ వివాదాలకు సంబంధించినవే ఉన్నాయి. రెవెన్యూ రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లనే పొరపాట్లు జరుగుతున్నాయనే విషయాన్ని జగన్మోహన్ రెడ్డి గారు గుర్తించారు. ఎన్నికల అనంతరం అధికారం చేపట్టగానే సదరు సమస్యను పరిష్కరిస్తానని ప్రజలకు మాటిచ్చారు. నిపుణులతో ఎన్నో చర్చలు నిర్వహించిన అనంతరం ఈ చట్టానికి రూపకల్పన దిద్దడం జరిగింది. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మన రాష్ట్రంలో భూ యజమానికి పూర్తి స్థాయిలో హక్కు కల్పించడం ద్వారా వారికి వారి భూమిపై శాశ్వత హక్కులు దక్కుతాయి. తద్వారా ఆ వ్యక్తి ఎలాంటి భూ వివాదాలు లేకుండా శాశ్వతంగా హక్కులు

అనుభవించేందుకు, ఇంకా వారి అనుమతితో మాత్రమే ఇతరులకు హక్కులు బదలాయించేందుకు అవకాశం ఏర్పడుతుంది.

(ప్రతిపక్షపార్టీ సభ్యులందరూ "శాసనసభ్యుల హక్కును కాలరాస్తున్నారనే" "శాసనసభ్యుల హక్కులు కాపాడాలి" అంటూ నినాదాలు చేసుకుంటూ సభ నుండి బయటకు వెళ్లిపోయారు)

భూ యజమాని తనకు భూమి ఉన్నంతవరకు గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిని గుర్తుంచుకుంటాడు. రెవెన్యూ మంత్రిగా నా చేతుల మీదుగా ఈ చారిత్రాత్మకమైన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ బిల్ – 2020 బిల్లును సభలో ప్రవేశపెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను.

అధ్యక్షా, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ఉన్న స్థిరాస్తులలో ఈ చట్టం ద్వారా భూ యజమానులందరికీ శాశ్వత హక్కులు కల్పించినట్లు అవుతుంది. మనకున్న ప్రస్తుత చట్టాల ప్రకారం టైటిల్ని మంజూరు చేసే అధికారం కేవలం సివిల్ కోర్టులకు మాత్రమే ఉంది. అయితే ప్రస్తుత చట్టం (ల్యాండ్ టైటిల్ యాక్ట్ 2020) ద్వారా రీ సర్వే అయిన మరుక్షణమే ప్రభుత్వమే వారికి నేరుగా ల్యాండ్ టైటిల్ (శాశ్వత భూ హక్కు) పత్రాలు మంజూరు చేస్తుంది.

అధ్యక్షా, భూమిపై శాశ్వత హక్కు (టైటిల్) కల్పించడం ఈ చట్టం యొక్క ప్రధాన లక్ష్యం. ఇది యజమానులకే కాకుండా కొనుగోలుదారులకు సైతం భూమి హక్కులపై పూర్తి భరోసా కల్పిస్తుంది. అలాగే పక్కాగా భూమి రికార్డులను నిర్వహించడంలో సహాయపడుతుంది. భూమి టైటిల్ రిజిస్ట్రేషన్ను చేసే ఆఫీసర్, వారి వారి వ్యక్తిగత భూమి టైటిల్ని నిర్ణయిస్తారు. భూమి టైటిల్ రిజిస్ట్రీలో ఆ ఆస్తి నమోదుకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల అయిన తేదీ మొదలు రెండు సంవత్సరాలలోపు ఎవరైనా అభ్యంతరాలు తెలియజేయ లేకపోతే ఆ టైటిల్ నిశ్చయంగా మారుతుంది. టైటిల్ రిజిస్ట్రీని తయారు చేసేటప్పుడు ఏదైనా వివాదం తలెత్తితే సుమోటోగా ల్యాండ్ టైటిలింగ్ ట్రిబ్యునల్కు ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ తెలియజేయవచ్చు. అలాగే ఏ వ్యక్తి అయినా నోటిఫికేషన్ వచ్చిన రెండు సంవత్సరాలలోపు ల్యాండ్ టైటిలింగ్ ట్రిబ్యునల్ను తన అభ్యంతరాలతో సంప్రదించవచ్చు. పెండింగ్లో ఉన్న వివాదాలకు సంబంధించి డాక్యుమెంటేషన్ ద్వారా ఏదైనా దరఖాస్తు ఉంటే టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఆ భూమిపై "వివాదం" అని నమోదు చేయడానికి అధికారం కూడా ఉంటుంది. ల్యాండ్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ భూమి యొక్క క్రమాన్ని ట్రిబ్యునల్ సూచనల ఆధారంగా తిరిగి ఆ టైటిల్ను నిర్ణయిస్తారు. ల్యాండ్ టైట్లింగ్ ట్రిబ్యునల్ ఆదేశాలతో విభేదించే వారు ల్యాండ్ టైట్లింగ్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ముందు కూడా మరోసారి అప్పీల్ దాఖలు చేయవచ్చు.

అధ్యక్షా, ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్ ల్యాండ్ టైట్లింగ్ అప్పీలేట్ ట్రిబ్యునల్ ఆధారంగా మార్పులు చేయడానికి ఈ చట్టం ఉపయుక్తం కానుంది. ఈ చట్టం ప్రకారం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ టైటిల్ నమోదు చేస్తారు. ల్యాండ్ టైట్లింగ్ ట్రిబ్యునల్ ఇక్కడ మొదటి స్థాయి అప్పీలేట్గా ఉంటుంది. ల్యాండ్

టైట్లింగ్ అప్పీలేట్ ట్రిబ్యునల్ 2 వ స్థాయి అప్పీలేట్‌గా చివరిగా గౌరవ హైకోర్టు రివిజన్ అధికారాన్ని కలిగి ఉంటుంది. ఈ ఏపీ ల్యాండ్ టైట్లింగ్ బిల్ 2020 ప్రకారం స్థిరాస్తి హక్కుల రిజిస్టర్‌ను రూపొందిస్తాం. దీనిలోని స్థిరాస్తిని యజమాని తప్ప మరెవ్వరూ విక్రయించడానికి వీలు లేకుండా ఈ చట్టం ఉపకరిస్తుంది. రాష్ట్రంలోని మొత్తం స్థిరాస్తులను శాశ్వత రిజిస్టర్, వివాద రిజిస్టర్, కొనుగోలు రిజిస్టర్లలో నమోదు చేస్తాం. ప్రభుత్వం చేసిన లావాదేవీలు .... ఉదాహరణకు భూసేకరణ, అలీనేషన్, బదిలీ, లీజు ఇలాంటి ప్రభుత్వ లావాదేవీలన్నీ రికార్డ్ చేసి ల్యాండ్ టైట్లింగ్ అధికారికి తెలియజేయబడతాయి.

అధ్యక్షా, ఆస్తుల తనఖాలు (mortgages) కూడా రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఈ చట్టం యొక్క నోటిఫికేషన్ తరవాత, సివిల్ కోర్టులు మరియు రిసీవర్ నియామకం వంటి కోర్టుల యొక్క అన్ని పెండింగ్ విషయాలు టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కు తెలియజేయబడతాయి. అది రికార్డ్ చేయబడుతుంది. ఇప్పటివరకూ అమ్మకం (sale), ఇంకా ఒప్పందాలు (agreements) కూడా ల్యాండ్ టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌కి తెలియజేయబడి రికార్డు చేయబడతాయి. టైటిల్ హోల్డర్ మరణించిన తరవాత వారి ఆస్తులను వారి వారసులకు బదిలీ చేసే అధికారం ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్‌కు కల్పిస్తారు. ముఖ్యంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి హోదాకు తగ్గని అధికారి నేతృత్వంలో రాష్ట్ర స్థాయిలో ఒక ల్యాండ్ అథారిటీని ఏర్పాటు చేస్తారు. దీనికి ఒక చైర్మన్, ఒక కమీషనర్ సహా ముగ్గురు సభ్యులతో ల్యాండ్ అథారిటీ ఏర్పాటు చేయబడుతుంది. వారే ల్యాండ్ టైట్లింగ్ అధికారులను కూడా నియమిస్తారు. భూ పరిపాలనను ఈ ల్యాండ్ అథారిటీ పర్యవేక్షిస్తుంది. ప్రభుత్వం తరపున పన్ను, రుసుము ఇంకా లెవీని ఈ ల్యాండ్ అథారిటీ పర్యవేక్షిస్తుంది. ల్యాండ్ టైట్లింగ్ ఆఫీసర్ ఈ చట్టం ప్రకారం ముఖ్యంగా రికార్డింగ్, విచారణ, రికార్డుల తనిఖీ వంటి అధికారాలను కలిగి ఉంటారు. ల్యాండ్ టైట్లింగ్ ట్రిబ్యునల్‌నకు జాయింట్ కలెక్టర్ హోదా అధికారిని నియమిస్తారు. వారు వారి వద్దకు వచ్చిన అభ్యంతరాలను పరిష్కరిస్తారు. ఇంకా ల్యాండ్ టైట్లింగ్ అప్పీలేట్ ట్రిబ్యునల్‌కైతే జిల్లా న్యాయమూర్తి హోదాలో సర్వీస్‌లో ఉన్న లేదంటే రిటైర్డ్ అయిన జ్యుడీషియల్ ఆఫీసర్‌తో పాటు మరో ఇద్దరు ఇతర సభ్యులు ఉంటారు.

అధ్యక్షా, ల్యాండ్ టైటిలింగ్ ట్రిబ్యునల్, అప్పీలేట్ ట్రిబ్యునల్ రెండూ సహజ న్యాయ సూత్రాల ద్వారా మార్గనిర్దేశం చేయబడతాయి. కానీ సివిల్ ప్రొసీజర్ కోడ్ ఆధారంగా కాదు. అధ్యక్షా, ఇది గమనించాలి. అందువల్ల వివాదాలు చాలా వేగంగా పరిష్కరించబడతాయి. ఇదే మనం కోరుకునేది.

ఉ.9.30

సంవత్సరాల కొద్దీ పరిష్కారం కాకుండా ఉన్న వివాదాలకు చెక్ పడుతుంది. వాడుకలో ఉన్న అన్నీ పత్రాలు టైటిల్ రిజిస్ట్రేషన్ నిబంధనల ప్రకారం పరిష్కరించబడుతుంది. రికార్డులో నమోదు చేయబడిన ప్రతి ఆస్తికి ఏకైక ప్రత్యేక గుర్తింపు సంఖ్య ఇవ్వబడుతుంది. ఈ చట్టం వివరణాత్మకమైన విధానాన్ని ఇస్తుంది. ఎలక్ట్రానిక్ లావాదేవీలన్నింటికి ఒక నిబంధన, చట్టం పెట్టాం. మొత్తం రికార్డులను ఎలక్ట్రానిక్ రికార్డులుగా నిర్వహిస్తాం. రికార్డులన్నీ పబ్లిక్ రికార్డులుగా ప్రత్యేకంగా పరిగణింపబడుతాయి. తప్పుగా

చేసిన భూ బదిలీలపై చట్టప్రకారం చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉంటుంది. గత సభలో ఈ బిల్లుకు ఆమోదం తెలిపి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించడం జరిగింది. వారు సదరు బిల్లును పరిశీలించి కొన్ని మార్పులు, సూచనలు కోరుతూ రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించారు. వారి సూచనలు మేరకు Land Titling Bill, 2020 లో కొన్ని మార్పులు ప్రతిపాదిస్తూ సభ ఆమోదం కొరకు సభముందుంచడం జరిగినది. అధ్యక్షా ఒక్క మాట చెప్పదలచుకున్నాను. ల్యాండ్ మాఫియాలకు, అక్రమాలకు పూర్తిగా చెక్ పెట్టి గొప్ప సంస్కరణలు తీసుకు రాబోతున్న వ్యక్తిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్. జగన్మోహన్ రెడ్డి గారు చరిత్రలో నిలువ బోతున్నారు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, ల్యాండ్ టైటిలింగ్ బిల్లును ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకువచ్చారు. బిల్లును సభ ఆమోదించి రాష్ట్రపతి గారికి పంపించడం ఆ బిల్లు సరిగా లేదని వెనుకకు పంపడం ద్వారా తిరిగి ఈ బిల్లును సభ ముందుంచడం జరిగింది. తమ ద్వారా మంత్రి గారికి తెలియజేసుకునేదేమనగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ అంతకు మునుపు ప్రభుత్వాలు కానీ ఇటువంటి ప్రయత్నాలే చేశాయి. నాకు తెలిసినంత వరకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలో రూ.2,500 కోట్ల ఖర్చుతో నిజామాబాద్ జిల్లాలో ఇదే ప్రయత్నం చేసి ఫెయిల్ అయ్యారు, ఆ సొమ్మంతా వృథా అయ్యింది. అనంతరం రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలోనూ ఇటువంటి బిల్లు తీసుకువచ్చారు. ఆ బిల్లు కూడా వీగి పోయింది. నేను ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే దీనివలన అనేక ఇబ్బందులున్నాయి. భూ వివాదాల పరిష్కారం కోసం సివిల్ కోర్టుకు వెళ్లకుండా నిరోధించే అధికారం మనకు ఎక్కడ ఉంది? ఈ రోజు బిల్లు పాస్ కాకుండా వెనుకకు రావడానికి కారణం ఏమిటి చెప్పండి? ఈ బిల్లును తీసుకు వచ్చే ముందు ఆలోచించాలి. భూ వివాదాలు ఉంటే ఎవరు పరిష్కరిస్తారు అంటే అవి న్యాయస్థానాలే. వివాదాలను తీర్చమంటూ కనీసం న్యాయస్థానాలను ఆశ్రయించే వెసులు బాటును తీసివేసి రాష్ట్రపతి వద్దకు బిల్లును పంపించారంటే మీ ఉద్దేశం ఏమిటో చెప్పండి. గ్రౌండ్ లెవల్‌లోనూ, ప్రభుత్వంతో కానీ నష్టం జరిగి ఇబ్బందులు తలెత్తినట్లైతే ఆ వ్యక్తి లేదా వ్యక్తులు ఎక్కడికి వెళ్లి చెప్పుకోవాలి అంటే సివిల్ కోర్టుకు వెళ్లి చెప్పుకుని న్యాయం పొందేందుకు వారికి అవకాశం ఉంటుంది. మీరు మొదట తెచ్చిన బిల్లులో అసలు సివిల్ కోర్టుకు వెళ్లడానికి లేదు దీనికి ఒక ట్రైబ్యునల్ వేస్తున్నాం అందులో వివాదాలుంటే పరిష్కరించుకోండి అన్నారు. ఇది ఎంతమాత్రం సమంజసమో చెప్పాలని తమద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. ఇలా ఉన్నప్పుడు, ఇటువంటి కార్యక్రమాలు చేపడితే క్రింది స్థాయిలో చాలా గొడవలు, అల్లర్లు జరుగుతాయి. అధికారం, సభ్యుల సంఖ్యాబలం ఉంది కాబట్టి సభలో బిల్లును పాస్ చేసుకోవచ్చు. కానీ ఈ కార్యక్రమం ప్రమాదానికి దారి తీయబోతుంది. భూవివరాలు ఎక్కడా సరిగా లేవు. ఒకరి భూమి మరొకరి దగ్గర ఉంది. ఇటువంటి సందర్భంలో భూ సర్వే పనులు చేపట్టినట్లైతే ఒకరి భూమి మరొకరి రికార్డులలోకి వెళుతుంది. ఈ పనులు మొదలు పెడితే లోకల్‌గా లాఅండ్ ఆర్డరు సమస్యలు తలెత్తగలవు. ఈ సర్వే పనులకు

రూ.1000 కోట్లు కేటాయిస్తే రాళ్లకు రూ.600కోట్లు ఖర్చు అవుతుంది. ఆ రాళ్లపై కూడా ముఖ్యమంత్రి గారి ఫొటోను ఉంచుతున్నట్లు నేను చూశాను. అది ఎంత మేరకు నిజమో తెలియదు కానీ నేను చూశాను. ముఖ్యమంత్రి గారితో అధికారులు సమావేశం అయినప్పుడు ముఖ్యమంత్రి గారి బొమ్మను ముద్రించిన రాళ్లను ఒక్కొక్క జిల్లా నుండి ఒక్కొక్క రాయిని తీసుకువచ్చినట్లు, అందుకు ముఖ్యమంత్రి గారు కోపగించుకున్నట్లు కూడా నాకు తెలియవచ్చింది. ప్రభుత్వం ఈ పనులకు రూ.1000 కోట్లు ఖర్చు చేస్తున్నప్పుడు ఆ ఫలితం ప్రజలకు అందాలి. దీనిపై సభలో మాట్లాడక పోవచ్చు కానీ సభ్యులందరకీ తెలుసు. అందువలన ఈ సర్వే పనులు చేపడితే రాష్ట్రంలో అల్లర్లు చెలరేగుతాయి, శాంతి భద్రతల సమస్య తలెత్త గలదు. కాబట్టి దీనిపై ఆలోచన చేయమని తమద్వారా ప్రభుత్వాన్ని మంత్రి గారిని కోరుతున్నాను. ఈ సభలో మొదటి సారి బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో వివాదాలపై సివిల్ కోర్టుకు వెళ్లేందుకు వీలు లేదన్న ప్రొవిజన్ ఎందుకు పెట్టారు? అసలు మీ ఆలోచన ఏమిటి ట్రైబ్యునల్ అన్న పదం ఎందుకు చేర్చారు? ట్రైబ్యునల్‌లో అధికారులు ఉంటారు సమస్యలు తలెత్తగలవు. నేనేదో రాజకీయ కారణాలతో మాట్లాడటం లేదు, మంచి హృదయంతో మాట్లాడుతున్నాను. నా మాటలను గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు ఆలోచించాలి. దీనిపై గౌరవ ముఖ్యమంత్రి గారి సలహాలను కూడా తీసుకోండి, ఈ విధానం ఎక్కడా సక్సెస్ కాలేదు. ఈ విధానంపై మా ప్రభుత్వ హయాంలోనూ ప్రయత్నించాం, రాజశేఖర రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వాలూ ప్రయత్నించాయి కానీ ఆ ప్రయత్నాలు ఫలించ లేదు. గౌరవ మంత్రి వర్యులు నేనేదో చెబుతున్నాను అని కాదు దయచేసి పెద్ద మనసుతో ఆలోచించి ఈ బిల్లును ఉప సంహరించండి. తద్వారా మిగిలే రూ.1000కోట్లతో మరో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టవచ్చు. ఈ బిల్లును ఉపసంహరించుకోవాల్సిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడారు. ఏదైనా ఒక పని చేపట్టినప్పుడు పాజిటివ్ మేనర్ కూడా ఉంచుకోవాలి. భర్తృహరి గారి పద్యం కూడా ఒకటి ఉంది.

"ఆరంభింపరు నీచ మానవులు,
ఆరంభింపరు నీచ మానవులు విఘ్నాయాస సంత్రస్తులై,
యారంభించి పరిత్యజించుదురు విఘ్నాయత్తులై మధ్యముల్,
ధీరుల్ విఘ్ననిహన్య మానులగుచు ధ్రుత్యున్న తోత్సాహులై,
ప్రారబ్ధార్థము లుజ్జగింపరు సుమీ ప్రజ్ఞానిధులల్ గావునన్ "

అన్నట్లుగా మనం పనిని ప్రారంభించ కుండానే ముందుగానే అందులో లోపాలు, ఇబ్బందులు జరుగుతాయనే ఆలోచన కంటే పని ప్రారంభించి సక్సెస్ ఫుల్ కావడానికి ప్రయత్నిద్దాం. ఈ ప్రభుత్వం ప్రజలందరకు మేలు చేకూర్చే విధంగా చట్టాలో మార్పులు చేసుకుందాం. వచ్చిన మార్పులు, సూచనలకు అనుగుణంగానే పని చేయడం జరుగుతుంది కాబట్టి అందుకు సహకరించండి, దయచేసి

సహకరించమని కోరుతున్నాను. ప్రభుత్వం చేసే మంచి పనులకు సహకరించండి. భూ రీసర్వే అన్నది చారిత్రాత్మక నిర్ణయం. ఎప్పుడో బ్రిటీషర్స్ పరిపాలనా కాలంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని తిరిగి ఈ ప్రభుత్వం చేపట్టబోతుంది అందుకు గౌరవ సభ్యులంతా సహకరించాలని కోరుతున్నాను. అందరం కలిసి ప్రజలకు మేలు చేకూరే విధంగా purification of records and re-survey, మంచి రికార్డ్సును అందించేందుకు గౌరవ సభ్యులు సహకరించాలని కోరుకుంటున్నాను.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI)(చోడవరం): అధ్యక్షా, బ్రిటీష్ కాలం నుండి తుప్పుపట్టి ఉన్న రికార్డులతో నానా అవస్థలు ఇప్పటికీ పడుతున్నాం. వివాదాలతో న్యాయస్థానాలకు వెళ్లి తీర్పులు అందక తిరిగి తిరిగి వేసారి పోతున్న సందర్భాలు ఉండటం గౌరవ సభ్యులకు తెలుసు. పాత చట్టాలను అనుసరించడం వలనే సమాజంలో ఇలా జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రి గారు సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని సివిల్ డిస్ప్యూట్స్‌ను ట్రైబ్యునల్ ద్వారా సత్వరమే పరిష్కరించుకునే విధంగా చేస్తున్నారు. తద్వారా రెవెన్యూ రికార్డులకు భద్రత ఉంటుంది. అందుబాటులో ఉన్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ బిల్లు మంచిది కాదు అని అచ్చెన్నాయుడు గారు అంటున్నారు కానీ వారి నుండి ఎటువంటి సలహాలు, సూచనలు రాలేదు. అక్కడున్న భూ స్వాములకు మేలు జరుగుతుంది కాబట్టి ఈ బిల్లులో లొసుగులు ఇబ్బందులు ఉంటాయని చెబుతున్నారు. ఈ విధానంలో పాత చట్టాల్లో ఉన్న లోపాలను సవరిస్తూ కొత్త చట్టాలను తీసుకు వచ్చినందువలన సామాన్య మానవులకు మేలు జరుగుతుంది. దూరదృష్టితో ఆలోచించి ముందుకు తీసుకువచ్చిన ఈ బిల్లును సమర్ధించవలిసినదిగా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. కేవలం రాజకీయ లబ్ది కోసం ఈబిల్లును వ్యతిరేకించడం మంచిది కాదని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

ఉ.9.40

శ్రీ సామినేని ఉదయభాను (SRI SAMINENI UDAYA BHANU) : అధ్యక్షా, ఈరోజు రెవెన్యూ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన బిల్లు పూర్తిగా సమంజసమైనది. గతంలో అనేక సంవత్సరాల నుండి కూడా భూ వివాదాలు చాలా ఉన్నాయి. అప్పుడు తాతల కాలంలో ఇచ్చిన డాక్యుమెంట్లు అనేక రకాల వివాదాల్లో కోర్టుల్లో ఉండి ఇప్పటికి కూడా చాలామంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఇవాళ సర్వే రాళ్లు కూడా చాలాచోట్ల లేవు. అత్యాధునికమైన పరికరాలతో సైంటిఫిక్‌గా ఇవాళ భూ సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలన్నీ చాలా మంచిది. అనేక వివాదాలు తలెత్తకుండా ఇవాళ సమగ్ర సర్వే చేస్తే, ఏ పట్టాకు ఏ సర్వే నంబరు, పాత సర్వే నంబరు మళ్లీ తిరిగి కొత్త సర్వే నంబరు, పాసుపుస్తకాలు కూడా కొత్తగా ఇవాళ ఇచ్చి ఎక్కడా కూడా కోర్టు వివాదాలకు తావులేకుండా చేస్తున్నారు. ఇది మంచి పరిణామం. దీనివల్ల అనేక కుటుంబాల మధ్య, అన్నదమ్ముల మధ్య, ఆస్తి తగాదాలు కూడా తగ్గుతాయి. ఇది మంచి విధానం, తప్పకుండా దీనిని కొనసాగించాలి. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డిగారి టైంలో చేసి ఫెయిల్ అయిందంటే

ఇప్పుడు వాటికి కొన్ని సవరణలు చేశారు. అప్పుడు ఎలా ఫెయిల్ అయింది అని చూసకుని, ఇప్పుడు దీనిని విజయవంతం చేసేందుకు అనేక రకాలుగా కొన్ని సవరణలు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో తక్కెళ్లపాడు గ్రామంలో 21వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని ప్రారంభిస్తున్నారు. ఒక గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీసుకుని ఆ గ్రామ ప్రజల అభిప్రాయాలను తీసుకుంటున్నారు. ప్రతి ఇల్లుని కూడా సర్వే చేస్తున్నారు. ఇంటి కొలతలు కూడా తీసుకుని ఆ ఇంటికి సరైన డాక్యుమెంట్ లేకపోతే కొత్తగా రెవెన్యూ శాఖ ఇవాళ ఒక కార్డు ఇస్తుంది. ఆ కార్డు ద్వారా నేరుగా బ్యాంకు రుణం తీసుకోడానికి కూడా అవకాశం ఉంది. ఇది మోడల్‌గా ఒక గ్రామంలో చేస్తున్నారు. ఆ గ్రామంలో ఏవైనా తప్పులుంటే వాటిని సవరించి ఆ తరవాత రెండో విలేజ్‌కు వెళ్తారు. ఇది మంచి పరిణామం. కాబట్టి తప్పకుండా దీనిని అందరూ స్వాగతించాలి.

శ్రీ కాపు రామచంద్రారెడ్డి (SRI KAPU RAMACHANDRA REDDY): అధ్యక్షా, ప్రతిపక్ష ఉపనేత మాట్లాడేటప్పుడు ఈ బిల్లు గురించి ఒక అవగాహన రాహిత్యమో లేదా బాధ్యతారాహిత్యమో తెలియదు. ట్రైబ్యునల్స్ ఉండటం వలన కోర్టులకు పోయే హక్కును కోల్పోతారని, అది ఇది చెప్పారు. బయట చూస్తే ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రైబ్యునల్స్, అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్స్ అని, there are lot Tribunals. ఆయన మాట్లాడుతూ ట్రైబ్యునల్స్ అన్నీ కూడా illegal లాగా చెబుతున్నారు. ట్రైబ్యునల్స్ ఉండడం వల్ల ఫిల్టర్ అయిపోతాయి. డిస్ప్యూట్స్‌లో అవన్నీ ఫిల్టర్ అయిపోయి అర కొర ఏదైనా ఉంటే కోర్టుకు వెళ్తాయి. ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టేవాళ్లం ఇన్‌కమ్ ట్యాక్స్ ట్రైబ్యునల్స్‌కు పోతున్నాము, అదేవిధంగా అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్స్ ఉన్నాయి, అయినంతవరకూ అక్కడ ఫిల్టర్ అయిపోయి అక్కడ సెటిల్ కానివి చిన్నా చితకా ఏవైనా ఉంటే అటువంటి డిస్ప్యూట్స్ మాత్రమే కోర్టుకు వెళ్తాయి. ఇప్పటికే లక్షల కోట్ల కేసులు పెండింగ్‌లో ఉండడం వల్ల కోర్టులు తలమునకలైపోయి సెటిల్ చేయలేకపోతున్నాయి. కాబట్టి ఇక్కడే అన్నీ ఫిల్టర్ అయిపోతే కోర్టుల పైన భారం తగ్గిపోతుంది. ఇది దేశంలోనే అత్యున్నతమైన బిల్లు. కాబట్టే ఇప్పుడుండే సివిల్ మేటర్స్ చూస్తే సుమారు 40 నుంచి 50ఏండ్లు పడుతుంది. ఇప్పటికీ సుప్రీంకోర్టులో 30, 40వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అలాంటి పరిస్థితిలో ఒక మంచి మెకానిజాన్ని తీసుకొచ్చి తొందరగా సెటిల్ అయిపోయే విధంగా చేయటం చాలా మంచిది. ఇది ఒక చారిత్రాత్మకమైన బిల్లు. కాబట్టే వాళ్లు ఏమైనా అపోజ్ చేయాలంటే ఒకసారి ఆలోచన చేసుకోవాలని మీద్వారా వాళ్లను కోరుతున్నాను. ఈ బిల్లును మేమంతా సమర్థిస్తున్నాము, the best bill ఇది. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU) : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఇది ఒక ప్రయత్నం చేస్తున్నాము, సహకరించండి అన్నారు. ఇది మొదటి ప్రయత్నం అయితే మనం ఒకసారి టెస్ట్ చేయొచ్చు. రెండు, మూడుసార్లు ప్రయత్నం చేసి ఇది ఫెయిల్ అయింది కాబట్టే వారి దృష్టిలో పెట్టాను.

ఇప్పుడు మన రెవెన్యూ మంత్రిగారు, అంతకుముందు మాట్లాడిన గౌరవ హోంమంత్రిగారు, ఆ రెండు బిల్లులు, దిశ బిల్లు కూడా గౌరవ రాష్ట్రపతి వరకూ వెళ్లి వెనక్కి వచ్చింది. నా సూచన అంటే, (బెల్) అసలు ఎందుకు, ఏ పాయింట్ల మీద ఆ బిల్లును వెనక్కి పంపించారు అని గౌరవ రెవెన్యూ మంత్రిగారిని అడుగుతున్నాను. కేంద్రప్రభుత్వం ఈ బిల్లును వెనక్కి పంపించడానికి గల కారణాలు ఏంటి, ఏయే కారణాలతో ఈ బిల్లు వెనక్కి వచ్చిందో వాటన్నిటినీ వివరించమని కోరుతున్నాను. (బెల్)

ఇంకొక సభ్యులు మాట్లాడుతూ ట్రైబ్యునల్స్ చాలు కోర్టులకు భారం తగ్గిపోతుందని అంటున్నారు. ఎంత బాధ్యతారాహిత్యంగా వారు మాట్లాడి.. (మైకు కట్ చేయబడింది) కోర్టుకు వెళ్లకుండా ఉండమని చెప్పే హక్కు వాళ్లకు ఎవరు ఇచ్చారు?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): కూర్చోండి నాయుడుగారూ, మినిస్టరు గారూ మాట్లాడండి.

(ఇరు పక్షాల సభ్యులచే అభ్యంతరం)

శ్రీ ధర్మాన కృష్ణదాస్ (SRI DHARMANA KRISHNADAS): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష ఉపనాయకుడు మాట్లాడుతూ ఏయే క్లాజెస్ వల్ల ఏయే చట్టాలు వెనక్కి వచ్చాయని అడిగారు. గౌరవ రాష్ట్రపతిగారు 75, 76 సెక్షన్లను తొలగించాలని చెప్పారు. వాటిని ఇప్పుడు తొలగించడం కూడా జరిగింది. గౌరవ రాష్ట్రపతి అనుమతి తీసుకున్న తర్వాతనే మార్పులు చేసి ఈ బిల్లు ప్రవేశపెట్టబడింది. గౌరవ రాష్ట్రపతిగారు చేసిన అభ్యంతరాలన్నీ తీసేయడం జరిగింది.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ అభ్యంతరాలేంటో చెప్పండి అన్నారు)

ఒకసారి వాళ్లు ఫెయిల్ అయితే ఉండొచ్చు, దానిని పరిశీలించిన తరవాతనే రాష్ట్ర ప్రజలందరికీ ఉపయుక్తంగా కలిగే విధంగా మళ్లీ ఈ కార్యక్రమం చేయాలని అనుకుంటున్నాం. కాబట్టి వారు కూడా సహకరించి ఈ బిల్లును ఆమోదించేందుకు తోడ్పడాలని కోరుతున్నాను.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ క్లారిటీగా అభ్యంతరాలేంటో చెప్పండని అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బిల్లులో salient features ఉన్నాయి చదువుకోండి.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆ బిల్లుపై మాట్లాడేందుకు అవకాశం ఇవ్వండి అని, లేకపోతే వాకౌట్ చేయడానికి అవకాశం ఇవ్వండి అన్నారు)

ఇవ్వను, ఇవ్వను, చేసుకోండి.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Land Titling Bill, 2020 be taken into consideration."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

(బిల్లు ఆమోదం పొందుతుండగా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ ఈ బిల్లు వలన రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ చాలా ఇబ్బందులకు గురవుతారని, రూ.1,000కోట్లు వృధా అవుతాయని, మేము ఎంత చెప్పినా ప్రభుత్వం ఈ బిల్లును ఆమెదిస్తుందని, అందుకు నిరసనగా సభ నుంచి వాకౌట్ చేస్తున్నామని సభ నుంచి బయటకు వెళ్లిపోయారు)

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the Question is:

"That Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

"The motion was adopted and Clauses 2 to 7, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Deputy Chief Minister (Revenue, Stamps & Registration) to move the motion for passing the Andhra Pradesh Land Titling Bill, 2020.

SRI DHARMANA KRISHNADAS (DEPUTY CHIEF MINISTER (REVENUE, STAMPS & REGISTRATION): Sir I beg to move:

"That the Andhra Pradesh Land Titling Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

'That the Andhra Pradesh Land Titling Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

4. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (SECOND AMENDMENT) BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 for second time.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move.

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be taken into Consideration for second time."

MR.SPEAKER: Motion moved. Now, Minister shall explain the salient features of the Bill.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఈ బిల్లును మొదటిసారి ప్రవేశపెట్టినప్పుడు దీని పూర్వాపరాలన్నీ చెప్పడం జరిగింది. ఇది స్థానిక సంస్థలను బలోపేతం చేయటానికి, 15వ ఆర్థిక సంఘం నిధులను రాబట్టుకోడానికి, దానితోపాటు ఒక ట్రాన్స్‌పరెన్సీని, పన్నుల వసూళ్ల విధానంలో రాష్ట్రమంతా ఒకే విధానాన్ని పెట్టాలని, అవినీతికి ఎక్కడా తావులేకుండా, అలాగే రాబోయే కాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరుగుతాయి కాబట్టి వాటికి కూడా ఒకే విధానంతో సౌలభ్యం కలిగిస్తూ, దాంట్లో రాజకీయాలకు తావులేకుండా, ప్రజలకు సౌలభ్యంగా ఉండే ఉద్దేశంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ఇక్కడ సభలో ఆమోదించిన తరవాత కౌన్సిల్‌కు పంపించాము. కౌన్సిల్‌లో మా పార్టీకి మెజారిటీ లేకపోవడం వల్ల ఎన్ని విషయాలు చెప్పినప్పటికీ కూడా, దీనివల్ల ప్రజలపై ఎక్కువ భారం పడదు అని పదే పదే చెప్పినా కూడా, రూ.186కోట్ల కంటే ఎక్కువ రాదు, ప్రజలు కూడా పన్నుల వసూళ్ల విధానంలో ఒకే యూనిఫామ్ రీఫార్మ్స్ రావాలని కోరుకుంటున్నారని చెప్పాము.

(ప్రతిపక్ష సభ్యులు తిరిగి సభలోకి వచ్చారు)

అయినప్పటికీ కౌన్సిల్‌లో వాళ్లు ఆమోదించనందున మళ్లీ రెండోసారి ఈ శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగింది. దయచేసి సభ్యులందరూ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని, ప్రభుత్వ పరిపాలనకు అంతా సహకరించాలని మీద్వారా సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOUDARY) (రాజమండ్రి గ్రామీణం): అధ్యక్షా, నిన్న బిల్లును ప్రవేశపెట్టిన వెంటనే గౌరవ మంత్రిగారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. బిల్లులో ఇంత శాతానికే పరిమితం అవుతామనేది వాళ్లు బిల్లులో పెట్టలేదు. దానివల్ల రాబోయే రోజుల్లో మాకంటే వారికే నష్టం. ఎందుకంటే ఆ బిల్లులో క్లారిటీ ఇవ్వకుండా 10శాతానికే వారు పరిమితం అవుతాము అని చెబితే ఎట్లా అవుతుంది? రిజిస్ట్రేషన్ వాల్యూ మీద అంటున్నారు. వాళ్లు చెప్పిన దాని ప్రకారం రిజిస్ట్రేషన్ వాల్యూమీద అంటే ఐదు, ఆరు రెట్లు తప్పకుండా పన్ను పెరుగుతుంది. దయచేసి మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ బొత్స సత్యనారాయణగారికి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కొంచెం పరిశీలించండి. ఇంతకే పరిమితం అవుతామని బిల్లులో చెప్పలేదు. ఇంతకంటే పెరగదు అని బిల్లులో ఆ క్లాజు పెట్టండి. బిల్లులో పెట్టకుండా ఏదో జరుగుద్ది అంటే రేపు పొద్దున్న రిజిస్ట్రార్ ఇష్టమొచ్చినట్టు పెంచేస్తారు. లోకల్‌బాడీ ఎన్నికలు ఉన్నాయని పన్నులు పెంచడం మొదలుపెడితే నడుం విరిగిపోద్ది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం పెరిగిపోతుంది. రిజిస్ట్రార్ పెంచుతూ

ఉంటారు. సామాన్యులు, మధ్యతరగతి వాళ్లు దెబ్బతింటారు. ఉన్నవాళ్లం కట్టుకుంటాము, కానీ లేనివాళ్ల సంగతేంటో ఆలోచించండి.

ఉ.9.50

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఈ బిల్లుపై స్పష్టంగా పదే పదే చట్టంలో, రూల్స్‌లో పెట్టామని మొన్ననే చెప్పాను. G.O.Ms.No.198 rules of levy and assessment or property tax notification issued. ఇంత స్పష్టంగా చెప్పినా గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు పెట్టలేదు, పెట్టలేదు అని మాట్లాడుతున్నారు. The existing tax is required to be increased between 10 to 15 percent is the tax collected on capital value, the increase shall be actual gap percentage. Clear cut గా ఇప్పుడున్న పన్ను ఏదైతే ఉందో అది పది నుంచి పదిహేను శాతానికి మాత్రమే లెక్కకట్టి capital value పై పెంచుతారు. అంతకంటే ఎక్కువగా పెంచరని పదే పదే చెప్పాను. The existing tax is required to be increased more than 50 percent to reach the tax collected on capital value, the existing tax shall be limited to 15 percent. Capital value కు tax 15% more than కు difference వస్తే ఏ సంవత్సరంలోనైనా 15 శాతం కంటే ఎక్కువగా పెంచకుండా ఆపుతూ ఎన్ని సంవత్సరాల వరకు సమానమవుతుందో అంత వరకు పెంచమన్నాం.

కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు మన రాష్ట్రానికి టాక్సుల విషయం చూస్తే మన రాష్ట్రంలో రూ.1,000 ఉన్న పన్ను, కర్ణాటక రాష్ట్రంలో రూ.5,000 ఉంది, అదే మహారాష్ట్రలో రూ.7,000 ఉంది. అందుకే అంత ఎక్కువగా పన్నులు పెరగకూడదని, గౌరవ ముఖ్యమంత్రి గారు దీనిపై నాలుగైదు సార్లు సమావేశాలు పెట్టి సమీక్షించి పది నుంచి పదిహేను శాతం కంటే ఎక్కువగా పెంచే సమస్య లేదని చెప్పారు.

సామాన్య ప్రజానీకానికి ఇబ్బంది జరగరాదని 375 ఎస్.ఎఫ్.టి. ఇళ్లకు రూ.50 కంటే ఒక్క పైసా కూడా ఎక్కువ పన్ను వేయరాదని చెప్పిన విషయాన్ని ఈ బిల్‌లో పొందుపరిచాం. ఇవన్నీ పదే పదే చెప్పినా సభ్యులు చదివి మాట్లాడాలని సూచిస్తున్నాను.

('ప్రతి సంవత్సరం భారం పడుతుంది, ఒకసారి ఆలోచించండి' అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు)

సభ్యులు చెబుతున్నది ఆయన వ్యక్తిగత అభిప్రాయం.

('నా వ్యక్తిగత అభిప్రాయం కాదు సార్, ఐదు కోట్లమంది అభిప్రాయం' అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు)

సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు వారి అభిప్రాయాన్ని చెబుతున్నారు. సభలో ఒక మంత్రిగా, ప్రభుత్వం తరఫున, అధికారపూర్వకంగా, బాధ్యతాయుతంగా చెబుతున్నాను. రాష్ట్రంలో existing tax for residential, non-residential కు ఎంతైతే ఉందో అది 15 శాతం కంటే మించదని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. ఆ ప్రకారమే చట్టంలో, రూల్స్‌లో, జీవోలో పెట్టాం. వీటిని చూసి చదివి సభ్యులు మాట్లాడితే బాగుంటుంది.

('ఒకసారి పెద్ద మనసుతో ఆలోచించండి' ప్రధాన ప్రతిపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

పెద్ద మనసుతో ఆలోచించే పెద్ద హృదయం మా ముఖ్యమంత్రి గారికి ఉంది కనుకే గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లాగా కుంచిత భావం, పేదలపట్ల ద్వేషం లేదు కనుకే ఈ కార్యక్రమాన్ని చేశారు. దయచేసి దీన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నాం. ఇది పేదల ప్రభుత్వం, పేదల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఉంది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

Existing tax Rs.1242.13crores ఉంటే దానికి రూ.186 కోట్లు మాత్రమే తీసుకుంటే అంత మాత్రమే పెరుగుదల వస్తుంది. అదే పేదల కోసం రూ.50 పెట్టిన దానికి రూ.14.66 కోట్లు పన్నును వసూలు చేయాలి. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద ప్రజల నుంచి ప్రతి ఇంటికి పన్ను రూ.50 వేయడం వల్ల రూ.1.98 కోట్లు వస్తాయి, సుమారు రూ.12.68 కోట్ల పేదల నుంచి వచ్చే ఆదాయం ప్రభుత్వం వదులుకోవడం జరిగింది.

బుచ్చయ్య చౌదరి గారు రూ.5 కోట్ల విలువ చేసే వారి ఇంటికి రూ.8,000 పన్ను కడుతున్నారని అన్నారు. రూ.8,000 లకు రూ.1,200 మాత్రమే పెరుగుతుందని చెప్పాను. చెప్పినా కూడా ఆయన కాదు.. కాదు.. అని అంటున్నారు, దానికి నేను ఏమి చెప్పగలను. ప్రభుత్వం తరఫున అధికారపూర్వకంగా నేను చెబుతున్నాను, ఆయన వ్యక్తిగతంగా ఏదో ఊహించుకొని చెబుతున్నారు.

MR.SPEAKER: So, the Government stand is clear.

SRI BOTCHA SATYANARAYANA: Yes Sir.

('చట్టంలో స్పష్టంగా ఎంత పెరుగుదలో చెప్పాలి' అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు)

చట్టంలో, రూల్స్‌లో, జీవోలో పెట్టాం. ప్రతిపక్షం వాదన ఎలా ఉందంటే అంబేడ్కర్ గారు రాసిన రాజ్యాంగం గాక, వారికి ఒక రాజ్యాంగం ఉన్నట్లు మాట్లాడుతున్నారు, వారిది చంద్రబాబు నాయుడు గారి చట్టం. మేము ఏమి చెప్పినా ప్రతిపక్షం కాదని చెబితే మేము ఏమి చెప్పగలం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రి గారు బిల్లులో salient features చదివేటప్పుడు నేను విన్నాను, ఎట్టి పరిస్థితుల్లో కూడా 15 శాతం దాటడానికి లేదు అని చెప్పారు. ప్రభుత్వం స్పష్టంగా చెబుతుంది.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): బిల్లులో పెట్టే అంశాలు కొన్ని ఉంటాయి, వాటికి అనుగుణంగా రూల్స్ ఫ్రేమ్ చేస్తాం. అందులో పెట్టేసినవే ఇవి (కాపీలను సభకు చూపించారు). వీటిని నేను మీకు పంపుతాను, ప్రతిపక్ష సభ్యులకు పంపండి అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ప్రభుత్వం నిర్దేశించిన, Capital value ఇంటికి ప్రభుత్వ తాలూకు sub register value ఎంతైతే ఫిక్స్ చేస్తుందో దానిపై మాత్రమే పన్ను వేస్తాం.

('Select Committee కి పంపండి, స్టడీ చేద్దాం, సమీక్షించుకొని మేము కూడా బిల్లుకు సహరిస్తాం' అని ప్రధాన ప్రతిపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

ఇంకో విషయం చెబుతాను, 500 గజాల స్థలంలో ఎవరైనా ఇల్లు ఉంటే అందులో 300 గజాలే built up area ఉండి 200 గజాలు ఖాళీ స్థలం ఉంటే 300 గజాల built up area ఏదైతే ఉందో దానికే పన్ను వేయడం తప్ప 500 గజాల స్థలానికి వేయరు. ఇంటికి built up area కు ఎంతైతే square feet area వస్తుందో దానిపై మాత్రమే పన్ను వేస్తాం. భూమి విషయంలో ఎంతైతే భూమికి ప్లస్ built up area కు పన్ను వేస్తామని స్పష్టంగా చెప్పాను. ప్రతిపక్షం ఏమంటుందంటే ఈ 15 శాతం తీసివేసి rental value కు వెళ్లమని చెబుతున్నారు. దానికి అభ్యంతరకరంగా ఎక్కడుందంటే rental value కు మూడు నెలల అద్దె వేస్తాం. రూ.10,000 కు అద్దెకు ఇచ్చి లోకల్‌గా పలుకుబడి ఉపయోగించి రూ.1000 కే అద్దెకిచ్చామనే ఆస్కారం ఉంది. అవినీతి జరిగే అవకాశం ఉంది కనుక అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం పారదర్శకంగా చేయాలని, పేదవారికైనా, ధనవంతులకైనా పన్నులు ఒకే రకంగా ఉండాలనే విధానంలో మార్పు రాకూడదని, ప్రజలు కట్టే పన్నుల్లో పేదవారికి నష్టం జరగరాదని రూ.50 పన్ను పెట్టాం. రాష్ట్రమంతా ఒకే విధానాన్ని అమలుచేస్తాం. మన రాష్ట్రమే కాదు మన పక్కనున్న రాష్ట్రాలు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర రాష్ట్రాలు చేస్తున్నాయి. మొన్ననే మధ్యప్రదేశ్ కూడా ఇటువంటి కార్యక్రమాన్ని

చేసింది. ఇటువంటి విధానాన్ని చేయడానికి దేశమంతా ముందుకు వస్తుంది. ప్రపంచం అంతా ఇదే విధానం వస్తుంది.

శ్రీ పి.జి.వి.ఆర్. నాయుడు (గణబాబు) (SRI P.G.V.R.NAIDU)(GANA BABU)(విశాఖపట్నం పశ్చిమం): నేను గానీ, మంత్రి గారు గానీ అర్బన్ ఎమ్మెల్యేలుగా ఉన్నాం. రివిజన్ అయినా బిల్లులో స్పష్టత లేకుంటే ఆదాయం పెంచుకునే మునిసిపాలిటీలు, సంస్థలు ప్రజలపై అత్యధికంగా పన్నుల భారం వేసే పరిస్థితులు ఉంటాయి. నేను అనుభవపూర్వకంగా చెబుతున్నాను. చాలా wrong time లో నిర్ణయం తీసుకున్నారు. సంవత్సరం నుంచి కరోనా సమయంలో ఇబ్బంది ఉంది.

ఉ.10.00

ఇప్పుడు మంత్రిగారు ఒకటి చెప్పారు. ఎంతవరకు ప్రిపేర్ అయ్యారనేది నేను విమర్శించడం లేదు. బిల్లులో సామాన్యుడికి భారం వేయలేదని మూడు సార్లు పదే పదే 300చదరపు అడుగులు, 350చదరపు అడుగులు అని వాళ్లు అంటున్నారో, మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారికంగా బిఎల్‌సి స్కీంలో ప్లాన్ ఇచ్చి, అర్బన్ ఏరియాల్లో 60 గజాల్లో ఇల్లు కట్టుకున్న వాళ్లకు 405చదరపు అడుగులకు అలా చేశాం. వీకర్ సెక్షన్‌ను 400 చదరపు అడుగుల వరకు ఇంటిని కట్టమని మనమే అనుమతి ఇచ్చాం. ఆ నిర్మాణాలు కూడా జరిగాయి. విశాఖపట్నంలో కావచ్చు, మిగిలిన చోట్ల కావచ్చు. మంత్రిగారూ ఒక సారి వెరిఫై చేయండి. 405 చదరపు అడుగుల వరకు అర్బన్ ఏరియా, సిటీస్‌లో, మునిసిపాలిటీ ఏరియాల్లో పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి రూ.2,50,000లు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇస్తున్నాము. మరి అలాంటప్పుడు మీరు 350చదరపు అడుగులు, 375చదరపు అడుగుల ఇంటికి సంవత్సరానికి రూ.50లు పన్ను అంటున్నారంటే ఇప్పుడు ప్రవేశపెట్టిన బిల్లులో మీరు పూర్తిగా ప్రిపేర్ కాలేదనేది అర్థ మౌతుంది.

రెండవది, మీరు ఆదాయాన్ని పెంచుకోవడానికి మాత్రమే ఈరోజు ఈ బిల్లు ప్రవేశపెడుతు న్నారని తెలుస్తోంది. ఎలాంటి సమయంలో మీరు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నారంటే ఎవరికీ ఉపాధి లేదు, ఇసుక లేదు, భవన కార్మికులు, పేదవాళ్లు, మధ్యతరగతి వాళ్లు ఇబ్బందిపడుతున్నారు, వ్యాపా రాలు లేవు, ఈరోజు వ్యాపార సంస్థలను అన్ని చోట్లా మూసేశారు. కేవలం ప్రభుత్వం చేసే మద్యం వ్యాపారం తప్ప ఏ షాపులు తెరిచి లేవు. (బెల్స్) వ్యాపారస్తులు కూడా ఈరోజు నష్టపోతున్నాయి. కాబట్టి ఇలాంటి సమయంలో ఈ బిల్లును తీసుకురావడంలో ఒకసారి ఆలోచన చేసి దీనిని విరమించుకోవాలని తెలియజేస్తున్నాను.

(ఈ బిల్లుని సెలెక్టు కమిటీకి పంపించండి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఈ బిల్లు ఆమోదం పొందిన తరవాత వచ్చే ఆర్థిక సంవత్సరం తేదిః 01.04.2021 నుంచి ఇది అమలవుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిట్ (గెజిట్‌ను సభకు చూపిస్తూ) నెం.769, తేదిః24.11.2020న పబ్లిష్ చేశాం. ఇందులో ఇందాక చెప్పాను. జి.ఒ.ఎం.ఎస్ .నెం. 198, ఈ గెజిట్‌లో స్పష్టంగా ఉంది. ఇందాక నేను ఏదైతే చదివానో పేజీ నెంబర్.4లో క్లాజ్ నెం.1లో the existing tax is required to increase by more than 15 per cent to reach the tax calculated on capital value. An increase shall be limited to 15 percent. సంవత్సరానికి 15శాతం కంటే ఎక్కువ పెంచము అని గెజిట్‌లో స్పష్టంగా ఇచ్చారు. ఆ కాపీని మీకు పంపిస్తాను.

(మీరు ప్రతి సంవత్సరం అంటున్నారని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

ప్రతి సంవత్సరం కాదు. కేపిటల్ వాల్యూకి ఈక్వల్ అయితే 15శాతం వేయటానికి కూడా లేదు. కేవలం రెండు శాతం మాత్రమే. ఒకవేళ రీచ్ కాకపోతే అప్పుడు 0.10 నుంచి 0.50 వస్తుంది. అంతేగానీ, ప్రతి సంవత్సరం వేయాలని లేదు. ఈ కార్యక్రమాన్ని దేనికోసం చేస్తున్నామండి, ఒక బ్రాడ్‌మైండ్‌తో ఆలోచించి అవినీతికి తావు లేకుండా, పారదర్శక విధానం ఉండాలని, ప్రతి ఒక్కరికీ ఉపయోగకరంగా ఉండే విధంగా ఈ కార్యక్రమం చేస్తున్నాం. నేను పదే పదే చెబుతున్నాను. మాకు బలం ఉంది కదా, మేము 151 మంది ఉన్నాం కదా అని పట్టుబట్టి కూర్చోవచ్చు, కానీ వారు బయట ప్రజలను కన్‌ఫ్యూజన్ చేస్తున్నారు. ఆ కన్‌ఫ్యూజన్ ప్రజల్లోకి వెళ్లకుండా ఉండేందుకు రెండు నిమిషాలు సమయం ఎక్కువ తీసుకున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి, మా ముఖ్యమంత్రిగారి మాటగా, ప్రభుత్వ మాటగా, ఎవరికి ఏవిధమైన ఇబ్బంది లేకుండా ఉండాలని, existing tax ఏదైతే ఉందో ఏ ఇంటికి అయినా సరే రూ.1000లు, రూ.2000లు, రూ.3000లు, రూ.100లు, రూ.200లు,రూ.300లు కానీ ట్యాక్స్, ప్రాపర్టీ విలువ equal కానిపక్షంలో దానికి 15శాతానికి మించకుండా 10నుంచి 15శాతంలోపే పన్ను వేస్తాం. కానీ, ప్రాపర్టీ equal గా ఉంటే వాళ్లకు రెండు శాతం మాత్రమే పన్ను విధించడం జరుగుతుంది తప్ప అంతకంటే ఎక్కువ ఉండదనేది మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(సెలెక్టు కమిటీకి పంపించండి, సెలెక్టు కమిటీ స్టడీ చేసిన తరవాత ఈ బిల్లును అమోదించుకోవచ్చని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be taken into consideration for second time."

(PAUSE)

The motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. Now, the question is:

"That Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

"The motion was adopted and Clauses 2 to 7, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill."

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2020 be passed."

(PAUSE)

The motion was adopted and the Bill was Passed.

(ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం, మేము వాకౌట్ చేస్తున్నాం అంటూ సభ నుంచి ప్రతిపక్ష సభ్యులు బయటకు వెళ్లిపోయారు)

SHORT DISCUSSIONS

MR.SPEAKER: Now, short discussion on "Direct Benefit Transfer" and "Government Welfare Schemes for S.C., S.T., B.C, Minorities and Women."

"ప్రత్యక్ష ప్రయోజన బదిలీ" పై గురువారం, 2020 డిసెంబరు 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేపట్టే స్వల్ప వ్యవధి చర్చ కోసం వివరణ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పౌరుల సంక్షేమానికి కట్టుబడి ఉంది.

2. ప్రభుత్వం సమాజంలోని వివిధ వర్గాలు ప్రత్యేకించి మహిళలు, రైతులు, విద్యార్థులు మరియు ఉపేక్షించబడిన వర్గాలకు ఆర్థిక సహాయాన్ని సమకూర్చడం కోసం అనేక నూతన పథకాలను ప్రారంభించింది.

3. ప్రభుత్వ సేవల బట్వాడాను మెరుగుపర్చడానికి మరియు ప్రయోజనాలు వాస్తవ లబ్ధిదారులకు మాత్రమే చేరేలా కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం ఈ క్రింది చర్యలను చేపట్టింది.

(ఎ) సంతృప్త స్థాయి విధానాన్ని అవలంబించడం

(బి) గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా వాస్తవ లబ్ధిదారులను గుర్తించడం.

(సి) ప్రత్యక్ష ప్రయోజన బదిలీ విధానాన్ని అవలంబించడం ద్వారా ఆర్థిక సహాయం బదిలీ.

4. పై వాటిలో ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబిటి) విధానంను అనుసరించడం అనేది అత్యంత ప్రాముఖ్యతతో కూడిన పరిపాలన సంస్కరణగా ఉంది. ఇది ప్రభుత్వ సబ్సిడీలు మరియు సహాయాన్ని సమర్ధవంతంగా పటిష్టవంతంగా, పారదర్శకతతో లక్షిత బట్వాడాను కట్టుదిట్టం చేస్తుంది. ఇది దళారులు, మధ్యవర్తుల దుర్వినియోగాలు, అవినీతికి ముగింపు పలికి తద్వారా లక్షిత వర్గాలకు విస్తృత ప్రయోజనాన్ని సమకూరుస్తున్నది.

5. డిబిటి విధానం ద్వారా పథకాలను అమలుపర్చడానికి ప్రభుత్వం చాలామటుకు కేసులలో ఆథంటికేషన్, డీడుప్లికేషన్ ద్వారా నాటికి నూరు శాతం లక్షిత లబ్ధిదారు గుర్తింపుకు వీలుకల్పిస్తున్నందున ఆధార్ ను ప్రత్యేక గుర్తింపుదారుగా ఉపయోగిస్తున్నది. ఇది ఆర్థిక చిరునామాగా వ్యవహరిస్తూ, అవాంతరాలులేని ఆర్థిక లావాదేవీలకు వీలుకల్పిస్తుంది.

6. ప్రభుత్వ డిబిటి పథకాలను ఈ క్రింది వివరించిన విధంగా మూడు రకాలుగా వర్గీకరించవచ్చు.

(i) సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలుపర్చిన డిబిటి పథకాలు.

(ii) ప్రభుత్వ శాఖల ద్వారా అమలుపర్చిన డిబిటి పథకాలు.

(iii) కంటింజెంట్ డిబిటి పథకాలు

7. పై పథకాల క్రింద సమకూర్చిన ప్రయోజనాలను వివరణ పట్టిక ఎ. బి మరియు సి లో పేర్కొనడమయింది.

వివరణ పట్టిక - ఎ

(సంక్షేమ కార్పొరేషన్ల ద్వారా అమలు చేయబడిన డిబిటి పథకాలు)

వరుస సంఖ్య	పథకం	ప్రయోజనం
1	**వైఎస్ఆర్ పింఛను కానుక**	ఈ క్రింది కేటగిరీల క్రింద గ్రామీణ ప్రాంతాలలో నెలకు రూ.10.000/-లు మరియు పట్టణ ప్రాంతాలలో నెలకు రూ. 12,000/- కన్నా తక్కువ ఆదాయమున్న కుటుంబాలకు పింఛన్లు. (1) ఓ.ఏ.పి (2) నేతకారులు (3) దివ్యాంగులు (4) వితంతువు (5) గీత కారులు (6) అభయహస్తం (7) ట్రాన్స్‌జెండరు (8) మత్స్యకారులు (9) ఒంటరి మహిళలు (10) చెప్పులు కుట్టేవారు (11) డప్పు వాయిద్యకారులు (12) పింఛను కళాకారులు (13) సైనిక సంక్షేమ పింఛన్లు (14) సికెడియు (ప్రైవేటు) (15) సికెడియు (ప్రభుత్వం) (16) డిఎంహెచ్ఓ పింఛన్లు (17) ఏ.ఆర్.టి (ఎయిడ్స్) పింఛన్లు.
2	**వైఎస్ఆర్ ఆసరా**	నాలుగు వాయిదాలలో 2019 ఏప్రిల్ 11 నాటికి స్వయం సహాయక బృందాల బ్యాంకు రుణాల బకాయిలు తిరిగి చెల్లింపు.
3	**వైఎస్ఆర్ చేయూత**	జీవనోపాధి అవకాశాలు మరియు జీవనోపాధి ప్రమాణాలను మెరుగుపరచడానికి సంవత్సరానికి రూ.18.750/- రేటు చొప్పున రూ.75.000/-ల ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల ఎస్.సి/ఎస్.టి/బి.సి/మైనారిటీ మహిళలకు ఆర్థిక సాధికారత.
4	**వైఎస్ఆర్ కాపునేస్తం**	జీవనోపాధి అవకాశాలు మరియు జీవనోపాధి ప్రమాణాలను

		మెరుగుపరచడానికి సంవత్సరానికి రూ. 15,000/- రేటు చొప్పున రూ.75,000/-ల ఆర్థిక సహాయాన్ని అందించడం ద్వారా 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు గల కాపు మహిళలకు ఆర్థిక సాధికారత.
5	జగనన్న చేదోడు	దారిద్ర్య రేఖకు దిగువున మరియు శాశ్వత లేదా మొబైల్ ఎస్టాబ్లిష్ మెంట్లను కలిగివున్న నాయి బ్రాహ్మణులు, రజకులు మరియు దర్జీలు సంవత్సరానికి రూ.10,000/-ల ఆర్థిక సహాయం.
6	వైఎస్ఆర్ వాహన మిత్ర	నిర్వహణ ఖర్చులు మరియు బీమాను పొందడం మరియు ఫిట్నెస్ ధృవపత్రంతో సహ ఇతర పత్రాల కొరకు ఆటో, ట్యాక్సీ మరియు మ్యాక్సీ డ్రైవర్-కం-ఓనర్లకు రూ.10,000/-ల వార్షిక ఆర్థిక సహాయం.
7	వైఎస్ఆర్ నేతన్న నేస్తం	ప్రతి చేనేత కుటుంబానికి వారి పరికరాలను ఆధునీకరించడం మరియు మర మగ్గాలతో పోటీ పడటానికి చేనేత మగ్గం కలిగివున్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రూ.24,000/-ల మొత్తాన్ని అందించడమవుతున్నది.
8	వైఎస్ఆర్ మత్స్యకార భరోసా	ఏప్రిల్ 15 నుండి జూన్ 14 మధ్య వార్షిక చేపల వేట నిషేధిత కాలం దృష్ట్యా యాంత్రిక, మోటారుతో నడిచే, మోటారుతో నడవని పడవలను నడిపే మత్స్యకారులకు రూ.10,000/-ల ఆర్థిక సహాయం.
9	అమ్మ ఒడి	అన్ని రకాల పాఠశాలలు / జూనియర్ కళాశాలలలో 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు ఆమె పిల్లవాడు / పిల్లలు చదివించేందుకు వీలుకల్పించడానికి కుల, మత, జాతి మరియు ప్రాంతాలకతీతంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టి ఎవరేని తల్లి/ గుర్తింపు దారైన సంరక్షణదారుకి సంవత్సరానికి రూ.15,000/-ల చొప్పున ఆర్థిక సహాయం.

10	జగనన్న వసతి దీవెన	క్రింది కేటగిరీల ప్రకారం ఆహార వసతి గృహ ఖర్చుల కొరకు ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం (ఎంటిఎఫ్) 1. ఐటిఐ విద్యార్థులకు – సంవత్సరానికి రూ.10,000/-లు 2. పాలిటెక్నిక్ విద్యార్థులకు – సంవత్సరానికి రూ.15,000/-లు 3. ఇతర కోర్సులకు – సంవత్సరానికి రూ.20,000/-లు
11	జగనన్న విద్యాదీవెన	రాష్ట్ర విశ్వవిద్యాలయాలు / బోర్డులకు అనుబంధించడిన ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు కళాశాలలలోని పాలిటెక్నిక్, ఐటిఐ డిగ్రీ, ఆ పై స్థాయి కోర్సులను అభ్యసించే విద్యార్థులకు పూర్తి ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్ (ఆర్.టి.ఎఫ్).
12	ఇమామ్ లు & మౌజాన్లకు సహాయం	ఇమామ్‌లకు నెలకు రూ.5,000/-ల చొప్పున గౌరవ వేతనం మౌజాన్లకు నెలకు రూ.3,000/-ల చొప్పున గౌరవ వేతనం

వివరణ పట్టిక - బి

(ప్రభుత్వ శాఖల ద్వారా అమలుచేయబడిన డిబిటి పథకాలు)

వరుస సంఖ్య	పథకం	ప్రయోజనం
1	వైఎస్ఆర్ రైతు భరోసా	అధిక పంట ఉత్పత్తి కొరకు నాణ్యత ఇన్ పుట్ లు మరియు సేవలు సకాలంలో అందాలనే దృష్ట్యా పంట కాలంలో పెట్టుబడిని భరించడంలో సాగుదారులకు మద్దతును సమకూర్చడానికి సంవత్సరానికి ప్రతి రైతుకు రూ.7,500/-లు, కౌలు రైతుకు రూ.13,500/-లు ఆర్థిక సహాయాన్ని కల్పించడానికి 2019, అక్టోబరు 15 తేదీ నుండి వైఎస్ఆర్ రైతు భరోసా పథకం అమలు చేస్తున్నాము.
2	సున్నా వడ్డీ పంట రుణాలు	వడ్డీ రహిత పంట రుణాలు
3	డా. వై.ఎస్.ఆర్ ఆరోగ్యశ్రీ	గుర్తించిన ప్రొసీజర్లు & వ్యాధులు కోసం రోగులకు నగదు రహిత చికిత్స

4	వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా	పేద రోగులకు వారి స్వస్థత కాలంలో చికిత్సనంతర జీవనోపాధి భత్యాన్ని సమకూర్చడం.
5	లా నేస్తం	జూనియర్ అడ్వకేట్‌లకు రూ.5,000/-ల ఆర్థిక సహాయం.

వివరణ పట్టిక - సి

(కంటింజెంటు డిబిటి పథకాలు)

వరుస సంఖ్య	పథకం	ప్రయోజనం
1	తెల్లరేషన్ కార్డు దారులకు ప్రత్యేక కోవిడ్ సహాయం	తెల్లరేషన్ కార్డుదారులందరికి రూ.1,000/-లు ఆర్థిక సహాయం
2	అర్చకులు, ఇమామ్‌లు, మౌజాన్స్ & పాస్టర్లకు ప్రత్యేక కోవిడ్ సహాయం	అర్చకులు, ఇమామ్‌లు, మౌజాన్స్ & పాస్టర్లందరికి రూ.5,000/-లు ఆర్థిక సహాయం.

8. 2019-20, 2020-21 ఆర్థిక సంవత్సరంలో అమలు చేయబడిన డిబిటి పథకాల వివరాలను వివరణకు జతపర్చడమయింది.

9. పరిశీలన కోసం పై సమాచారాన్ని ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమక్షంలో ఉంచడమయింది.

2020, డిసెంబరు 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేపట్టే "డిబిటి పథకాలు" పై స్వల్ప వ్యవధి చర్చ వివరణకు

అనుబంధం

2019-20 & 2020-21 సంవత్సరాలలో అమలుపరచిన డిబిటి పథకాల భౌతిక, ఆర్థిక వివరాలు

పథకం పేరు	ఒక్కొక్కరికి	2019-20		2020-21 (ఏప్రియల్-నవంబర్)	
		లబ్ధిదారు	మొత్తం కోట్లలో	లబ్ధిదారు	మొత్తం కోట్లలో
ఎ) సంక్షేమ కార్పొరేషను అమలుపరచిన సంక్షేమ పథకాలు					
వైఎస్ఆర్ పెంఛను కానుక		5.882.285	15.538	6.194.245	12.424
వైఎస్ఆర్ ఆసరా				789.476	6.329
వైఎస్ఆర్ చేయూత	18.750			2.376.010	4.455
వైఎస్ఆర్ కాపు నేస్తం	15 000			327.349	491
జగనన్న చేదోడు	10 000			297.862	298
వైఎస్ఆర్ వాహన మిత్ర	10.000	236.328	236	273.985	274
వైఎస్ఆర్ నేతన్న నేస్తం	24.000	81.763	196	78.150	188
వైఎస్ఆర్ మత్స్యకార భరోసా	10.000	102.478	102	109.259	109
అమ్మ ఒడి	15.000	4.201.621	6.302		
జగనన్న వసతి దీవెన		1.024,951	982		
జగనన్న విద్యా దీవెన		1.504.219	1.848	1,109,920	1.553
ఇమామ్స్ & మౌజన్స్ (నెల వారీగా)	5,000 & 3.000	4.883	50	4.887	36
మొత్తం		**13,038,548**	**25.254**	**11.561,143**	**26.156**
బి) శాఖలు అమలు పరచిన సంక్షేమ పథకాలు					
వైఎస్ఆర్ రైతు భరోసా	7500 / 13.500	4.669.117	3.648	5.047.383	3.841
వివిఎలఆర్ / సున్నా వడ్డీ				716.092	825
డా. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ				331.105	1.156
ఆరోగ్య ఆసరా				148.504	109
లా నేస్తం	5.000	1.988	4	1.953	8
డిబిటి విద్యుత్ సబ్సిడీ (శ్రీకాకుళం జిల్లా)				31.526	6
మొత్తం		**4,671,105**	**3,651.96**	**6,276,563**	**5,945**
సి. కంటింజెంట్ డిబిటి పథకాలు					
తెల్లరేషన్ కార్డు దారులకు ప్రత్యేక కోవిడ్ సహాయం	1.000			13.505.338	1.351
అర్చకులు. ఇమామ్ లు. మౌజాన్స్ & పాస్టర్లకు ప్రత్యేక కోవిడ్ సహాయం	5.000			63.721	32
మొత్తం		-	-	**13,569,059**	**1,382**
వెరశి మొత్తం		**17.709.653**	**28.906**	**31,406,765**	**33.483**

శ్రీ. పినిపే విశ్వరూప్
సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనకబడిన తరగతులు,
మైనారిటీలు మరియు మహిళా సంక్షేమ ప్రభుత్వ పథకాలు
(షెడ్యూల్డ్ కులాల సంక్షేమం)

తేది : 03.12.2020

సాంఘిక సంక్షేమ శాఖ ,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనకబడిన తరగతులు, మైనారిటీలు మరియు మహిళా సంక్షేమ ప్రభుత్వ పథకాలు (షెడ్యూల్డ్ కులాల సంక్షేమము)

రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల యొక్క విద్యాభివృద్ధి, వారి సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి, సంక్షేమము మరియు వారి హక్కుల పరిరక్షణ కోసం వివిధ పథకాలను సాంఘిక సంక్షేమ శాఖ అమలు చేస్తుంది. సాంఘిక సంక్షేమ శాఖ రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాల సమగ్ర మరియు సర్వతోముఖాభివృద్ధికి అంకితమైంది. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల జనాభా 84,69,278 ఉంది. ఇది మొత్తం రాష్ట్ర జనాభాలో 17.08%.

నవరత్నాలు: గత 18 నెలల్లో, నవరత్నాలు క్రింద వివిధ పథకాల ద్వార ఎస్సీ కుటుంబాలకు లబ్ధి చేకూర్చడానికి 100% దృష్టి కేంద్రీకరించచడమైనది.

సుమారు 91.35 లక్షల మంది షెడ్యూల్డ్ కూలాల లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ మరియు వివిధ శాఖల ద్వారా రూ. 10672.40 కోట్లు ఖర్చుతో నవరత్నాలు మరియు మానిఫెస్టో అంశాలలో పేర్కొనబడిన వివిధ పథకాలు అమలు చేయబడుచున్నవి.

రాష్ట్రంలోని ప్రతి ఎస్సీ కుటుంబానికి నవరత్నాలు లేదా ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చబడుతుంది-అమ్మఒడి (1 నుండి 12 తరగతి చదువుచున్న SC విద్యార్థులకు) లేదా జగనన్న విద్యా దీవెన ద్వారా (ITI, Polytechnic, Degree మరియు పైచదువులు చదువుచున్న SC విద్యార్థులకు) లేదా వైయస్ఆర్ చేయూత పథకము ద్వారా (ఎస్సీ కుటుంబాలలో 45 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వయస్సు గల మహిళలకు) , లేదా వైయస్ఆర్ పెన్షన్ కానుక పథకం ద్వారా (60 సంవత్సరాల పై బడిన కుటుంబ సభ్యులకు).

ఎస్సీ కుటుంబాలలోని ఇతర సభ్యులకు పైన పేర్కొన్నబడిన పథకాలు కాకుండా ఇంకనూ వైయస్ఆర్ రైతు భరోసా, వైయస్ఆర్ వాహన మిత్రా, వైయస్ఆర్ ఆసరా, జగనన్న తోడు, జగనన్న చేదోడు పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. పథకం వారీగా వివరాలు ఈ క్రింది విధంగా కలవు.

క్ర.సం	పథకము	మొత్తము లబ్ధిదారుల సంఖ్య (ఇప్పటివరకు మంజూరు చేయబడినది)	ఇప్పటివరకు మంజూరు చేసిన మొత్తం (రూ. కోట్లలో)
1	అమ్మఒడి - 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఎస్సీ విద్యార్థుల తల్లులకు (2019-20 లో మంజూరు చేయబడిన)	8,68,233	1302.34
2	YSR చేయూత (45 – 60 సంవత్సరాల వయస్సు కలిగిన ఎస్సీ మహిళలకు)	5,83,571	1094.20
3	YSR సున్నా వడ్డీ (స్వయం సహాయక సంఘాలకు)	16,24,826	239.03
4	YSR పింఛను కానుక	10,03,679	3,773.84
5	YSR రైతు భరోసా	5,33,774	1187.50
6	మత్స్యకార భరోసా	439	0.44
7	జగనన్న వసతి దీవెన - ఎస్సీ విద్యార్థులకు	3,36,964	265.50
8	జగనన్న విద్యా దీవెన - ఎస్సీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్	3,77,270	743.35
9	విదేశీ విద్యా దీవెన	162	10.18
10	YSR వాహన మిత్ర (ఆటో కలిగిన ఎస్సీ యజమానులకు)	64,091	119.48
11	లా నేస్తం (లా డిగ్రీ చదివిన ఎస్సీ విద్యార్థులకు)	372	1.67
12	YSR నేతన్న నేస్తం (ఎస్సీ చేనేత కార్మికుల కొరకు)	837	4.05
13	MSME Re-Start సుక్ష్మ, చిన్న, మధ్య తరగతి ఎంటర్ ప్రైజెస్	4,093	237.36
14	జగనన్న చేదోడు (ఎస్సీ దర్జీలకు)	21,641	21.64
15	YSR ఆసరా	18,79,695	1360.36
16	YSR సున్నా వడ్డీ (రైతులకు)	85,730	63.11
	DBT Total	73,85,377	10,424.05
17	YSR ఆరోగ్య శ్రీ	1,34,910	320.98
18	YSR ఆరోగ్య ఆసరా	44,091	27.56
19	జగనన్న గోరుముద్ద	5,85,309	133.56

20	YSR సంపూర్ణ పోషణ	4,82,560	298.10
21	జగనన్న విద్యా కానుక	11,06,240	169.25
22	ఇళ్ళ స్థలాలు (భూ సేకరణ మరియు భూమి అభివృద్ధి కొరకు)	6,07,046	1877.90
	Non DBT Total	29,60,155	2827.36
	Grand Total	1,03,45,532	**13,251.41**

గతానికి నేటికి ఉన్న దృక్పధాలలో వున్న తేడా చూసినట్లయితే, గత ప్రభుత్వ కాలంలో 2018-19 సంవత్సరంలో 30,835 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రూ .283.47 కోట్లు సహాయం అందించారు. దానితో పోల్చితే, ప్రస్తుత ప్రభుత్వంలో ఒకే ఒక్క పథకం, అంటే **వైయస్ఆర్ చేయూత పథకము ద్వారా 2020-21 సంవత్సరం లో 5.55 లక్షల మంది ఎస్సీ మహిళలకు రూ .1040.83 కోట్లతో ప్రయోజనం కల్పించబడింది.** (రుణాల కోసం బ్యాంకులతో అనుసంధానం లేకుండా మహిళలకు సంవత్సరానికి రూ.18750 ఆర్థిక సహాయం అందించుట). రాబోయే నాలుగేళ్ల వరకు ప్రతి సంవత్సరం ఈ సహాయం కొనసాగుతుంది. అముల్ మరియు ఇతర ప్రసిద్ధ రిటైలర్ల సంస్థలతో జతకట్టడం ద్వారా లబ్ధిదారులకు మార్కెటింగ్ మద్దతు కూడా అందిస్తున్నారు.

సాంఘిక సంక్షేమ శాఖ పథకములు

బి. విద్యా విషయక పథకాలు

ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల వారికి నాణ్యమైన విద్య అందించుట ద్వారా మాత్రమే వారి సాధికారికత మరియు అభివృద్ధి సాధ్యమవుతుందనే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి దృక్పధంతో కూడిన ముందుచూపుతో సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా షెడ్యూల్డ్ కులాల విద్యా పురోగతికి అనేక పథకాలను అమలు చేస్తోంది.

గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు నవరత్నాలలో భాగంగా ఈ క్రింది పథకాలు అమలు చేయబడుతున్నవి.

1. జగనన్న వసతి దీవెన (MTF) : ఆహారం మరియు వసతి ఖర్చుల కోసం అర్హత కలిగిన విద్యార్థులకు సంవత్సరానికి ఐటిఐ విద్యార్థులకు ఒకరికి రూ.10,000/-. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఒకరికి రూ.15,000/-. మరియు డిగ్రీ మరియు ఆపై చదువుచున్న అర్హతగల విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.20,000/-, జగనన్న వసతి దీవెన పథకము ద్వారా విద్యార్థి తల్లి బ్యాంక్ ఖాతాలో జమ చేయబడుతుంది. ఒకవేళ తల్లి మరణించినచో ఈ మొత్తం విద్యార్థి యొక్క సహజ సంరక్షకుని ఖాతాకు జమ చేయబడుతుంది.

2020-21 సంవత్సరములో జగనన్న వసతి దీవెన (MTF) క్రింద రూ.243.96 కోట్లు సాంఘిక సంక్షేమ శాఖ కు దానికి అదనముగా SC కార్పొరేషన్ కు రూ.367.03 కోట్లు కేటాయించడమైనది.

గత 18 నెలలలో, రూ.265.50 కోట్ల ఖర్చు తో 3.37 లక్షల విద్యార్ధులకు (2018-19 సంవత్సరం వరకు ఉన్న బకాయిలు కలిపి) కూడా చెల్లించడమైనది.

2. జగనన్న విద్యా దీవెన (RTF) : అర్హత వున్న ప్రతి విద్యార్ధికి పూర్తి ఫీజు చెల్లించబడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 2019-20 వరకు విద్యార్ధుల తరుపున వారి ఫీజు ను సంబంధిత కళాశాల ఖాతాలకు జమ చేయబడుతుంది.

2020-21 వ సంవత్సరం నుండి విద్యార్ధి తల్లి బ్యాంక్ ఖాతాలో జమ చేయడానికి ఆదేశాలు ఇవ్వడమైనది.

రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు/బోర్డు లకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ / ఎయిడెడ్ / ప్రైవేటు కళాశాలలో పాలిటెక్నిక్, ITI, డిగ్రీ మరియు అంతకంటే పై స్థాయి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్ధులు స్కాలర్ షిప్ పొందడానికి అర్హులు.

2020-21 సంవత్సరములో ఈ పథకానికి సాంఘిక సంక్షేమ శాఖ కు రూ.80.00 కోట్లు, దానికి అదనముగా SC కార్పోరేషన్ కు రూ.524.20 కోట్లు కేటాయించడమైనది.

గత 18 నెలలలో, రూ.743.35 కోట్లు ఖర్చు తో 3.77 లక్షల విద్యార్ధులకు (2018-19 సంవత్సరం వరకు ఉన్న బకాయిలు కలిపి) చెల్లించడమైనది.

3. సాంఘిక సంక్షేమ వసతి గృహాలు :

i) ప్రీ మెట్రిక్ వసతి గృహాలు

ప్రస్తుతం రాష్ట్రంలో 759 ప్రి మెట్రిక్ వసతి గృహములలో (469 బాలురకు మరియు 290 బాలికలకు) సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణలో 3 నుండి 10 వ తరగతి చదువుచున్న77,478 మంది విద్యార్ధులు వసతి పొందుచున్నారు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చేరిన విద్యార్ధులందరికీ ఉచితంగా వసతి, భోజన సదుపాయాలను సమకూర్చబడతాయి. వారికి 16 రకాల సౌకర్యాలను (Amenities) అందించబడుతుంది అవి నోటు పుస్తకాలు, అధ్యయన సామాగ్రి, దుప్పట్లు, ట్రంకు పెట్టె, ప్లేట్లు, గ్లాసులు కటోర, హవాయ్ చెప్పులు, బెల్ట్, నైట్ వేర్, వ్యాయామం చేసేటప్పుడు ధరించే దుస్తులు,

టవల్స్, తెలుపు మరియు నలుపు బూట్లు దానితో పాటు సాక్స్ లు స్కూల్ బ్యాగ్స్, ఆట వస్తువులు.
ప్రీ మెట్రిక్ హాస్టల్స్ లో డైట్ చార్జీలు నెలకు రూ.1000/- నుండి రూ.1400/- ల వరకు కలవు.

జగనన్న విద్యా కానుక :

సాంఘిక సంక్షేమ హాస్టళ్ల హాస్టల్ విద్యార్ధులకి జగనన్న విద్యా కానుక ద్వారా ఈ క్రింది వస్తువులను అందిస్తారు.

i) మూడు జతల uniform cloth
ii) పాఠ్యపుస్తకములు
iii) నోట్ పుస్తములు
iv) జత బూట్లు
v) రెండు జతల సాక్స్
vi) బెల్ట్
vii) ఒక స్కూల్ బ్యాగ్

II) పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు:

ప్రస్తుతం రాష్ట్రంలో 308 పోస్ట్ మెట్రిక్ వసతి గృహములు (153 బాలురకు మరియు 155 బాలికలకు) సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణలో కలవు ఇందులో ఇంటర్మీడియట్ నుండి PhD వరకు చదువుచున్న 32,498 మంది విద్యార్థులు వసతి పొందుచున్నారు.

గత 18 నెలలలో, రూ.501.12 కోట్లు ఖర్చు తో 1.03 లక్షల విద్యార్ధులకు లబ్ది చేకూర్చడమైనది.

నాడు – నేడు కార్యక్రమము :

నాడు-నేడు 2 వ దశ కార్యక్రమం లో భాగంగా 890 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ భవనాలలో రూ.445.00 కోట్ల అంచనా వ్యయంతో మౌలిక సదుపాయాల మెరుగుదల చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడమైనది.

నాడు-నేడు 2 వ దశ కింద పాఠశాలలతో పాటుగా అదనముగా హాస్టళ్లలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు:

1. మరుగుదొడ్లు మరియు స్నానపు గదులు నిర్మాణం
(బాలుర హాస్టళ్లకు 1:10 నిష్పత్తి మరియు బాలికల హాస్టళ్లకు 1: 6 నిష్పత్తి)
2. విద్యార్థులకు మంచాలు మరియు పరుపులు
3. అసంపూర్తిగా ఉన్న 21 పోస్ట్ మెట్రిక్ హాస్టల్ భవనాలను (బాయ్స్ -8, గర్ల్స్ -13) నాడు నేడు ప్రోగ్రాం ద్వారా చేపట్టుటకు ప్రతిపాదించడమైనది.

వసతి గృహ విద్యార్ధులకు మెరుగైన పౌష్టికాహారం జగనన్న గోరుముద్ద తరహాలో అందించుటకు ప్రతిపాదించడమైనది.

4. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు :

2014 నుండి 2019 వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను తీర్చడానికి 2020-21 లో రూ .93.83 కోట్లు విడుదల చేయడమైనది.

ఇతర పథకాలు

1. ఉచిత విద్యుత్ (జగ్జీవన్ జ్యోతి పథకం) :

ప్రభుత్వం SC కుటుంబాల వారికి ఉచిత విద్యుత్ ను 100 యూనిట్ల నుండి 200 యూనిట్లకు ఆగష్టు 2019 నుండి పెంచటం జరిగింది.

2020-21 సంవత్సరం లో రూ.305.92 కోట్లు బడ్జెట్ కేటాయించడమైనది.

గత 18 నెలలలో, రూ.212.11 కోట్ల ఖర్చు తో 17.44 లక్షల SC కుటుంబాలకు లబ్ది చేకూర్చడమైనది.

2. సంక్షేమం, రక్షణ మరియు సాంఘిక భద్రతా పథకాలు

రెవెన్యూ, పోలీసు, సాంఘిక సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రంలో అత్యాచారాల నిరోధక చట్టం (సవరించిన), 2015 అమలు చేయబడుతుంది. పెరిగిన ఉపశమనం అత్యాచారం యొక్క స్వభావాన్ని బట్టి బాధితులకు / ఆధారపడినవారికి రూ .85,000 / - నుండి రూ .8,25,000 / - వరకు చెల్లించబడుతుంది.

2020-21 లో రూ .25.00 కోట్ల ను కేటాయించారు. ఇందులో అత్యాచార బాధితుల ద్రవ్య ఉపశమనమునకు మరియు ఉచిత న్యాయ సహాయం కోసం రూ. 14.68 కోట్ల ను ఖర్చు చేసారు.

రాష్ట్రంలో (13) స్పెషల్ సెషన్స్ కోర్టులు మరియు (13) మొబైల్ కోర్టులు మరియు (1) ప్రత్యేక కోర్టు పనిచేస్తున్నాయి.

అదేవిధంగా, వెట్టి చాకిరి వ్యవస్థ (నిర్మూలన) చట్టం, 1976, మాన్యువల్ స్కావెంజర్లుగా ఉపాధి నిషేధం మరియు వారి పునరావాస చట్టం, 2013 మరియు ఆంధ్రప్రదేశ్ దేవదాసిల (అంకిత నిషేధ) చట్టం, 1988 కూడా అమలు చేయబడుతున్నాయి.

3. డా.బి.ఆర్.అంబేద్కర్ పార్క్ :

విజయవాడ నగరంలో అతి ప్రధాన ప్రదేశమైన స్వరాజ్ మైదానంలో డాక్టర్ బాబాసాహెబ్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి మరియు పార్క్ అభివృద్ధికి ప్రభుత్వం ఆదేశాలు మరియు మార్గదర్శకాలను జారీ చేసింది. గత ప్రభుత్వం

మారుమూల ప్రాంతంలో విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయించింది. ఏప్రిల్ 14,2022 నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది.

4. సాంప్రదాయ చర్మకారుల కొరకు వైయస్ఆర్ పెన్షన్ :

సాంప్రదాయ చర్మకారుల కార్మికులకు వారి జీవనోపాధి కోసం పించనుగా నెలకు రూ .2250 / - చొప్పున ఆర్థిక సహాయం అందించబడుతుంది. ఈ పథకం SERP ద్వారా అమలు చేయబడుతుంది.

2020-21 మధ్య కాలంలో 29392 మందికి లబ్ది చేకూర్చడం కోసం రూ .100.88 కోట్లు కేటాయించారు

5. డప్పు కళాకారులకు వైయస్ఆర్ పెన్షన్లు:

డప్పు కళాకారులకు జీవనోపాధి కోసం నెలకు రూ .3000 / - పింఛను ఆర్థిక సహాయంగా అందించబడుతుంది. ఈ పథకం SERP ద్వారా అమలు చేయబడుతుంది.

2020-21 మధ్య కాలంలో 41285 మందికి లబ్ది చేకూర్చడం కోసం రూ .100.73 కోట్లు కేటాయించారు.

సి. షెడ్యూల్డ్ కులముల కాంపోనెంట్

షెడ్యూల్డ్ కులముల కాంపోనెంట్ క్రింద మొత్తం జనాభాలో SC,ST జనాభా నిష్పత్తి మేరకు ప్రణాళికలందు నిధులను కేటాయించబడుతుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలు అభివృద్ధి, ఇతర కులాల అభివృద్ధికి మధ్యన ఉన్న అంతరం తగ్గించటం.

ఈ పథకము అమలు పర్యవేక్షణ కొరకు 1) గౌరవ **ముఖ్యమంత్రి అధ్యక్షులుగా ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి రాష్ట్ర కౌన్సిల్** ను 2) గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షులుగా నోడల్ ఏజన్సీ 3) **జిల్లా కలెక్టరు అధ్యక్షులుగా జిల్లా పర్యవేక్షక కమిటి ఏర్పాటు చేయబడినవి.**

ఈ పథకము క్రింద గత 18 నెలలలో 44 శాఖల ద్వారా రూ.22,197.10 కోట్లు ఖర్చు చేయడమైనది. SC లకు మరియు ఇతరులకు మధ్య అభివృద్ధిలో వున్న అంతరం తగ్గించడం కొరకు పథకాలు అమలు చేయబడినవి.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహకారాల సంస్థ ద్వారా నవరత్నాల పథకాలు అమలు చేయబడుచున్నవి: అమ్మఒడి, YSR చేయూత, YSR ఆసరా, YSR పింఛను కానుక (వృద్ధాప్య మరియు వితంతువులకు, ఒంటరి మహిళలకు, డయాలసిస్ రోగులు, దివ్యాంగులు, జాలర్లు, కల్లు గీత కార్మికులు, సాంప్రదాయ చర్మకారులు, డప్పు కళాకారులకు), YSR మత్స్యకార భరోసా, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా దీవెన, YSR సున్నా వడ్డీ, YSR వాహన మిత్ర, జగనన్న చేదోడు, YSR నేతన్న నేస్తం, జగనన్న తోడు మరియు లా నేస్తం.

SC లకు 4 చక్రాల మినీ ట్రక్ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (MDUs) - ప్రత్యేక సంక్షేమ స్వయం ఉపాధి పథకం:

2,300 SC లబ్దిదారులకు స్థిరమైన ఆర్థిక అభివృద్ధి మరియు జీవనోపాధి కల్పించుటకై 4 చక్రాల మినీ ట్రక్ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (MDUs) ప్రత్యేక సంక్షేమ స్వయం ఉపాధి పథకంను అమలు చేయుటకు ప్రభుత్వం G.O.Ms.No.68, సాంఘిక సంక్షేమ శాఖ, తేది: 17-11-2020 ద్వారా మార్గదర్శకాలు విడుదల చేయడమైనది.

ఈ పథకం అమలుకై జిల్లా కలెక్టర్ ల పర్యవేక్షణలో ఇతర జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని అమలు చేయుటకు జిల్లాలలోని SC కార్పోరేషన్ ED లకు ఆదేశాలు జారిచేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

పరిచయం:

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ లో 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు సమాజం లోని అట్టడుగు వర్గాల నుంచి 1,10,000 మంది విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించేందుకు 189 విద్యా సంస్థలను నిర్వహిస్తున్నారు. 75% సీట్లు ఎస్ సిలకు, 12% క్రిస్టియన్లకు, 6 శాతం ఎస్టీ విద్యార్థులకు కేటాయించారు. వీరిలో 66 శాతం మంది బాలికలు.

మౌలిక సదుపాయాలు:

189 పాఠశాలల్లో 181 పాఠశాలలు స్వంత భవనాల్లో పనిచేస్తున్నాయి. మిగిలిన సంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. ఇవి 2021 మార్చి నాటికి పూర్తి అవుతాయి. మరుగుదొడ్లు, స్నానపు గదులు మరియు ఫర్నిచర్ తో సహా మెరుగైన మౌలిక

సదుపాయాల కల్పన కొరకు, నాడు - నేడు పథకం కింద రూ. 90.00 కోట్లు కేటాయించ బడ్డాయి. 60 స్కూళ్లలో సుమారుగా 180 తరగతి గదులు, 230 టాయిలెట్ లు మరియు 230 స్నానపు గదులు, 5 ప్రయోగశాలలు మరియు 8 డార్మిటరీలను అందించడం కొరకు నాబార్డ్-XXV కింద రూ. 50.00 కోట్లు మంజూరు చేయబడ్డాయి.

జగనన్న విద్యా కానుక:

ఈ కార్యక్రమంలో భాగంగా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఉన్న విద్యార్థులందరూ జగనన్న విద్యా కానుక కింద ఒక స్కూలు బ్యాగు, ఒక స్కూల్ బెల్టు, సాక్స్ తో షూ, మూడు జతల యూనిఫారంలు పొందుచున్నారు.

IIT / NEET శిక్షణ:

ఐఐటీలు, ఎన్.ఐటిలు, ట్రిబుల్ ఐటిలు, సెంట్రల్ యూనివర్సిటీలు మరియి అజీమ్ ప్రేమ్ జీ యూనివర్సిటీ వంటి ప్రముఖ సంస్థల్లో 2020లో మునుపెన్నడూ లేని విధంగా 82 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. అంతేకాకుండా, 2020-21 విద్యా సంవత్సరము నుండి క్రొత్తగా విశాఖ, నెల్లూరు, తిరుపతి లలో బాలికలకు విశాఖ, రాజమండ్రి లలో బాలురకు ఐఐటి / నీట్ అకాడమీలను ప్రారంబించాలని సొసైటి పాలక మండలి తీర్మానించింది. ప్రస్తుతమున్న మూడు ఐఐటి / నీట్ అకాడమీలతో కలుపుకొని, ఈ సంస్థలు సుమారు 3,000 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు IIT / NEET ప్రత్యేక కోచింగ్ ఇవ్వనున్నాయి.

ఆవిష్కరణ అవార్డులు:

2019-20 విద్యా సంవత్సరంలో 35 పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేశారు. ఈ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులు అధునాతన రోబోటిక్స్, సెన్సార్లు, 3డీ ప్రింటర్లు తదితర అంశాలలో శిక్షణ పొందుచున్నారు. మన విద్యార్థులు వివిధ జాతీయ, అంతర్జాతీయ ఆవిష్కరణ పోటీల్లో విజయం సాధిస్తున్నారు. రష్యాలోని సోచిలో డీప్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కార్యక్రమానికి భారత్ నుంచి 25 మంది విద్యార్థులను ఎంపిక కాగా, వీరిలో ఇద్దరు ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారు. ఈ ఇద్దరు విద్యార్థులు మన సొసైటీకి చెందినవారు. ఈ ఇద్దరు విద్యార్థులను గౌరవ నీయ లైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రోత్సహించి ఒక్కొక్కరికి రూ.లక్ష నగదు బహుమతి యిచ్చినారు. నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో 2019లో నిర్వహించిన ఏ.టీ.ఎల్ మారథాన్ పోటీలో, మన సొసైటీకి చెందిన విద్యార్థులు రూపొందించిన 12 ప్రాజెక్ట్ లను ఎంపిక చేశారు. 07.12.2020న వెబినార్ ద్వారా జరిగే స్వీడిష్ ఇండియా నోబుల్ మెమోరియల్ వీక్ కార్యక్రమంలో ఉపన్యసించేందుకు గాను విశాఖపట్నంలో చదివే మన విద్యార్థిని ప్రియవర్షిణికి స్వీడన్ ఎంబసీ నుంచి ఆహ్వానం అందింది.

YSR కంటి వెలుగు :

ఈ కార్యక్రమం కింద 95640 విద్యార్ధులకు ప్రాధమిక కంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. 8 ,178 మంది పిల్లలు దృష్టి సమస్యలుఎదుర్కొంటున్నట్లు కనుగొన్నారు . వారికి అవసరమైన వైద్య సహాయం అందిస్తున్నారు.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA): అధ్యక్షా, ధన్యవాదాలు. ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT). స్వాతంత్ర్యానంతరం దేశంలో పేదరికాన్ని రూపుమాపే క్రమంలో పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు సభలోకి వచ్చారు)

కానీ వీటికి కేటాయించే నిధుల్లో అతి తక్కువ మాత్రమే లబ్ధిదారులకు చేకూరుతున్నాయి. సంక్షేమ పథకాల ప్రయోజనం లబ్ధిదారులకు అతి తక్కువగానే చేరుతోంది.

(మేము వాయిదా తీర్మానం ఇచ్చాం, ఏదో ఒకటి చెప్పండి సార్, మేము ప్రతిసారి అడుగుతున్నాం, మీరు వాయిదా వేస్తున్నారు అని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఒక్క నిమిషం వేణుగోపాలకృష్ణగారు. ఈరోజు శాంతిభద్రతల మీద షార్ట్ డిస్కషన్‌లో ప్రభుత్వం పెట్టింది. మీరు వాయిదా తీర్మానం ఇచ్చారు, షార్ట్ నోటీసుల అన్నింటి పైన ప్రభుత్వం రేపు చర్చిస్తుంది.

వాయిదా తీర్మానం

రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి శ్రీ డోలా బాలవీరాంజనేయ స్వామి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(రేపు షార్ట్ నోటీసు డిస్కషన్‌లో చర్చకు పెడతామని మంత్రిగారిని చెప్పమనండి అని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.)

ఇక్కడ నుంచి నేను చెబితే వారు చెప్పినట్టే.

(మీరు చెబితే మంత్రిగారు చెప్పినట్లుగా ఎలా అవుతుంది సర్ అని ప్రతిపక్ష ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.)

అవుతుంది.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA): అధ్యక్షా, ప్రజా సంక్షేమానికి వెచ్చించే ఖర్చులో 16శాతం కూడా లబ్ధిదారులకు చేరటం లేదనేది మాజీ ప్రధానిగారు చేసిన వ్యాఖ్య. దారిద్ర్య నిర్మూలన కోసం ప్రవేశపెట్టిన పలు పథకాలు అవినీతి కారణంగా సత్ఫలితాలు ఇవ్వడం లేదనేది వాస్తవం. అమలులో లోపాలు, నిర్వహణ వైఫల్యాల వల్ల అవినీతి పెరిగిపోయి రక్షిత ప్రయోజనాలు చేకూరడం లేదు. దీనికి ప్రత్యామ్నాయంగా ఏర్పడిందే ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT). అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకతతో సంక్షేమ పథకాలను అందించాలనేది మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వ లక్ష్యం. ప్రభుత్వ సేవల బట్వాడాను మెరుగుపరచడానికి మరియు వాస్తవ లబ్ధిదారులకు మాత్రమే ప్రయోజనాలు చేరేలా కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం ఈ క్రింది విధంగా చర్యలు చేపట్టింది.

ఉ.10.10

అధ్యక్షా, సంతృప్త స్థాయిలో అంటే saturation విధానంతో లబ్ధిదారులకు ప్రయోజనం చేకూర్చాలనే లక్ష్యంతో ఈ డిబిటిని తీసుకురావడం జరిగింది. గతంలో గ్రామస్థాయిలో ఉన్న లబ్ధిదారులకు ఒక ప్రయోజనం కోసం కళ్లు కాయలు కాసేలా అయ్యో ఈ ప్రభుత్వం ద్వారా నాకు ప్రయోజనం చేకూరుతుందా, లేదా, అనేకమంది అధికారుల దగ్గరకు వెళ్లాలా అని అనుకునేవారు. గత పాలకులు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆ కమిటీలలో ఎవరైతే ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికకాబడని వాళ్లను అంటే ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వాళ్లను జన్మభూమి కమిటీల్లోకి తీసుకుని ఒక సామాన్యుడు తనకు కావలసినటువంటి లబ్ధి కోసం అర్ధించేటట్లుగా చేశారు. కానీ మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు గ్రామ స్థాయిలో, వార్డు స్థాయిలో ఒక సేవక వ్యవస్థను తీసుకువచ్చారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రయోజనాలను ప్రతీ పేదవాడికి చేర్చడమే లక్ష్యంగా వాలంటీర్ల వ్యవస్థను, సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగింది. 2000జనాభా ఉన్న గ్రామంలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రత్యక్ష సేవలు అందించడం జరిగింది. ప్రస్తుతం దేశంలో, ప్రపంచంలో కొవిడ్ ఉన్న తరుణంలో సత్ఫలితాలు ఇచ్చినటువంటి డిబిటిని చూశాం. ఇది పరిపాలనా సంస్కరణ. ఈ డిబిటి దశాబ్దంలో వచ్చిన గొప్ప పరిపాలనా సంస్కరణగా చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ప్రభుత్వ సబ్సిడీలు మరియు సహాయాన్ని సమర్థవంతంగా, పటిష్టవంతంగా, పారదర్శకతతో సంక్షేమ పథకాలను అర్హులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి చేర్చే ఒక గొప్ప కార్యక్రమం డిబిటి. కొవిడ్ సమయంలో ప్రజలు ఎక్కడికి వెళ్లకుండా వారి ఖాతాల్లోకే నేరుగా సొమ్మును జమ చేశారు. సంక్షోభ సమయంలో వారి బాధలను తీర్చడం కోసం సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. వారు తీసుకున్న నిర్ణయాల వల్ల ప్రజలకు జరిగిన మేలు మనం చూశాం. ఉదా. పెన్షన్లు ఉన్నాయి. 1వ తారీఖునే ఉదయం 6గం.ల నుంచే పంపిణీ చేసే విధానం చూశాం. వైఎస్ఆర్ ఆసరా ద్వారా సుమారుగా 7,89,476మందికి రూ.6,329కోట్లు లబ్ధి చేకూరింది. వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్

కాపునేస్తం, వైఎస్ఆర్ చేదోడు, వైఎస్ఆర్ వాహనమిత్ర, వైఎస్ఆర్ నేతన్న నేస్తం, వైఎస్ఆర్ మత్స్యకారుల భరోసా, వైఎస్ఆర్ అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక వంటి పథకాలు. ఇమామ్, మౌజమ్‌లకు నెలవారి ఇచ్చినటువంటి లబ్ధి. వైఎస్ఆర్ రైతు భరోసా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ, వైఎస్ఆర్ లా నేస్తం వంటి పథకాలు. డిబిటి ద్వారా విద్యుత్ సబ్సిడీని శ్రీకాకుళం జిల్లాలో అందించడం జరిగింది. తెల్లరేషన్ కార్డుదారులకు కోవిడ్ సమయంలో రూ.1000 నేరుగా వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమం తీసుకున్నప్పుడు ప్రభుత్వం అంటే ఇది కదా అవసరం ఉన్న వారిని ఆదుకోవడానికి నేరుగా ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకతతో కేవలం పేదరికమే ప్రామాణికంగా తీసుకోవాలని ముఖ్యమంత్రిగారు చెబుతారు. మాకు కులాలు, మతాలు, ప్రాంతాలు, పార్టీలు లేవు. పేదవాడు అయితే వారి ఇంటికి ప్రభుత్వ సహాయం అందాలనే లక్ష్యం. ఈ దళారివ్యవస్థ, దోపిడీ వ్యవస్థలకు ఆస్కారం లేకుండా నేరుగా లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందించే ఒక గొప్ప కార్యక్రమం. ఈ డిబిటి ద్వారా పరిపాలన వ్యవస్థలో గొప్ప సంస్కరణ తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి లబ్ధి పొందిన ప్రజలందరి తరఫున ఈ శాఖకు మంత్రిగా ఉన్న నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రజా ప్రయోజనాలను చేకూర్చడంలో ముఖ్యమంత్రిగారు ఈ దేశానికి ఆదర్శవంతులు అయ్యారనడానికి ఏ మాత్రం సందేహం లేదు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా గ్రామంలో సుమారుగా రూ.10000 ఆదాయం ఉన్న వారికి, పట్టణ ప్రాంతంలో రూ.12000 కంటే తక్కువగా ఆదాయం ఉన్న కుటుంబాలకు OAP(Old Age Pension), నేతకారులు, దివ్యాంగులు, వితంతువులు, గీత కారులు, అభయ హస్తం, ట్రాన్స్‌జెండర్స్, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, చెప్పులు కుట్టేవారు, డప్పులు వాయించేవారు, పింఛను .....

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మెంబర్స్ మాట్లాడిన తరవాత Ministers have to reply on that subject. కాబట్టి దయచేసి బిల్లు ఉద్దేశాలు చెప్పి కూర్చుంటే సభ్యులు మాట్లాడిన తరవాత రిప్లై ఇవ్వవచ్చు.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): ధన్యవాదాలు అధ్యక్షా, మన రాష్ట్రానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరవాత మహిళల పట్ల, మహిళల సంక్షేమం పట్ల, మహిళా సాధికారత పట్ల చాలా వినూత్నమైన మార్పులు తీసుకువచ్చారు. మన భారతదేశంలో 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు జరగడం లేదు. అలాగే కొన్ని రాష్ట్రాలలో మహిళలు ముఖ్యమంత్రులుగా కూడా ఉన్నారు. అక్కడ కూడా ఇలాంటి సంక్షేమ పథకాలు లేవు. మహిళలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వాళ్లందరినీ సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడిపించే దిశగా ఈరోజు ముఖ్యమంత్రిగారి

పరిపాలన ఉంది. ఈరోజున ప్రజలందరూ ముఖ్యంగా మహిళలందరూ చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలను చూశాం. ఏ ప్రభుత్వంలో కూడా మహిళా పక్షపాతిగా ఏ ముఖ్యమంత్రి కూడా పనిచెయ్యలేదు. ఈరోజున మన ముఖ్యమంత్రిగారు మహిళా పక్షపాతిగా మహిళల పట్ల తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజలందరూ కూడా చాలా సంతోషంగా ఉంటూ ఆయన పాలన మరింత అవసరమని తెలియజేస్తున్నారు. ఈరోజు రాజకీయంగా మహిళలందరికీ నామినేటెడ్ పదవులలో 50శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అలాగే నామినేటెడ్ పనులలో కూడా 50శాతం రిజర్వేషన్ ఇవ్వడం జరిగింది. మహిళలను ప్రతి సంక్షేమ పథకంలో భాగస్వామ్యులను చేస్తున్నారు. ఈరోజు ఇళ్లు ఇచ్చినా లేదా అమ్మఒడి లాంటి పథకాలు ఇచ్చినా లేదా దిశ చట్టాన్ని తీసుకువచ్చినా లేదా ఆసరా, చేయూత లాంటి పథకాలన్నింటిలో కూడా మహిళలనే భాగస్వామ్యులను చేశారు. ఎందుకంటే మహిళలు కుటుంబ బాధ్యతను ఎంత సక్రమంగా నిర్వర్తించగలరో వాళ్ల బిడ్డల విషయంలో, వాళ్ల ఆర్థిక వ్యవహారాల విషయంలో అన్నింట్లో వాళ్లు చక్కగా తీర్చిదిద్దగలరనే నమ్మకంతో ముఖ్యమంత్రిగారు ప్రతి సంక్షేమ పథకాన్ని కూడా మహిళలకే ఇవ్వడం జరిగింది. ఈ విధంగా సంక్షేమాన్ని మాకు అందించిన ముఖ్యమంత్రి గారికి మహిళలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజున మహిళా సాధికారత అనేది సామాజికంగానే కాకుండా రాజకీయంగా కూడా ఉంది. ముఖ్యంగా ఆయన కేబినెట్‌లో మమ్మల్ని తీసుకున్నారు. ఒక గిరిజన మహిళని ఉపముఖ్యమంత్రిగా చెయ్యడం, మా దళిత మహిళను హోం మినిష్టర్‌ను చెయ్యడం అనేది గర్వించదగిన విషయం.

ఉ.10.20

గతంలో దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు తన కేబినెట్‌లోకి ఒక మహిళను తీసుకొని ఆమెకు హోంశాఖను కేటాయిస్తే, వారి కుమారుడు తండ్రికన్నా రెండు అడుగులు ఎక్కువ వేసి ఒక దళిత మహిళకు హోంశాఖ కేటాయించడం ఒక చరిత్ర. అదేవిధంగా కేబినెట్‌లో కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 60శాతం పైగా కేటాయించి పదవులు ఇచ్చారు. ఆ విధంగా డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆశయాలకు అనుగుణంగా మమ్మల్ని రాజకీయంగా ప్రోత్సహించిన విషయాన్ని మీద్వారా అందరి దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తీసుకొన్న ప్రతి నిర్ణయం చాలా ఆలోచించి తీసుకున్న నిర్ణయంగా కనిపిస్తుంది. ఈ రాష్ట్రంలో ఇంత తక్కువ కాలంలో ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఎలా అందించగలుగుతున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చూస్తే చాలా ఇబ్బందికరంగా ఉంది అంటున్నారు, గత ప్రభుత్వం భారీగా అప్పులు చేయడంతోబాటు అంతకు ముందు రాష్ట్ర విభజన జరగడంవల్ల పలు ఇబ్బందులు ఎదురైనందువల్ల ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఎలా అమలుచేయగలుగుతున్నారని రాష్ట్ర ప్రజలందరూ ఆశ్చర్యం చెందుతున్నారు. ఈరోజు మహిళా సాధికారత సాధించే దిశగా మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ మహిళలను ముందుపెట్టి నడిపిస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సభద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADA RAO) (శ్రీకాకుళం): అధ్యక్షా, ఈరోజు స్వల్పకాలిక చర్చద్వారా ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాల తీరును వివరించేందుకు, మంచిచెడ్డలు వివరించేందుకు ఈ చర్చకు ప్రభుత్వం నిర్ణయించడం చాలా సంతోషం. దీనిద్వారా ప్రజలకు చాలా వివరణలు ఇవ్వాల్సిన అవసరముంది. ఈ అంశం చిన్నదైనా ఒక పార్టీకి ప్రజలిచ్చిన అధికారాన్ని ఏ దిశవైపు తీసుకెళ్లాలనుకుంటున్నది, ఏ లక్ష్యాలను చేరుకోవాలని ప్రయత్నం చేస్తున్నది, అవి రాజ్యాంగబద్ధమైనవా, ఈ సమాజానికి అవసరమైనవా, అవి మన స్థితిగతులను మెరుగుపరచేవా అన్నది దీనిలో ప్రతిబింబిస్తున్నది. చాలా చిన్నగా కనిపిస్తుంది కానీ దీనిని విశ్లేషణ చేస్తే ప్రభుత్వ ఆలోచనా ధోరణి ఇందులో కనిపిస్తుంది. ప్రజలనుంచి ఎన్నికైన ప్రభుత్వాలు రాజ్యాంగ పరిధిలోనే పనిచేయాలి.

రాజ్యాంగంలోని ప్రధానమైన రెండు విషయాల గురించి మాట్లాడినపుడు ముఖ్యంగా ప్రాథమిక హక్కుల గురించి మాట్లాడుకోవాలి. ఏ పౌరుడైనా తనకు రాజ్యాంగంద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులకు భంగం కలిగినపుడు కోర్టులకు వెళతారు. రెండోవి, ఆదేశిక సూత్రాలు. దేశ ప్రజలను ఏ దిశవైపు తీసుకువెళ్లాలనేది ఆదేశిక సూత్రాలలో ఉంటుంది. ఆదేశిక సూత్రాలను పాటించని ప్రభుత్వాలపై పౌరులు కోర్టులకు వెళ్లే అవకాశం లేదు. ఆదేశిక సూత్రాలను ప్రభుత్వాలు పాటించాలి తప్ప పాటించకపోతే వాటిని ప్రశ్నించడానికి పౌరులకు వేరే ఫోరం లేదు. అంతిమ ఫోరం కేవలం ఎన్నికలు మాత్రమే. ఎన్నికలలో తమ చివరి అస్త్రంగా ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ప్రజలకు ఉంది.

భారతదేశంలో విభిన్న సమాజం ఉంది. మనకు 1947లో స్వాతంత్ర్యం వచ్చింది, మన దేశంలో వివిధ మతాలు, కులాలు, వర్గాలు, వృత్తులతోబాటు తారతమ్యాలు కలిగిన ప్రాంతాలున్నాయి. మన దేశంతోబాటు మన రాష్ట్రంలో వ్యత్యాసాలు భారీగా ఉన్న జీవనవిధానాలు, జీవనప్రమాణాలు కలిగిన భిన్నమైన సమాజం మనది. ఇలాంటి స్థితిలో ప్రజాస్వామ్య విధానంలో పరిపాలనలోకి వచ్చిన ప్రభుత్వాలు వీటినన్నింటినీ గమనించి పాలించాల్సిన అవసరముంది. వాటిని పాటించడానికే రాజ్యాంగంలోని ఆదేశికసూత్రాలు మనకు నిర్దేశిస్తుంటాయి. ఆదేశిక సూత్రాలను పాటించి పాలించే ప్రభుత్వం నూరుపాళ్లు రాజ్యాంగ ప్రమాణాలను పాటిస్తున్నట్లుగా, రాజ్యాంగం సూచించిన దిశగా పాలిస్తున్నట్లుగా భావించాల్సి ఉంటుంది. సమాజంలో ఉన్న వ్యత్యాసాలను తగ్గించకపోతే దిగువనున్న వాడు ఎలా పైకి రాగలుగుతాడు? సామాజికంగా గౌరవం దక్కాల్సిన స్థితి వారికి లేకపోతే, వారికి విద్య లేకపోతే, రాజకీయ అవకాశాలు రాకపోతే వారు పైకి ఎలా రాగలుగుతారు? అపుడు సమసమాజ స్థాపన ఎలా జరుగుతుంది? కొద్దిమందికే అనుగుణంగా పనిచేస్తే ఆ పాలన రాజ్యాంగానికి అనుగుణంగా పాలించినట్లు కాదు కదా! ఇలాంటి వర్గాలను గుర్తించడం ఒక అంశమైతే వారికి ప్రభుత్వాలు అందించాలనుకున్న సహాయం అందించడం మరొక అంశం. అది కూడా ఒక పెద్ద సవాలు.

ఈదేశంలో బాగా స్టడీ చేసిన కాగ్ రిపోర్టులు, ప్లానింగ్ కమీషన్ రిపోర్టులు, వివిధ సందర్భాలలో వేసిన కమీషన్ల రిపోర్టులు, పాలించిన నేతలకు వచ్చిన రిపోర్టులు చూస్తే ఏ వర్గానికి చెందాలని మనం బడ్జెట్‌లో కేటాయింపు చేస్తామో అవి అందించలేని నిస్సహాయత మనం చాలా సందర్భాలలో చూశాం. ఈదేశానికి చాలాకాలంపాటు పాలన అందించిన కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానమంత్రిగా ఉన్న రాజీవ్ గాంధీగారు కూడా ఒక సందర్భంలో చెప్పారు. చట్టసభల్లో ఆమోదించి కేటాయించిన నిధులను టార్గెటెడ్ గ్రూప్‌కు కనీసం 15శాతం కూడా అందించలేకపోతున్నామని ఒక సందర్భంలో చెప్పారు. అదొక పెద్ద సవాలుగా మారిన విషయాన్ని గుర్తించారు. నిధులు కేటాయించడమే కాకుండా వారికి అందించడం కూడా ఒక పెద్ద సవాలుగా మారింది. అలాంటి నేపథ్యంలో ఈ రాష్ట్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో ఏర్పడిన ఈరాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నం చాలా గొప్పదని మనం ప్రశంసించాల్సిన అవసరముంది. చాలామంది తెలిసీ తెలియక మాట్లాడుతుంటారు. నిధులను ఊరికే పంచేస్తున్నారు, ఈ రాష్ట్రం మరో వెనెజులా అయిపోతుంది, దివాళా తీస్తుందని చెబుతున్నారు. అలా మాట్లాడేవారికి రాజ్యాంగం గురించి అవగాహన ఉండదు. ఈ సమాజంలోని హెచ్చుతగ్గులు, కన్నీరు, ఆకలి, నిరాశ, నిస్పృహ, ఆవేదన గురించి వారికి స్పృహ ఉండదు. స్వతంత్ర భారతం అందించిన ప్రయోజనాలతో పెద్దవారిగా పెరిగి అంతకు ముందు ఎవరి చెమట చుక్కలతో, ఎవరు రక్తాన్ని చిందిస్తే పైకి వచ్చామో ఆ విషయం మరిచిపోయి నేను పన్ను చెల్లించే డబ్బులు ఎవరికో పంచిపెడుతున్నారని ఆరోపణలు చేసే స్థితికి దిగజారడం చాలా బాధాకరం. ఒక్కోసారి నాయకులు ఇలాంటి కామెంట్లకు భయపడిపోతుంటారు కానీ వెరవకూడదు.

ఉ.10.30

వెరవకూడదంటే ఏమి చేయాలి? అసలు నాయకుడికి తెలియాలి కదా? ఏ వర్గాలున్నాయి, ఏమి కోరుకుంటున్నారు, వాళ్ల కన్నీరు వెనుక ఉన్న గాథలు ఏమిటి, వారి నిస్పృహకు కారణం ఏమిటి అనే విషయాలు తెలియాలి. అందుకోసమే నేనంటాను. జగన్మోహన్ రెడ్డి గారికి అతను చేసిన పాదయాత్ర, అతను చూసిన కన్నీటి గాథలు, అతను చూసిన హెచ్చుతగ్గులు కలిగిన సమాజము, అతను చూసిన ప్రజల జీవన ప్రమాణాలు, ఈరోజు ఈ పరిపాలనలో ఈ పథకాల వెనుక ఈ డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ వెనుక ఈ చిత్తశుద్ధి కలిగిన పరిపాలన వెనుక స్పష్టంగా ఉన్నాయని చెప్పడానికి నేను సందేహించడం లేదని మనవి చేస్తున్నాను.

నాయకులు కూడా రెండు రకాలుగా ఉంటారు. కాదు అనేక రకాలుగా ఉంటారు. కొంత మంది ప్రజల చేత, ప్రజలు మోస్తే, ప్రజల కష్టాలు తెలిసి ఎదిగిన వాళ్లు ఒక రకం ఉంటారు. పత్రికలతో, మీడియాతో, మ్యానిప్యులేషన్స్‌తో ఎదిగి పెద్దగా అయిన వాళ్లు ఇంకో రకం ఉంటారు. ఎప్పటికీ వాళ్లకి ప్రజల స్థితిగతులను అర్థం చేసుకునే అవకాశం ఉండదు. దురదృష్టం. వాళ్లకి ఇల్లాంటివి తెలుసుకోవలసిన అవసరం లేదనే భావన కూడా ఉంటుంది. ఇది ఈజీ మార్గం. 3600 కిలోమీటర్లు

పాదయాత్ర చేయాలంటే అదేమైనా సామాన్యమా? బస్సు ఎక్కిపోవడమా, కారెక్కి పోవడమా? కాదు గదా? కనీసం ఒకటిన్నర సంవత్సరం నడవాలి. ఎండ, వాన, ధూళి, చలి, రోగాలు, అంటు రోగాలు అన్నీ ఉంటాయి. ఇదేమీ చిన్న విషయం కాదు. స్వతంత్ర భారతం గురించి తెలుసుకోవాలంటే ఇలాంటి కన్నీటి గాథలు వినాలంటే ప్రజల్లో తిరగాలి. అటు నుంచి వచ్చిన నాయకుడికి ఎవరికైతే తన చేతికి అధికారం వస్తుందో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగలడని నేను చెబుతున్నాను. మిగతా వాళ్లకు అది తెలియదు. వాళ్లను తప్పని నేను అనను. తప్పో, కాదో నాకు తెలియదు గానీ వాళ్లకు తెలిసే అవకాశం కూడా లేదు. యాక్టివ్ పాలిటిక్స్‌లో నేను 40 సంవత్సరాలున్నాను. ఇవాల్టికి ఈ రాష్ట్రంలో ఉండే కులాలేమిటో, వారి వృత్తులేమిటో కొంత మంది గురించి ఇప్పటికీ నాకు తెలియదు. ఆ స్పృహ కలిగిన వాడిని నేను. అంటే వెతికి తీసే కార్యక్రమం జరుగుతూ ఉండాలి, చూడాలి. దైనందిన ప్రజాస్వామ్య వ్యవస్థలో,దైనందిన జీవితాల్లో వస్తున్న మార్పులను పరిశీలన చేసి అవసరమైతే మార్పులు చేయవలసిన అవసరం ఏ నాయకుడైతే చేస్తాడో అతను విజయవంతం అవుతాడు. ఇది బహుశా గౌరవ జగన్మోహన్ రెడ్డి గారికి తన తండ్రి నుంచి సంక్రమించిన ఒక వారసత్వమైన ప్రజా నాయకత్వం అని నా అభిప్రాయం. ఇదే పద్ధతిలో జగన్మోహన్ రెడ్డి గారి తండ్రి కీర్తిశేషులు రాజశేఖర్ రెడ్డి గారుండేవారు. అతను కూడా ప్రజల నుంచి వచ్చిన వాడు. ఆనాడు రూపొందించిన అనేక కార్యక్రమాలు దేశంలోనూ, విస్తృతమైన సమాజంలో పాపులారిటీని సంపాదించి కొంత మంది జీవన ప్రమాణాలను పెంచగలిగారు. కొంత మంది జీవితాల్లో మార్పులు వచ్చి జన జీవన స్రవంతిలో గొప్ప జీవితాలను సంపాదించగలిగిన పరిస్థితికి దారి తీసింది. అదే ఒరవడిలో ఈనాటి పరిస్థితులకు తగ్గట్టుగా తన ప్రభుత్వాన్ని అందించాలన్న ప్రయత్నం వెనుక తయారు చేసిన కార్యక్రమమే డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ అని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. చాలా మంది చెబుతూ ఉంటారు. అధికారం ఎవరి చేతికి వెళ్లాలి? అంబేడ్కర్ గారు మన రాజ్యాంగం గురించి చెప్పారు. "However good a Constitution may be, if those who are implementing it are not good, it will prove to be bad." ఒక మంచి కానిస్టిట్యూషన్‌ను కలిగి ఉండవచ్చు కానీ ఇది ఇంప్లిమెంటు చేసే వ్యక్తులు గానీ మంచి వాళ్లు కాకపోతే అది చెడ్డ కానిస్టిట్యూషన్ గానే ప్రూవ్ అవుతుందని ఆయన అన్నారు. అదే సమయంలో "However bad a Constitution may be, if those implementing it are good, it will prove to be good." చెత్త కానిస్టిట్యూషన్ అయినా సరే విశాల దృక్పథం కలిగిన వాడి చేతులో అది పడితే అమలు చేసినప్పుడు అది గొప్ప కానిస్టిట్యూషన్ కింద రూపొందించడానికి అవకాశం ఉంది అని గొప్ప నేత అయిన వాడు, అనేక సత్యాలను చూసిన వాడు, ఈ సమాజాన్ని చదివిన వాడు, మనందరికీ ఆదర్శప్రాయుడుగా ఎప్పటికీ పూజిస్తున్న వాడు అంబేడ్కర్ చెప్పిన విషయం ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంటే ఏమి కావాలి. ప్రజలు ఎన్నుకున్న నాయకుడు మంచి వాడు కాకపోతే, విశాల దృక్పథం లేకపోతే, ఇలాంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని పరిపాలన చేసే స్వభావం లేకపోతే ఏదైనా ఫెయిల్ అయిపోతుందని అతను కానిస్టిట్యూషన్ రాసినప్పుడే అది అమలు జరగబోయే తీరు గురించి చెప్పాడు. మనం చాలా సందర్భాల్లో చూశాం. ఒక ప్రోగ్రామ్‌ని ఫ్రేమ్ చేసినప్పుడు కొంతమంది మధ్యవర్తులు చేరడానికి ఉండే లీక్‌లన్నీ

పెట్టడం, కొన్ని చట్టాలు చేసినప్పుడు కొంత మందికి మినహాయింపులు ఇచ్చే పని చేయడం, అన్ని పథకాల్లో మధ్యవర్తులకు ప్రయోజనం కలిగించేలా చేయడం, ఇవన్నీ పాలకుడు చేసిన పనులే కదా? అందుకని ఆనాడే అంబేడ్కర్ చెప్పాడు. ఏ కాన్స్టిట్యూషన్ ఉన్నా సరే పాలన చేసేవాడు విశాల భావం కలిగి ఉండాలి. ఈరాష్ట్రంలో ఇప్పుడు మీరు చూడండి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏమి జరిగింది? మొదటిగా చేసిన పని ఏ పథకానికి ఎవరు అర్హులని గుర్తించడమే కదా పెద్ద ఛాలెంజ్. దీనికి కింద స్థాయిలో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి ఆనెస్ట్‌గా ఎంపిక చేయడం వల్లనే ఈనాడు ఏ పథకాన్ని అమలు చేసినా ఆ పథకాన్ని అందుకుంటున్న లబ్ధిదారుల మీద ఈ రాష్ట్రంలో గానీ, ఈ దేశంలో గానీ, అపోజిషన్స్ గానీ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో లబ్ధిదారుల గురించి గానీ, పథకం గురించి గానీ ఒక్క క్రిటిసిజమ్ కూడా చేయలేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉందంటే అది ముఖ్యమంత్రి గారి గొప్పతనమని నేను అంటాను. వాళ్లు ఆరోపణలు కూడా చేయలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఆరోపణలు చేయమని కాదు నా కోరిక. దృఢ సంకల్పంతో, విశాలమైన దృక్పథంతో రూపకల్పన చేయబడిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దానిని శాచ్యురేషన్ మోడ్ అంటాం. కాకపోతే ఏ ఒక్క అర్హుడైనా ఉంటే అతను ఏ పార్టీవాడో ఏ జెండా కట్టాడో, ఏ రంగు చొక్కా వేయాలో, రేపు మన పార్టీకి ఓటు వేస్తాడా, లేదా, మన చెప్పు చేతల్లో ఉంటాడా, లేదా అని చూడకుండా ఇచ్చే కార్యక్రమం ఈ రాష్ట్రంలో జరుగుతున్నది. నేను గౌరవనీయులైన చంద్రబాబు నాయుడు గారిని విమర్శించాలని కాదు. జన్మభూమి కార్యక్రమంలో మీరు మొట్టమొదటే కొంత మంది వాలంటీర్లను నియమించినప్పుడు టిడిపి పార్టీకి చెందిన కొంత మంది పెద్దలు అపోహ పడ్డారు. విమర్శించారు. ఈరోజుకి కూడా కొంత మంది ప్రజలను నమ్మించాలని ప్రయత్నం చేస్తున్నారు. కంపేరిజన్ మీరు ఒకసారి చూసుకోండి. మీరు ఆనాడు నియమించిన జన్మభూమి కమిటీ సభ్యులు గ్రామాల్లో ఏమి చేసేవాళ్లు? మీ స్ట్రాటజీ ప్రకారం ఏమి చేసారంటే ఈ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి ఎవరు అందుకుంటున్నా మరలా మన పార్టీకి ఓటు వేసే విధంగా చెప్పుచేతల్లో పెట్టుకోవాలన్న లక్ష్యం పెట్టి వాళ్లతో టైఅప్ చేసుకుని ఒకరకంగా స్వేచ్ఛ లేని పరిస్థితులను క్రియేట్ చేశారు. ఆత్మవిశ్వాసంతో ప్రభుత్వం అందించే పథకాన్ని అందుకోలేని పరిస్థితి గ్రామంలో ఉండేది. లేదా ఆ బెనిఫిట్ నుంచి కొంత మొత్తాన్ని మధ్యవర్తులకు అందించే పరిస్థితి ఉండేది. ధైర్యంగా నా ప్రభుత్వం అందించింది అని చెప్పుకుని గౌరవంగా బ్రతికే పరిస్థితి ఉండేది కాదు. ఎప్పుడైనా ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు ఇతరుల చెప్పు చేతల్లో ఉండేలా కానీ, తలవంచుకుని పౌరులు ఉండాలని కోరుకునే ప్రభుత్వాలు ఉంటే నేనేమి అంటానంటే అసలు అలాంటి నాయకులకు ఆత్మవిశ్వాసం లేని వాళ్లని నేను భావిస్తాను. ఎవరు అంత ధైర్యంగా చేయగలరు. ఈ పథకాలు అందుకుని వాళ్ల ప్రమాణాలు పెరగాలని అది ఉంటే చాలు, మిగతా లక్ష్యాలు నాకు లెక్క కాదనే నాయకత్వమే ధైర్యమైనది. ఆత్మ విశ్వాసంతో ఉన్న ధైర్యమైనది. ఆత్మవిశ్వాసం కలిగిన నాయకత్వం అది. ప్రభుత్వాలు అవి. కానీ ఈనాడు సందర్భం వచ్చిందని విమర్శిస్తున్నాను. ఈరోజు మీరు చెప్పలేకపోతున్నారు. ఏ ఒక్క వాలంటీర్‌ని అన్యాయంగా రాజకీయ పార్టీని చూసో, కులాన్ని చూసో, మతాన్ని చూసో ఎంపిక చేసారని అపోజిషన్ కూడా చెప్పలేకపోతున్నది.

ఉ.10.40

అందుకోసం ఈ రాష్ట్రంలో ఎవరు దేనికి అర్హులు అనే ఒక పర్ఫెక్ట్ జాబితా ఇవాళ ప్రభుత్వం దగ్గర ఉంది. అందుకే కదా 18 పథకాలకు మీరు రాజశేఖరరెడ్డి గారి పేరు పెట్టారనో, జగన్మోహన్‌రెడ్డిగారి పేరు పెట్టారనో విమర్శించొచ్చు అది చిన్న విషయం. ఒక పథకానికి ఒక పేరు పెట్టాలి గనుక ఆ నాడు ఆ ప్రభుత్వానికి ఎవరు నాయకులైతే ఆ పథకాన్ని గుర్తించడానికో చెప్పుకోవడానికో సర్క్యులేషన్‌లో ఉండటం కోసం ఒక పేరు పెడతారు తప్ప, అమలు జరిగిన తీరు ప్రభుత్వం తరపున చిత్తశుద్ధినే ఫైనల్‌గా ఎవరైనా ప్రశంసిస్తారు గానీ పేర్లను ఎవరూ పట్టించుకోరు. ఇవాళ ఆ 18 పథకాలు 18 నెలల్లో ఈ రాష్ట్రంలో రూ.67 వేల కోట్లు బ్రోకర్ లేకుండా మధ్యవర్తులు లేకుండా లబ్ధిదారులకు తెలియకుండా, ప్రక్కింటోడికి కూడా తెలియకుండా, భర్తకు కూడా తెలియకుండా, కొడుకులకు తెలియకుండా, కూతుళ్లకు తెలియకుండా, కుయిక్కుమని చెవిలో పడిన సెల్ శబ్దం తప్ప, మరొకళ్లకు తెలియకుండా సైలెంట్‌గా ప్రభుత్వం అందించే కార్యక్రమంగా మారిపోయింది. దీనివల్ల ఎన్ని రకాల అడ్వాంటేజెస్ వచ్చాయో మనం గమనించాలి. ఇది చిన్న పథకం కావచ్చు. చర్చకు చిన్న అంశం కావచ్చుగానీ మహిళలను టార్గెట్‌గా పెట్టుకుని ప్రభుత్వం ఈ పథకాలన్నీ ప్రవేశపెట్టడం జరిగింది. కుటుంబంలో ఉండే మహిళకు అందించడం ద్వారా ఆమె ప్రధాన పాత్రను పోషించే విధంగా చూశాము. ఈ విధానం ఎప్పటిది అధ్యక్షా? నిజానికి మొట్టమొదట ఇల్లు ఇచ్చేటప్పుడు రాజశేఖరరెడ్డిగారు తీసుకున్న నిర్ణయమిది. ఒక కుటుంబంలో ఉన్న యజమాని వ్యసనపరుడైతే, ఆలోచన పరుడు కానప్పుడు, మన అధ్యయనంలో కుటుంబంలో ఉండే ఇంటి యజమాని అయిన మొగుడు, కొంత బాధ్యతగా వ్యవహరించడంలేదు, ఆస్తి పరంగా భూమినిచ్చినా, ఇల్లు ఇచ్చినా, ఇల్లాలి పేరున పెడదామనే కాన్సెప్ట్‌ను తీసుకుని ఆయన అమలు చేశారు. ఆ కాన్సెప్టు క్లిక్ అయ్యింది. ఇంటికి యజమాని ఎవరైయ్యారంటే ఆ ఇంటి ఇల్లాలు. తద్వారా ఆ ఇంటి ఇల్లాలి గౌరవం పెరిగింది. కుటుంబం మీద ఆమె ఆధిపత్యం వచ్చింది. మనం చేసిన అధ్యయనంలో తేలింది ఏమిటి? ఒక కుటుంబాన్ని ముందుకు తీసుకువెళ్లడంలో ఇంటి ఇల్లాలు బాధ్యతాయుతంగా ఉంటుంది. తన తర్వాత తన సంతానాన్ని కుటుంబ సభ్యులను చివరిదాకా తెగించి భవిష్యత్తు కోసం ప్రయత్నం చేస్తుంది. తాను ఆకలిగా ఉండటానికి సిద్ధపడుతుంది. తాను పస్తులుంటుంది కానీ కుటుంబ సభ్యుల కడుపు నింపుతుందనేది రుజువైయ్యింది. అందుకే ఈనాడు జగన్‌మోహన్‌రెడ్డిగారు ఈ ప్రభుత్వ అధినేత ఆ కాన్సెప్ట్‌ని చాలా పెద్దఎత్తున తీసుకువెళ్లడం జరిగింది. ఏదో చాలా మంది అనుకుంటారు ఓట్లని. ఓట్లా.. ఓట్ల కోసం ఇటువంటి పథకాలను అమలు చేస్తున్నారని అనుకుంటారు. ఓట్ల కోసం అనుకోవడానికి ఇప్పుడు ఎలక్షన్స్ ఉన్నాయాండి? ఈ రాష్ట్రంలో విమర్శ చేస్తున్న విమర్శకులందర్నీ నేను అడుగుతున్నాను. ఇప్పుడేమైనా ఎన్నికలకు వెళుతున్నామా? ఇది ఎన్నికల సంవత్సరమా? ఎన్నికల సంవత్సరంలో అమలు చేసే పథకాలా ఇవి? నిన్నే కదా ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం వచ్చిన 12 నెలలకే కదా ఈ రాష్ట్రంలోనూ ప్రపంచంలోనూ కరోనా వచ్చింది. మొత్తం రాష్ట్ర ఆదాయమంతా, ప్రపంచంలోని అన్ని ప్రభుత్వాల

ఆదాయాలు కూడా కొట్టుకుపోయాయి. ప్రభుత్వాలు ముందుకు నడవలేని పరిస్థితులు ప్రపంచంలో దాపురించాయి. విమర్శకులారా నేను చెబుతున్నాను, సక్రమంగా ఆలోచించడం ప్రారంభించండి. ఎప్పుడైతే ఒక మంచి పాలకుడు విశాలమైన దృక్పథంతో అమలు చేస్తున్న కార్యక్రమాలను కూడా మీరు విమర్శిస్తే ఏమి చేయాలనే కన్ఫ్యూజన్ ఏర్పడుతుంది. దయచేసి అలాంటి విమర్శలు చేయవద్దని మనవి చేస్తున్నాను. 18 నెలల కాలంలో 7 నెలల కాలం కరోనా. రాష్ట్రానికి ఆదాయం లేదు. అప్పు చేశారని ఒకరంటారు. ఏం చేయాలంటారు? బీదవాళ్ల కడుపు నింపడానికి వారి కన్నీళ్లను తుడవడానికి, వారి పిల్లల్ని చదివించడానికి వారు గౌరవంగా సమాజంలో బ్రతకడానికి, ఒక ప్రభుత్వ అధినేత ఒక మంచి పరిపాలనను అందిస్తే అది తప్పని చెప్పాలనుకుంటున్నారా? అది మోసమని చెప్పాలనుకుంటున్నారా? పోనీ అలా చెప్పండి, ఇది ఒద్దని చెప్పండి, ఒద్దని చెబితే కాన్స్టిట్యూషనల్ రెస్పాన్స్‌బిలిటీని మీరు discharge చేసినట్లేనా, ఒప్పుకోండి. కాన్స్టిట్యూషనల్ రెస్పాన్స్‌బిలిటీని మీరు discharge చేయలేరు. ఈ సమాజాన్ని ప్రశ్నించలేని సమాజాన్ని కోర్టులో అడగటానికి అవకాశం లేని ఆదేశిక సూత్రాలను మీరెందుకు ప్రశ్నించలేకపోతున్నారు? ప్రశ్నించలేరు గనుక మీరు చేయలేరు. ఇప్పుడు కాన్స్టిట్యూషనల్ స్పిరిట్‌ను అమలు చేస్తున్న ప్రభుత్వాన్ని, అధినేతను విమర్శించడానికి లేక తప్పుడు మార్గాల్లో సమాజానికి ఎక్కించడానికి ప్రయత్నం చేస్తున్నారా? ప్రజాస్వామ్యంలో మీ పద్ధతి అది కావచ్చు. దాని వల్ల పాలనలో అసంతృప్తిని రెచ్చగొట్టడానికి కారణం కావచ్చు. కానీ ఇది ఒక కాన్స్టిట్యూషనల్ రెస్పాన్స్‌బిలిటీని discharge చేయడమే తప్ప ఎన్నికల కోసం తనకు ఓటర్లుగా మిగిలేటి వారు బానిసలుగా ఉండాలను కోవడం కాదనే విషయాన్ని ప్రజలు, విమర్శకులు, విజ్ఞులు గమనించాలని, ఈ విమర్శలను మానుకోవాలని మనవి చేస్తున్నాను.

డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ అనేది చిన్న విషయమేగానీ, ఈనాడు ప్రజలకు ఎంత స్వేచ్ఛ వచ్చింది. గ్రామాల్లో ఎలాంటి పెత్తందారి గ్రామాలు ఉన్నాయి. ఒక చిన్న సహాయం చేస్తేనే సంవత్సరం పొడవునా వాడి ఇంటి దగ్గర పని చేసే పరిస్థితి ఉండేది. నేడు అలాంటి పెత్తందారి వైపు చూడకుండా దర్జాగా వెళ్లిపోయే పరిస్థితి రాష్ట్రంలో ఆ గ్రామాల్లో వస్తే, ఆ పెత్తందారుకి జగన్‌మోహన్‌రెడ్డిగారి మీద కోపం ఉంటుంది. కానీ ఆ బందీని విడుదల చేసిన ప్రభుత్వం ఈ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. ఇక్కడ చాలా మందికి మాకు కూడా ఎక్స్‌పీరియన్స్ ఉంది. బారులు తీరిన జనం ఇప్పుడు మా బంగళాల దగ్గర లేరు. ప్రభుత్వ నిర్ణయాన్ని అమలు చేసే పని ఒక చిన్న వాలెంటరీ దర్జాగా చేసేస్తున్నాడు. చాలా మందికి ఇది బాధగానే ఉంది. అమ్మో ఇది మన చేతుల్లో నుంచి దాటిపోతోందని. కానీ దానికి ఎంత ధైర్యం కావాలి, ఒక ప్రభుత్వానికి ఎంత ధైర్యం కావాలి? పార్టీ అధినేతకు ఎంత ధైర్యం కావాలి? అర్థం చేసుకోవాలి. సమాజం, సమాజంలో ఉండే పౌరులు దీనిని అర్థం చేసుకోకపోతే, ఇలాంటి విశాల దృక్పథంతో అమలు చేస్తున్న కార్యక్రమాలను మీరు డిస్రైడ్ చేస్తే ఎవరు నష్టపోతారు? 70 శాతంగా ఉన్న అల్పసంఖ్యాకవర్గాలు, వెనుకబడిన తరగతుల వారు, షెడ్యూల్డ్ క్యాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్, ఇతర ఉన్నత కులాల్లో ఉన్న అల్పాదాయ వర్గాల వారు, వారు నష్టపోతారని నేను మనవి చేస్తున్నాను. ఇందులో తప్పులుంటే చెప్పండి సరిదిద్దే ప్రయత్నం చేద్దాం. ప్రభుత్వాన్ని చేయమని చెబుదాం. ఇష్టం వచ్చినట్లు

తెలియకుండా విమర్శలు చేసేస్తే, ఇది ప్రజలు ఆమోదించరని తెలిస్తే తర్వాత వచ్చిన ప్రభుత్వాలు, తర్వాత వచ్చిన పాలకులకు ఇలాంటి ఎక్స్‌పరిమెంట్లు మంచిది కాదనే సిగ్నల్ వెళ్లితే, ఎవరికి నష్టం? దీనిని ధనవంతులు వేరే విధంగా ప్రమోట్ చేస్తుంటారు. దీనిని గొప్పవాళ్లు, గొప్పవాళ్లన్న పేరుతో నాటకాలాడుతున్నవాళ్లు గొప్పగా దీనిని పత్రికల్లోనూ టీవీలోనూ ప్రాజెక్ట్ చేస్తుంటారు. మన తరఫున మన వాదనగా చెప్పడానికి ఇవన్నీ ఉండవు. పేపర్లు, టీవీలు ఉండవు. మనలాంటి వారి ఆవేదనను వినిపించడానికి ఉండవు. ఆ ధైర్యం ఉండదు. కనీసం ఒక సర్పంచ్ దగ్గరకు పోయి తన ఆవేదనను చెప్పుకోలేని కులాలు, వృత్తులు, బీదలు, వాళ్ల బ్రతుకులు ఎప్పుడు బయటకొస్తాయి? ఎవరో ఒక ప్రభుత్వాధినేత దానిని పట్టుకుంటే అందరం కలిసి విమర్శించి దానిని తీసేసే విధంగా ప్రయత్నం చేస్తే ఫైనల్ లూజర్ ఎవరు? సమాజం అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. మనం ప్రొటెక్ట్ చేయాలి, మనం నిలబడాలి. మనం కాపాడుకోవాలి. ఇది అనేక దశాబ్దాలుగా నా గుండెల్లో ఉన్న ఆవేదన. ఈరోజు ఏదో తాత్కాలికంగా ప్రిపేరై మాట్లాడుతున్నది కాదు. నేనేమి ప్రోగ్రామ్ వైజ్ డీటెయిల్స్‌లోకి వెళ్లను. ఇలాంటిది ఇక్కడ ఉందని చెబుతున్నాను . ఈ సమాజంలో ఉన్న మేధావులకు కూడా చెబుతున్నాను.

మనందరం పూజించే గొప్ప వ్యక్తి కీర్తిశేషులు శ్రీ స్వామీ వివేకానంద ఏమి చెప్పారంటే "ఏ సమాజపు చెమట చుక్కలతో నువ్వు ఉన్నతుడిగా పెరిగావో, నువ్వు అన్ని సంపదలు సంపాదించావో చైతన్యవంతుడవైయ్యావో నువ్వే మళ్లీ ఆ చెమటచుక్కలను చిందించిన వారికి వ్యతిరేకంగా మాట్లాడి వారి అభ్యున్నతికి కృషి చేయలేని నిన్ను పెద్దద్రోహిగా నేను భావిస్తాను" అని చెప్పాడు. ఇవాళ పరిస్థితి అలాగే ఉంది. కొంత మంది ఏమి మాట్లాడతారంటే మేము కట్టిన ట్యాక్స్‌లన్నీ జగన్‌మోహన్‌రెడ్డి పంచేస్తున్నాడు అంటున్నారు. ఎవరికి పంచేస్తున్నాడు? స్వాతంత్ర్యం వచ్చిన డెబ్బైయి, 80 సంవత్సరాలు అయిన తర్వాత కూడా సమాజంలో ఈ వ్యత్యాసాలు ఎందుకు ఉండాలి? తగ్గాయా? కొన్ని రంగాల్లోకి ఇంకా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు వచ్చారా?

ఉ.10.50

ఎందుకు రాలేదు? దీనికి ఎవరు బాధ్యులు? వస్తున్నటువంటి ప్రభుత్వాలు కాదు? ఈ ప్రభుత్వాలకు ఈ బాధ్యత లేదు? పంచేస్తున్నారని అంటున్నారు. ఎవరికి పంచేస్తున్నారు? అందుకోసమే నేను ఒకటే చెబుతున్నాను. ఇది చాలా డిబేటబుల్ అంశం. ఈ విధంగా డైరెక్ట్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఈనాడు చాలా మార్పులు వచ్చినాయి. ఇటీవలే మీరు అమెరికా దేశంలో ఏమి జరిగిందో చూశారు. కరోనా విపత్తుకు అమెరికా దేశం చాలా పెద్దయెత్తున దెబ్బతిన్నది. వాళ్ల ఎకానమి స్టైల్లో కూడా అనౌన్స్ చేసిన ప్రతి కుటుంబం మాగ్జిమం ఖర్చు పెట్టే ఎకానమిని, మనస్తత్వాన్ని డెవలప్ చేశారు. అమెరికా దేశంలో అందుకే సంపాదించిన సంపదను ప్రతి కుటుంబం ప్రతి నెల మ్యాగ్జిమంగా ఖర్చు పెట్టేస్తుంది. ఏమి ఉంచుకోదు. అలాగే అమెరికా దేశ ప్రభుత్వం కూడా వాళ్లను ప్రొటెక్ట్ చేస్తుంది.

అధ్యక్షా, తీరా మొన్న కరోనా పెద్దయెత్తున అమెరికా దేశంలో వస్తే ప్రభుత్వం సహాయం చేయాలనుకుంది. సహాయం చేయాలనుకుంటే వాళ్లకు మెకానిజం లేదు. సహాయం ఎలా అందించాలో తెలియదు. ఏమి చేయాలో తెలియదు. ఫైనల్‌గా అదే గందరగోళ పరిస్థితుల్లో ఎన్నికలు వస్తే అక్కడ ప్రభుత్వంలో ఉండే పార్టీ కొట్టుకుపోయిందని మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇక్కడ చూడండి. అనేక స్థాయిల్లో మనది అంతకంటే తక్కువ ఎకానమీదై ఉండొచ్చు, ఒక రాష్ట్రమే అయి ఉండొచ్చు. ఎనిమిది నెలల కాలంపాటు కొవిడ్ వల్ల ప్రపంచమే స్థంభించి పోతే, ప్రభుత్వాలకు ఆదాయాలు లేకపోతే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అడుగుతున్నాను దేశంలో ఏ ఇతర రాష్ట్రాలతో కంపేర్ చేయండి తెలుస్తుంది. ఉపాధి పోయింది, అందరూ ఇండ్లకు పోయారు, కాళ్లు ముడుచుకుని ఇండ్ల వద్ద కూర్చున్నారు. కానీ ఏ ఒక్క కుటుంబం ఆకలితో, కన్నీరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క కుటుంబం కూడా లేదు. ఇది జగన్మోహన్ రెడ్డి గారి దయవలన అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. (చప్పట్లు) ఎవరినైనా చూపించమనండి? తిండి లేని పేదలకు బియ్యం గింజలిస్తే దివాలా తీస్తామా? వాళ్లకు కడుపు నిండా తిండి పెడితే ఇది వెనిజుల దేశం లాగా అయిపోతుందా? ఏ చెమట చుక్కలతో మనమందరం ఈ సంపదను నిర్మాణం చేశామో, వాళ్లకు ఎనిమిది నెలలు తిండిపెడితే అయిపోయిందా? ఇది సమాజం చూడాలని నేను కోరుతున్నాను. ఒక్కటంటే ఒక్క కుటుంబాన్ని చూపమనండి. నేను అనేక బహిరంగ సభల్లో మాట్లాడుతున్నప్పుడు కూడా చెప్పాను. రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబమైనా ఆకలితో ఉంటే చూపించండి అని చెప్పాను. ఏ ఒక్కరు కూడా ఎవరేమి ఎక్కడికో పోయి ఆకలితో ఉన్నాం, బియ్యం గింజలివ్వమని అడుక్కోలేదు. కానీ గ్రామ వాలంటీర్ అర్హులైన ప్రతి పేదకు ఆ నెలకు అవసరమైన భత్యాన్ని ఇంటికి తీసుకుపోయి అందించాడు. (చప్పట్లు) ఇది దర్జాగా ఉండే అనేక కుటుంబాలకు, సభ్యులకు, పౌరులకు అర్థం కాదు కూడా. ఆకలి అంటే మనకు తెలియదు. రేపు తెల్లవారితే పిల్లవాడికో, మంచం మీద ఉన్నటువంటి తల్లికో, పాల కోసం బాధపడుతున్న చంటి బిడ్డకో వాళ్ల ఆవేదన ధనవంతులుగా పుట్టిన మనకు అర్థం కాదు. ఒక్కటంటే ఒక్క సంఘటన కూడా లేదు. అది చిన్న విజయమా, చెప్పమనండి. నేను అందుకే అంటున్నాను. అందు నిమిత్తం ప్రభుత్వానికి ధనం ఖర్చు అవుతుంది. ఇలాంటి ప్రభుత్వపు నిర్ణయాలు నా ఆర్గ్యుమెంట్ అయితే Constitutional responsibility ని, ఆదేశిక సూత్రాలను పాటిస్తున్న ప్రభుత్వమని నేను అభిప్రాయపడుతున్నాను. చిన్న చిన్న సవరణలో, చిన్న చిన్న మార్పులో, సూచనలో, సలహాలో సభ్యుల నుంచి, రాజకీయ పార్టీల నుంచో, మేధావుల నుంచో వస్తే వాటిని స్వీకరించడానికి ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి. అందుకోసం ఈ DBT (Direct Benefit Transfer) ని మన దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తాన్ని అంటే రూ. 67 వేల కోట్లు 18 నెలల కాలంలో, 18 సంక్షేమ కార్యక్రమాలకు కులం చూడకుండా, మతం చూడకుండా, రాజకీయ పార్టీ చూడకుండా వాడు ఏ వర్గంవాడే అని చూడకుండా, రేపు వాడు ఏ పార్టీకి ఓటు వేస్తాడని కూడా ఆలోచించకుండా వాడి బ్యాంకు అకౌంట్లో చడీ చప్పుడు లేకుండా డబ్బులు పడిపోయేటువంటి మెకానిజమ్‌ను, honesty ని మీరు గమనించాలని ఈ సందర్భంగా మనవి

చేస్తున్నాను. ఇందుకు ప్రభుత్వాధినేతను, మంత్రివర్గాన్ని, ప్రభుత్వాన్ని నడుపుతున్న అధికార యంత్రాంగాన్ని పూర్తిగా నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇంకా అనేక విషయాలు ఉన్నాయి. ఆ డీటైల్స్‌లోకి నేను వెళ్లదలచుకోలేదు, అవసరం కూడా లేదు. ఈ సిస్టమ్ వలన పౌరుల్లో గౌరవం పెరిగింది. నేను ఎవ్వరి వద్ద తలవంచుకుని బతకనక్కర్లేదు, నేను ఎవ్వరికీ బానిసగా ఉండాల్సిన అవసరం లేదు, నాకు అందిన వెల్ఫేర్ స్కీమ్స్ నుంచి మొత్తాన్ని చెల్లించనక్కర్లేదు. నేను గౌరవంగా, ఆత్మ విశ్వాసంతో, ఎవరికీ బానిసగా, ఎవరికీ తలవంచుతూ బతకాల్సిన అవసరం లేదనేటువంటి ఆత్మ గౌరవంతో బతికే పద్ధతి వచ్చింది. పౌరులు అది గమనించారని నేను అనుకుంటున్నాను. ఇప్పుడేమీ ఎన్నికలు లేవు, ఎన్నికల కోసం పంచిపెట్టడం లేదు, మనం కూడా చూశాం, రేపు ఎన్నికలంటే ఆఖరి రోజుకు అకౌంట్లో డబ్బు వేసి, పసుపు కుంకుమ పేరుతో మహిళల బ్యాంకు ఖాతాలకు డబ్బులు వేశారు. ఎవరైనా అడిగారా ఏమిటి? అయితే డబ్బులిస్తే ఓటు వేస్తారని మనం అనుకుంటుంటాం. వాళ్లు మహా మేధావులు. డబ్బు తీసుకున్నారు, తుక్కు తుక్కుగా ఓడించే కార్యక్రమం చేశారు. ఎందుకు అక్కడ ఇచ్చినటువంటి డబ్బు ఓటు కోసం ఇస్తున్నావని తేలిపోయింది, ఇక్కడ ఇస్తున్న డబ్బు నీ కన్నీరు తుడవడానికి, ఆకలి తీర్చడానికి, ఈ సమాజంలో నీ స్టేటస్ పెంచడానికి అన్నది ఉంది. అందుకోసమే ఇది పౌరులు గమనించలేరని ఎవరైనా అనుకుంటే రాజకీయ పార్టీలు పొరపాటు చేసినట్టే అని నేను చెబుతున్నాను. ఇవన్నీ మనం ఎడ్యుకేట్ చేశాం. మనం నేర్పిన విద్యలే. ఇప్పుడు వాళ్లకు అన్నీ తెలిసిపోయినాయి. మనం మాయ చేస్తే ఏవైనా మాయమైపోతాయి. అందుకోసం ఈ సిస్టమ్‌ను ఇంకా ఇంప్రూవ్ చేసి, కరప్షన్‌ను పూర్తిగా eradicate చేస్తే, కరప్షన్ లేని ప్రభుత్వాలను దేశంలో ఎలా ప్రజలు ఆదరిస్తున్నారనేది మనం ఎన్నికల్లో చూస్తున్నాం. నీతివంతంగా పాలకుడు ఉంటే ఆ పాలనను ప్రజలు ఎలా స్వాగతిస్తున్నారో దేశంలో జరుగుతున్నటువంటి ఎన్నికలు, ఫలితాలు చూస్తున్నాం. మార్పు వచ్చింది. ఎడ్యుకేటెడ్ పెరుగుతున్నారు. Illiterate అంతా వయస్సు మళ్లేసింది, వారు గతిస్తున్నారు. అందుకోసమే ఎడ్యుకేటెడ్ సంఖ్య, తెలుసుకునేటువంటి అవకాశం, మీడియా అందుబాటులోకి వచ్చేశాయి. అందుకోసం ఇదే ట్రెండ్‌ను ఈ ప్రభుత్వాధినేత తన ప్రభుత్వాన్ని నడపాలని, మాలాంటి వాళ్లం శక్తివంచన లేకుండా సహాయం చేస్తూనే ఉంటామని, ఈ సమాజంలో ఉండే వ్యత్యాసాలు, ఆవేదనలు తగ్గించడానికి మీరు చేసిన ప్రయత్నం సక్సెస్ అవుతుందని నేను పథకం వారీగా చెప్పాల్సిన అవసరం లేదు. చాలా మంది కుటుంబాల్లో ఆనాడు తెచ్చినటువంటి ఒక పథకం ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపింది. ఆనాడు పేద కుటుంబంలో ఎవరైనా ఉన్నత విద్య చదువుకునేందుకు ఒక పథకం ద్వారా ఆర్థిక సహాయాన్ని డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చేశారు. తద్వారా ఎంతో ప్రయోజనం చేకూరింది. మా దగ్గర చాలా మంది పేద విద్యార్థులు ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం ద్వారా లబ్ధిపొందిన కారణంగా నేడు ఉన్నత స్థితిలో వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మా దగ్గర విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా

ఉండేవాళ్ళు. ఇప్పుడు వాళ్ల పిల్లలు అమెరికాలో, అబ్రాడ్‌లో, చాలా సుదూర ప్రాంతాల్లో ఉన్నత విద్యలు చదువుకుని జీవితంలో స్థిరపడటమే కాకుండా గతంలో వాళ్లు నివశించిన ఇల్లు మారిపోయింది, వాళ్ల ఇంట్లో ఉపయోగించిన వస్తువుల్లో మార్పు వచ్చింది, వాళ్ల living standards పెరిగినాయి, ఆ విధంగానే సమాజం ట్రాన్స్‌ఫార్మ్ అవుతుంది తప్ప మనం మాటలు చెప్పడం వల్ల, honesty లేని పరిపాలన వలన ప్రయోజనం ఉండదని ఈ సందర్భంగా మనవి చేస్తూ ఈ చర్చ పైన మిగతా సభ్యులు మాట్లాడతారు. నా అభిప్రాయాలను చెప్పడానికి అవకాశం ఇచ్చిన మీకు, ఇలాంటి పరిపాలన చేస్తోన్న మీ, మన నాయకుడు, ఈ సభా నాయకుడికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం. (చప్పట్లు)

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఏదైతే డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ స్కీమ్‌పై మనం స్వల్ప వ్యవధి చర్చ క్రింద చర్చించుకుంటున్నామో, దయవుంచి నేను ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇవాళ పేద ప్రజలకు సంక్షేమం అనేది అత్యంత అవసరం, ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాదు, భారతదేశ చరిత్రలోనే సంక్షేమానికి శ్రీకారం చుట్టింది అన్న ఎన్టీ రామారావు గారు, తెలుగుదేశం పార్టీ అనేటువంటి విషయాన్ని నేను ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అయితే నేను ఈ ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే, ఏదైతే పేద ప్రజలకు ఒకప్రక్క సంక్షేమాన్ని అందిస్తూ, మరోప్రక్క భారాన్ని మోపే ప్రక్రియకు శ్రీకారం చుట్టకూడదని కోరుతున్నాను. ఎందుకంటే ఇవాళ ఈ రాష్ట్రంలో ఒక చేత్తో సంక్షేమాన్ని ఇచ్చి పది చేతులతో లాక్కుంటున్న పరిస్థితిని పేద ప్రజలు మా దృష్టికి తెస్తున్నారు. ఎందుకంటే ఆరోజున జగన్మోహన్ రెడ్డి గారు తన పాదయాత్రలో, ఎన్నికల ప్రచారంలో పేదవాడితో ఒక్క రూపాయి భారం మోపనని ఆరోజు ప్రజలకు చెప్పారు. కానీ ఈరోజు చూసినట్లైతే ఇసుక ధరలు ఏ రకంగా పెరిగాయి, కరెంటు ఛార్జీలు ఏ రకంగా పెరిగాయి, సిమెంటు రేట్లు ఏ రకంగా పెరిగాయి, డీజిల్, పెట్రోలు ధరలు పెంచుతూ ఉన్నారు, ఏ రకంగానైతే టోల్ ట్యాక్స్, ఆస్తి పన్ను, రిజిస్ట్రేషన్ ఛార్జీలు ఏ రకంగా పెరుగుతున్నాయంటే ఏదైతే పేదవాడికి సంక్షేమాన్ని అందించడం ఎంత ముఖ్యమో at the same time అతని మీద భారం పడకుండా చూడవల్సిన బాధ్యత కూడా ప్రభుత్వం మీద ఉందని ఈ సందర్భంగా మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అందులో ఇవాళ చాలా పథకాల గురించి డిస్కషన్ నిమిత్తం సభ ముందుంచారు. అయితే ఆయా పథకాల్లో ముఖ్యంగా క్రింద స్థాయిలో ప్రజలు పడుతోన్న ఇబ్బందులు, సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని శాసనసభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం నా బాధ్యత. అందులో ప్రత్యేకించి ఏదైతే వై.ఎస్.ఆర్. ఫించను పథకం అని చెప్పారు. ఆరోజున నెలకు రూ.3వేలకు ఫించను మొత్తం పెంచుతామని ఎన్నికల ప్రచారంలో, పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి గారు చెప్పిన పరిస్థితి అందరికీ తెలుసు.

శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి (SRI BIYYAPU MADHUSUDHAN REDDY) (శ్రీకాళహస్తి): మేనిఫెస్టోలో చూసి వాస్తవాలు చెప్పు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): మీరు మేనిఫెస్టోలో పింఛను మొత్తాన్ని పెంచుకుంటూ పోతామని చెప్పారు. నేను ఉన్న వాస్తవాలే చెబుతున్నాను. అధికారంలోకి వచ్చిన తరవాత ఏదైతే ఆ రూ. 3 వేల ఫించను మొత్తాన్ని పెంచుకుంటూ పోతామని అన్నారు. అందుచేత దాన్ని నాలుగు వాయిదాలుగా రూ. 250/- ల చొప్పున పెంచుతామని అన్నారు. ఆరోజున మేము రూ. 1.50 లక్షల రైతు రుణమాఫీని నాలుగు వాయిదాలు చేస్తే విమర్శించిన వాళ్లు ఆనాడు రూ. 1 వెయ్యిగా ఉన్న పింఛను మొత్తాన్ని నాలుగు వాయిదాలు చేశారు.

ఉ.11.00

ఓకే.. మొదటి వాయిదాను రాజశేఖరరెడ్డి గారి జన్మదినం సందర్భంగా జులై 8వ తేదీన రూ.250 లు పెంచి గతంలో చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన రూ.2000 లకు రూ.250 లను కలిపి రూ.2,250 లుగా ఇచ్చారు. రెండవ సారి 2020 జులై 08వ తారీఖున రెండవ విడద రూ.250 లు పెంచి రూ.2,500గా ఇస్తారేమోనని రాష్ట్రంలో ఎవరైతే వృద్ధులు, దివ్యాంగులు ఉన్నారో వారంతా ఆశతో ఎదురు చూస్తున్నటువంటి పరిస్థితి. ఈ ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే మీరు ఇచ్చిన హామీని నెరవేర్చక పోవడం వలన నెలకు రూ.750 చొప్పున 60 నెలలకు 60X750 చొప్పున ఒక్కొక్క పింఛను దారునకు రూ.45,000 నష్టం వస్తుంది. అధ్యక్షా తమద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమిటంటే మీరు పంచాయితీ కార్యాలయాలకు రంగులు వేసేందుకు, వేసిన రంగులు తొలగించేందుకు ఏవైతే రూ.3,000 ఖర్చు చేశారో ఆ దుబారాను తగ్గించినట్లైతే ఈ పింఛను సొమ్మును ఇవ్వచ్చని తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, గౌరవ సభ్యులు వాస్తవాలు మాట్లాడితే మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. చంద్రబాబు నాయుడు గారు గత ఐదు సంవత్సరాల పరిపాలనా కాలంలో రూ.2,000ల పింఛను ఎప్పుడు ఇచ్చారు అంటే ఎన్నికలకు రెండు నెలల ముందు ఇచ్చారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి సుదీర్ఘ పాదయాత్రలో ఆ పింఛను దారుల పింఛను సొమ్ము పెంచుతాను అని హామీ ఇచ్చిన తరువాత పెంచారు. గౌరవ సభ్యులు ఇంతకు మునుపే పేదవాని తాలూకు అవసరాన్ని గుర్తెరిగి ఏ నాయకుడు అయితే పరిపాలన చేస్తారో ఆ ప్రభుత్వం శాశ్వతంగా ఉంటుందని చెప్పారు. మీకు పేద వారి సమస్యలు, విధానాలు తెలియవు. అందుకే ప్రతిపక్షం వారు ధనవంతుల కోసం చూశారు. అందుకే ఈనాటి ప్రతిపక్షం పసుపు కుంకుమఅంటూ ప్రజలకు డబ్బులు ఇస్తే ఓటు వేస్తారని ఊహించారు. అందుకే వారిని అక్కడ కూర్చోపెట్టారు అని గౌరవ సభ్యులు ఇంతకు మునుపే సభలో ఒక సభ్యులు చెప్పారు. చెప్పిన తరువాత కూడా ఈ ప్రతిపక్షానికి పరిపక్వత రావాలి కదా! ఎన్నికల్లో గెలుపొందాలని ఆశించి

ఎన్నికలు సమీపంలో ఉండగా, రెండు నెలల ముందు ఇచ్చారు. అందుకే ఇలా కూర్చున్నామన్న విషయాన్ని గ్రహించాలి కదా ! ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం చేస్తుందేమంటే ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలే కాక బడుగు, బలహీన వర్గాల జీవన, ఆర్థిక విధానాలు పెంపొందాలని, వారికి ఆర్థిక పరిపుష్టి కలగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేస్తుంది. గౌరవ సభ్యులు రామానాయుడు గారు ఏదైనా మాట్లాడవచ్చు కానీ అవి వాస్తవాలు అయి ఉండాలని తమద్వారా తెలియజేసుకుంటున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు తమ స్థానం నుండి లేచి ఇందులో వాస్తవం లేదు అన్నారు.)

అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పవలసిందేమంటే ఎన్నికలకు రెండు నెలలు ముందు నెల పింఛను రూ.2000 చొప్పున ఇచ్చాము మళ్లా మేము అధికారంలోకి వస్తామని అనుకున్నాం కానీ రాలేదు అని చెప్పాల్సి ఉంది. అప్పుడు నిజమే కదా వాస్తవాలు ఒప్పుకున్నారు అనుకుంటాము. వారు అలా చెప్పలేదు అధ్యక్షా. గౌరవ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు, ఎన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగా పేద వారికి న్యాయం చేస్తాం తప్పకుండా జరుగుతుంది, అందులో ఏమాత్రం సందేహం లేదు. కొవిడ్ కారణంగా సమస్యలు తలెత్తి ఉన్నాయి. చెప్పింది చెప్పినట్లుగా త్వరలోనే అమలు చేసే కార్యక్రమం చేపడుతాం. అధ్యక్షా, గౌరవ సభ్యులు రామానాయుడు గారు సభనుండి ప్రజలకు మంచి సందేశం ఇవ్వాలి తప్ప వారి నాయకుడు చంద్రబాబు నాయుడు గారి మెప్పుకోసం మాట్లాడకూడదు. వారి మాటలు నిజమే కదా అన్నట్లు ప్రభుత్వాన్ని ఆలోచింపజేసే విధంగా మాట్లాడాలని తమద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. అంతే కాని అవాకులు, చవాకులు మాట్లాడి సభా సమయాన్ని వృథా చేయవద్దని సభలో కేవలం వాస్తవాలు మాట్లాడాలని ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపట్ల మెరుగైన సలహాలు, సూచనలు ప్రభుత్వానికి అందించినట్లైతే అవి తప్పకుండా స్వీకరిస్తామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

(అంతరాయం)

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (కొడాలి నాని) (SRI KODALI SRIVENKATESWARA RAO) (KODALI NANI): అధ్యక్షా , చంద్రబాబు నాయుడు గారి పార్టీ సభ్యులకు వారు చేపట్టిన పనులను చాలా పెద్దవిగా చేసి మాట్లాడటం, పక్క వారు చేసిన మంచి పనులకు ఏదో విధంగా తూట్లు పొడవడం అబద్ధపు ప్రచారం చేసుకోవడం పూర్తిగా వారికి అలవాటు అయ్యింది. ప్రతిపక్ష సభ్యులు రామానాయుడు గారు పింఛన్ల గురించి మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మొదటి నాలుగు నెలలు నెల పింఛను రూ.200 చొప్పున తదుపరి 54 నెలలు రూ.1000చొప్పున ఇచ్చారు. చివరి రెండు నెలలు నెలకు రూ.2000 పింఛను ఇచ్చారు. ఈ విషయాన్ని రికార్డులు చూసి ప్రతిపక్షం తెలుసుకోవాలి, అందుకు ప్రభుత్వం సహకరించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఈయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్రంలో ఎంతమంది పింఛను

దారులున్నారు, ముఖ్యమంత్రిగా పదవి నుండి వైదొలగే నాటికి నాటికి ఎంతమంది పింఛను దారులు ఉన్నారో తెలుసుకోవాలి. జనవరి 1, 2019 ఎన్నికలు ఇంకా నాలుగు నెలలు ఉందనంగా జన్మభూమి పేరుతో కొత్త పింఛన్‌లు నాలుగు, ఐదు లక్షల మందికి ఇచ్చారు. ఈయన ముఖ్యమంత్రి అయినప్పటినుండి కొత్త పింఛన్లు ఇస్తాను ఇస్తాను అంటూనే నాలుగున్నర సంవత్సరాల్లో నాలుగున్నర లక్షల మందిని తొలగించారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గద్దె రామ్మోహన్ తమ స్థానం నుండి లేచి అవన్నీ సత్యదూరమైన మాటలు అధ్యక్షా, వారిని ఛాలెంజ్ చేస్తున్నాను రమ్మనండి. అవన్నీ సత్యదూరమైన మాటలని తేలితే నోటికి ప్లాస్టర్ వేసుకోమనండి అధ్యక్షా అన్నారు.)

అందుకే రికార్డులు పరిశీలించి చూస్తే తెలుస్తుంది చూడమన్నాను. నోటిమీద ప్లాస్టర్ ఎవరు వేసుకుంటారో నెత్తికి విగ్గు ఎవరికి ఊడుద్దో రికార్డులు పరిశీలిస్తే తెలుస్తుంది అధ్యక్షా. కాబట్టి రికార్డులు వారికి చూపించండి. ఆయన అరవై నెలల్లో ముప్పై వేల కోట్ల రూపాయలు లోపు పేదలకు పింఛన్లు ఇచ్చారు. ఈ రోజు వైఎస్ఆర్ భరోసా అనిచెప్పి జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి రాగానే ఇచ్చిన పింఛను నెలకు రూ.2,250 గా చేశారు. వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, మార్చిలో మరో రూ.250 లు పెంచబోతున్నారు. ఈ ప్రభుత్వానికి మరో నాలుగు లక్షల పింఛన్లు పెరిగాయి. అప్లికేషన్ పెట్టుకున్న నెలలోనే శాంక్షన్ చేసి మరుసటి నెల ఒకటవ తేదీనాటికి పింఛను ఇస్తుంది ఈ ప్రభుత్వం. ఈయన ఇచ్చింది కేవలం ముప్పై వేల కోట్లు మాత్రమే. మేము ఇచ్చాం, మేము ఇచ్చాం అంటూ సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారు. అధ్యక్షా, తెలుగుదేశం ప్రభుత్వం మొదట్లో ఇచ్చిన పింఛను రూ.200లు. రాజశేఖరరెడ్డి గారు 74 లక్షల మందికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్లు ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క పింఛను కూడా పెరగలేదు. ఈయన ముఖ్యమంత్రి అయ్యే నాటికి 17లక్షల పింఛన్లు ఉండగా పనిచేసిన తొమ్మిది సంవత్సరాలలో ఒక్క పింఛను కూడా పెంచలేదు అప్పటి నెల పింఛను రూ.50 మాత్రమే. ఒక విడో పింఛను కావాలని ధరఖాస్తు చేసుకుంటే అప్పటికే పింఛను పొందుతున్న ఒక విడో చనిపోతేనే ఆ స్థానంలో మరో విడో పింఛను ఇచ్చేవారు. వృథాప్య పింఛను కావాలన్నా అలాగే ఎదురు చూడాల్సిందే.

ఉ.11.10

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారి హయాంలో వితంతు పింఛను కావాలంటే అప్పటికే పింఛను పొందుతున్న ఒక వితంతవు చనిపోవాలి, కొత్త వృథాప్య పింఛను కావాలని అప్లికేషన్ పెట్టుకుంటే అప్పటికే కొంతమంది లైన్లో ఉన్నారు, పింఛను పొందుతున్న వృద్ధుల్లో ఒక వృద్ధుడు చచ్చిపోవాలి, ఒక్క పింఛను కూడా పెంచకుండా 17లక్షల పింఛన్లకు ఆయన కేవలం రూ.50లు చొప్పున ఇచ్చారు.

(ప్రతిపక్ష సభ్యులు రూ.75లు ఇచ్చారని అన్నారు)

సిగ్గుండాలి, రూ.75లు అట. రాజశేఖరరెడ్డిగారు వచ్చిన తరవాత నాలుగు నెలలకే శాచురేషన్ అని ఎవరు అప్లికేషన్ పెడితే వాళ్లకు ఇచ్చారు. ఒకవేళ బర్త్ సర్టిఫికెట్లు లేవు అని చెబితే ఎప్పుడో స్వాతంత్ర్యం రాకముందు పుట్టిన వాళ్లు, వాళ్లకు బర్త్ సర్టిఫికేట్లు ఎక్కడినుంచి తెమ్మంటారని ఆయనే డాక్టర్ సర్టిఫికేట్ ఇచ్చి, వాళ్లు 65సంవత్సరాల వయసు దాటిన వాళ్లు అని ఆ రకంగా కూడా పింఛన్లు ఇచ్చారు. 74లక్షల పింఛన్లు. మరి ఆయన కొడుకు ఈనాటి ముఖ్యమంత్రి మన జగన్మోహన్‌రెడ్డిగారు, ఈయన పింఛన్ల కొరకు అప్లై చేసిన రెండు రోజుల్లో పింఛను కార్డు ఇమ్మని, ఒకటవ తేదీనే పింఛను ఇవ్వమని చెబితే, నేడు మన ముఖ్యమంత్రిగారు పింఛన్ల కొరకు లక్ష కోట్లు ఇస్తున్నారు

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబునాయుడుగారు ముష్టి రూ.30,000కోట్లు కూడా ఇవ్వకుండా వాళ్లు, మేము ఒకటి అని ఎట్లా చెబుతారు? కాబట్టి, చంద్రబాబునాయుడుగారు, చంద్రబాబునాయుడుగారి శాసనసభ్యులు మంచిని మంచి అని చెప్పి మెచ్చుకోండి. చేసిన తప్పుల్ని సరిదిద్దుకోండి. నిర్మాణాత్మకమైన సూచనలు ఇవ్వండి. ఏదో ఒకటి చేసేవాళ్ల మీద కూడా మట్టిగెడ్డలు వేయటం, బురద చల్లటం, వాళ్ల ఇష్టమొచ్చినట్టుగా చెబుతున్నారు.

అదేవిధంగా 65సంవత్సరాలు ఉన్న వయసును 60సంవత్సరాలకు తగ్గించడం, 750చదరపు అడుగులు ఉన్న ఇంటిని 1,000చదరపు అడుగులకు పెంచడం, పొలాల విషయంలో కూడా మూడు ఎకరాలు ఉన్న మాగాణిని ఐదు ఎకరాలకు పెంచడం, ఐదు ఎకరాలు ఉన్న మెట్టను పది ఎకరాలకు పెంచడం, కరెంటు బిల్లు కూడా 100 యూనిట్ల నుంచి 200యూనిట్లకు, పింఛనుదారుల అర్హత లిస్ట్ ఎక్కువ చేయాలని, శాసనసభ్యులు వెళ్లి ఈ ఇబ్బంది ఉందని గౌరవ ముఖ్యమంత్రిని ఏది అడిగితే అది ఆయన పెద్ద మనసుతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తుంటే, చంద్రబాబునాయుడుగారి టైంలో పింఛన్ల కొరకు ఇచ్చింది నెలకు కేవలం రూ.490కోట్లు. ఇప్పుడు పింఛన్లకు ఇస్తుంది రూ.1500కోట్లు. డబుల్ చేస్తే రూ.1,000 పెంచితే రూ.1000కోట్లే అవుతుంది.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

సిగ్గు పడండి. అధ్యక్షా, వాళ్లు ఈ చట్ట సభను ఆధారంగా చేసుకుని ఏదో ఒక రకంగా ప్రభుత్వం చేస్తోన్న కార్యక్రమాలను తక్కువ చేసి, నిందలు వేసి, ప్రభుత్వాన్ని భ్రష్టుపట్టించాలనే ప్రయత్నం చేస్తున్నారు. వాళ్లు అసత్యం చెప్పిన ప్రతిసారి మా మంత్రులు, మా శాసనసభ్యులం క్లారిఫికేషన్ ఇవ్వటానికి అవకాశం ఇవ్వమని చెప్పి అడిగితే, ఇటువంటి కార్యక్రమాలు చేస్తోన్న ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి ఈ రకమైన విమర్శలు చేయటం, ఏదో చంద్రబాబునాయుడుగారి మెప్పు కోసం, ఆయన సీట్లు ఇచ్చినా సరే ఈసారి ఎవరూ గెలవరు. డబ్బులు బొక్క,

(సభలో నవ్వులు)

కాబట్టి ఇవన్నీ కూడా పక్కనపెట్టి చంద్రబాబునాయుడుగారు పద్ధాక లేచి చేతులూపడం, బెదిరించడం, ముఖ్యమంత్రిగారు పారిపోతారనడం. రాజశేఖరరెడ్డిగారు ఎప్పుడైనా పారిపోయారా అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఎప్పుడైనా పారిపోయారా? ఈ పారిపోవడాలు గురించి చెప్పాలంటే నేను కూర్చొని లిస్ట్ రాసుకున్నాను. నాలుగే చెబుతాను.

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు పారిపోవటం మొట్టమొదట మొదలుపెట్టింది 1983లో. ఆయన ఓడిపోగానే కాంగ్రెస్ నుంచి తెలుగుదేశంలోకి పారిపోయాడు. రెండవది, చంద్రగిరి నుంచి కుప్పంకు పారిపోయారు.

(ప్రతిపక్ష సభ్యులు ఏంటి సార్ ఇది అన్నారు)

వారికి సిగ్గు ఉండాలి, వారి నాయకుడుకి అంతకన్నా సిగ్గు ఉండాలి. ఓటుకు నోటు కేసులో హైదరాబాదు నుంచి పారిపోయి కాలువ గట్టు మీదకు వచ్చాడు, మళ్లీ కరోనా రాగానే కాలువ గట్టు మీద నుంచి హైదరాబాదులోని అద్దాలమేడకు షిఫ్ట్ అయిపోయాడు. ఇప్పుడు ఢిల్లీ వెళ్లటం లేదు. ఆ మధ్య ఢిల్లీ ఢిల్లీ అన్నారు. మోదీగారి పేరు కూడా ఎత్తడం లేదు. బ్లాక్ డ్రెస్ వేసుకుని, మోదీగారికి ఎలాగూ తెలుగు భాష రాదని ఇక్కడ సందుల గొందుల్లో తిట్టారు. ఢిల్లీ వెళ్లటం మానేశారు.

(ప్రతిపక్ష సభ్యులు ఏంటి సార్ ఇది అన్నారు)

ముసుగేసుకుని వెళ్లి చీకట్లో చిదంబరం గారి కాళ్లు పట్టుకున్నారు. దొరికినవాళ్లందరికీ, ఎవరు కనపడితే వాళ్లకు, ఎవరోఒకరితో పొత్తు లేకుండా ఆయన పోటీ చేయరు. ఎవరు కనపడితే వాళ్లతో పొత్తు పెట్టుకుంటారు. అయిపోయిన తరవాత నా ప్రతిభ వల్లనే గెలిచారు, నన్ను చూసే ఈ రాష్ట్ర ప్రజలు ఓటు వేశారని వాళ్లను ఈడ్చి పెట్టి తంతారు. అదేవిధంగా ఏలేరు స్కామ్‌లో భూ కుంభకోణం. ఇట్లాంటి వాటిలో పారిపోయి 18 స్టేలు తెచ్చుకున్నారు. మొన్న కూడా రాజధానిమీద కేసులు వేస్తే అసలు దీనిమీద ఎవరూ ఆర్డరు చెప్పకూడదు, దీనిమీద ఎంక్వయిరీ వేయకూడదని ఆయకున్న ఉన్న influence తో వ్యవస్థలను ఉపయోగించుకుంటున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ మీ నాయకుడు 16నెలలు జైలులో ఉన్నారు కదండి అన్నారు)

(ఇరు పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం)

(ప్రతిపక్ష సభ్యులంతా పోడియం వద్దకు వచ్చి ఏంటి సార్ ఇంత దారుణంగా మాట్లాడుతున్నారని, మాకు కూడా మైకు ఇవ్వండి అని, తిట్టించాలంటే తిట్టించండి అని, అవినీతి మీద చర్చ పెట్టండని, మీరు కంట్రోల్ చేయండి సార్ అని అన్నారు)

ఆల్మట్టి, బాబ్లీ డ్యామ్‌లు కడుతున్నప్పుడు పారిపోయారు. అందితే కాళ్లు పట్టుకుంటాడు లేకపోతే జుట్టు పట్టుకుంటాడు, లేకపోతే వెన్నుపోటు పొడిచేస్తాడు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులంతా కూర్చోండి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (కొడాలి నాని) (SRI KODALI SRIVENKATESWARA RAO) (KODALI NANI): చంద్రబాబునాయుడుగారంత పారిపోయేటంత వ్యక్తి గాని, దిగజారుడు రాజకీయాలు చేసే వ్యక్తి గాని ఎవరూ లేరు. రాజశేఖరరెడ్డిగారికి గాని, జగన్మోహన్‌రెడ్డిగారికి గాని వాళ్ల రక్తంలోనే పారిపోవడం లేదు. ఇచ్చిన మాట కోసం, పేద ప్రజల కష్టాల కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిగారు. అటువంటి వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి. బయటికెళ్లి ఫేక్ ముఖ్యమంత్రి అని అంటాడట. ఎవడు ఫేక్ ముఖ్యమంత్రి? పార్టీ పెట్టి, ఆనాడు 67మంది శాసనసభ్యులతో ప్రతిపక్ష నాయకుడు అయి, తరవాత 3,648 కిలోమీటర్ల పాదయాత్ర చేసి, నేడు 151సీట్లతో ముఖ్యమంత్రి అయినవారు ఫేకా? పార్టీ పెట్టిన వ్యవస్థాపకుణ్ణి, పిల్లను ఇచ్చిన మామను వెన్నుపోటు పొడిచి, దొంగదారిన, దొడ్డిదారిన అధికారంలోకి వచ్చిన ఈ చంద్రబాబునాయుడు ఫేక్ ముఖ్యమంత్రి. చంద్రబాబునాయుడే ఫేక్ ప్రతిపక్ష నాయకుడు. తెలుగుదేశం పార్టీ ఫేక్ తెలుగుదేశం పార్టీ. చంద్రబాబునాయుడే గాలి ముఖ్యమంత్రి, గాలినాయుడు కూడా.

(ఇరు పక్షాల సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (ఇరు పక్షాల సభ్యులనుద్దేశించి) మీ సీట్లలోకి వెళ్లి మీ వాదనలను బలంగా వినిపించండి. అచ్చెన్నాయుడుగారూ మీ సీట్లలోకి వెళ్లి కూర్చోండి.

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ *** అని గౌరవ సభాపతితో అన్నారు)

అచ్చెన్నాయుడుగారూ దయచేసి మీ సీట్లోకి వెళ్లి మాట్లాడండి. (బెల్) అచ్చెన్నాయుడుగారు మాట్లాడింది ఏదీ రికార్డుల్లోకి వెళ్లడానికి వీల్లేదు, తొలగించండి. Remove from the Records. అచ్చెన్నాయుడుగారూ నేరుగా మెంబర్స్‌తో మాట్లాడకండి. మీరు మైకులో మాత్రమే మాట్లాడండి. దయచేసి కూర్చోండి. మీ సీట్లలోకి వెళ్లి మాట్లాడండి. దయచేసి సభ్యులు కూర్చోవాలి. మీ సీట్లలోకి వెళ్లి అక్కడి నుంచి మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులంతా వాళ్ల సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు)

*** Expunged as ordered by the Chair

ఉ.11.20

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గరకు ఎందుకు వచ్చారో నాకు అర్థం కాలేదు. ఎంతో ప్రజాధరణ కలిగిన, ప్రజలచే ఎన్నుకోబడిన, ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి గారిని ఫేక్ అనే మాటను ప్రతిపక్ష నాయకుడు వాడారు. సభలో చెప్పి బయట ప్రెస్‌మీట్‌లో కూడా ఫేక్ ముఖ్యమంత్రి అని అన్నారు. మా సభ్యులు దానికి వివరణ ఇస్తూ, ఫేక్ అని దేన్ని అంటారో తెలుసా అని, స్వర్గీయ ఎన్టీ రామారావు గారు పెట్టిన పార్టీని ఆయనకు వెన్నుపోటు పొడిచి, పిల్లనిచ్చిన మామ చావుకు కారణమయి ఆయన పార్టీని లాక్కున్నారు మీరు ఫేక్ అని మా సభ్యుడు అన్నారు. సభ్యులు అచ్చెన్నాయుడు గారు ఎవరు పార్టీ మారలేదు అని అంటారు. పార్టీలు మారవచ్చు, సంప్రదాయాలు, గౌరవాలు, పద్ధతులు ఉన్నాయి. వాళ్ల మాదిరి వెన్నుపోట్లు, చంపుకోవడాలు, లాక్కోవడాలు ఎక్కడా లేవే.

(అధికారపక్ష, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం)

మా ముఖ్యమంత్రి గారి చరిత్ర చెబుతాను వినండి. మా ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీలో పార్లమెంట్ సభ్యులుగా ఉండేవారు. వారి తండ్రి గారు చనిపోయిన తరవాత అప్పటి పరిణామాల్లో ఓదార్పు యాత్ర చేస్తున్నప్పుడు, కేంద్రంలో ఉన్న అధిష్టానవర్గం పెట్టిన షరతుకు సమ్మతించని కారణాన, నా ఓదార్పు యాత్ర ఆపను, ప్రజలను వెళ్లి కలుస్తాను, నేను నా తండ్రి ఆత్మకు శాంతి చేకూరేవిధంగా ఓదార్పు యాత్ర చేస్తానని వారు, వారి అమ్మ గారు చెప్పారు. ఆ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీతో విభేదించి, పార్టీని విడిచిపెట్టి, ఎన్నికల్లో పోటీ చేసి పార్లమెంట్ సభ్యులు అయ్యారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

కాంగ్రెస్ పార్టీకి విరుద్ధంగా పోరాడి ఎంపీ అయ్యాడు. పార్టీలో ఉండి, కాంగ్రెస్ పార్టీ ఇస్తానన్న మంత్రి పదవి, గవర్నర్ పదవి తీసుకొనో, వెన్నుపోటు పొడిచో ఇక్కడికి రాలేదు. ఒకసారి ప్రతిపక్ష నాయకులు ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అప్పుడు నేను కాంగ్రెస్ పార్టీలో అధ్యక్షుడిగా ఉన్నాను. వాస్తవాలను వక్రీకరిస్తే, సభకు వచ్చి సత్యదూరమైన మాటలు మాట్లాడరాదు. ఈరోజు నీవు నీ సంతృప్తి కోసం మాట్లాడవచ్చు. కానీ దాన్ని జనం వాస్తవం అని అనుకోరు. అది వాస్తవం కాదని రాష్ట్ర ప్రజలకు తెలుసు. జగన్మోహన్ రెడ్డి గారిని ప్రజలు నమ్మారు కనుకే ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెట్టారు.

ప్రతిపక్ష సభ్యుడు పెన్షన్స్ గురించి ఇందాక మాట్లాడారు. రూ.2,000 పెన్షన్ పెంచుతామని రూ.250 పెంచారని మాట్లాడారు. గత ప్రభుత్వం ఎన్నికల రెండు నెలల ముందు రూ.2,000 పెన్షన్స్ ఇచ్చారు. ఆనాడు ఉన్న పెన్షన్స్ గణాంకాలను ఒకసారి సమీక్షించుకుంటే ఆనాడు రాష్ట్రంలోనున్న పెన్షన్స్ 44 లక్షలు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

అక్టోబర్ 2018 నుంచి మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్రంలో మీరు ఇవ్వని పెన్షన్స్ 44,32,592 ఉన్నాయి, ఇది రికార్డుగా ఉంది. తరవాత మా ప్రభుత్వం వచ్చింది. 65 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు పెన్షన్స్ చేశాం. 61,94,000 పెన్షన్స్‌ను ఇస్తున్నాం. ఇది వాస్తవమా, కాదా, సత్యదూరమైందా! మీరు ఫిబ్రవరి 2019 దాకా రూ.1,000 ఇచ్చి, ఎన్నికల రెండు నెలల ముందు రూ.2,000 ఇచ్చారు. మీ ప్రభుత్వం వచ్చినపుడు నెలకు రూ.450 కోట్లు ఇచ్చేవారు, మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఇప్పుడు ప్రతి నెలకు రూ.1500 కోట్లు ఇస్తున్నాం. ఎన్ని రెట్లు పెరిగిందో గమనించాలి. రూ.250 పెరగడమే కాకుండా, పెన్షన్ తాలూకు సంఖ్య ఎంత పెరిగిందో ఆలోచించండి.

వివరాలు సభ్యులు చెప్పడం వేరు, మంత్రులు చెప్పడం వేరు. రికార్డు ప్రకారం, అధికారపూర్వకంగా, పూర్తి సమాచారంతో మంత్రులు మాట్లాడతారు. ఇదేం ఫేక్ కాదే!

('చంద్రబాబు నాయుడు గారు ఫేక్ నాయుడు' అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) గారు అన్నారు)

చంద్రబాబు నాయుడు గారు మాట్లాడే మాటలు ఫేక్, ఆయనకు ఫేక్ అనడం బాగా అలవాటు అయింది, ఎందుకంటే ఆయన ఫేక్ కాబట్టి అందర్నీ ఫేక్ అంటుంటారు. ఒక వేలు మాకు చూపిస్తే నాలుగు వేళ్లు మీ వైపు (ప్రతిపక్ష నాయకుడు) చూపుతాయి. చంద్రబాబు నాయుడు గారు ఒక వేలు మాకు చూపెట్టి నాలుగు వేళ్లు మీరు చూపించుకోవద్దండి. ఒక చరిత్రకారుడికి ఒక చరిత్రకారుడిగా ఉండి వేలు చూపిస్తే పరవాలేదు కానీ మీ చరిత్ర అంతా కూడా మోసం, దగా, వెన్నుపోటుతో ఉంది.

గత ఐదు సంవత్సరాల్లో మీరు ఏమి చెప్పారు నేను అనుభవజ్ఞున్ని నాకు ఒక అవకాశం ఇవ్వండి, ఈ రాష్ట్రం పాపలా ఉన్న బిడ్డ, ఈ బిడ్డను కాపాడతానని అధికారంలోకి వచ్చి ఏంచేశారు, ఆ బిడ్డను పురిట్లోనే చంపేశారు. ఈ రాష్ట్రం ఆర్థికంగా ఛిన్నాభిన్నమైన విషయం మీకు తెలియదా? మీకు అవకాశం ఇస్తే ఎంత అవినీతి జరిగిందో తెలియదా? గతంలో మూడు దఫాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు, ఒక్కటంటే ఒక్క కార్యక్రమం చేశారా, నా పేటెంట్ ఇది, ఈ కార్యక్రమం నాది అనే కార్యక్రమం ఒక్కటైనా ఉందా?

(షేం..షేం.. బాబు అని అధికారపక్ష సభ్యులు అన్నారు)

ఆనాడు ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారు మేనిఫెస్టోలో పెడతామని చెప్పారు, కేంద్రంలో అప్పుడున్న నాయకత్వం ఒప్పుకోలేదు. మీరు ఒక్కరే పెడితే ఎలా దేశమంతా

పెట్టాలి. మీరు పెట్టి దేశంలో పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీకి అప్రతిష్ఠ వస్తుంది, కనుక మేము ఒప్పుకోమని అన్నారు. రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా ఢిల్లీకి పోయి హైకమాండ్‌ను ఒప్పించి, అది ఫెయిల్ అయితే నేను ముఖ్యమంత్రిగా రాజీనామా చేస్తానని చెప్పి ఒప్పించి తెచ్చాడు. ఆనాడు తీగలపై బట్టలు ఆరేసుకోవాలి అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు. ఇప్పుడు భారతదేశం అంతా ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని పెడుతుంది. రాజశేఖర్ రెడ్డి గారు ఉచిత విద్యుత్ కార్యక్రమానికి పేటెంట్ అయ్యారు.

ఆరోగ్యశ్రీ కార్యక్రమం వచ్చింది, ఆనాడు ఈ కార్యక్రమం రాజశేఖర్ రెడ్డి గారు తీసుకొచ్చినపుడు దేశంలో అటువంటి కార్యక్రమం ఎక్కడా లేదు. ఈనాడు దేశం మొత్తం అమలు అవుతోంది. ఇవి వాస్తవాలు కాదా! గతంలో మంచి కార్యక్రమాలు చేస్తే కొత్తగా వచ్చిన ప్రభుత్వాలు వాటిని ముట్టుకొనేవి కావు. ముట్టుకుంటే కరెంట్ షాక్ కొట్టేస్తుంది. తీగలపై బట్టలు ఆరేసుకోవచ్చు అన్న చంద్రబాబు నాయుడు గారు ఎందుకు మార్చలేకపోయాడు? ఎందుకంటే అది ప్రజాదారణ పొందిన కార్యక్రమం. ఆ కార్యక్రమం సంక్షేమానికి మారుపేరు. అది రైతులకు జీవనాధారం. డెల్టా ప్రాంతాల్లో ఉన్న రైతులకు కాల్వలతో నీళ్లు వస్తాయి, మెట్ట ప్రాంతంలో ఉన్న రైతులకు ఇబ్బంది వస్తుంది.

ఉ.11.30

మనం ప్రాజెక్టు కట్టాం. ప్రతి సంవత్సరం వాళ్లు కూడా భూమి శిస్తు కడుతున్నారు, కానీ వాళ్లకు జీవనాధారం లేదు కాబట్టి ఉచిత విద్యుత్ పెట్టారాయన. ఇవాళ మా జగన్మోహన్‌రెడ్డిగారు ఆలోచించి మంచి కార్యక్రమాలు పెడుతుంటే, అమ్మఒడి కార్యక్రమం ఎంత ఉపయోగమండి, పిల్లల చదువులు ఎంత పెరిగాయండి, ఇవాళ కార్పొరేట్ స్కూల్స్ నుంచి ప్రభుత్వ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య ఎంత పెరిగిందో ఒక్కసారి చూడమనండి, ఎప్పుడైనా వాళ్లు ఆలోచన చేశారా? ఎంతసేపూ నారాయణ, చైతన్య కార్పొరేట్ కాలేజీల గురించి ఆలోచన చేశారే తప్ప, ప్రభుత్వ కళాశాలలు పెరగాలనే ఆలోచన, ఒక కమిట్‌మెంట్, ఈ రాష్ట్రానికి ఒక asset అవుతుందని వాళ్లు ఎప్పుడైనా ఆలోచన చేశారా? వాళ్లు ఎప్పుడూ ఆలోచించలేదు. ఎందుకంటే వారికి ఆ ఆలోచన లేదు, ఇప్పుడు పోడియం వద్దకు పరిగెత్తు కొని వచ్చి మీరు ఎవరూ పార్టీలు మారలేదా అన్నారు. స్పీకర్‌గారు పార్టీ మారారు, నేను మారాను, మా ముఖ్యమంత్రిగారు మారారు, మేమందరం ఒక పార్టీ కోసం వచ్చాం, తరవాత ఏమి చేశాం? అక్కడ ఆ పార్టీకి రాజీనామా చేసిన తరవాత ప్రజామోదంతో వచ్చాము. మేము ఎవరినీ చీట్ చేయకుండా, ఎవరికీ వెన్నుపోటు పొడవకుండా, ఎవరి చావుకి కారణాలు కాకుండా ఉన్న వ్యక్తులం మేము. వారిలాగా కాదే మేము. ఎందుకు ఇవన్నీ వాళ్లు మాట్లాడతారు? అచ్చెన్నాయుడుగారు మీకు తెలియదా? నువ్వు చంద్రబాబునాయుడుగారి పక్కనే ఉన్నావు నీకు తెలియదా? చంద్రబాబునాయుడుగారి గుణగణాలు అచ్చెన్నాయుడుకు తెలియదా? కాబట్టి నీతిమంతులు, పెద్ద గొప్ప అనుకోకండి, వాళ్లు fake, వాళ్ల జీవితం fake, చంద్రబాబునాయుడుగారి విధానాలు fake, వాళ్లు రాష్ట్రంలో fail అయ్యారు. ఇంకొకసారి

ఎలాగూ ముఖ్యమంత్రి అవ్వరు, వారు ప్రతిపక్షనాయకుడి పదవికి కూడా అనర్హుడనే పరిస్థితికి తీసుకొస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ మీరు కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయారు అన్నారు)

ఆవాళ కాంగ్రెస్ పార్టీలో ఓడిపోయాను అనే చెబుతున్నాను. ఈ రాష్ట్రానికి వైఎస్సార్‌సిపి పార్టీనే శరణ్యమని, జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వం అవసరమని చెప్పి వచ్చాను. నేనే చెబుతున్నాను. అంతేగానీ మీలాగా నేను పెద్ద పుడింగిని అని, ప్రజలు నన్ను మోసం చేశారని నేనేమీ స్టేట్‌మెంట్ ఇవ్వలేదే, చంద్రబాబునాయుడుగారు ఎప్పుడైనా సరే ఆయన తప్పు చేశారని చెప్పారా? ప్రజలు ఆయన్ని మోసం చేశారంట. ప్రజలను నువ్వు మోసం చేసి, దగా చేసి మళ్లీ ప్రజలు ఆయనను మోసం చేశారని అటు నుంచి ఇటు తిరిగి బుకాయిస్తున్నారు. ఎందుకు సార్ ఇది? దయచేసి సభా సమయం వృథా చేయకుండా వాస్తవాలు మాట్లాడండి.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

ఊరికే పుడింగిలా ముందుకు వచ్చి ఏదో ఉద్ధరిద్దామని మాత్రం ప్రయత్నం చేయవద్దని వారిని మీ ద్వారా కోరుతున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): అధ్యక్షా, ఈరోజు ఇక్కడ జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు చూస్తుంటే చాలా బాధగా ఉంది. ఎందుకంటే, నేను రెండోసారి ఈ శాసనసభలో అడుగుపెట్టి ఉండొచ్చు కానీ చదువుకున్నప్పటి నుంచి కూడా ఈ శాసనసభ వ్యవస్థను చూస్తూ ఉన్నాం. ఇంత ఏకపక్షంగా, ఇంత దారుణంగా ఇప్పుడు షార్ట్ నోటీసు డిస్కషన్‌లో మాకు అవకాశం కల్పించి నేను కేవలం మూడు నిమిషాలు మాట్లాడితే, మంత్రులు 54నిమిషాలు మాట్లాడుతూ ఉంటే ఇంత అన్యాయం ఏమిటి? ధర్మాన ప్రసాదరావు గారు గంట సేపు మాట్లాడారు. మేమందరం ప్రశాంతంగా విన్నాం. మళ్లీ మంత్రులు సమాధానం చెబుతారు. మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పథకంలో ఉన్న లోపాల గురించి చెబుతాం. దానిని ఆచరిస్తే వాళ్లకే మంచి జరుగుతుంది లేకపోతే నష్టం జరుగుతుంది. పింఛన్ గురించి చెప్పారు. గతంలో రాజశేఖర్‌రెడ్డిగారు రూ.125లు పెంచితే జగన్మోహన్ రెడ్డిగారు రూ.250పెంచారని. నిన్న ఒక వృద్ధురాలు కనబడి అయ్యా, గతంలో చంద్రబాబునాయుడు గారు పింఛను రూ.2000లు ఇచ్చేవారు, ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డిగారు రూ.2250 ఇస్తున్నారు, అదే మీరు రూ.1000లు పెంచితే మాకు రూ.1250 వచ్చేదని ఆమె చెప్పడం జరిగింది. అంతేగాని వివాదానికి కాదు. వైఎస్సార్ ఆసరా పథకం గురించి చెప్పారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఎవరైనా, ఎక్కడైనా డిబేట్‌ను స్వాగతించాలి. కానీ ఒక డిబేట్‌ను వక్రీకరించాలి అనే దుర్బుద్ధితో డిబేట్ చేస్తే

మాత్రం అది తప్పు అవుతుంది. నేను చెప్పేవి వాస్తవమా, కాదా చెప్పండి. ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు వాళ్లు ఇస్తానన్న పింఛను ఎంతా అన్న సంగతి రాష్ట్రంలో చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్లదాకా ఎవరిని అడిగినా చెబుతారు. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఎన్నికలకు రెండు నెలల ముందు వరకు పింఛను ఎంత వచ్చేది అంటే ప్రతి ఒక్కరి నోట్లో నుంచి వచ్చేది రూ.1000లు అని. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత మొట్టమొదటి నెల నుంచే పింఛను ఎంత వస్తోంది అని అడిగితే రూ.2250లని చెబుతారు.

(బల్లలు చరిచారు)

వాళ్లు ఐదు సంవత్సరాలపాటు పరిపాలన చేసి బాధ్యత తీసుకుంటే నాలుగు సంవత్సరాల పదినెలల పాటు కేవలం రూ.1000లు మాత్రమే ఇస్తూ, ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు మాత్రమే వాళ్లు రూ.2000లు ఇచ్చామని క్రెడిట్ తీసుకునే కార్యక్రమం చేస్తుంటే, నిజంగా దానిని మానవత్వం అంటారా? దానిని మోసమని అంటారు. అక్టోబర్ 2018దాకా ఎన్నికలకు ఆరు నెలల ముందు వీళ్లు ఇచ్చే పింఛన్ల సంఖ్య కేవలం 44,32,592. ఎన్నికలు ఇంకా చాలా దూరం ఉన్నాయి. ఈరోజు 61,94,000మంది పింఛన్లు తీసుకుంటున్నారు. వారి హయాంలో పింఛన్ల బిల్లు మొత్తం చూసుకుంటే నెలకు రూ.500కోట్లు కూడా లేదు. నెలకు పింఛన్ల బిల్లు రూ.500కోట్లు లేని పరిస్థితిలో వారు పాలన సాగించారు. ఈరోజు పింఛన్ల బిల్లు నెలకు రూ.1500కోట్లు వస్తోంది. ఇదీ గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడా. వాళ్లకు ప్రజలు ఎన్నికలు ఉన్నాయంటేనే గుర్తొస్తారు. మనకు ప్రజలు గెలిచిన వెంటనే మొట్టమొదటిరోజు నుంచే గుర్తుకొస్తారని తెలియజేస్తున్నాను. వాళ్ల మాదిరి ఎన్నికలు ఉంటేనే ప్రజలు గుర్తుకొచ్చే పరిస్థితి కాదు మాది. అది వాళ్ల పరిస్థితి కాబట్టే, వాళ్లకు ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పి వాళ్లను ప్రతిపక్షంలో కూర్చోబెట్టారు. ఈరోజు దేవుడి దయతో ప్రజలందరి దీవెనలతో మేమందరం ఇక్కడ కూర్చున్నాం.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): ముఖ్యమంత్రిగారు పింఛన్ల గురించి చెప్పడం జరిగింది. (మైకు కట్ చేయబడింది)

శ్రీ కొలుసు పార్థసారథి (SRI KOLUSU PARTHASARATHI) (పెనమలూరు): రామానాయుడుగారు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డిగారు రూ.125లు పింఛను ఇచ్చారు, జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చిన తరవాత రూ.250లు ఇచ్చారని అన్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు రెండు సంవత్సరాలముందు అసెంబ్లీకి కూతవేటు దూరంలో వైఎస్సార్‌సిపి ప్లీనరీ జరిగినప్పుడు మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.2000లు పింఛను చేస్తామని ప్రకటన చేశారు. జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినప్పుడు గత ప్రభుత్వం దున్నపోతులాగా నిద్రపోతూ కనీసం ఎన్నికల వరకు కూడా స్పందించలేదు. గత

ప్రభుత్వం ఎన్నికల ముందు రూ.2000లు ఇచ్చేసి వాళ్లేదో పొడిచేశారంటున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు రూ.250లే ఇచ్చారని అంటున్నారు.

ఉ.11.40

అధ్యక్షా, తెలుగుదేశంపార్టీ హయాంలో వైఎస్ఆర్ పార్టీకి ఓటు వేశారని చెప్పి లబ్ధిదారులందరినీ తీసేశారు. నేను కలెక్టర్ దగ్గరకు వెళ్లి, ఎమ్‌డిఓల దగ్గరకు వెళితే వాళ్లు మాకు ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయి. జన్మభూమి కమిటీ ఎవరికి సంతకం పెడితే వాళ్లకే పెన్షన్ ఇవ్వాలని రూల్ ఉంది మేము ఏమి చెయ్యలేం అని చేతులెత్తేశారు.

(ఇప్పుడు వాలంటీర్లు సంతకం పెట్టి ఇస్తున్నారు అని ప్రతిపక్షసభ్యులు శ్రీ డోల బాల వీరాంజనేయస్వామి అన్నారు)

ఈరోజు మా ప్రభుత్వం ఏ గ్రామంలో అయితే వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తల, అభిమానుల పెన్షన్ తినేసిందో అదే గ్రామంలో రాజకీయాలు చూడకుండా తెలుగుదేశంపార్టీ ప్రముఖ నాయకుడికి మేము పెన్షన్ ఇచ్చాం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇందాక మా తండ్రి గురించి ఏదో మాట్లాడుతున్నారు. అది నేను ప్రెస్‌లో చెబుదామనుకున్నాను. లక్కీగా ఈరోజు మాట్లాడారు. మీ అనుమతితో అది కూడా మాట్లాడతాను. నిన్న పవన్‌కళ్యాణ్‌గారు ఏదో టూర్ పెట్టుకున్నారు. ఎందుకంటే ఆయనకు ఆరు నెలలకొకసారి ప్రజలు గుర్తుకు వస్తుంటారు. గుర్తుకు వచ్చినప్పుడల్లా డ్యాన్స్ చేస్తుంటారు. అది పక్కన పెడదాం. పెదపూడి అడ్డరోడ్డుకు రోడ్డుకి అటువైపు, ఇటువైపు మా కుటుంబానికి వ్యవసాయ పొలాలు ఉన్నాయి. అక్కడే మాకు పశువుల చావిడి కూడా ఉంది. మా నాన్నగారు ఆరోగ్య సమస్యల వల్ల రాజకీయాలు మానేసి 85సంవత్సరాల వయసులో పొలం కోత కోస్తుంటే అక్కడ ఉన్నారు. దానికి పచ్చపత్రికలు పవన్‌కళ్యాణ్ గురించి ఎదురు చూస్తున్నారు అని రాశారు. చంద్రబాబునాయుడుగారు మా ఇంటిముందు నుంచి వెళుతూ కొంచెం మంచినీళ్లు ఇవ్వమంటే ఇవ్వమా? వారికి మానవత్వం లేదేమో కాని మాకు మానవత్వం ఉంది. మా నాన్నగారు అక్కడ ఉంటే ఈ పచ్చ పత్రకలు ఏమి రాశాయని నేను వాట్సప్‌లో చూపిస్తా.. నా తండ్రి కె.పి.రెడ్డి గారు ప్రభుత్వం గురించి కాని, వైఎస్ఆర్ పార్టీ గురించి కాని ఒక్క మాట మాట్లాడినా వారు ఏ శిక్ష వేస్తే ఆ శిక్షకు నేను రెడీ. మా నాన్నగారు తుఫాను వల్ల రైతులు నష్టపోయారు అని చెప్పారు. అది ఆయన చెప్పడమేమిటి నివర్ తుపానులో రైతులందరూ నష్టపోయారు. వాళ్లని ఆదుకుంటాము అని జగన్మోహన్‌రెడ్డిగారే చెప్పారు. మొలకెత్తిన విత్తనాలను కొంటామన్నారు. (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి)వారి చరిత్రలో, వారి జీవితంలో, వారి బ్రతుకుల్లో ఎప్పుడైనా కొన్నారా అని అడుగుతున్నాను.

(ఇప్పటివరకూ ఇన్సూరెన్స్ కూడా కట్టలేదు అని ప్రతిపక్షసభ్యులు డా.నిమ్మల రామనాయుడు అన్నారు)

రంగుమారిన ధాన్యాన్ని కొంటానని అనౌన్స్ చేశారు. అది మేనిఫెస్టోలో ఎక్కడా చెప్పలేదు. రౌండ్‌టేబుల్ కాన్ఫరెన్స్ పెడతాను రెడ్డిగారు రండి అని పవన్‌కళ్యాణ్ గారు ఆహ్వానిస్తే నేను పార్లమెంటులో వ్యవసాయం గురించి చాలాసార్లు మాట్లాడాను. నేను రాను. ప్రొఫెసర్లు, సైంటిస్టులు చెప్పే మాటలు నిజం కాదు. వేసే విత్తనాలలో తేడా రావాలి అని మా తండ్రి గారు అన్నారు కాని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి ఎక్కడా మాట్లాడలేదు.

(ఇన్సూరెన్స్ ఈరోజుకి కట్టలేదు అని ప్రతిపక్షసభ్యులు డా.నిమ్మల రామనాయుడు అన్నారు)

తెలుగుదేశంపార్టీ హయాంలో రైతులకు అన్యాయం చేశారని రెడ్డిగారు చెప్పారు తప్పితే ఎక్కడా వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడలేదు.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): అధ్యక్షా, పెన్షన్స్ గురించి ఆరోజు 2014 మేనిఫెస్టోలో రూ.1000 ఇస్తామన్నాం. అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.1000 ఇచ్చాం. మేము ఇవ్వనటువంటి హామీ రూ.2000 ఇచ్చాం అది గమనించమని కోరుతున్నాం. నేను సూటిగా జగన్మోహన్‌రెడ్డిగారిని అడిగేది ఏమిటంటే వారు రూ.3000 పెన్షన్ ఇస్తామన్నారు. సంవత్సరానికి రూ.250 పెంచుతామన్నారు. వారు రెండవసారి మాట తప్పారు. వారు ఎప్పటినుంచి రూ.250 పెంచుతారో, ఎప్పటినుంచి రూ.3000లు ఇస్తారో దయుంచి క్లారిఫికేషన్ ఇవ్వండి నెం.1. రెండవది ఇందులో వైఎస్‌ఆర్ ఆసరా పథకం గురించి చెప్పారు. దయుంచి సభ్యులు ఓపికగా వినాలి. ఎందుకంటే శాసనసభలో అర్థవంతమైనటువంటి చర్చ జరిగితే క్రింది స్థాయిలో మేము ప్రతిపక్షశాసనసభ్యులుగా ఉన్నాం. వారి దగ్గర చెప్పుకోలేని ఇబ్బందులు, బాధలు మా దగ్గరకు వస్తాయి. వైఎస్‌ఆర్ ఆసరా పథకానికి ఏప్రిల్ 11వ తేది cut off date పెట్టారు. ఆ డ్వాక్రా సంఘాలు ఏవైతే ఉన్నాయో వారికి కొంతమందికి రూ.50000, కొంతమందికి రూ.10000, కొంతమందికి రూ.5000 అలా మాత్రమే రుణాలు ఉన్నాయి. మొన్న నాకు కరుణ గ్రూప్ రిప్రజెంట్ చేశారు. ఆ కరుణ గ్రూప్ చూస్తే వాళ్లకు లోన్ రూ.10000 మాత్రమే ఉంది. అంటే 10 మందికి ఒకొక్కరికి రూ.1000 మాఫీ అవుతుంది. దానిని నాలుగు వాయిదాలు చేస్తే సంవత్సరానికి రూ.250 మాత్రమే ఆ డ్వాక్రా మహిళకు వస్తుంది. దయుంచి నేను ముఖ్యమంత్రి గారిని కోరేదేమిటంటే గతంలో మేము పసుపు-కుంకుమ నిమిత్తం అందరికీ సమానంగా రూ.21000కోట్లు ఇచ్చాం. కనీసం ఎవరైనా ఏప్రిల్ 11లోపల రుణం ఉండకూడదని సక్రమంగా కట్టి ఆరోజుకు రుణం తగ్గిన వాళ్లకి కూడా మినిమమ్ రూ.2,00,000లకు తక్కువ కాకుండా రుణమాఫీ చెయ్యాలని చెప్పి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాం.

ఈరోజు వైఎస్‌ఆర్ చేయూత అనే పథకాన్ని తీసుకువచ్చారు. అప్పుడు వారికి ప్రజలు 50శాతం ఓట్లతో 151సీట్లు ఇచ్చారు. ఆరోజు పాదయాత్రలో, ఎన్నికల హామీలలో 45 సంవత్సరాలు నిండిన

ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు పెన్షన్ రూ.3000 ఇస్తామని ఆరోజు జగన్మోహన్‌రెడ్డిగారు చాలా క్లియర్‌గా చెప్పారు. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, గౌరవ సభ్యులు రామానాయుడు గారు మాట్లాడుతూ ఎలక్షన్లలో రూ.1000 పెన్షన్ ఇస్తామన్నాం. మాట తప్పకుండా ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నారు. ఎలక్షన్లలో డ్వాక్రా అక్కా-చెల్లెమ్మలకు పూర్తిగా రుణమాఫీ చేస్తామన్న హామీ వారు ఏమి చేశారు? అంతేకాదు వారు పెన్షన్ గురించి చాలా గొప్పగా చెబుతున్నారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు గారు తొమ్మిది సంవత్సరాలలో ఎప్పుడూ అయ్యో ఈ ప్రజలు నాకు తొమ్మిది సంవత్సరాలు అవకాశం ఇచ్చారే కనీసం రూ.50లు ఉన్న వితంతు పెన్షన్‌ను రూ.60లు చేద్దాం, రూ.70లు ఉన్న వృద్ధాప్య పెన్షన్‌ను రూ.75 చేద్దాం అనే ఆలోచన రాలేదు. ఎప్పుడైతే దివంగత నేత రాజశేఖర్‌రెడ్డిగారు పాదయాత్రలో పెన్షన్‌ను రూ.250లు చేస్తాను అని చెప్పారో అది చూసిన తరవాత ఆయన అనుకున్న ప్రకారం అప్పటివరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పెన్షన్ సంఖ్య 14లక్షలు చిల్లర అయితే దానిని 63లక్షలు చేశారు. 5సంవత్సరాల మూడు నెలల కాలంలో 55లక్షల కొత్త పెన్షన్లు రూ.200లు ఇచ్చిన ఘనత రాజశేఖర్‌రెడ్డిగారిది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

వాళ్లకు రూ.1000 పెన్షన్ ఇవ్వాలన్న ఆలోచన ఎప్పుడు వచ్చిందంటే జగన్మోహన్‌రెడ్డిగారు ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వస్తే రూ.750 ఇస్తామని చెప్పిన తరవాత వారికి గత చరిత్ర అంతా ఆవిష్కృతం అయ్యి రూ.750కు రూ.250 చేర్చి రూ.1000 అని చెప్పారు తప్ప వాళ్లకు చిత్తశుద్ధి ఏమాత్రం లేదు. చిత్తశుద్ధి ఉన్నట్లైతే తొమ్మిది సంవత్సరాలు పదవిలో ఉన్నప్పుడా ముఖ్యమంత్రి పెన్షన్ రూ.10 కూడా ఎందుకు పెంచలేదని మీ ద్వారా గౌరవసభ్యులను అడుగుతున్నాను. అదేవిధంగా రామానాయుడు గారు మేము చెప్పిన మాటలన్నీ చేశామని అంటున్నారు. ఎన్నికల్లో చెప్పిన 600 హామీలలో వారు ఏ హామీని పూర్తిగా నేరవేర్చారో చెప్పమనండి. కేవలం పెన్షన్లు తప్ప. ఆ పెన్షన్లు కూడా జగన్మోహన్‌రెడ్డిగారి భయానికి తప్ప మరొకటి కాదు. జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్రలో పెన్షన్ రూ.2000 అని అనౌన్స్ చేసిన వెంటనే మళ్లీ వారికి రూ.2000 గుర్తుకు వచ్చి రెండు నెలలే ఇచ్చారు. కాబట్టి వారికి చిత్తశుద్ధి ఏ విధంగాను లేదు. అవాస్తవాలను మాట్లాడి ఈ సభను తప్పుదోవ పట్టించవద్దని గౌరవసభ్యులకు సవినయంగా తెలియజేసుకుంటున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): అధ్యక్షా, ఈరోజు పెన్షన్స్ గురించి విశ్వరూప్‌గారు ఒకమాట చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వంలో పెన్షన్లు పెరిగాయని ఒప్పుకున్నందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రులు కూడా సభను తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం అన్యాయం. 2015 నవంబర్‌లో 40లక్షలు ఉన్న పెన్షన్లు 2019మే వచ్చే

సమయానికి 54లక్షల 64వేలకు పెరిగాయి. ఆ విషయాన్ని గమనించమని సభ్యులను కోరుతున్నాను. మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి ఆరోజు తండ్రి రూ.125లు పెంచితే కుమారుడు రూ.250లు పెంచారు అని వాస్తవం చెబితే ఎందుకు ఉలికిపాటు వస్తోందో నాకు తెలియడం లేదు. వారు visuals చూపిస్తున్నట్టుగా మాకూ అవకాశం ఇస్తే మేము visuals చూపిస్తాం. ఇక రెండవది వైఎస్ఆర్ చేయూత. ఎన్నికల ప్రచారంలో, ప్రతి సమావేశంలోనూ కూడా 45 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు రూ.3000 పింఛను ఇస్తామని జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పారు. దానితో ఆయనకు 151 సీట్లు ఇచ్చారు. కాని అధికారంలోకి వచ్చాక దానిని చేయూత రూపంలో మార్చి రూ.18,500లు ఇస్తున్నారు. దీనివల్ల ఒక్కొక్క లబ్ధిదారుడు కూడా రూ.17,250లు నష్టపోతున్న విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వైఎస్ఆర్ కాపు నేస్తం అని చెప్పారు. (మైకు కట్ చేయబడింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, వాళ్లకు నిజంగా సత్యదూరమైన మాటలు ఆడడంలో, మోసం చెయ్యడంలో ......నిజంగా అది కరెక్టు కానే కాదు. ఒక పద్ధతి ప్రకారం అసత్యాలు చెప్పడం, మోసం చెయ్యడం ఏమిటిది నాకు అర్థం కావడం లేదు. మేము ఏమి చెప్పాం అనేది ఎన్నికల మేనిఫెస్టోలో క్లియర్ కట్‌గా రాశాం. ఎన్నికల మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్,భగవద్గీతగా చెప్పాం. చెప్పిన తరవాత ప్రతీ పథకం అమలు చేస్తున్నాం. గత సమావేశాలలో ఇదే డిబేట్ జరిగింది. ఇదే డిబేట్ జరిగినపుడు ఇదే టీవీ స్క్రీన్ మీద మేము ఏమి చెప్పాం అని చూపించాం. చూపించిన తరవాత మళ్లీ అదే కార్యక్రమం. మళ్లీ కథ మొదటికి వచ్చి డ్రామా స్టార్ట్.

ఉ.11.50

డ్రామానాయుడు అన్న పేరును యూజ్ చేసుకుంటూ మరలా డ్రామా స్టార్ట్ చేస్తున్నారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులనుంచి అంతరాయం)

(నేను *** అయితే, మీరు *** అని డా. నిమ్మల రామానాయుడు అన్నారు)

డ్రామానాయుడు, నీవు డ్రామాలు ఆడకపోతే ఏమి ఆడుతున్నావు? నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలు మాట్లాడుతున్నారు. నీలాంటి వాడికి మాట్లాడే అధికారం కూడా లేదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రామానాయుడుగారు అన్న మాటలు రికార్డుల నుంచి తొలగించండి.

*** Expunged as ordered by the Chair

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): కావాలని సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. We will move privilege motion against you for intentionally misleading the House.............

MR.SPEAKER: What Ramanaidu said, please remove from the Records.

SRI Y.S.JAGANMOHAN REDDY: Speaker Sir, I am moving privilege motion against Ramanaidu. Intentionally సభను మిస్‌లీడ్ చేసే కార్యక్రమం చేస్తున్నారు, intentionall సత్యదూరమైన మాటలు చెబుతున్నారు, I am moving a privilege motion against Ramanaidu. ఇటువంటి వ్యక్తికి సభలో మాట్లాడే అవకాశం దయచేసి ఇవ్వకండి. కావాలని సత్యదూరమైన మాటలు చెప్పేటప్పుడు, కావాలని మోసం చేసేటప్పుడు, ఒక పద్ధతి ప్రకారం సభను తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేస్తున్నప్పుడు we are not going to entertain this kind of debate. ఇది చాలా తప్పు కూడా. ఇది చాలా తప్పు. ఆయనకు ఇచ్చిన టైం కూడా వేస్ట్. ఆయనకు మాట్లాడే స్వేచ్ఛను దయచేసి ఇవ్వవద్దని విమ్మల్ని కోరుతున్నాను.

(అంతరాయం)

(అధికారపక్ష సభ్యులు ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యుల వైపు వెళ్లి వారితో వాగ్వాదం చేయసాగారు)

(అధ్యక్షా, మేం 35 మందిమి ఎస్సీ, ఎస్టీ సభ్యులం ఉన్నాం, ఆ పార్టీ నుంచి కేవలం బాలాంజనేయస్వామి మాత్రమే ఎస్సీ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారని వెల్‌లో నిలబడి శ్రీ కోనేటి ఆదిమూలం అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభ్యులందరూ తమ తమ స్థానాల్లో కూర్చోవాలి.

(తీవ్ర అంతరాయం)

నేను ప్రకటన చేస్తున్నాను. సభ్యులందరూ కూర్చోండి.

(శ్రీ కోనేటి ఆదిమూలం ప్రధాన ప్రతిపక్ష సభ్యులవైపు వెళ్తుండగా) కోనేటి ఆదిమూలంగారిని ఆపండి.

(తీవ్ర అంతరాయం)

సభ్యులందరూ కూర్చుంటే I will give you the opportunity. Merugu Nagarjuna garu, please go back to your seat. ఆదిమూలం గారూ, మీరు వెనక్కి రండి. Rambabu garu, please send them back. Please go back to your seats. ఆదిమూలం గారూ, మీరు కూర్చోండి. నేను మాట్లాడతాను, మీరు మీ సీట్లకు వెళ్లండి. బాబూరావుగారు, మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. I will give you the opportunity. Please resume your seats.

ఒక్క నిమిషం ఆగండి. ఇపుడు సభను మిస్‌లీడ్ చేస్తూ రామానాయుడుగారు వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన దానికి ముఖ్యమంత్రిగారు ప్రివిలేజ్ నోటీసు మూవ్ చేశారు. I am

referring this issue to the Privileges Committee. వెంటనే దానిపై యాక్షన్ తీసుకుంటాం. సభలో వాస్తవాలు చెప్పాలి. Don't mislead the House, facts only.

(అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఏ రాజకీయ పార్టీకి అయినా...........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు భగవద్గీత అంటే తెలుసా? Don't talk rubbish about Bhagavadgeetha. భగవద్గీత గురించి తెలిస్తే ఆ మాట అనవు. భగవద్గీత అంటే తెలిస్తే ఆ మాట అనవు. అచ్చెన్నాయుడుగారూ, భగవద్గీత, బైబిల్, ఖురాన్ అంటే ఏమిటో వాటి పవిత్రత ఏమిటో మీకు తెలుసా? తెలిస్తే కూర్చోండి. వాటి గురించి మాట్లాడవద్దు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఏ రాజకీయ పార్టీకి అయినా ఎన్నికల ప్రణాళిక ఉంటుంది. ఆ ఎన్నికల ప్రణాళికతో ప్రజలవద్దకు వెళ్లి ఇది మా ఎన్నికల ప్రణాళిక, దీని ప్రకారంగానే మేం రాబోయే కాలంలో పరిపాలన చేస్తామని చెబుతాం. భగవద్గీత పవిత్రత ఏమిటో మీకు తెలుసు. మనం కోర్టులకు వెళ్లినా భగవద్గీత మీద ప్రమాణం చేయమంటారు. అచ్చెన్నాయుడుగారు కోర్టుకు వెళ్లారు కదా, ఆయనకు తెలుసు కదా! భగవద్గీతకు పవిత్రత ఉంది కాబట్టే దానిమీద ప్రమాణం చేయమంటారు. వారి పార్టీ చెప్పింది చేయరు కాబట్టి వారికి అక్కరలేదు. కానీ మా పార్టీకి మా ఎన్నికల ప్రణాళిక మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్. మా పార్టీ అధ్యక్షుడు ఎన్నికలకు ముందు ఎన్నికల ప్రణాళిక ప్రకటించారు. దానిలో చాలా స్పష్టంగా వైఎస్సార్ చేయూత గురించి ఎన్నికల ప్రణాళికలో చెప్పిందే మీకు చెబుతున్నాం, వైఎస్సార్ చేయూత ద్వారా ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కలకు చేయూతగా తోడుగా ఉంటాం. ప్రస్తుత కార్పోరేషన్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ అందరికీ మేలు జరిగేలా, ఏ కొందరికో ఇస్తున్న అది కూడా లంచం ఇవ్వలేదని ఇవ్వని పరిస్థితులు మారుస్తూ అని ఎందుకు పెట్టామంటే అంతకు ముందున్న పరిస్థితులు, జన్మభూమి కమిటీలున్నాయి కాబట్టి. అలాంటి పరిస్థితులు లేకుండా పారదర్శక ప్రమాణాలను తీసుకొస్తాం. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూతద్వారా మొదటి ఏడాది తర్వాత దశలవారీగా రూ.75వేలు ఆయా కార్పోరేషన్ల ద్వారా ఉచితంగా ఇస్తాం. ఇది ఎన్నికల ప్రణాళికలో చెప్పిన మాట. ఆయన దీనిని వక్రీకరించి ముఖ్యమంత్రిగారు చెప్పారు, ఆయన చేయలేదని చెబుతున్నారు. ఇది ఎన్నికల ప్రణాళికలో చెప్పిన మాట. ఈ మాటను చూసి ప్రజలు మాకు ఈ అవకాశాన్ని, గౌరవాన్నీ ఇచ్చారు. ఆయన భగవద్గీత గురించి ఏదో అంటున్నారు. వారికి ఆ పవిత్ర గ్రంథంమీద ఉన్న విశ్వాసమేమిటో తెలుస్తున్నది. ఇపుడు ఆయన అన్న మాటలు సభ్యులందరూ చూశారు. ఈవిధంగా సభను వక్రీకరిస్తూ, ప్రజలను మోసం చేస్తూ ఇలా కార్యక్రమాలు చేస్తున్నారు. మేం ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రకారం 98శాతం కార్యక్రమాలు పూర్తిచేశాం. దీనిని ఆధారం చేసుకొని మా ప్రభుత్వం కార్యక్రమాలు చేస్తుంటే చంద్రబాబు నాయుడుగారు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు

ఈవిధంగాఎన్నికల ప్రణాళికను సభలోకి తీసుకొచ్చి, ఇది మా ఎన్నికల ప్రణాళిక అని చెప్పి కార్యక్రమాలు చేశామని ఎపుడైనా చెప్పారా అని ఒకసారి గుండెమీద చేయి వేసుకొని చెప్పమనండి.

మ.12.00

అతను గానీ అతని తరఫున ఎక్కువగా మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు గారిని గానీ చెప్పమనండి. ఆరోజు మేము చెప్పాము, చేశాము అని చెబుతున్నాము. కానీ వాళ్లు ఎప్పుడూ చేశామని చెప్పలేదు. కానీ మేము ధైర్యంగా ప్రతీ రోజూ ప్రతీ అవసరాన్ని ఇక్కడ గానీ పబ్లిక్ మీటింగులో కానీ నిన్న అనంతపురం వెళ్లాను. ఈ మేనిఫెస్టో కాపీని చూపించాను. ఇది గానీ అమలు జరగకపోతే ఆ ధైర్యం మాకు ఎక్కడి నుంచి వస్తుంది? మా నాయకుడు చేస్తాడు కాబట్టే, మా ప్రభుత్వం చేస్తుంది కాబట్టే ముఖ్యమంత్రి గారికి దీనిపట్ల చిత్తశుద్ధి ఉంది కాబట్టే ఇవాళ మేము ధైర్యంగా ప్రజల ముందుకు వెళ్లి ఇది చూపెట్టి చేస్తున్నాము. ఏరోజైనా తెలుగుదేశం పార్టీ ప్రజల ముందు చెప్పిందా, వాళ్లకు ధైర్యముందా, వారికి ధైర్యం లేదు. ఎప్పుడూ ఇచ్చిన మాట ఒకటి, చేస్తున్నది ఒకటి. మనసులో మాట అనే ఈ పుస్తకం చంద్రబాబు నాయుడు గారు రాసింది, దీని మీద ఒకసారి సభలో చర్చ పెట్టాలి. ఎందుకంటే ఆయన బుద్ధి, ఆయన వ్యవహారశైలి, ఆయన మనసులో ఏముందో, బయటకు ఏ రకంగా ఆయన మాటలు ఉన్నాయో చెప్పాలి. ఎందుకంటే ఉమ్మడి శాసనసభలో దీనిమీద చర్చ జరిగింది. ఆయన మైండ్‌సెట్ దీంట్లో పూర్తిగా ఉంది. చూస్తే ఆశ్చర్యపోతాము. చాలా చాలా పెద్ద పెద్ద వాళ్లతో ఆయన ఇంటరాక్ట్ అయి ఆయన చెప్పాడని చెప్పిన మాటలు ఇందులో ఉన్నాయి. ఈరోజు ఆయన మాట్లాడుతున్న మాటలు వేరుగా ఉన్నాయి. చేసే పనులు వేరుగా ఉన్నాయి. దీనిని మహాకావ్యంగా ఉంచుకోవాలని మా కన్నబాబు గారు చెబుతున్నారు.

అధ్యక్షా, నేను పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి గారితో తిరిగాను. ఆయన మేనిఫెస్టోను భగవద్గీత అని చెప్పినప్పుడు నేను ఉన్నాను. మేనిఫెస్టోలో అంశాలన్నీ చూసిన తరువాతనే మేము ఇచ్చాము. మీ ఆంధ్రజ్యోతిలో వేసినవి, మీ ఈనాడు పేపర్‌లో వేసిన క్లిప్పింగులు, అనకుండానే అన్నట్లుగా రాసి, మరలా దానిమీదనే చర్చ చేస్తారు? ఆంధ్రజ్యోతి పేపర్‌లో వస్తుంది మరలా దానిమీద చర్చ, ఈనాడు పేపర్‌లో వస్తుంది మరలా దానిమీద చర్చ.. అచ్చెన్నాయుడూ నువ్వు కూడా 5 సార్లు ఎంఎల్ఏ అయి రాజకీయాల్లో ఉన్నావు కదా? మేనిఫెస్టోలో చెప్పినవి చేస్తామా, ఎక్కడో పేపర్‌లో వచ్చినవి చేస్తామా? దేనికి శాంక్టిటీ ఉంటుందో చెప్పండి. ఎన్నికల మేనిఫెస్టోకు శాంక్టిటీ లేదా? మేనిఫెస్టో మీద ఆధారపడి మనం ఎన్నికలకు వెళ్లమా? కాబట్టి దయచేసి రామానాయుడు గారు తమరు సభను తప్పుదోవ పట్టించినందుకు ఆ విషయమై అ అంశాన్ని ప్రివిలేజెస్ కమిటీకి పంపించండి. అవాస్తవాలు కాకుండా రాబోయే తరాలకు ఒక మంచి సాంప్రదాయాన్ని, ఈ సభ ద్వారా ఒక మంచి ఆలోచనను, ఒక భగవద్గీతను వినేటట్లుగా చేయాలని కోరుతూ ముఖ్యమంత్రిగారు మూవ్ చేస్తున్న ప్రివిలేజ్ మోషన్‌ను నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. అది జరగాలని నేను కోరుకుంటున్నాను.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, నిరుడు అసెంబ్లీ సమావేశాల్లో ఇదే జరిగింది. అచ్చెన్నాయుడు అనే వ్యక్తి ఆరోజు ఇవే మాటలు మాట్లాడితే అదే పనిగా వీడియో చూపించాం. తప్పు ఈ విధంగా చెప్పకండి, సత్యదూరమైన మాటలు చెప్పకండి, మోసం చేయకండి, సభను తప్పుదోవ పట్టించకండి అని చెప్పాము. అదే టాపిక్‌పై మరలా చర్చ జరుగుతోంది. ఇది ఒక అలవాటు అయిపోతోంది. ఎందుకంటే మరలా ఒకసారి కావాలని తప్పు దారి పట్టించే వ్యక్తులను, ఇంటెన్షనల్‌గా సత్యదూరమైన మాటలు చెప్పాలి, సభను తప్పుదోవపట్టించాలి, ప్రజలకు రాంగ్ మెసేజ్ కమ్యూనికేట్ చేయాలని మాలఫైడ్ ఇంటెన్షన్‌తో చేసేటువంటి సభ్యులను సభలో మాట్లాడనీయకుండా పూర్తిగా బ్యాన్ చేసే కార్యక్రమం చేయకపోతే సభలో గౌరవం, మర్యాద ఉండదు. సభను ప్రజలందరూ ఎందుకు చూస్తారు? ఇక్కడ సభలో మీనింగ్‌ఫుల్ డిస్కషన్ జరుగుతున్నది. సభలో ఏవైనా సూచనలు, సలహాలు ప్రభుత్వానికి వస్తాయి, ప్రభుత్వం ఏదైనా తప్పు చేస్తూ ఉంటే నిజాయతీగా ఆ తప్పులు ఏవైనా ఎత్తిచూపుతారని సభను చూస్తారు. కానీ కేవలం రాజకీయ కోణంతో, ఏ రకంగా రాజకీయంగా లబ్ధి చెందాలన్న దురుద్దేశంతో కావాలని సత్యదూరమైన మాటలు చెప్పి, కావాలని ఆ సత్యదూరమైన మాటలను ప్రజలకు కమ్యూనికేట్ చేయాలని ఏకంగా అసెంబ్లీనే వాడుకునే కార్యక్రమం చేస్తే అది నిజంగా మనం చూస్తూ ఊరుకుంటే భావితరాలకు we will never be sending the right message.

అధ్యక్షా, 2018, సెప్టెంబర్, 3వ తేదీన ఎన్నికలకు దాదాపుగా ఆరు నెలల ముందు, అంటే ఎన్నికలు ఏప్రిల్‌లో జరిగాయి, ఇది 2018, సెప్టెంబర్, 3వ తేదీన నా పాదయాత్రలో రకరకాలుగా ప్రజల సమస్యలు వింటూ ఆ సమస్యలను అన్నింటినీ క్రోడీకరిస్తూ పాదయాత్ర జరిగిన 14 నెలల పీరియడ్‌లో రకరకాలుగా అడుగులు ముందుకు వేస్తూ పోయి, finally everything culminated into a manifesto and then we said చంద్రబాబు నాయుడు గారి మాదిరిగా 650 పేజీల మేనిఫెస్టో ఇవ్వము. కేవలం రెండే రెండు పేజీల మేనిఫెస్టో మేము ఇస్తాము. ఇది మాకు బైబుల్, ఖురాన్, భగవద్గీత లాంటిది, ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ మేనిఫెస్టోలో చెప్పిన ప్రతీ అంశాన్ని తు.చ. తప్పకుండా చేస్తామని ప్రజలకు చెప్పి ఆ మేనిఫెస్టో చూపించి, మేనిఫెస్టో డిక్లేర్ చేయించి తరువాత అదే మేనిఫెస్టోను ఎలక్షన్ల టైములో, ఆ మేనిఫెస్టోను చూపిస్తూ ఓట్లు అడగటం జరిగింది. ఆ మేనిఫెస్టోలో ఏదైతే చెప్పామో అదే ప్రతీ మీటింగులో కూడా ఎలక్షన్ల సందర్భంలో చెప్పడం జరిగింది. అధ్యక్షా, సెప్టెంబర్, 3వ తేదీ, 2018 సంవత్సరంలో... అంటే అది ఎలక్షన్ ర్యాలీ కూడా కాదు. ఎలక్షన్ ర్యాలీ కన్నా ముందే నా పాదయాత్రలోనే సెప్టెంబర్ మూడవ తేదీన ప్రజల దగ్గరి నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా ఏ రకంగా స్కీముని మార్పు చేసి ఈ విధంగా చేస్తామని నిజాయితీగా చెప్పి ఆ చెప్పినది కూడా మరలా మేనిఫెస్టోలో కూడా చెప్పి ఏ రకంగా మేనిఫెస్టోలో పెట్టింది ఈరోజు మరలా ఏ విధంగా చిత్తశుద్ధితో చేస్తున్నామనేది చూపించే కార్యక్రమం రెండవ సారి ఈ సభలో ప్రదర్శిస్తున్నాము. గత సెషన్‌లో చేశాము. మరలా

ఇప్పుడు చేస్తున్నాము. ఒకసారి మరలా దయచేసి ఎందుకంటే ప్రివిలేజెస్ కమిటీకి ఇది పోయి ఆ మనిషిని ఈ సభలో మరలా మాట్లాడకుండా బ్యాన్ చేసేందుకోసం whatever sufficient evidence is required... ఆ ఎవిడెన్స్ ఇక్కడ ప్రొడ్యూస్ చేస్తున్నాము కాబట్టి ఒకసారి కచ్చితంగా చూడమని కోరుతున్నాను.

(ఈ సందర్భంలో తేది.03.09.2018న పాదయాత్ర సందర్భంగా బహిరంగ సభలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మాట్లాడిన వీడియో క్లిప్పింగును సభలోని ఎల్ఇడి తెరలలో ప్రదర్శించారు)

"ప్రతీ అక్క కోసం, ప్రతీ చెల్లి కోసం చెప్పాను. ప్రతీ అక్కకోసం చేయబోయే రెండవ కార్యక్రమం కూడా చెబుతాను. ఈ కార్యక్రమం వై.ఎస్.ఆర్.చేయూత అనే కార్యక్రమం. ఇంతకు ముందు నేను అన్నాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కల పరిస్థితి గురించి నేను చెప్పాను. ఒక వారం రోజులు వీళ్ల పనులకు వెళ్లడం మానేస్తే, ఏదైనా జ్వరం వచ్చి వీళ్ల పనులకు పోలేని పరిస్థితి ఉంటే ఆ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కలు ఇంట్లో పస్తు పండుకునే పరిస్థితిలో ఉన్నారు. ఆ కుటుంబాల కోసం చెబుతున్నాను. ఆ అక్కల కోసం చెబుతున్నాను. అప్పట్లో ఇటువంటి అన్యాయమైన పరిస్థితుల్లో అక్కలు ఉన్నారు కాబట్టి ఆ అక్కలకు తోడుగా ఉండాలంటే 45 సంవత్సరాలకే పింఛను ఇవ్వాలని ఆరోజుల్లో నేను చెబితే 45 ఏళ్లకే అక్కలకు పింఛను ఏమిటి అని వెటకారం చేశారు. 45 సంవత్సరాలకే పింఛను ఏమిటని వెటకారం చేసిన ఆ సూచనను కూడా పరిగణనలోకి తీసుకుని వై.ఎస్.ఆర్. చేయూత అన్న కొత్త పథకానికి నాంది పలుకుతున్నామని నేను ఇవాళ చెబుతున్నాను. ఈ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా అమలు చేస్తామని మీ అందరికీ చెబుతున్నాను. మనమంతా వివిధ కులాలకు సంబంధించిన కార్పొరేషన్లు కావాలని అడుగుతాం. కార్పొరేషన్లు కావాలని ఎందుకు అడుగుతామో తెలుసా ఆ కార్పొరేషన్ ద్వారా మనకేమైనా డబ్బులు వస్తాయేమో ఆ కార్పొరేషన్ ద్వారా మనకేమైనా మంచి జరుగుతుందేమోనని ఆశ. కానీ ఒక్కసారి వివిధ కులాలకు సంబంధించిన కార్పొరేషన్ల పరిస్థితి ఏ విధంగా ఉందో ఆలోచన చేయమని అడుగుతున్నాను. ఇవాళ కార్పొరేషన్ల పనితీరు ఏ విధంగా ఉందో తెలుసా? లంచాలు తీసుకుని నచ్చిన వారికి మాత్రమే, నచ్చినంత మాత్రమే ఇచ్చే అన్యాయమైన పరిస్థితిలో ఉంది."

మ.12.10

(సభలో గౌరవ ముఖ్యమంత్రి గారి వీడియో ప్రసంగం ఈ క్రింది విధంగా కొనసాగింది)

ఇవాళ్ల కార్పొరేషన్ల పరిస్థితి ఎలా ఉందో తెలుసా? ఊర్లో వెయ్యి మంది ఉంటే కనీసం 5 మందికి కూడా డబ్బులిచ్చే పరిస్థితి లేదు. ఆ అయిదు మందికి కూడా ఎవరికి ఇస్తున్నారో ఎవరికీ తెలియదు. వాళ్లకు లంచాలిస్తే వాళ్లకు నచ్చితే, నచ్చినోడికి మాత్రం ఇవాళ్ల లంచాలు తీసుకుని ఇచ్చే పరిస్థితి కార్పొరేషన్లలో కనిపిస్తోంది. ఆ ఇచ్చేది కూడా ఏమిటో తెలుసా? 20 శాతం లబ్దిదారుడు పెట్టుకోవాలట, 30 శాతం సబ్సిడీని ఇస్తారట, 50 శాతం లోనట. కానీ వాస్తవ పరిస్థితి ఏమిటో తెలుసా? ఆ 50 శాతం లోను

ఎప్పుడూ రాదు. అవునా కాదా.. అవునా కాదా అన్న.. ఆ 50 శాతం లోను ఎప్పుడూ రాదు. ప్రభుత్వం తరఫు నుంచి వచ్చే ఆ 30 శాతం సొమ్ము కోసం ఏకంగా లంచం ఇవ్వనిదే, ఆ 30 శాతం సబ్సిడీని ఇచ్చే పరిస్థితి లేదు. ఊరిలో వెయ్యి మంది ఉంటే కేవలం అయిదు మందికి కూడా లోన్లు ఇవ్వలేని పరిస్థితుల్లో ఇవాళ కార్పోరేషన్లు నడుస్తున్నాయి. కనీసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పోరేషన్లను, ఇంత అధ్వాన్నమైన పరిస్థితుల్లో నడుస్తున్న ఈ కార్పోరేషన్ల వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తానని మీ అందరికీ హామీనిస్తున్నాను.

ఈ కార్పోరేషన్లలో పారదర్శకమైన ప్రమాణాలను తీసుకొచ్చి 45 సంవత్సరాలు దాటిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన ప్రతి అక్కకు, ప్రతి కుటుంబానికి అక్షరాలా రూ.75 వేలు ఉచితంగా ఇస్తానని మీ అందరికీ హామీనిస్తున్నాను. రెండవ ఏడాది నుంచి దశల వారీగా ఆయా కార్పోరేషన్ల ద్వారా పూర్తి పారదర్శకతతో ఎలాంటి లంచాలకు తావు లేకుండా, ప్రతి అక్కకు ప్రతి కుటుంబానికి అందేటట్లు చేస్తానని మీ అందరికీ హామీనిస్తున్నాను. మొదటి ఏడాది ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు మనము గ్రామ సెక్రటేరియట్లను పెట్టబోతున్నాము. ఈ గ్రామ సెక్రటేరియట్లలో మనం చేయబోయే కార్యక్రమమేమిటో తెలుసా? ప్రతి గ్రామంలోనూ మీ గ్రామానికి చెందిన 10 మంది పిల్లలకు అక్కడే ఉద్యోగాలను ఇస్తాము. గ్రామ సెక్రటేరియట్ అని దానికి పేరు పెడతాము. ఇవాళ మీకు పెన్షన్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. రేషన్ కార్డు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. మరుగుదొడ్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఇల్లు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఫీజు రియంబర్స్‌మెంటు కావాలన్నా లంచాలు ఇవ్వాలి. ఆరోగ్యశ్రీ కావాలన్నా లంచాలను ఇవ్వాలి. ఈ లంచాలు లేనిదే ఏ పనీ జరగని పరిస్థితి. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చేసి మీ గ్రామంలోనే గ్రామ సెక్రటేరియట్‌ను తీసుకొస్తాము. మీ గ్రామానికి చెందిన 10 మంది పిల్లలకు మీ గ్రామంలోనే ఆ సెక్రటేరియట్‌లో ఉద్యోగాలను ఇస్తాము. ఆ విధంగా ఉద్యోగాలను ఇచ్చి, మీకు రేప్పొద్దున పెన్షన్ కావాలన్నా, ఇల్లు కావాలన్నా, రేషన్ కావాలన్నా, ఆరోగ్యశ్రీ కావాలన్నా, ఫీజు రియంబర్స్‌మెంటు కావాలన్నా లేక వైఎస్ఆర్ చేయుత పథకం కావాలన్నా ఎవ్వరికి లంచాలు ఇవ్వాల్సిన పని లేదు. ఏ రాజకీయ నాయకుడి చుట్టు మీరు తిరగాల్సిన పని లేదు. ఏ కలెక్టర్ చుట్టూ తిరగాల్సిన పని లేదు. మీరు వెళ్లి అప్లికేషన్ పెట్టండి. పెట్టిన 72 గంటల్లోనే మీకు ఉచితంగా వచ్చేటట్లు చేస్తానని హామీనిస్తున్నాను. ఇందులో భాగంగా మొట్టమొదటి సంవత్సరంలోనే గ్రామ సెక్రటేరియట్లను తీసుకొస్తాము. రెండవ సంవత్సరంలో పూర్తిగా లబ్ధిదారులను ఎంపిక చేసే కార్యక్రమంలో భాగంగా, పూర్తి పారదర్శకంగా గుర్తించే కార్యక్రమం చేస్తాము. చేసి, రెండవ ఏడాది నుంచి ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కకు ప్రతి కుటుంబానికి మొత్తం రూ.75 వేలు వచ్చే విధంగా చేస్తాము. నాలుగు దశల్లో ఉచితంగా ఇచ్చే కార్యక్రమం చేస్తామని హామీనిస్తున్నాము. ఇవి ఆయా కార్పోరేషన్ల ద్వారా వైఎస్ఆర్ చేయుత అన్న కార్యక్రమం ద్వారా చేస్తామని మీ అందరికీ చెబుతూ ఇవాళ నవరత్నాల్లో నుంచి రెండు కార్యక్రమాల గురించి మీ అందరికీ చెప్పాను.

(సభలో గౌరవ ముఖ్యమంత్రిగారి ప్రసంగం వీడియో ప్రదర్శన ముగిసింది)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా మేనిఫెస్టోలో మేము ఏమి రాశామో అదికూడా ఒక్కసారి స్క్రీన్ మీద చూపిస్తాము. పెద్దపెద్ద అక్షరాలతో బాగా కనిపిస్తుంది. తద్వారా ప్రజలందరికీ సులభంగా తెలుస్తుంది. ప్రజలకు తెలియాల్సిన అవసరం కూడా ఉంది అధ్యక్షా.

(వైఎస్ఆర్ పార్టీకి చెందిన ఎన్నికల మేనిఫెస్టోను సభలో ఏర్పాటు చేసిన టీవీలో ప్రదర్శిస్తూ గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రసంగించారు.)

మన రెండే రెండు పేజీల మేనిఫెస్టోను ఏదైతే ఎన్నికల సందర్భంలో మనం రిలీజ్ చేశామో, ఆ మేనిఫెస్టోలోని వైఎస్ఆర్ చేయూత పథకానికి సంబంధించి ఏవైతే మనం చెప్పామో, ఇదే మేనిఫెస్టోను ఇదే మాదిరిగా చూపిస్తునే నా ఎలక్షన్ క్యాంపెయిన్ మొత్తం జరిగింది. ఎలక్షన్ క్యాంపేయిన్‌లో ఈ మేనిఫెస్టోను చూపించి నేను అన్న ప్రతి మాట తు.చ తప్పకుండా దేవుడి దయతో ప్రజలందరి దీవెనలతో నెరవేర్చుతున్నానని గర్వంగా చెబుతున్నాను. ఇదే మేనిఫెస్టోలో వైఎస్ఆర్ చేయుతకు సంబంధించి మనం అన్న మాట ఏమంటే వైఎస్ఆర్ చేయుత ద్వారా ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కలకు తోడుగా ఉంటాము, ప్రస్తుత కార్పోరేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ అందరికీ మేలు జరిగేలా, ఏ కొందరికో అరకొర ఇస్తూ అది కూడా లంచం లేనిదే ఇవ్వని పరిస్థితులను మారుస్తూ పూర్తి పారదర్శకంగా అమలు చేసే విధంగా ప్రమాణాలను తీసుకొస్తాము. 45 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కలకు వైఎస్ఆర్ చేయుత ద్వారా మొదటి ఏడాది తర్వాత దశల వారీగా రూ.75 వేలను ఆయా కార్పొరేషన్ల ద్వారా ఉచితంగా ఇస్తాము.

అధ్యక్షా ఇంత క్లియర్‌గా చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత, తు.చ తప్పకుండా ఆయా పథకాలను అమలు చేస్తున్నాను. ఇదే మాదిరిగానే సత్యదూరమైన మాటలను కూడా ఇదే పింఛన్ల గురించి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ, పెన్షన్ల విషయంలో ఇదే రకమైన సత్యదూరమైన మాటలను మాట్లాడారు. రూ.250 ప్రతి సంవత్సరం ఇస్తామని చెప్పలేదు. పెన్షన్ల విషయంలో మేము ఏమి చెప్పామన్నది మా ఎన్నికల మేనిఫెస్టోను గౌరవ సభ్యులందరికీ మరోసారి చూపిస్తాము.

(వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన ఎన్నికల మేనిఫెస్టోలోని పింఛన్ల పెంపు అంశాన్ని సభలో ఏర్పాటు చేసిన టీవీల్లో చూపుతూ ఈ క్రింది విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడారు)

అధ్యక్షా పింఛన్ల విషయంలో మనం ఏమి చెప్పామన్నది ఇక్కడ చెబుతున్నాను. ఒక్కసారి గమనించమని కోరుతున్నాను. 1) ప్రస్తుతం ఉన్న పింఛన్ల అర్హత వయస్సు 65 నుంచి 60కి తగ్గిస్తాము 2) అవ్వా తాతల పింఛన్ రూ.3,000 వరకు పెంచుకుంటూ పోతాం. పెంచుకుంటూ పోతాం అన్నాము. ఎస్.. పెంచుకుంటూ పోతాము. చెప్పిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.2250 చేశాము. మళ్లీ రేపొద్దున జూలై 8వ తారీఖున ఆ దివంగతనేత ప్రియతమ నాయకుడు రాజశేఖరరెడ్డిగారి

జన్మదినం సందర్భంలో ప్రస్తుతం ఉన్న రూ.2250ను రూ.2500కి పెంచుతామని సభాముఖంగా మనవి చేస్తున్నాను. ఇలా పెంచుకుంటూ పోతాము. చెప్పిన దాని ప్రకారం రూ.3000 వరకు పెంచుకుంటూ పోయే కార్యక్రమాన్ని ఖచ్చితంగా చేస్తామని హామీనిస్తున్నాను.

ప్రతి సందర్భంలోనూ ఇదే రకమైన సత్యదూరమైన మాటలు ఇదే రకమైన మోసాలు, మేము చెప్పిన మాట ప్రకారం వైఎస్ఆర్ చేయుత పథకం ద్వారా అక్షరాలా 24 లక్షల 55 వేల 534 మంది అక్కచెల్లెమ్మలకు x నలుగురు వేసుకుంటే ఎంతో తెలుసా అధ్యక్షా దాదాపు కోటి మంది జనాభాకు, అక్షరాలా రూ.4,604 కోట్లను దేవుడి దయతో ఇవ్వగలిగామని గర్వంగా చెబుతున్నాను. ఎందుకు ఈ మాటలన్నీ చెప్పాల్సి వస్తుందంటే, ఒక సత్యదూరమైన మాటలు నిజం చేయాలనే దురుద్దేశంతో సత్యదూరమైన మాటలు అని తెలిసి, అసలు ఎక్కడ బాధనిపిస్తోందో తెలుసా అధ్యక్షా, మనిషి ఎక్కడో ఒకచోట conscious గా ఉండాలి. మనం చేసేది తప్పు అని తెలిసినప్పుడు, మనం ఆడేది సత్యదూరమైన మాటలు అని తెలిసినప్పుడు అలాంటి మాటలు ఎలా వస్తాయో నిజంగా ఆశ్చర్యం కలిగించే విషయం. పార్టీల పరంగా వాళ్లు తెలుగుదేశం ఉండొచ్చు మేము వైఎస్ఆర్‌సిపి ఉండొచ్చు. కానీ ఏదైనా అవతలివాళ్ల దగ్గర సత్యదూరమైన మాటలు చెప్పేటప్పుడు కాస్తోకూస్తో కొద్దిగానైనా మనస్సు అనేది కొద్దిగానైనా ప్రిక్ చేయాలి కదా. వారికి అసలు ఏ మాత్రం కాన్షియస్‌లేదు.

మ.12.20

ఏ మాత్రం సత్యదూరమైన మాటలు చెబుతున్నానన్న కనీస ధ్యాస కూడా ఆయనకు లేదు. కళ్లార్పకుండా తాను సత్యదూరమైన మాటలు మాట్లడుతూ, తనతో పాటు తన పార్టీ ఎమ్మెల్యేలందరి చేత అదే పెడదోవ పట్టించే కార్యక్రమం చేసి ఏమి సాధిస్తాడు? ఈ విధంగా దురుద్దేశపూర్వకంగా రాజకీయాలు చేసి ఆయన ఏమి సాధిస్తాడు? This is not right, this is not fair. ఏదైనా అసెంబ్లీలో చర్చ జరగాలంటే ఆ చర్చ అర్ధవంతమైనదిగా ఉండాలి, ప్రజలకు లబ్ధి చేకూర్చేదిగా చర్చ జరగాలి. సభలో ప్రతిపక్షం సత్యదూరమైన మాటలు చెప్పకుండా, నిజాలు చెప్పండి, ప్రభుత్వం దృష్టికి తీసుకురండి, ప్రభుత్వపరంగా తప్పులు దొర్లుతున్నాయంటే బంగారంగా మేము వాటిని కరెక్టు చేసుకుంటాం. ఎవ్వరినీ ఉపేక్షించనని చెబుతున్నాను. నా పార్టీకి సంబంధించిన వాళ్లు తప్పులు చేసినా కూడా ఉపేక్షించే పరిస్థితి ఎప్పుడూ ఉండదని కూడా నేను చెబుతున్నాను. తప్పు ఎక్కడ జరిగినా కూడా కచ్చితంగా బాధ్యులపైన చర్యలు తీసుకుంటానని చెబుతున్నాను. ఏదైనా మంచి చేసే సలహాలు, సూచనలు constructive గా ఇవ్వాలి గానీ ఈ విధంగా రాజకీయ దురుద్దేశంతో కావాలని సత్యదూరమైన మాటలను పబ్లిసైజ్ చేసి వాళ్లకు సంబంధించిన ఎల్లో మీడియాలో పెద్ద పెద్దగా తాటికాయంత అక్షరాలతో మరుసటి రోజు పేపర్లలో ముద్రించుకుని, ప్రజల చేత అదే నమ్మించాలని ఆరాటపడే కార్యక్రమాన్ని ప్రతపక్షం చేస్తుంటే, ఎక్కడికి పోతుంది?

అధ్యక్షా, ఒకటి గుర్తుపెట్టుకోవల్సిందేమిటంటే, నిజంగా this kind of politics should come to an end. ఇటువంటి వ్యక్తిని దయచేసి పర్మనెంట్‌గా ఈ సభలో ఆయన మాట్లాడే హక్కును పూర్తిగా తీసివేయమని మిమ్మల్ని సవినయంగా కోరుతున్నాను. (చప్పట్లు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (SRI KINJARAPU ATCHANNAIDU): అందరినీ తీసివేసి మీరే మాట్లాడుకుందురులేండి.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, ఇది మనసులో మాట పుస్తకం. (తన చేతిలో ఉన్న పుస్తకాన్ని సభా స్థానం వైపు చూపిస్తూ ప్రసంగించారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు వ్రాసిన "మనసులో మాట" అనే పుస్తకం లోని 143వ పేజీలో సారాంశం ఉంది. అది చదివి వినిపిస్తాను. "మన బలహీనతలు మనకు తెలిస్తే, వాటిని తొలగించుకునే వ్యూహాలు నిర్మించుకోవచ్చు", "ఒక్క మాటలో చెప్పాలంటే మనల్ని మనం మార్కెట్ చేసుకోవాలి, ఇది నిరంతరంగా జరగాలి". ఆయన నమ్మిన సిద్ధాంతాలు. ఈ రెండు సిద్ధాంతాలు ఆయన వ్రాసిన "మనసులో మాట" అనే పుస్తకంలోనివే.

అధ్యక్షా, ఏమిటంటే ఆయన రోజూ మార్కెట్ చేసుకోవడమే పనిగా ఉన్నాడు. ఏ రోజుకు ఆరోజు మార్కెట్ చేసుకోవలి. గత మూడు రోజుల నుంచి ఈ సభలో ప్రతిపక్షం వ్యవహారశైలి చూస్తే, చాలా బాధేస్తోంది. ఆయన గత మూడు రోజులుగా ఏదో ఒక రీతిన సభలో డ్రామా క్రియేట్ చేసి, సస్పెన్షన్ దాకా పరిస్థితిని తెచ్చుకుని బయటకు వెళ్లిపోవాలి, మీడియా హెడ్‌లైన్స్‌ను ఏ విధంగా ప్రజల్లో attract చేయాలనేదే వాళ్ల ఆలోచన విధానం.

అధ్యక్షా, ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మేనిఫెస్టోలో ఏదైతే చెప్పారో అదే సభలో నిత్యం జరుగుతోంది. ప్రతి రోజు సభల్లోనూ కేవలం రికార్డుల్లోకి తప్పుడు సమాచారం తీసుకువెళ్లే కార్యక్రమం, ప్రజల్లోకి తప్పుడు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని జయప్రదంగా చంద్రబాబు నాయుడు గారు చేస్తుంటారు. వారే పుస్తకం వ్రాసుకున్నట్టుగా వారి మార్కెట్ వ్యూహం. వారు చేసుకునే మార్కెట్ వ్యూహానికి ఈ చట్ట సభను వాడుకుంటున్నారు. గత మూడు రోజులుగా నిరంతరం సభలో ఏదో ఒక అలజడి సృష్టించడమే ధ్యేయంగా పెట్టుకున్నాడు. ఇవాళ కూడా అదే జరగబోతుంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రసంగించే లోపు ఏదో ఒకటి సృష్టించి ఆ సమయానికి మార్కెట్ చేసుకునే కార్యక్రమాన్ని ప్రతిపక్ష నాయకుడు చేస్తాడు.

అధ్యక్షా, ఒక విషయం చెబుతాను. గత మూడు రోజుల నుంచి మీడియాలో చూస్తే ఒకటి కనిపిస్తుంది. "సి.ఎమ్. గారితో చంద్రబాబు నాయుడు గారు ఢీ అంటే ఢీ" అని కథనాలు మీడియాలో వస్తున్నాయి.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (కొడాలి నాని) (SRI KODALI SRIVENKATESWARA RAO) (KODALI NANI): నన్ను ఢీ కొట్టలేదు, ఆయన్నేమి ఢీ కొడతాడు.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : ఢీ అంటే ఢీ అని పేపర్లలో కథనాలు వ్రాస్తున్నారు. అధ్యక్షా, ఒక్క రోజైనా ఆయన ప్రభుత్వం పైన నిర్మాణాత్మకమైన విమర్శ చేసో, తప్పును ఎత్తి చూపిస్తే ఢీ అంటే ఢీ అనొచ్చు. ఇదేమిటి ఢీ అంటే ఢీ. 40 సంవత్సరాల రాజకీయ అనుభవం, 14 సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన పోడియంలో బైఠాయించిన విధానాన్ని ఢీ అంటే ఢీ అని అంటారా? పోడియంలో బైఠాయిస్తాడు. మాలాంటి వాళ్లందరికీ ఆయన ఇచ్చే రాజకీయ అనుభవ పాఠాలు అవేనా? వాటిని మేము పాటించాలా? మొన్న కూడా ప్రభుత్వపరంగా వారికి చెప్పాం. పోడియంలో బైఠాయించి, మరుసటి రోజే మళ్లీ సస్పెండై, నిన్న సస్పెండై ఏమి సాధించారు?

అధ్యక్షా, నిన్న కూడా ఆయన సభలో లేకపోవడాన్ని చూసి మేమంతా బాధపడుతున్నాం. కానీ వారు సభలో ఉండి ఉండాల్సింది. నిన్న పోలవరం ప్రాజెక్టుపై చర్చ జరిగిన సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఎంత బాగా వివరించారో తెలియనిది కాదు.

(మళ్లీ ఈరోజు కూడా పోలవరం ప్రాజెక్టుపై స్క్రీన్ మీద ప్లే చేయాలని ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు వారి వారి స్థానాల్లో నిల్చొని ఏకాభిప్రాయంతో గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): సార్, నేను కూడా నిన్న సభలో లేను. సభ్యులందరి కోరికపై మళ్లీ స్క్రీన్‌పై ప్లే చేయండి.

(మళ్లీ ఈరోజు కూడా పోలవరం ప్రాజెక్టుపై స్క్రీన్ మీద ప్లే చేయాలని ట్రెజరీ బెంచ్ వైపు కూర్చున్న సభ్యులు వారి వారి స్థానాల్లో నిల్చొని ఏకాభిప్రాయంతో గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): వద్దు, దయచేసి కూర్చోండి, ప్లీజ్.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, నిన్న సభలో పోలవరం ప్రాజెక్టుపైన అర్థవంతమైన చర్చ జరిగింది. మా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు పోలవరం ప్రాజెక్టు ఏమిటి, పోలవరం ప్రాజెక్టు పుట్టు పూర్వోత్తరాలేమిటి, దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏమి చేశారు, ఆ తరవాత ప్రభుత్వం ఏమి చేసింది, అంచనాలను PPA (Polavaram Project Authority) ఏ విధంగా సిద్ధం చేసిందనే విషయాలను చాలా కూలంకషంగా, చాలా విపులంగా మా అందరికీ పాఠంలాగా అర్థమయ్యేట్టుగా వివరించారు. మా ఇరిగేషన్ శాఖ మంత్రి గారు కూడా చాలా విపులంగా పోలవరం ప్రాజెక్టు గురించి సభకు వివరించారు. దురదృష్టమేమిటంటే పోలవరం ప్రాజెక్టుపైన ముఖ్యమంత్రి గారు చెప్పిన

సమయానికి ప్రతిపక్ష సభ్యులు సభలో లేరు. కానీ వాళ్లు సభలో ఉండి ఉంటే పూర్తి అవగాహన ఆ ప్రాజెక్టు పైన వచ్చేది. నిత్యం వాళ్లు ఏమి చేస్తున్నారంటే, సభలో వాళ్లు మాట్లాడాలనుకునే మాటలు మాట్లాడేసి, వాళ్లు ప్రభుత్వంపై చిమ్మాల్సిన బురద అంతా చిమ్మేసి, బయటకు వెళ్లి ప్రెస్ మీట్స్ పెట్టుకుంటున్నారు. మేమేమి చెబుతున్నాం. మీరు వాళ్లకు అవకాశం ఇచ్చారు. మీరు మాట్లాడండి అంటే, పచ్చి సత్యదూరమైన మాటలు మాట్లాడతారు. ఇప్పుడే మీరు చూశారు కదా! వై.ఎస్.ఆర్. చేయుత పథకం గురించి ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి వ్రాశారు? వాళ్లు ఏ ఒక్కరోజైనా ఇది మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, దీన్ని మేము గర్వంగా అమలుచేస్తున్నామని గత ఐదేళ్ల వాళ్ల హయాంలో చెప్పారా, చెప్పగలిగారా? కానీ ప్రతి సభలో, ప్రతి రోజు మా ముఖ్యమంత్రి గారు లేకపోతే మేమో అందరం కూడా మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను చూపించి మాట్లాడుతున్నాం. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో మేనిఫెస్టోను పెట్టుకొమ్మని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు, ఆ ప్రకారంగానే మేము మేనిఫెస్టోను అన్ని కార్యాలయాల్లో పెట్టుకున్నాం. మేము మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించి తద్వారా ప్రజల్లోకి వెళ్లాం కాబట్టి ఫలితం అందింది. కానీ వాళ్లేమి చేస్తున్నారంటే పేపర్ క్లిప్పింగ్స్ సభకు పట్టుకువచ్చి, పాత క్లిప్పింగులు సభకు పట్టుకుని వచ్చి ప్రజలను దారి మళ్లించి లేకపోతే అవగాహన తప్పుగా కల్పించే కార్యక్రమాన్ని చేస్తున్నారు. మేమేమి చెబుతున్నామంటే, దయచేసి ఇప్పటికైనా సరే ఈ సబ్జెక్ట్ మీద అవగాహన వచ్చిందని అనుకుంటున్నాం.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): మాకు అవగాహన ఉంది.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU) : అధ్యక్షా, మీరు కావాలని ప్రభుత్వంపైన ఆరోపణలు చేస్తే, తద్వారా మైలేజీ వస్తుందని భావిస్తే, మీకు మైలేజీ రాదు. మీరు చెప్పాల్సిందేమిటంటే ఫలానా పథకం అమలులో లోపాలున్నాయి, తద్వారా ప్రజలకు ఫలానా ఇబ్బందులు వస్తున్నాయి అని చెప్పండి. ప్రభుత్వం స్వీకరిస్తుంది.

అధ్యక్షా, ప్రతి నెల ఒకటవ తారీఖు తెల్లవారగానే ఉదయం గం. 5.00 లకు గ్రామ వాలంటీరు ఇంటి తలుపు తట్టి లబ్ధిదారుకు పెన్షన్ ఇచ్చిన చరిత్ర ఈ దేశంలో ఎక్కడైనా ఉందా? (చప్పట్లు) తలుపు కొట్టి లబ్ధిదారుడి చేతిలో పెన్షన్ డబ్బు పెట్టిన చరిత్ర ఎక్కడైనా సరే ఈ దేశంలో కాదు, వేరే ఇతర రాష్ట్రాల్లోనే కాదు, గతంలో ఉమ్మడి రాష్ట్రంలోనే కాదు, ఆ పరిస్థితి ఎక్కడా లేదు. కేవలం జగన్మోహన్ రెడ్డి గారి నేతృత్వంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మొదలైంది అది నిరంతరం కొనసాగుతుందని ఆశిస్తున్నాం. గతంలో ఈ విధానం జరిగిందా, ఎందుకు జరగలేదు. ఇప్పుడు ఎందుకు జరుగుతోంది. అదే మా నాయకుడు, ముఖ్యమంత్రి గారికి ఉన్న చిత్తశుద్ధి. ప్రభుత్వోద్యోగుల జీతాల కంటే ముందుగానే ఒకటో తారీఖున లబ్ధిదారుడి తలుపు తట్టి సామాజిక పెన్షన్ డబ్బు ఇవ్వడం

జరుగుతోంది. అది బాధ్యతగా ముఖ్యమంత్రి గారు గుర్తించారు కాబట్టి జరుగుతోంది, వాలంటీరు వ్యవస్థ వచ్చింది కాబట్టి, గ్రామ సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దారు కాబట్టి ఇది సాధ్యమవుతుంది.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన పథకాలు, వారు అమలు చేస్తోన్న కార్యక్రమాలు మేమే చెప్పలేని సంఖ్యలో ఈ అనతి కాలంలో ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజల్లోకి తీసుకువెళ్లారు. మాకే ఆశ్చర్యమేస్తోంది. సామాజిక పెన్షన్‌లకే నెలకు రూ. 1,500 కోట్లు అంటే సంవత్సరానికి ఆ మొత్తం రూ. 18 వేల కోట్లు అవుతుంది. ఆ లెక్కన దాదాపుగా ఐదేళ్ల కాలానికి రూ. 1 లక్ష కోట్లు కేవలం పెన్షన్‌లకే ప్రభుత్వం ఇవ్వబోతున్నదనే ఆశ్చర్యకరమైన నిజం మేము ఇవాళ ఇక్కడ వినగల్గినాము. (చప్పట్లు) మళ్లీ ప్రస్తుతం ఉన్న పెన్షన్ మొత్తాన్ని రూ. 2,500/- లకు పెంచడం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ఇప్పుడే సభలో ప్రకటించారు. ఎందుకంటే వారికి చిత్తశుద్ధి ఉంది. అట్లా గాకుండా గతంలో వాళ్ల లాగా ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఆన్‌లైన్లో నుంచి వెబ్‌సైట్లతో సహా మేనిఫెస్టోను మాయం చేసే పార్టీ మాది కాదు. అలాంటి నాయకుడు కూడా కాదు.

అధ్యక్షా, అసలు ఈ చర్చ అంతా సభలో ఎందుకు జరుగుతోంది? ప్రతిపక్షం దురుద్దేశంతో తప్పుడు సమాచారాన్ని ఈ సభలో ఇచ్చి సభను తద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే కార్యక్రమాన్ని చేస్తోందనే ఆలోచనతో ఈ చర్చ ప్రారంభమైంది.

అధ్యక్షా, మా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ప్రివిలేజెస్ కమిటీకి ఏదైతే అంశం రెఫర్ చేయమన్నారో, మీరు చేస్తానన్నారు. దయచేసి ఆ ప్రక్రియ చేయవల్సిందిగా కోరుతున్నాను. నేను మీతో గత సభలో కూడా ప్రస్తావించాను.

అధ్యక్షా, ఒకటే ఒకటి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గౌరవ శాసన సభాపతిగా మీరు అందరికీ డెకోరమ్ ఉండే విధంగా అవసరమైతే నిబంధనలు మార్చండి. ప్రతిపక్ష నాయకుడే స్వయంగా వచ్చి పోడియంలో బైఠాయించడం మంచి సంప్రదాయం అనిపించుకోదు. లేదంటే పోడియం చుట్టూ కంచె ఏర్పాటు చేయించండి. ప్రతిపక్షనాయకుడు అర్థంపర్థం లేకుండా పోడియం దగ్గర బైఠాయించడమేమిటి అధ్యక్షా? గత అసెంబ్లీ సమావేశాల్లోనేమో ప్రతిపక్ష నాయకుడు ఉల్లిపాయల పేరుతో సభలో హడావిడి చేశారు, ఆ తరవాత తానే మరొక ఇష్యూ సభ ముందుకు పట్టుకు వస్తాడు. సభ నుండి వెళ్లిపోయిన వెంటనే మీడియా ముందుకు ప్రతిపక్షనాయకుడు పోతాడు. మీడియా ముందు కూర్చోవడం ఏదంటే అది మాట్లాడటం నిత్యం జరుగుతోంది.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్. చేయూత అనే కార్యక్రమం అమలు నిమిత్తం నిన్ననే అమూల్ డైరీ యాజమాన్యంతో ప్రభుత్వం ఒక ఒప్పందం చేసుకుంది. లబ్దిదారులు పాడి పశువులను కొనుగోలు చేసి తద్వారా అధిక లబ్ది చేకూర్చే విధంగా చూడాలనేదే ప్రభుత్వ సంకల్పం. అందుకు తగ్గట్టుగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4,69,000 మంది మహిళలు మేం పాడి పశువులను కొనుక్కుంటామని ముందుకు

వచ్చి గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక అభ్యర్థన చేశారు. పాడి వెల్లువలాగా కార్యక్రమాన్ని తీసుకురావాలని మేము ప్రయత్నం చేస్తున్నాం. బహుశా నేను ఒకటి అనుకుంటున్నాను. ఈ రాష్ట్రంలో పాడి అని పేరు ఎత్తితే కొంత మందికి చాలా ఇబ్బందికరంగా ఉంటోంది. అమూల్ పేరు ఎత్తితే తట్టుకోలేకపోతున్నారు. గత మూడు రోజులుగా అమూల్ ఒప్పందం, ప్రైవేట్ డైరీల వ్యవహారం డిస్కషన్‌కు వచ్చినప్పటి నుంచి అసలు మీడియాలో ఏమి వ్రాస్తున్నారంటే, అర్థంకాని గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. మీడియాలో రకరకాలుగా కథనాలు వ్రాస్తున్నారు. ఇందాక మా సహచర మంత్రివర్యులు కొడాలి నాని గారు కూడా చెబుతున్నారు. వారి హయాంలో జిల్లాలను, పాడి పరిశ్రమను పంచుకున్నారు. జిల్లాలను పంచుకుని అత్యంత దారుణంగా పేదలను హింసించారు. పాడి రైతుల నుంచి రక్త మాంసాలు పిండినట్టుగా పిండినారు. పాడి పశువుల నుంచి పాలు కాకుండా పాడి పశువుల యజమానుల నుంచి రక్తమాంసాలు పిండారు. తద్వారా కొన్ని కొన్ని సంస్థలు వేల కోట్ల రూపాయలు సంపాదించాయి. ఈ రాష్ట్రంలో రైతాంగం నుంచి పాలు సేకరించి కోట్లాది రూపాయలను ప్రైవేట్ సంస్థలు దండుకున్నాయి.

మ.12.30

అటువంటి దానిని రాష్ట్రంలో ప్రజలందరూ బాగుండాలని చేయూత కార్యక్రమాలకు అనుసంధానించాం. పాడి రైతులందరకూ అధిక ఆదాయ మార్గాలు చూపినట్లైతే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆలోచించింది ఈ ప్రభుత్వం. అదొక చేయూతనా, అక్కడేదో జరిగిపోయిందంటున్నారు ఈ ప్రతిపక్ష సభ్యులు. అంతెందుకు అధ్యక్షా మొన్న ఇదే సభలో గొడవచేసి బయటకు వెళ్లారు. అనంతరం పార్టీ అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసుకున్నారు. మరునాటి పత్రికల్లో చూశాం, మీ ద్వారా వారికి ఏమి చెబుతున్నాం అంటే ఈ సభ పవిత్రం అయిది సభా సమయాన్ని వృథా చేయకండని చెబుతున్నాం. తప్పుడు సమాచారాన్ని ఈ సభ నుండి బయటకు పంపకండని చెబుతున్నాం. అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడిని ప్రత్యేకంగా పిలిపించి అయినా సరే సభను పక్కదారి పట్టించకండని చెప్పమని కోరుతున్నాను.

శ్రీ పేర్ని వెంకట్రామయ్య (పేర్ని నాని) (SRI PERNI VENKATRAMAIAH) (PERNI NANI): అధ్యక్షా, కన్నబాబు గారు చెబుతూ చేయుత ద్వారా మహిళలకు ఆర్థిక పరిపుష్టి ఏ రకంగా కలుగజేస్తున్నది వివరించారు. అమూల్ పేరు చెబితేనే ఇక్కడ ఉన్న కొందరికి వ్యాపారపరంగా జిల్లాలకు జిల్లాలనే పంచుకున్న వారు భయపడుతున్నారు. అటువంటి వారు మాట్లాడుతూ వారికుండే పత్రికల్లో పుంకాలు పుంకాలుగా వార్తలు రాయిస్తున్నారని మాట్లాడారు. గతంలో లాగా సబ్సిడీలతో కూడిన లోన్స్ అంటూ లబ్ధిదారుకు చెందాల్సిన సొమ్మును తానే తినేయడం వంటివి ఏమీ లేకుండా ఉచితంగా పాడిపశువులను మహిళలకు నేరుగా అందజేయడం ద్వారా లీటరు పాలకు అమూల్ ఇచ్చే మొత్తానికి ప్రభుత్వం నుండి నాలుగు రూపాయలు కలుపుకుని ఇవ్వనుంది.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ కె.అచ్చెన్నాయుడు తమ స్థానం నుండి లేచి అజెండా ఏమిటో చెప్పాలి అధ్యక్షా అన్నారు. ప్రతిపక్ష నాయకులు తమ స్థానం నుండి లేచారు. అధికారపక్ష సభ్యులు ప్రత్యేకంగా చర్చకు రండి. మీకు భయమెందుకు అన్నారు.)

మీరు లేవనెత్తే ఏ అంశంపైన అయినా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. సభలో చర్చించాల్సిన అంశాల జాబితాను బీఏసీలో గౌరవ సభాపతి గారికి ఇచ్చి, వారి అనుమతి తీసుకుని ఉంటే చర్చించుకునే అవకాశం ఉండేది కదా మీరు ఎందుకు ఇవ్వలేక పోయారు. తదుపరి సమావేశాల నాటికైనా ఆ చర్చించాల్సిన అంశాల జాబితాను తీసుకు రండి సభాపతి అనుమతితో చర్చించుకుందాం. అప్పటికి రాష్ట్ర ప్రజల ఆర్థికపరిపుష్టి కూడా పెరుగుతుంది. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీరు లేవనెత్తే ప్రతి అంశంపై చర్చించేందుకు సిద్ధంగానే ఉంటుంది. వారికి ఏమి కావాలో అడగమనండి అధ్యక్షా చెబుతాం. నిన్నటి సభలో నియమ నిబంధనలను పాటించని వారిని సభనుండి సస్పెండ్ చేశారు. కానీ చంద్రబాబు నాయుడు గారిని సభనుండి సస్పెండ్ చేయలేదు కదా అధ్యక్షా, వారు ఎందుకు సభనుండి పారిపోయారు, చర్చించుకోవచ్చు కదా! అమూల్ అనగానే వారు లేచారు. ఈరోజు ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం మూలంగా దశాబ్దాలుగా పాడి రైతుల నుండి హెరిటేజ్ పేరుతో ఎంత దోపిడీ చేశారో దీనిని బట్టి సమాజానికి అర్థం అయింది.

శ్రీ సీదిరి అప్పల రాజు (SRI SEEDIRI APPALA RAJU): అధ్యక్షా, దీనిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నాం. అమూల్‌కు కట్టబెట్టాం అని ఒక సభ్యులు మాట్లాడుతున్నారు, మరొక సభ్యులు మాట్లాడుతూ అమూల్ అనే కార్పోరేట్ సంస్థకు కట్టబెడుతున్నారు అని మాట్లాడుతున్నారు దీనిపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నాము కానీ చంద్రబాబు నాయుడు గారు సిద్ధంగా ఉన్నారేమో చెప్పమనండి అధ్యక్షా. అమూల్ అనేది కార్పోరేట్ కంపెనీ కాదు, ఈ దేశంలో కో ఆపరేటివ్ సొసైటీ యాక్ట్ క్రింద అత్యధిక, బ్రహ్మాండమైన క్రెడిబులిటీ కలిగిన సంస్థ ఏదైనా ఉందంటే అది అమూల్. అమూల్ యజమానులు రైతులు. వీరి లాంటి కార్పోరేట్ వ్యక్తులు కాదు. పాడి రైతులు మాత్రమే యజమానులు అని ఈసభ దృష్టికి తీసుకువస్తున్నాను. అమూల్‌కు కట్టబెట్టారు అన్న మాటను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. గతంలో మనకు ఒక సిస్టం ఉంది అది త్రీ టైర్ సిస్టం గ్రామస్థాయిలో కోఆపరేటివ్ సొసైటీలు ఉండాలి, ఆపైన జిల్లా స్థాయిలో జిల్లా యూనియన్స్, రాష్ట్ర స్థాయిలో APDDCF (Andhra Pradesh Dairy Development Cooperative Federation) ఉంటుంది. ఇది మన సిస్టం. ఈ విధానాన్ని చాలా orchestratedగా, organized గా నెమ్మదినెమ్మదిగా పూర్తిగా నిర్వీర్యం చేసి రాష్ట్ర ఆదీనంలో ఉండాల్సిన district unions ఏవైతే cooperative district unions ఉన్నాయో వాటిని Cooperative Act నుండి MACS(Mutually Aided Cooperative Societies) Act కు మార్చి MACS Act నుండి private limited గా మార్చుకుని పూర్తిగా నిర్వీర్యం చేసి, పాడిరైతులన్న వారిని పూర్తిగా కార్పోరేట్ సంస్థ చేతిలో నికి పంపినటువంటి ఈ పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి గారి పాదయాత్ర సమయంలో అనేక మంది మహిళా పాడిరైతులు కలిసి జగన్‌బాబు గారు మా పరిస్థితులు ఇలా

ఉన్నాయి అనేక కార్పోరేట్ కంపెనీలు వచ్చాయి, రాష్ట్రాధినేత స్వయంగా ఒక కార్పోరేట్ డెయిరీ పెట్టుకుని రాష్ట్రంలో ఉన్నటువంటి డెయిరీలన్నింటినీ నిర్వీర్యం చేశారు. మా మాటకు మా పాలకు విలువ లేదు అని వారి కష్టాలను చెప్పుకున్నారు. మన ప్రభుత్వ వస్తుంది కచ్చితంగా ప్రతి లీటరు పాలకు అదనంగా మరో నాలుగు రూపాయలు ఇస్తామని ఆరోజు మాట ఇచ్చారు. ఇప్పుడు ఏమి జరిగింది అధ్యక్షా, నాలుగు రూపాయలు కాదు అంతకు మించి ఇస్తున్నాం. ఒకచోట ఐదు, ఒక చోట పది రూపాయలు మరోచోట పదిహేను రూపాయల చొప్పున ఇస్తున్నాం. నిజంగా ఇది ఒక చరిత్ర. దీనిని అంగీకరించాలి. అమూల్ అనేటటువంటిది కార్పోరేట్ కంపెనీ కాదని గ్రహించాలి. ఈ రోజు ప్రతీ గ్రామంలో మహిళా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలని చెప్పి సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం నిర్మిస్తున్నాం. ప్రతీ పాల ఉత్పత్తి దారుల సహకార సంఘానికి 11మంది డైరెక్టర్లు ఉంటారు. వారిలో ఒకరిని సెక్రటరీగా ఎంచుకుని వారికి ప్రభుత్వం చేయూతను ఇస్తుంది. వారికి రూ.16.50లక్షలతో ఒక భవనాన్ని నిర్మించబోతుంది ఈ ప్రభుత్వం. వాళ్ల కోసం Automatic Milk Collection Units(AMCU) ను ప్రభుత్వం పెట్టిస్తుంది. వారికోసం Bulk Milk Chilling Units (BMCU) ను పెట్టిస్తుంది ఈ ప్రభుత్వం. ఈ మహిళా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాల కోసం 9,899 రైతు భరోసా కేంద్రాల్లో మహిళా పాల ఉత్పత్తి దారుల సహకార సంఘాలకు ప్రభుత్వం చేయూతను ఇస్తుంది. AMCUs, BMCUs, capacity buildings పెట్టి వారిని బలోపేతం చేస్తుందీ ప్రభుత్వం. వారిద్వారా మిల్క్ ప్రొక్యూర్‌మెంట్ చేసి అక్కడ నుండి మిల్క్‌ను forward linkage కిందకు తీసుకువస్తుంది. అమూల్ అన్నటువంటి ఒక సహకార సంస్థ ఈ రాష్ట్రంలో ఒక రోజుకు 400 లక్షల లీటర్ల పాలు జమ అవుతున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేట్, కోఆపరేటివ్ డెయిరీలన్నీ కలిపి రోజుకు 60 లక్షల లీటర్ల పాలును మార్కెట్ చేయగలుగుతున్నాయి. మిగిలిన 340 లక్షల లీటర్ల పాలు ఉండగా 140 లక్షల లీటర్లు గృహావసరాలకు పోగా ఇంకా 200 లక్షల లీటర్ల పాలు మిగిలిపోయాయి అవన్నీ మధ్య వర్తులుకు దక్కుతున్నాయి. ఇంకో రకంగా organized sector లో లేనివారు పాలను సేకరిస్తున్నారు. రాష్ట్రంలోని మొత్తం పాల సేకరణ దారులలో 24శాతం మాత్రమే organized sector లో అమ్మకాలు అవుతుండగా మిగిలి 76 శాతం unorganized sector లో ఉండి పోయాయి.

మ.12.40

గుజరాత్ వంటి రాష్ట్రాన్ని తీసుకుంటే ఆల్‌మోస్ట్ 80శాతం ఈరోజు organized sector లో ఉంది. అక్కడి రైతులకు అదనపు ఆదాయం వస్తోంది. ఆ 200లక్షల లీటర్ల పాలను marketable surplus గా పూర్తిగా ఆర్గనైజ్ చేసి ప్రతి రైతుకు అదనపు ఆదాయం ఇవ్వాలనే ఉద్దేశంతో మనం అమూల్ లాంటి వాళ్లను తీసుకొస్తే ఈరోజు చంద్రబాబునాయుడుగారికి ఏంటి కష్టం?

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు అభ్యంతరం చెప్పబోయారు)

ఆయనే కదా అన్నాడు, మాకు వచ్చిన నష్టమేమీ లేదు అని వాళ్ల బాబు లోకేష్ అన్నారు కదా. హెరిటేజ్‌కు వచ్చిన నష్టం ఏమీ లేదు అని అన్నాడు. వాళ్లను కామ్‌గా ఉండమనండి. మేము రైతుల కోసం చేస్తున్నాము, ఆయనకు వచ్చిన నష్టమేంటి?

(ప్రతిపక్ష ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ గుజరాత్ రైతులకు ఎందుకు చేయాలన్నారు)

గుజరాత్ రైతులు ఏంటి, ఒక కోపరేటివ్ సొసైటీని తీసుకొచ్చి ఫార్వార్డ్ లింకేజీ ఇచ్చి రైతులకు అదనపు ఆదాయం ఇస్తే వారికి వచ్చిన కష్టమేంటి? వాళ్లను కూడా పెంచమనండి, వాళ్లను ఎవరైనా వద్దన్నారా? మీరు (ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ఉద్దేశించి) కూడా పెంచండి. మీరు కూడా ఉచితంగా ఆవులు, గేదెలు, వైద్య సదుపాయాలు ఇవ్వండి. ఉచితంగా ఇంకొకటి ఇంకొకటి చెయ్యండి మీరు. ఎవరు వద్దు అన్నారు. మీకు, మీ కొడుకుకు ఏంటి కష్టం? నిన్న మీడియా ముందకు వచ్చి ఊరికే పెద్ద మొహం చేసి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నాడు ఆయన. అమూల్ మీద డిబేట్ పెట్టించండి. ప్రతి డైరీకి సంబంధించిన డేటా మీకు చెబుతాము. మీరు దీనిమీద డిబేట్ పెట్టించండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, అమూల్ అని వచ్చేటప్పటికి, ఈ డైరీ గురించి మాట్లాడేటప్పటికి చంద్రబాబునాయుడుగారికి, వాళ్లందరికీ కూడా కొద్దిగా ఉక్రోషం వచ్చింది.

(ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ మీరు సిమెంట్ ఫ్యాక్టరీ పెడితే నాకు ఉక్రోషమా అన్నారు)

ఏ ఫ్యాక్టరీ పెట్టినా, ఏమి పెట్టినా ప్రజల కోసం, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు, తద్వారా వారికి ఆదాయం వస్తే పెట్టుకుంటే ఫర్వాలేదు, ఆదాయం వస్తే ఏమి చేసినా ఫర్వాలేదు. మా నాయకుడు పాదయాత్ర చేసినప్పుడు మహిళలందరూ వచ్చి వాటర్ బాటిల్‌ను చూపించి దీని ధర రూ.21లు ఉంది జగన్ బాబూ, మేము లీటర్ పాలు అమ్మితే హెరిటేజ్ వాళ్లు రూ.21లు ఇస్తున్నారని వాళ్లు చెప్పిన మాట వాస్తవమా కాదా చెప్పమనండి. వాళ్లను ఆత్మపరిశీలన చేసుకోమనండి. ఒక నాయకుడు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఇప్పుడు మా సోదరుడు చెప్పినట్టు ఎంత బాధ్యతగా వాళ్లు దానిగురించి ఆలోచించాలి. ఇప్పుడు ప్రపంచమంతా కూడా గ్లోబలైజేషన్. ఎక్కడైనా సరే, ఎవరైనా సరే, ఏదైనా సరే అమ్ముకున్నప్పుడు పండిస్తున్న ఆ రైతుకు, లేకపోతే ఉత్పత్తి చేస్తున్న ఆ ఉత్పత్తిదారునికి కొంత విలువ కలిపి ఎక్కువ ధర రావాలి. నా పంటకు, నా పాలకు మంచి ధర రావాలని కోరుకోవడం సహజం. తద్వారా వాళ్ల జీవన ప్రమాణాలు, వాళ్ల ఆర్థిక పరిస్థితులు పెరుగుతాయి. ఉదాహరణకు చెబుతాను. ఇవాళ వాళ్లకు ఎందుకు ఆక్రోశం వస్తుందంటే హెరిటేజ్ వాళ్లు చిత్తూరు జిల్లాలో 3.4శాతం ఫ్యాట్ ఉంటే లీటరు పాల ధర రూ.23.12పైసలు. ఇదే రేపు అమూల్‌తో ఒప్పందం చేసుకుంటే లీటరు రూ.28లకు కొంటారు. ప్రకాశంలో 10శాతం ఫ్యాట్ ఉన్న పాల ధర లీటర్‌కు రూ.58లు హెరిటేజ్ కొంటే, రేపు ఒప్పందం అయిన తరవాత అమూల్ ధర రూ.64.97పైసలు, అంటే ఒక లీటరు పాలు ద్వారా

రూ.6.97పైసలు ఒక రైతుకు ఆదాయం వస్తుంది. అదే ప్రకాశంలో 6శాతం ఫ్యాట్ ఉంటే హెరిటేజ ఇచ్చేది లీటరుకు రూ.34లు, అదే అమూల్ అయితే రూ.39లు, ఇక్కడ ఐదు రూపాయలు తేడా. అంటే అమూల్ సంస్థ ఒక్కొక్క దగ్గర లీటరుకు రూ.5 నుంచి రూ.9లు ఎక్కువ ఇస్తుంది. అమూల్ సంస్థ ఇచ్చేటప్పుడు వాళ్లకేంటి ఇబ్బంది, వాళ్లకు వచ్చిన బాధేంటి? అంటే పాలు పోసే రైతులకు వద్దా? అదంతా తీసుకొచ్చి చంద్రబాబునాయుడుగారి ఇంటికి తీసుకొచ్చి దాచిపెట్టుకుంటారా? ఏం రైతులకు చేయొద్దా? ఇది గ్లోబలైజేషన్. చైనాలో ఉంటే చైనాలో, అమెరికాలో ఉంటే అమెరికాలో. గుజరాత్ అంటే భారతదేశంలో భాగం కాదా? ఇదేమైనా పాకిస్తాన్‌లోనో, బంగ్లాదేశ్‌లోనో ఉందా? ఏంటి ఆయన మాట్లాడేది. అంటే ఆయనకే రావాలి, ఆయనే దోచుకు తినాలి. ప్రతి రైతు కూడా బక్కచిక్కిపోవాలి. ఇదెక్కడి న్యాయమండి?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మంత్రిగారు ప్లీజ్, మెయిన్ అజెండాకి వెళ్లాలి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, మేము ఇందాకే చెప్పాము. రైతులకు రూ.75,000లు ఇస్తున్నాము, ఈ రూ.75,000ను నాలుగు దఫాలుగా ఇస్తున్నాము. రూ.18,500లలో ఉచితంగా వాళ్లకు ఆవులు, గేదెలు కొని వాటినుంచి పాలను సరఫరా చేయించే కార్యక్రమాలు చేస్తున్నాము. ఆయన ఉద్దేశమేమంటే నేనైతే నా ఇంట్లోంచి ఇవ్వను, ప్రభుత్వం ఇస్తే మేము తినేస్తాము, ఏంటయ్యా ఇది? ప్రజల చేత ఎన్నుకోబడి నాలుగు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రస్తుతం ప్రతిపక్షనాయకుడిగా ఉంటూ యిలా మాట్లాడితే సిగ్గు పోతుంది. ఈ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలు చూసి బుర్ర దించుకోవాలి. నీ ప్రైవేటు సంస్థను తీసుకొచ్చి రాష్ట్ర రైతాంగాన్నంతటినీ తాకట్టు పెడతావా? దానికి అచ్చెన్నాయుడుగారు వచ్చి తందాన తాన అంటూ డప్పు, డోలు పట్టుకొని కొడతారా? సిగ్గు పోతుంది ఊరుకోండి. కళ్లు పోతాయి. సిగ్గుతో తలదించుకోండి. ఇదా మీ చరిత్ర? రాష్ట్రంలో ఉన్న అక్క చెల్లెమ్మలందరి ఏడుపు ఉంటే ఎవరైనా బాగుపడతారా? ఎవరైనా ఉసూరుమంటే, మన పెద్దవాళ్లు ఏమి చెబుతారు. ఆడపిల్లను ఏడిపించకూడదు, ఆడపిల్లకు కన్నీళ్లు తేనీకూడదని, ఆడపిల్ల బాధపడకూడదని మన కుటుంబాల్లో అనుకుంటాము కదా అధ్యక్షా. అక్కా చెల్లెల్లకు చీరలు, నగలు పెట్టాలి, వాళ్లకు ఎప్పుడూ కళ్లల్లో నీళ్లు రాకూడదని కోరుకుంటాము కదా. ఎప్పుడైనా ఆయన అలా కోరుకున్నాడా? తిరిగి పైపెచ్చు ఒక మంచి కార్యక్రమాన్ని, మహిళల అభివృద్ధి కోసం ఒక సంస్థతో మంచి చేసే కార్యక్రమాన్ని చేస్తూ వాళ్లకు ఒక ఐదు, పది రూపాయలు ఎక్కువ వచ్చే కార్యక్రమం చేస్తే ఆయనకు ఎందుకు అంత ఆక్రోశం అధ్యక్షా, దీనిని రాష్ట్ర ప్రజలు చూడాలి. ఏ రకంగా జరుగుతోందనేది మహిళలంతా తెలుసుకోవాలి.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ పినిపె విశ్వరూపు గారు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని, హెరిటేజ్ గురించి, పాల గురించి కాదు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇప్పుడు మెయిన్ అజెండాలోకి వెళ్తున్నాము, చాలా సమయం డీవియేట్ అయ్యాం విశ్వరూపుగారు. అజెండా నుండి డీవియేట్ అవుతున్నామని అంటున్నాను.

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ మాటిమాటికి, ఇందాక కూడా, గౌరవ ముఖ్యమంత్రిగారు ఫ్రస్టేషన్‌లో ఉన్నారు ఫ్రస్టేషన్‌లో ఉన్నారు ఫ్రస్టేషన్‌లో ఉన్నారు అని మాట్లాడుతున్నారు. ఈ మాట గతంలో దివంగత ప్రియతమ నేత రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న శాసనసభలో కూడా చంద్రబాబునాయుడుగారు మాట్లాడారు. రాజశేఖరరెడ్డిగారు చంద్రబాబునాయుడుగారూ నేను అధికారంలో ఉన్నాను, నేనెందుకు ఫ్రస్టేషన్‌లో ఉంటాను అని నవ్వుతూ అనేవారు. అదే విధంగా నేను చెబుతున్నాను. 51శాతం ఓట్లతో 85శాతం సీట్లతో, 151 అసెంబ్లీ సీట్లు, 23పార్లమెంట్ సీట్లు ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారికి ఫ్రస్టేషన్‌తో ఉండాల్సిన అవసరం ఏముంది అధ్యక్షా. ఫ్రస్టేషన్ వాళ్లకు ఉండాలి. వారి హెరిటేజ్ కోటలు కూలుతున్నాయి, వాళ్ల శాసనసభ్యులు ఆయన వెనుక ఉండటం లేదు కాబట్టి వారికి ఫ్రస్టేషన్ ఉండాలి. జగన్మోహన్‌రెడ్డిగారికి ఫ్రస్టేషన్ ఉండాల్సిన ఆవశ్యకత ఎంత మాత్రం లేదు. దయచేసి ఫ్రస్టేషన్ అన్న మాట చంద్రబాబునాయుడుగారికే వర్తిస్తుంది తప్ప జగన్మోహన్‌రెడ్డిగారికి కాదు అని తెలియజేస్తున్నాను.

మ.12.50

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA)(సాలూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు మన శాసనసభలో ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ గురించి ఇంతవరకు చాలా చర్చ జరిగింది. దానిపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఇది సామాన్య ప్రజల, పేదల ప్రభుత్వం.

('మా సభ్యులు రామానాయుడు గారు మాట్లాడేటప్పుడు మధ్యలో మైక్ కట్ చేశారు, వారు మూడు నిమిషాలు మాత్రమే మాట్లాడారు, మాట్లాడే అవకాశం ఇవ్వండి, ఎంత సమయం ఇచ్చారో రికార్డ్ తీయండి' అని ప్రధాన ప్రతిపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు మీ సమయాన్ని దుర్వినియోగం చేసుకుంటున్నారు.

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA) : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన సంక్షేమం చరిత్రలో ఒక స్వర్ణయుగంగా నిలిచింది.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

నాడు గుప్తుల పాలన గురించి విన్నాం. గుప్తుల పాలనను స్వర్ణయుగమని చెప్పుకున్నాం. నేడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారి పరిపాలన స్వర్ణయుగంగా నిలిచింది. ఎందుకంటే ఇది సామాన్య ప్రజల, పేదల ప్రభుత్వం.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

నేను సీనియర్ శాసనసభ్యుడిని, నాలుగుసార్లు శాసనసభకు ఎన్నిక అయ్యాను. నేను మాట్లాడేటప్పుడు ప్రతిపక్ష సభ్యులు అడ్డుపడుతున్నారు. దళితులకు, గిరిజనులకు వారు ఇచ్చే ప్రాధాన్యత ఇదేనా, ఈవిధంగా గౌరవిస్తారా అని అడుగుతున్నాను. గొడవ చేయకండి అని గౌరవ మాజీ ముఖ్యమంత్రి గారికి, ప్రతిపక్ష నాయకులకు మనవి చేస్తున్నాను. నిన్న, మొన్న కూడా దళిత సభ్యులను అడ్డుపెట్టుకొని మాట్లాడిచ్చారు.

('మా సభ్యులు రామానాయుడు గారు మూడు నిమిషాలే మాట్లాడారు, మైక్ ఇవ్వండి సార్' అని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

('మూడు నిమిషాల్లో 30 సత్యదూరమైన మాటలు మాట్లాడారు' అని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) అన్నారు)

నేను గిరిజన శాసనసభ్యుడిని, కొండల్లో, కోనల్లో పుట్టి, పెరిగిన వాణ్ణి నాలుగుసార్లు వైఎస్సార్ గారు అవకాశం ఇచ్చారు. నేడు జగన్మోహన్ రెడ్డి గారు రెండుసార్లు అవకాశం ఇచ్చారు.

(కొంతమంది ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి 'పేదల సంక్షేమంపై చర్చకు పారిపోతున్న ప్రభుత్వం షేం..షేం..', 'ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్న ప్రభుత్వం షేం..షేం..' అని పదే పదే నినాదాలు చేస్తూ సభకు తీవ్ర అంతరాయం కలిగించసాగారు)

నాలుగుసార్లు శాసనసభ్యుడిగా ఉన్న నన్ను మాట్లాడనీయకుండా చేయడం ఎంతవరకు న్యాయమని అడుగుతున్నాను.

(కొంతమంది అధికారపక్ష సభ్యులు వెల్‌లో వచ్చి 'దళితులను అడ్డం పెట్టుకొని డ్రామాలు అడే చంద్రబాబు నాయుడు గారు డౌన్ డౌన్', 'దిగాలి దిగాలి స్పీకర్ గారి పోడియం దిగాలి' అనిపదే పదే నినాదాలు చేయసాగారు)

తెలుగుదేశం పార్టీ సభ్యులు అడుగడుగున అడ్డుకుంటే, ప్రభుత్వం చేస్తున్న ప్రయోజనాలు ప్రజలకు, పేదలకు తెలియకూడదని గందరగోళం సృష్టించడం పద్ధతి కాదు. వారిని సీట్లో కూర్చోమని ఆదేశించండి అధ్యక్షా.

(అధికార, విపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

(వెల్‌లో ఉన్న అధికారపక్ష సభ్యులు వారి వారి సీట్లలో వెళ్లి ఆశీనులయ్యారు)

సభ ఆర్డర్‌లో లేనప్పుడు మాట్లాడింది సభకు, ప్రజలకు, ప్రభుత్వానికి తెలియదు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అయ్యా మీరు అనుభవజ్ఞులు, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు, మీ పెద్దరికం గురించి చెప్పనక్కరలేదు, మీ ముందు నేను పిల్లవాణ్ణి. దయచేసి మీ సభ్యులను వెనక్కు పిలిపించాలని, నాకు మాట్లాడే అవకాశం ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ప్రతిపక్షనేతకు మనవి చేస్తున్నాను.

(సభ ఆర్డర్‌లో లేనందున మైక్ కట్‌చేయబడింది)

(గౌరవ సభాపతి, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): (మైక్ లేకుండా) మీ స్థానాల్లో ఉండి మీ వాదనను బలంగా వినిపించండి.

SRI PERNI VENKATARAMAIAH(PERNI NANI): Sir, with your permission, I beg to move:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 03-12-2020."

1) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy
2) Sri Velagapudi Ramakrishna Babu
3) Sri Bendalam Ashok
4) Sri Kinjarapu Atchannaidu
5) Sri Vegulla Jogeswara Rao
6) Dr. Nimmala Rama Naidu
7) Sri Mantena Ramaraju
8) Sri Anagani Satya Prasad
9) Sri Yeluri Sambasiva Rao

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That under sub rule (2) of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 03-12-2020."

1) Dr. Dola Sree Bala Veeranjaneya Swamy

2) Sri Velagapudi Ramakrishna Babu
3) Sri Bendalam Ashok
4) Sri Kinjarapu Atchannaidu
5) Sri Vegulla Jogeswara Rao
6) Dr. Nimmala Rama Naidu
7) Sri Mantena Ramaraju
8) Sri Anagani Satya Prasad
9) Sri Yeluri Sambasiva Rao

(Pause)

The Motion was adopted and the Members were suspended from the service of the House for today i.e. 03-12-2020.

MR.SPEAKER: Please, leave the podium.

మ.1.00

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council. In accordance with the Rule - 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Legislative Council, I return here with a copy of the following Bills as passed in the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 1st December, 2020 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration. I also state that the Andhra Pradesh Legislative Council has passed the said Bills on 2nd December, 2020 without any amendments.

1. The Andhra Pradesh Fish Feed, Quality Control Bill, 2020 (L.A.Bill No.16 of 2020).
2. The Andhra Pradesh Aqua Culture Seed Quality Control (Amendment) Bill, 2020 (L.A.Bill No.17 of 2020).
3. The Andhra Pradesh Fisheries University Bill, 2020 (L.A.Bill No.18 of 2020).
4. The Andhra Pradesh Gaming (Amendment) Bill, 2020 (L.A.Bill No.19 of 2020).

(స్పీకర్ స్థానం వద్ద నున్న ప్రతిపక్ష సభ్యులు సర్, మీకు చెడ్డ పేరు వస్తుందని అన్నారు)

శ్రీ రాపాక వరప్రసాదరావు (SRI RAPAKA VARAPRASADA RAO) (రాజోలు): ధన్యవాదాలు అధ్యక్షా, ప్రతిపక్ష సభ్యులు పింఛన్ల గురించి మాట్లాడారు. 2004లో వారే అధికారంలో ఉన్నారు. వారు ఐదు సంవత్సరాలు పరిపాలన చేశారు. గతంలో పింఛను రూ.75 ఉండేది, ఇవాళ రూ.2250లు ఇస్తుంటే రూ.250 పెంచారని మాట్లాడుతున్నారు. ఆరోజు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబునాయుడు గారు ఐదు సంవత్సరాలు పరిపాలన చేశారు కానీ ఒక్కరూపాయి కూడా పెంచాలనే

ఆలోచన వారికి రాలేదు. అలాగే గతంలో రూ.75లు పింఛను ఇచ్చేవారు అది కూడా ఆరు నెలలకొకసారి ఇస్తూ, ఆ ఆరు నెలల్లో కూడా కొంతమంది చనిపోయేవారు, వాళ్లకు డబ్బులు వచ్చినప్పటికీ అవి మళ్లీ తిరిగి వెనక్కి వెళ్లిపోయే పరిస్థితి ఉండేది. అప్పుడు నేను సర్పంచ్‌గా ఉన్నాను. పింఛను ఇచ్చేందుకు కొంతమంది వృద్ధులను పంచాయతీ ఆఫీసుకి మోసుకొచ్చే వాళ్ల, వారిని చూసి, మిగతా వృద్ధులు వారు చనిపోతే మాకు పింఛను వస్తుందని ఆశపడేవారు. ఆ గ్రామంలో నేను సర్పంచ్‌గా పనిచేస్తున్నప్పుడు 84మంది పింఛను తీసుకునే వృద్ధులు ఉండేవారు. 2004కు ముందు దివంగత నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు పాదయాత్ర చేస్తూ అప్పుడు హామీ ఇవ్వడం జరిగింది. తాను అధికారంలోకి వస్తే రూ.75 ఉన్న పింఛన్‌ను రూ.200లు చేస్తానని హామీ ఇచ్చారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.200లు ఫింఛను చేయడం జరిగింది. 84 మంది పింఛన్లు తీసుకునే ఆ గ్రామంలో ఒకేసారి 500పింఛన్లను పెంచడం జరిగింది. అట్లా చేయడం వాళ్ల తరం అవుతుందా? అప్పటివరకు వృద్ధులందరూ కూడా నాకు పింఛను వస్తుందా, లేదా అని ఎదురుచూసి ఎదురుచూసి వాళ్లే చనిపోయేవాళ్లు. ఈరోజు పింఛన్ల గురించి వాళ్లు మాట్లాడతారు. ఆరోజు ఎన్నికలకు ముందు రూ.1000లు పింఛను ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరవాత రూ.1000ఇచ్చి, తరవాత జగన్మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వస్తే రూ.2000లు పింఛను ఇస్తానని చెప్పిన తరవాత, వాళ్లు ఎన్నికలకు రెండు నెలల ముందు రూ.2000లు చేయడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారు నేను అధికారంలోకి వస్తే దశలవారీగా రూ.3000లు పింఛను ఇస్తానని చెప్పడం జరిగింది. అదేవిధంగా ఆయనొచ్చిన వెంటనే రూ.250లు పెంచడం జరిగింది. మరలా ఇప్పుడు ఇంకొక రూ.250లు పెంచడానికి సిద్ధంగా ఉన్నారు. ఇవాళ పింఛన్‌కు, రేషన్ కార్డుకి సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నా మరుసటి నెలకల్లా వాళ్లకు వచ్చేస్తుంది. ఏదేశంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా ఇటువంటి పద్ధతి ఉందా? గతంలో వాళ్లకు తెలియదా? గతంలో జన్మభూమి కమిటీ పెట్టుకొని పింఛను కావాలన్నా డబ్బులు వసూలు చేసే పరిస్థితి. అదేవిధంగా లోను కావాలన్నా ఆ జన్మభూమి కమిటీ సభ్యుడ్ని దర్శనం చేసుకొని వారికి డబ్బులు ఇస్తే గానీ వారికి లోను వచ్చే పరిస్థితి లేదు. ఇవాళ ధర్మమైన పాలన జరుగుతోంది. ఆ మహానాయకుడు రాజశేఖరరెడ్డిగారు ఆరోజున ఏదైతే మాట ఇచ్చారో ఆ మాట ప్రకారం నిలబడుతూ వారిచ్చిన హామీలే కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలన్నీ ఆరోజు చేయడం జరిగింది.

అదేవిధంగా ఇవాళ జగన్మోహన్‌రెడ్డిగారు విడుదల చేసిన మేనిఫెస్టోని ఒక భగవద్గీతగా, ఖురాన్‌గా, బైబిల్‌గా భావించి దీనిని అమలు చేస్తానని చెప్పడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తరవాత ఆయన ఇచ్చిన హామీలన్నీ కూడా తు.చా. తప్పకుండా సుమారు 90శాతం పైబడి ఇవాళ హామీలు నెరవేర్చడం జరిగింది. వాళ్లు పింఛను గురించి మాట్లాడుతారు, పింఛను గురించి మాట్లాడే హక్కు వారికి ఉందా అని అడుగుతున్నాను. ఆరోజు రాజశేఖరరెడ్డిగారు పింఛను పెంచుతాను అనేవరకు కూడా వారికి ఆలోచన రాలేదు. మొన్న సభలో చూశాం. చంద్రబాబునాయుడుగారు 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేశానంటాడు, చిన్న పిల్లాడిలా పోడియం దగ్గరకు వచ్చి కూర్చున్నాడంటే ఆయన

మానసిక పరిస్థితి ఏంటో అర్థమౌతుంది. జగన్మోహన్‌రెడ్డిగారి లాంటి నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడం రాష్ట్ర ప్రజలు చేసుకున్న అదృష్టం.

(బల్లలు చరిచారు)

ఆ మహానేత మనకు ఇచ్చిన వరం. పింఛన్ల గురించి మాట్లాడే హక్కు ఒక్క రాజశేఖరరెడ్డిగారికి, వారి కుటుంబానికే మాత్రమే ఉంది. పేదల గురించి మాట్లాడే హక్కు వాళ్లకు లేదు. పేదల సొంతింటి కల నిజం చేసే హక్కు రాజశేఖరరెడ్డి గారికి, వారి తనయుడికి మాత్రమే ఉంది. గత ప్రభుత్వ హయాంలో పట్టాలు ఇచ్చారు, ఎక్కడైనా ఒక సెంటు కొనడం చూశామా? ఏదైనా ల్యాండ్ ఉంటే పట్టాలు ఇచ్చారు, కుంటల్లో పట్టాలు ఇచ్చారు, ఖాళీ భూమి ఉంటే పట్టాలు ఇచ్చారు తప్పితే, ఒక్క సెంటు భూమి అయినా కొని పట్టా ఇచ్చారా? నిజంగా రాజశేఖరరెడ్డిగారు ఆరోజున రైతుల దగ్గర జిరాయితీ భూములు కొని, పేదలందరికీ పట్టాలు ఇచ్చారు. అప్పట్లో శాసన సభ్యుడిగా ఉన్నాను. నేను ఒకే ఒక్కసారి ఆయన్ని కలిశాను. మాకృష్ణంరాజు గారు నన్ను తీసుకొని వెళ్లి ఇతను ఎస్సీ కుర్రాడు మనకు ఉపయోగపడతాడని చెబితే, నీకు నమ్మకం ఉంటే నువ్వు నిలబెట్టు, టికెట్టు ఇస్తానని చెప్పడం జరిగింది. కృష్ణంరాజు గారు నామీద నమ్మకం పెట్టుకొని టికెట్టు ఇచ్చారు, నేను గెలిచాను, గెలిచిన తరవాత ఆయన పేరు నిలబెడుతూ పనిచేశాను. నా దురదృష్టం రాజశేఖరరెడ్డిగారి టైంలో పని చేయలేకపోయాను, నేను వచ్చిన మూడు నెలల కాలంలోనే ఆయన కాలం చేయడం జరిగింది. అది మా దురదృష్టం. అంతకు ముందు ఐదు సంవత్సరాలు కూడా స్వర్ణయుగం. ఎమ్మెల్యేలు రోడ్డు కావాలన్నా, కాలువ కావాలన్నా ఇంకొకటి కావాలన్నా అడిగిన వెంటనే శాంక్షన్ చేసేవారు. రాజశేఖరరెడ్డిగారిని ఎప్పుడు ఏది అడిగినా ఎస్ ఎస్ అని అంటారు తప్పితే నో అనే మాట ఆయన నోట రాదు. ఇవాళ వారి తనయుడు అధికారంలోకి వచ్చి ఒక టీమ్‌ను ఏర్పాటుచేసుకున్నారు. బాబు వస్తే- జాబు వస్తుందని చంద్రబాబునాయుడుగారు చెప్పడం జరిగింది. బాబు వచ్చాడు కానీ ఎక్కడా కూడా ఒక్క జాబు కూడా రాలేదు. జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఎంతోమంది యువతకు ఉద్యోగవకాశాలు కలుగజేశారు. అలాగే సచివాలయం పెట్టాలనే ఆలోచన కానీ, వాలంటీర్లను నియమించాలనే ఆలోచన కానీ ఎవరికైనా వస్తుందా? జగన్మోహన్‌రెడ్డిగారు ఇంత బరువుని నెత్తిన పెట్టుకుంటున్నారు ఆయన మోయగలరా, ఒక ఊరికి ఒక సచివాలయంలో సుమారు11మంది ఉద్యోగులు ఉంటారు.

ము.1.10

ఆ ఊరిలోనే ఇంచుమించు 30-40మంది వాలంటీర్లు వస్తున్నారు. ఇంతమందికి జీతాలు ఎలా ఇవ్వగలరు? ఏమి చెయ్యగలరు అని అనుకున్నాం. ఈరోజు వాలంటీర్ వ్యవస్థ దేశంలోనే అత్యున్నతమైన ఆలోచన అని అందరూ దానిని మెచ్చుకోవడం జరుగుతోంది. అటువంటి ఆలోచన నా నలభై సంవత్సరాల రాజకీయ చరిత్ర అని చెప్పేవారికి గాని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశాను అని చెప్పుకునేవారికి గాని ప్రజల గురించి వచ్చిన పరిస్థితి లేదు. నిజంగా ఇటువంటి ముఖ్యమంత్రి ఈ

రాష్ట్రానికి వచ్చారంటే నా వయసుకు నేను ఇంకొక ముఖ్యమంత్రిని చూడను. నేను బ్రతికున్నంత వరకు ఆయనే ముఖ్యమంత్రి.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

నేను బ్రతికున్నంత వరకు ఇంకొక ముఖ్యమంత్రిని నేను చూడలేను అని నాకు అనిపిస్తోంది. ఈ ముఖ్యమంత్రినే చూసుకుంటూ ఉంటాను. తరవాత ఏమౌతుందో తెలియదు అని నా మనసుకు అనిపిస్తోంది. నాకే కాదు. ఈ ప్రజలందరికీ కూడా అనిపిస్తోంది. ఈరోజు ఆయన ప్రజల మనసులోకి చొచ్చుకుపోయారు. హెరిటేజ్ ద్వారా పాల బిజినెస్ చేద్దామని గాని, ఆ బిజినెస్ చేద్దామనే ఆలోచన ఆయనకు లేదు. ప్రజలకు నేను ఏమి చేద్దామా అనే ఆలోచన. పగలంతా ఇక్కడ చేసి రాత్రి పడుకుంటే ఆయనకు నిద్రపట్టదేమో? మళ్లీ ప్రొద్దునకు ఏమి చేద్దామా అని రాత్రికి ఆలోచిస్తుంటారు. నిజంగా ఇన్ని ఇళ్లు ఎవరు ఇస్తారు? ఇంటి స్థలాలు లేక ఇప్పటికీ ప్రజలు బార్లు తీరతున్నారు. ఇందాక మన ధర్మాన ప్రసాద్‌రావుగారు చెప్పారు. గతంలో ఎమ్మెల్యే ఇంటిదగ్గర, మంత్రుల ఇంటి దగ్గర జనాలు బారులు తీరేవారు. ఈరోజు ఎవరు జనాలు కన్పించడం లేదు. ఆ అవకాశాన్ని జగన్మోహన్‌రెడ్డిగారు ఇవ్వడం లేదు. ఎవరైనా వస్తే సచివాలయానికి వెళ్లి అప్లికేషన్ పెట్టుకోమని మేము కూడా చెప్పాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలోలాగా మా దగ్గరకు వచ్చి ఇంటి స్థలం ఇప్పించమంటే ఎమ్మార్వోకు ఫోన్ చేసి ఇతనికి ఇంటి స్థలం ఇవ్వమని చెప్పడానికి లేదు. సచివాలయానికి వెళ్లి అప్లికేషన్ పెట్టుకో, అప్లికేషన్ పెట్టుకుంటే ఇంటి స్థలం వస్తుంది అని చెబుతున్నాం. మా దగ్గరకు ఎవరు కూడా వచ్చే పరిస్థితి లేదు. ప్రజలెవ్వరికీ ఇళ్లు కదలకుండా కావలసిన సౌకర్యాలన్నీ కలుగచెయ్యాలనే ఆలోచన ఆ మహానాయకుడికి కలిగింది. చిన్న వయసులోనే ఇటువంటి ఆలోచన రావడం చాలా గొప్ప.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ప్రజలందరి మనస్సుల్లో ఆయన ఉన్నారు. తప్పనిసరిగా ఇటువంటి పాలన మన రాష్ట్రానికి వచ్చినందుకు సంతోషిస్తున్నాం. అటువంటి నాయకుడు ఉండడం మన అదృష్టం. ప్రజలందరు ఆయనను గెలిపించుకున్నారు. ఆయన గెలిచినందుకు ప్రజలకు నేను రుణపడి ఉన్నాను. నాకు అధికారం ఇచ్చారు. నేను చెయ్యాలి అని అనుకుంటున్నారు. 175 నియోజకవర్గాల్లో 151 నియోజకవర్గాలలో ఆయన ఎమ్మెల్యేలు రావడం మామూలు విషయం కాదు. ప్రజలు ఆయనకు అంత మెజారిటీ ఇచ్చారు. దానికి ఆయన పూర్తిగా ప్రజాసేవకే కట్టుబడి పనిచెయ్యడం జరుగుతోంది. అటువంటి ముఖ్యమంత్రి పదికాలాలపాటు ఉండాలి. వారికి భగవంతుడు చక్కటి ఆయుష్షు ఇవ్వాలి. మనసున్న మహారాజుగా ముందుకు వెళ్తున్నారు. వారిని అభినందిస్తూ అదేవిధంగా వారికి సహకరిస్తున్న ఆర్థిక శాఖామంత్రిగారు కూడా.... ఒక బండి నడవాలంటే సమానంగా ఎద్దులు పనిచేస్తేనే పని అవుతుంది. ఆర్థిక శాఖమంత్రి అందగాడు అని నిన్న ప్రతిపక్షనేత బుచ్చయ్యచౌదరిగారు అన్నారు. నిజంగా వారిద్దరి జోడా కలిసింది.

ఆరోజున రోశయ్యగారు, రాజశేఖర్‌రెడ్డిగారు. దేశ పర్యటనకు రాజు గారు బయల్దేరుతుంటె మంత్రిగారికి గుండె లబ్‌డబ్ లబ్‌డబ్ అని కొట్టుకోవడం మానేసి డబ్బు, డబ్బు అని కొట్టుకునేదట. ఎక్కడికి వెళ్లిపోయి ఈయన ఏ హామి ఇచ్చేస్తారో నేను ఏమి తట్టుకోవాలో అని ఆలోచిస్తూ, మీరు హామీలు ఇలా ఇచ్చేస్తున్నారు నేను ఏమి చెయ్యాలంటే ఎందుకు సార్ మీరు ఉండండి నేను చూస్తాను కదా మీకు ఏ కష్టం లేదు అంటే రోశయ్యగారు కంగారు పడిపోయేవారట. ఆయనను మీరు కంగారు పడకండి ప్రశాంతంగా ఉండండి నేను చూసుకుంటాను అని చెప్పి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ఆ మహానాయకుడు వెళ్లారు. ఈ వచ్చిన నాయకుడు కనీసం ఆయనను అడగక్కరలేదు. ప్రజలకు ఏమి కావాలో ఆయనకు తెలుసు. ఆ విధంగా ప్రజల కోసమే పనిచేస్తున్న ముఖ్యమంత్రి. ఇటువంటి ముఖ్యమంత్రి పదికాలాల పాటు ఉండాలని, అలాగే ప్రజల యొక్క మన్ననలను ఇదేవిధంగా పొందుతుండాలని ఆశిస్తున్నాను. ఎంతోమందికి వారు ఉపాధి కలుగచేశారు. ఇంకా కొంతమంది ఉన్నారు. వాళ్లకి కూడా వారి ద్వారానే న్యాయం జరుగుతుంది. ఎందుకంటే వచ్చిన వాళ్లందరూ కూడా మమ్మల్ని అడుగుతున్నారు. మాకు ఏదైనా న్యాయం కావాలంటే జగన్మోహన్‌రెడ్డిగారి ద్వారానే అవుతుంది. మాకు చేసిపెట్టండి అని అడుగుతున్నారు. కచ్చితంగా వాళ్ల కోర్కెలు కూడా తీరుస్తారు. ప్రజలలో ఆ నమ్మకం ఉంది. జగన్మోహన్‌రెడ్డిగారు ఏదో చేస్తారనే ఆలోచన ఉంది. చాలా సంతోషం. వారి నాయకత్వంలో మేము పనిచేస్తూ, పార్టీ ఏదైనప్పటికీ నేను కూడా శాసనసభ్యుడుగా వచ్చాను. జగన్మోహన్‌రెడ్డిగారు ఇక్కడ సభానాయకుడు. ఎవరైతే మన రాష్ట్రానికి నాయకుడిగా ఉన్నవారి నడవడిక బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. నేను శాసనసభ్యుడిగా వచ్చాను. నేనే ఉద్ధరిస్తాను అంటే కాదు. ఆయన ఈ రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్నారు. ఆయన మంచి మనసుతో పరిపాలన చేస్తేనే ప్రజలందరూ బాగుంటారు. ఈ రాష్ట్రం అంతా సుభిక్షంగా ఉంటుంది. చాలా సంతోషం. ఇటువంటి అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీ పీడిక రాజన్న దొర (SRI PEEDIKA RAJANNA DORA): అధ్యక్షా అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు. తెలుగుదేశం పరిపాలన, వారి ప్రవర్తన తీరు ఎలా ఉందో మనం చూశాం. ఒక గిరిజన శాసనసభ్యుడు కొండల్లో పుట్టి, కోనల్లో పెరిగి జనారణ్యానికి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా వచ్చి మాట్లాడుతుంటే దానిని కూడా అడ్డుకోవడం ఎంతవరకు సబబు? ఈ సభ నుంచి మా గిరిజనులకు, దళితులకు, బడుగు, బలహీనవర్గాలకు అంత సీనియర్ నాయకుడు, 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు గారి సభ్యుల పనితీరు ఎలా ఉందో, ప్రవర్తన ఎలా ఉందో ఒక్కసారి తెలుసుకోవాలని మీ ద్వారా మనవి చేసుకుంటూ నా ఉపన్యాసం ప్రారంభిస్తాను.

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన అంటే ప్రజల పరిపాలన. పేదల పరిపాలన. గుప్తుల పాలన ఏనాడో మనకు తెలియదు. చరిత్రలో గుప్తుల పాలన స్వర్ణయుగంగా చెప్పుకుంటారు. మళ్లీ నేడు జగన్మోహన్‌రెడ్డిగారి పాలన స్వర్ణయుగం. ఆనాటి ముఖ్యమంత్రివర్యులు రాజశేఖర్‌రెడ్డిగారు సంక్షేమ యుగానికి మహారాజు అయితే నేటి సంక్షేమ యుగానికి చరిత్రలో స్వర్ణయుగంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు నిలిచారు. ఈ పరిపాలన ఆషామాషీ పరిపాలన కాదు. 3,648కి.మీ లు నడిచి ప్రజల యొక్క బాధలు, ఇబ్బందులు, సమస్యలు, కష్టాలు తెలుసుకుని గుండెలనిండా జనం అజెండా ఇది(సభకు అజెండాను చూపిస్తూ) ఇది మామూలు అజెండా కాదు. గుండెలనిండా జనం అజెండా.. జనం ఏదైతే కోరుకుంటున్నారో ఆ అజెండానే ఆ జెండానే గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్‌రెడ్డిగారు, ఈ ప్రభుత్వం అమలు చేసింది. అందుకే కులాలతో, మతాలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అర్హత ఒక్కటే ప్రామాణికంగా తీసుకుని సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందుతున్నారు. అందులో ముఖ్యంగా ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ. ప్రత్యక్ష ప్రయోజనాల బదిలీ గురించి ఒకసారి తీసుకుంటే 18 పథకాలు ఉన్నాయి. ఆ 18 పథకాలు ఎవరికి అర్హత ఉంటే వారికి నేరుగా తమ చేతికి లేదా బ్యాంకు అకౌంట్‌కు వెళ్తుందంటే దానికి కారణం ఏడాదిన్నర జగనన్న పాలన, అవినీతి మరకలేని పాలన. ఆశ్రిత పక్షపాతం అంతకన్నా లేదు. అవినీతి రహిత, పారదర్శక, ప్రజారంజకమైన పాలన ఆంధ్రప్రదేశ్‌లో సాగుతోంది. అందుకే ఈ సంక్షేమ పథకాలు, ప్రత్యేక ప్రయోజనాలు నేరుగా ప్రజలకు అంచాలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అందుతున్నాయంటే దానికి కారణం గౌరవ ముఖ్యమంత్రి గారి పరిపాలన. ఆంధ్రప్రదేశ్‌లో మనం ఎప్పుడూ చూడని విధంగా, ఎక్కడా లేని విధంగా అర్హత ఉన్న ప్రతీ లబ్ధిదారునికి కులం, మతం, రాజకీయాలతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలన్నీ ఇస్తున్నారంటే అది జగనన్న మంచి మనసుకి నిదర్శనం. మంచి పరిపాలనకు, మానవత్వానికి గొప్ప నిదర్శనం. ఈరోజు గూడెంలోకి, గుడిసెలలోకి వెళ్లి చూసినా మనకు వినిపించేది ఒక్కటే జగనన్న జగనన్న జగమంతా నీవన్న. గుడిసెలలో నీవన్న. గుండెలలో నీవన్న అని. ఎక్కడ చూసినా వినిపిస్తుంది. ఎందుకంటే ఆయన ప్రజల గుండెల్లో నిండుకున్నారు. గుడిసెలలో కూడా ఆయన ప్రతిధ్వనే వినిపిస్తుంది. కొండలలో గిరిజనులు, దళితవాడలలో ఉన్న దళితులు, బడుగువర్గాలు, మైనారిటీలు ఆర్థికంగా వెనుకబడిన అగ్ర కులాలు ప్రతి ఒక్కరి గుండెల్లో జగనన్న ఉన్నారు. జగనన్న గుండెల్లో వాళ్లు ఉన్నారు. అందుకే ఈ పరిపాలనను వేలెత్తి చూపించలేక కేవలం ఏదో ఒక విమర్శ చేసి ఈ సభ నుంచి వెళ్లిపోవాలనే ఆలోచనతో తెలుగుదేశం వాళ్లు కాలం గడిపి వెళ్లారు.

మ.1.20

అధ్యక్షా, ఒకటి రెండు పథకాలు కాదు, మొత్తం 18 పథకాలు. ఈ పథకాలలో డైరెక్ట్ బెనిఫిషియరీ ట్రాన్స్‌ఫర్ కింద లబ్ధిదారులను చూస్తే 4,17,97,097 మందికి రూ.63,177కోట్లు చెల్లించారు. ఇంత మొత్తం లబ్ధిదారులకు ఇంతకముందు ఎపుడైనా అందిందా? భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగని

విధంగా ఈ రాష్ట్రంలో మన ప్రభుత్వంలో జరుగుతున్నది. జగన్మోహన్‌రెడ్డిగారు ఇవన్నీ అమలుచేస్తున్నారు. ఇంతకు ముందు గౌరవసభ్యులు చాలామంది చాలా విషయాలు చెప్పారు. నేరుగా లబ్ధిపొందినవారి సంఖ్య చూస్తే 1,47,99,999 మందికి రూ.14,590కోట్లు లబ్ధి కలిగింది. 5,65,97,092 మందికి రూ.77,730.32 చెల్లించారు. భారతదేశ చరిత్రలో ఎక్కడా జరగలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వారు ఇచ్చినది కేవలం రూ.44,534.62కోట్లు. కానీ ముఖ్యమంత్రిగారు అధికారంలోకివచ్చిన 18నెలల కాలంలోనే డిబిటి కింద రూ.63,140.17కోట్లు ఇచ్చారు. ఇంతకన్నా మంచి పరిపాలన, సమర్థవంతమైన పరిపాలన ఎవరు ఇవ్వగలరనని ప్రతిపక్షాలు, విమర్శించేవారు తెలుసుకోవాలి. దీన్ని ఎందుకు తూర్పారపడుతున్నారు? జగనన్నకు మంచి సలహాలిస్తే మన జగనన్న ఇంకా మంచి పరిపాలన చేస్తారు.

గత తెలుగుదేశం ప్రభుత్వ అయిదు సంవత్సరాల పాలనలో రూ.44,534కోట్లు ఖర్చు పెడితే ఈ పద్దెనిమిది నెలల కాలంలోనే ఇంకా మూడు సంవత్సరాల పాలన మిగిలి ఉండగానే డిబిటి కింద ఇచ్చారు. మామూలుగా లెక్కలు కడితే రూ.25వేల కంటె ఎక్కువ ఇవ్వడానికి వీలులేదు. కానీ పేద ప్రజల అవసరాలు తీర్చాలి. ఎందుకంటే వారు పాదయాత్రలో ప్రజల కష్టాలు, కన్నీళ్లు చూశారు, నేను విన్నాను నేను ఉన్నాను అన్నారు. అందుకే జగన్మోహన్‌రెడ్డిగారు జనం అజెండానే అమలుచేస్తున్నారు కాబట్టే ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని తూర్పారపడుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా నేర్పుగా పరిపాలన చేస్తున్నారు. ప్రజల బాధలు, ఇబ్బందులు, ప్రజల ఆర్థిక బాధలు తెలుసు. అయినా ఎంతో నేర్పుగా, ఓర్పుతో సమర్థవంతంగా పాలిస్తున్నారు. వారి పాలనను మన రాష్ట్ర ప్రజలే కాకుండా, భారతదేశంలోని ప్రజలు, విదేశాలలోని ప్రజలు కూడా వారిని ప్రశంసలతో వెల్లువెత్తిస్తున్నారు. కొంతమంది నివ్వెరపోతున్నారు. పరిపాలనా అనుభవం లేకపోయినా, రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగులేకపోయినా ఇంత సమర్థవంతంగా ఎలా పరిపాలిస్తున్నారని, నిధులెక్కడినుంచి తీసుకొస్తున్నారని, ఇంత నేర్పుగా, ఓర్పుగా ఎలా పరిపాలిస్తున్నారని, ఇన్ని పథకాలు విజయవంతంగా అవినీతి లేకుండా ఎలా అమలుచేయగలుగుతున్నారని ప్రశంసిస్తుంటే ఒకసారి ఆలోచించాలి.

పద్నాలుగేళ్ల పరిపాలించినవారు పద్నాలుగు నెలల పరిపాలనను చూసిన తరవాత ఒకసారి ఆలోచించుకోవాలని ఈ సభాద్వారా ప్రతిపక్షాలకు, విమర్శించేవారికి, ప్రజలకు మనవిచేస్తున్నాను. ఒక గిరిజన శాసనసభ్యుడు మాట్లాడుతుంటే ఇలా అడ్డు తగలడం ఎంతవరకు సబబు? గిరిజన శాసనసభ్యుడు మాట్లాడాలనుకున్నప్పుడు వారికి అవకాశం ఇవ్వండి, మేం కూర్చుంటాం, ఆయన ఏమి చెబుతారో మేం వింటాం అని చెప్పాలి, కానీ ఆ విధంగా చెప్పకుండా నన్ను అనేక ఇబ్బందులు పెట్టారు. వారు సభనుంచి బయటకు వెళ్లి కార్పొరేషన్లలో ఏమీ జరగడంలేదని పత్రికలవారితో, టీవీలలో చెబుతుంటారు. కార్పొరేషన్లలో ఏమి జరిగిందో గౌరవ ముఖ్యమంత్రిగారు స్లైడ్స్‌ద్వారా చూపించారు. కార్పొరేషన్లద్వారా ఏమి జరిగింది, దానిద్వారా పేద ప్రజలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఎంతో నష్టపోయారు. కార్పొరేషన్ల ద్వారా ఒక్కో ఊరికి కేవలం రెండు మూడు పథకాలు తప్ప అర్హులందరికీ

అందలేదు. పేదలకు ట్రాక్టర్లు, కార్లు కొన్నా వాటిలో నాణ్యత లేని వాటిని కేటాయించడం, నాణ్యత లేని పరికరాలు అందించడంద్వారా కొద్ది నెలలో అవి పాడై మూలనపడిన పరిస్థితులన్నాయి. కానీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రస్తుత ముఖ్యమంత్రి జగనన్న గారి పాలనలో అలా లేదు. అందరికీ సమన్యాయం జరగాలని, సమాన ప్రాతినిధ్యం కల్పించాలని, ధర్మబద్ధంగా పరిపాలన ఉండాలని చూస్తున్నారు. గ్రామంలోని ఒకరిద్దరు పేదలకు ప్రభుత్వ పథకాలు అందిస్తే మిగిలిన అర్హులు కూడా మేం ఏం కావాలి, వారికిస్తే మాకివ్వరా అని అడుగుతుంటారు. గతంలో డబ్బులిచ్చినవారికే మరలా ఇచ్చేవారు. అర్హులైనవారు గ్రామ/వార్డు వాలంటీర్ల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటే వారికే నేరుగా వారి ఇంటివద్దకే వెళ్లి ప్రయోజనం కల్పిస్తున్నారు. ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించేలా చేయాలి. అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, రైతు భరోసా, వైఎస్సార్ ఆసరా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందుతున్నాయి కాబట్టి వారు ప్రయోజనం పొందుతున్నారు. ఇటీవలే అమూల్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకుని ప్రజల అవసరాలు తీరుస్తున్నారు. గతంలో అలా లేదు, వద్దంటే వాటిని రద్దుచేసేవారు. బీసీ కార్పోరేషన్లలో జరుగుతున్న పరిస్థితులన్నీ గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలుసు. కావున కార్పోరేషన్ల ద్వారా కాకుండా నేరుగా లబ్ధిదారుల అకౌంట్లకు జమచేయడంద్వారా లబ్ధిదారులకు ప్రయోజనం కలుగుతున్నది. అకడమిక్ సపోర్ట్‌లో ఏమి కావాలో లబ్ధిదారుడు ఎంచుకునే సౌకర్యం ఉంది. ఎస్సీ, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలకు ఏది బాగుంటుందో, దేనివలన లబ్ధి జరుగుతుందో వారికి బాగా తెలుసు. కాబట్టి వారికి కావలసిన కార్యక్రమాలు వారు చూసుకుంటారు. మనం కేవలం బ్యాంకులద్వారా సహాయం చేస్తే చాలు. ఈ రాష్ట్రంలో కార్పోరేషన్లు ఉన్నా కూడా లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం కల్పించడంలోఆంతర్యం ఇదే. అర్హులందరికీ ఈ ప్రయోజనం కల్పించాలని, ప్రజా ప్రభుత్వం కావున అందరికీ లబ్ధి చేకూర్చాలని చేస్తున్నారు. (బెల్) ఆవిధంగా మా నాయకుడు అందరి ప్రయోజనాల గురించి ఆలోచిస్తున్నందున భారతదేశంలో ఇటువంటి పరిపాలన ఇతర ఏ రాష్ట్రంలోనూ జరగడంలేదని, కేవలం ఆంధ్రప్రదేశ్‌లోని జగనన్న నేతృత్వంలోని జగనన్న ప్రభుత్వం పేదలకోసం పరిపాలన జరుగుతున్నది.

అదే విధంగా ఇళ్లు, ఇంటిస్థలాల గురించి చెప్పాలంటే ఈ నెలలో 31లక్షలమందికి పైగా ఇంటిస్థలాలు ఇవ్వబోతున్నాం. 1,71,916 ఇళ్లు లేదా ఇంటిస్థలాలు గిరిజనులకు ఇవ్వబోతున్నారు. ఎస్సీలకు 5,84,930 మందికి ఇళ్లు, ఇంటిస్థలాలు ఇవ్వడం భారతదేశ చరిత్రలో ఎక్కడా లేదు.

(శ్రీ ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

ఈరోజు గిరిజనులు, దళితులు, బడుగు బలహీనవర్గాలు లబ్ధి పొందుతున్నారు. టిడ్కో ఇళ్లు మా నియోజకవర్గంలో కూడా ఉన్నాయి. మూడు లక్షలకు పైగా టిడ్కో ఇళ్లు ఇవ్వబోతున్నారు. పేదలకోసం పాటుపడుతున్న ఇలాంటి ప్రభుత్వం దేశంలో ఎక్కడైనా ఉందా? పూర్వకాలంలో గిరిజనులు చెట్టు తొర్రల్లో, కొండ గుహల్లో నివసించేవారు. తరవాత పూరి గుడిసెల్లో, రేకుల షెడ్లలో నివసించేవారు.

అలాంటి గిరిజనులకు పక్కా ఇళ్లు ఇవ్వాలనుకుంటే కోర్టులకు వెళ్లి అడ్డుకోవం న్యాయమా? దళితులు మురికివాడల్లో పూరిగుడిసెల్లో నివసిస్తుంటారు. దళితులను, పేదలను అడ్డుకొని ఎవరిని ఉద్ధరించడానికి అంత అనుభవమున్న ప్రధాన ప్రతిపక్ష నాయకుడు పాటుపడుతున్నారో అర్థంకావడంలేదు. వారు వ్యతిరేకించి అడ్డంకులు సృష్టించడం సమంజసమా? ఇటువంటి అడ్డంకులు కల్పించకూడదని, అవసరమైన సలహాలు, సూచనలు ప్రతిపక్ష నాయకునిగా సభానాయకునికి ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

మ.1.30

మంచి మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి తప్ప ప్రతీ దానిని అడ్డుకోవడం, ఇబ్బందులు కలుగజేయడమనేది సమంజసంగా లేదని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. మనం చూశాం. తరతరాలుగా ఎండకు ఎండుతున్నారు. గాలికి తట్టుకోలేకపోతున్నారు. వానకు తడుస్తున్నారు. సరియైన ఇల్లు లేకపోతే ఏమవుతుంది? మా గిరిజన ప్రాంతంలో దోమలకు, చీమలకు, పాములకు భయపడుతున్నాము. జీవించే హక్కు మాకు లేదా? కొండల మీద ఉన్నంత మాత్రాన, అడవి బిడ్డలైనందుకు, ఆదివాసీలైనంత మాత్రాన మాకు జీవించే హక్కులేదా? మీకు ఆ హక్కు ఉన్నది. మీరు బానిసలు కాదు. అంబేడ్కర్ వారసులని చెప్పిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి గారు. దళితులు, గిరిజనులు బానిసలు కాదు. అంబేడ్కర్ వారసులు, మీకు నేను అండగా ఉంటాను. మీకు నేను తోడు-నీడగా ఉంటాను. ఎవరికీ మీరు భయపడకండి. ఏమి కావాలన్నా నేను ఇస్తాను అని భరోసా ఇచ్చిన గొప్ప ముఖ్యమంత్రి ఆనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు, నేడు జగన్మోహన్ రెడ్డి గారు. పేదలకు ఇళ్లు ఇస్తుంటే కుళ్లుతో, దుర్బుద్ధితో అడ్డుకోవడం ఎంత వరకు న్యాయమని మీకు మనవి చేస్తున్నాను. మంచి ఇల్లు ఉంటే కరెంటు ఉండదు. గిరిజన ప్రాంతంలో కలుషితమైన నీరు త్రాగవలసి వస్తుంది. కరెంటు కూడా సరిగా ఉండదు. మరుగుదొడ్లు కూడా ఉండవు. కానీ ఈరోజు జగన్ అన్న ఇచ్చింది కేవలం గూడు, నీడ మాత్రమే కాదు. గౌరవ ముఖ్యమంత్రి గారు గిరిజనులకు, దళితులకు ఇళ్లు కేవలం గూడుకోసమో, నీడ కోసమో ఇవ్వడం లేదు. ఆయన ఒక సామాజిక హోదా కలుగచేస్తున్నారు. దళితులు, గిరిజనులు, బడుగు వర్గాలకు సమాజంలో సామాజిక హోదా కల్పిస్తున్నారు. ఒక మంచి ఇల్లు ఉంటే ఆర్థిక హోదా కూడా కలుగుతుంది. Economic status కూడా వస్తుంది. సమాజంలో ప్రత్యేకమైన గుర్తింపు కూడా ఉంటుంది. మిగతావాళ్లతో సమానంగా గౌరవింపబడే హోదా కూడా వస్తుంది. ఇల్లు ఉంటుంది, కుటుంబం ఉంటుంది. ఆర్థిక ప్రయోజనం ఉంటుంది. సామాజికంగా, ఆర్థికంగా రక్షణ ఉంటుంది. మరుగుదొడ్డికి తల్లి గానీ, చెల్లి గానీ వెళ్లాలంటే బయటకు వెళ్లాలి. ఇల్లు ఉంటేనే మరుగుదొడ్డి వస్తుంది. పూరిపాకలు, రేకు షెడ్డులు, లేదంటే గుహలలో మేము ఉంటున్నాము. ఇళ్లు కట్టిస్తున్నారు కాబట్టి ప్రయోజనం చేకూరుతోంది. ఆ విధంగా మంచి ఇల్లు నిర్మించి ఇవ్వడం ద్వారా మంచి ఆరోగ్యం గిరిజనులకు, దళితులకు ఇవ్వడం జరుగుతుంది. ఈవిధంగా సమన్యాయం,

సమధర్మం, సమానత్వం గిరిజనులందరికీ, దళితులందరికీ, వెనుకబడిన వాళ్లందరికీ ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డిగారు ప్రయత్నాలు చేస్తున్నారు.

అధ్యక్షా, ఇంగ్లీషు మీడియం కావాలని మేమెవరం అడగ లేదు. ఇంత మంది గిరిజన, దళిత శాసనసభ్యులము ఉన్నాము కానీ ఎవరమూ మాకు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలని జగనన్నను అడగలేదు. ఆయన మా బాధలు తెలుసుకున్నారు. మా ఇబ్బందులు తెలుసుకున్నారు. కాస్తో, కూస్తో ఇంగ్లీషు నేర్చుకున్నందుకు నాకు నాలుగుసార్లు ఎంఎల్ఏగా అవకాశం ఇచ్చారు. మా ప్రజలు, మా పిల్లలు, మా తమ్ముడి పిల్లలు, అన్న పిల్లలు అందరూ ఇంగ్లీషు భాష నేర్చుకుంటే ఎంతో ప్రయోజనముంటుంది. విదేశాలకు వెళొచ్చు, అక్కడ మంచి ఉద్యోగాలొస్తాయి, మంచి భవిష్యత్తు ఉంటుంది. ఇంగ్లీషు భాష వస్తే మా జీవితాలకు వెలుగు వస్తుంది. దళితులు, గిరిజనులు, బడుగు, బలహీన వర్గాల కొరకు ఆలోచించి, మాకోసం ఎవరు ఎన్ని విమర్శలు చేసినా ముందుకు సాగుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. అటువంటి ముఖ్యమంత్రి గారిని వీళ్లు ఏదేదో మాట్లాడుతున్నారు. కాబట్టి నేను ఈ సభ ద్వారా ప్రజలకు, బడుగు, బలహీన, గిరిజనులకు మనవి చేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు అందరి కోసం కృషి చేస్తున్నారు.

అధ్యక్షా, గిరిజన భూముల గురించి ఒక్క మాట చెప్పి రెండు నిమిషాల్లో ముగిస్తాను. తమరు చూస్తున్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు గిరిజనుల కోసం ఆయన క్యాంప్ ఆఫీసులోనే 4,44,000 ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలిచ్చారు. మొత్తం 11 లక్షల మందికి ఇవ్వాలని సంకల్పించారు. ఆరోజు మాత్రం 4,44,000 ఇచ్చారు. నేటి మన ముఖ్యమంత్రి జగనన్న మన గిరిజనులకి 3 లక్షల ఎకరాలిచ్చారు. ఆర్ఓఎఫ్ఆర్, డికెటి పట్టాలు కలిపి ఇచ్చారు. మా డెప్యూటీ సిఎమ్ గారు కూడా అవన్నీ చేస్తున్నారు. 1,53,000 మందికి ఇచ్చారు. మా సాలూరు నియోజక వర్గం నుంచి కూడా సుమారు 10,000 మందికి 15,000 ఎకరాల చిల్లర భూమి ఇచ్చారు. ఇంకా కొన్ని పట్టాలు ముఖ్యమంత్రి గారి ఆదేశాలతో తయారవుతున్నాయి. ఈ విధంగా ముఖ్యమంత్రి గారు గిరిజనులను, పేదలను ఆదుకుంటుంటే ప్రతిపక్ష సభ్యులకి ఎందుకు కడుపు మంట? అందుకే జగన్మోహన్ రెడ్డి గారు ఎప్పుడూ కూడా గిరిజన పెండేళ్లు అంటే అడవిలో చిన్న తుప్పలుగా ఉంటాయి. దానిని పెండేలు అంటారు. గిరిజన పెండేలులో ఉన్నది జగన్మోహన్ రెడ్డి గారు. గిరిజన కొండల్లో ఉన్నది కూడా జగన్మోహన్ రెడ్డి గారే. గిరిజన గుండెల్లో ఉన్నది కూడా జగన్మోహన్ రెడ్డి గారే. నేను చాలా సందర్భాల్లో తమకు చెప్పి ఉంటాను. రాజశేఖర్ రెడ్డి గారు అణువణువున నిండిపోయారు. నేను రాజశేఖర్ రెడ్డి గారి భక్తుణ్ణి. నేను జగనన్న సైనికుడిని. దేనికైనా మేము సిద్ధంగా ఉంటాము. ఎన్ని విధాలుగా ప్రలోభ పెట్టారో మీకందరికీ తెలుసు. పత్రికల్లో, టీవీల్లో చూశారు. ఎన్ని ప్రలోభాలు పెట్టినా రాజశేఖర్ రెడ్డి గారు అణువణువున నిండిపోయారు కాబట్టి నరనరాల్లో రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నారు కాబట్టి ఆయన మా గుండెల్లో ఉన్నారు. అదేవిధంగా ఈరోజు జగనన్న మా పెండేల్లో ఉన్నారు, మా కొండల్లో ఉన్నారు, మా గుండెల్లో ఉన్నారు. కాబట్టి ఎప్పుడూ మా గిరిజనులందరం జగనన్నకు రుణపడి ఉంటాము. మా

గిరిజనులకు కొన్ని సమస్యలున్నాయి. ప్రత్యేకంగా మా డెప్యూటీ సిఎమ్ గారికి, ముఖ్యమంత్రి గారికి తెలియచేస్తామని తెలుపుకుంటూ ఈ మంచి అవకాశం ఇచ్చినందుకు గుండెల నిండా జనం ఎజెండా కార్యక్రమం నాతో చెప్పించినందుకు, సంక్షేమ చరిత్రలో స్వర్ణయుగం కార్యక్రమం గురించి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్. జై జగనన్న.

శ్రీమతి కె.వి. ఉషశ్రీచరణ్ (SMT. K.V. USHASRICHARAN) (కళ్యాణదుర్గం): అధ్యక్షా, ప్రాచీన భారతదేశ సంస్కృతి నుంచి ఈరోజు ఆధునిక భారతదేశ ప్రయాణం వరకూ మనం చూడగలిగితే గ్రామస్థాయి వ్యవస్థలు కూడా మనం ఈరోజు చూస్తున్నాం. ఏదైనా సంపద సృష్టి అయిందంటే అదేవిధంగా ఏదైనా సేవాభావం కల్పిస్తున్నామంటే అది కేవలం బీసీ వర్గాల రెక్కల కష్టంతోనే అని అందరికీ తెలిసిన సత్యం. అయితే బీసీలకు ఒక మంచి స్థానం కల్పించాలంటే, ఒక సముచిత స్థానం కల్పించాలంటే చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. ఎన్నో ఏళ్లుగా మనం చూస్తున్నాం. ఈ బీసీ వర్గాలు కేవలం ఉత్పత్తి కులాలుగా, సేవా కులాలుగా, చాకిరీ కులాలుగా, శ్రామిక కులాలుగా మిగిలిపోయారు. మన ముఖ్యమంత్రి గారు ఇటువంటి బీసీ వర్గాల కష్టాలను గుర్తించి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించారంటే ఈ సభా సాక్షిగా చాలా గర్వంతో ఈరోజు చెబుతున్నాను. నిజంగా ఆయనకు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారు. మనం ఒకసారి వెనక్కు తిరిగి చరిత్ర చూస్తే 1930లో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ జరుగుతున్నది. విలేఖరులందరూ డా.బి.ఆర్.అంబేడ్కర్‌ని అడిగారు. రేయనక, పగలనక మీరు చాలా కష్టపడుతున్నారు. మీరు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో ఏమి చెప్పాలనుకుంటున్నారంటే ఆరోజు అంబేడ్కర్ గారు చెప్పారు. భారతదేశంలో నా ఎస్సీ, ఎస్టీ బంధువులందరూ కూడా మేల్కోలేదు. వాళ్ల తరపున నేను ఈరోజు పోరాటం చేసి ఎస్సీ, ఎస్టీలకు నేను రిజర్వేషన్ తెస్తే వాళ్లందరూ కూడా రాబోయే రోజుల్లో వాళ్ల హక్కులతో వాళ్లు బ్రతుకుతారని చెప్పారు. ఇదొక చరిత్ర. అయితే ఈరోజు మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ఒక అభినవ అంబేడ్కర్‌గా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రతీ నామినేటెడ్ పోస్టులో కూడా వాళ్లకు ఒక సముచితమైన న్యాయం కల్పిస్తున్నారంటే నిజంగా ఇది చాలా గ్రేట్ వర్క్ అని ఆయనకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, మనం విన్నాం. భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తరువాత ఎవరు ఈ రాజ్యాంగాన్ని రచించాలని ఒక చర్చ జరిగింది. ఆ చర్చలో మహాత్మాగాంధీ గారు లేచి ఎవరైతే నిజంగా కులాల వారీగా సోషల్ ఈక్వాలిటీ లేకుండా బాధితులుంటారో వాళ్లే ఈ రాజ్యాంగాన్ని రచిస్తే నిజమైన న్యాయం ఈ భారతదేశానికి కలుగుతుందని అని చెప్పిన తరువాత డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు రాజ్యాంగాన్ని రాశారు. ఈరోజుకి సరిగ్గా మనకు స్వతంత్రం వచ్చి 73 సంవత్సరాలైంది.

మ.1.40

డా.బి.ఆర్.అంబేడ్కర్‌గారి ఆశయాన్ని కొనసాగించాలని మన ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు బీసీలందరికీ 56 కార్పొరేషన్లను ఏర్పాటుచేసి 12 మంది డైరెక్టర్లను అపాయింట్ చేస్తూ ప్రతి ఒక్క బీసీ కులానికి న్యాయం చేయాలని ఆలోచించడం నిజంగా చాలా మంచి ఆలోచన. యాదవులు, కురుమ, వాల్మీకి, మత్స్యకారులు, మరో 139 కులాలకు కూడా న్యాయం చేశారు. ప్రపంచానికి నాగరికతను నేర్పించిన మన రజకులు, మన నాయీ బ్రాహ్మణులందరికీ ఒక బీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వాళ్లందరికీ రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తూ, వాళ్ల ఆత్మగౌరవాన్ని పెంచారు. ఈ బీసీ కార్పొరేషన్ ద్వారా మన జగనన్న ప్రతి బీసీకి వాళ్ల కులవృత్తి ఏదైతే ఉందో దానిని కాపాడుతూ, అంతరించిపోయిన మన బీసీ కులాలను మరొకసారి ప్రోత్సహిస్తూ బీసీలందరు ప్రభుత్వ నిర్ణయాలలో కీలక పాత్రను పోషించాలని, బీసీల ఆత్మగౌరవాన్ని పెంచాలని, ఈరోజు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ భారతదేశంలో చాలా రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో బీసీ ముఖ్యమంత్రులే పరిపాలిస్తున్న ఈ తరుణంలో, ఏ ఒక్క బీసీ ముఖ్యమంత్రి కూడా ఇటువంటి బీసీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి న్యాయం చేయాలనే ఆలోచన రాలేదు. అయితే ఈరోజు మన జగనన్న మన రాష్ట్రంలో ఒక బీసీగా ఆలోచించి, కురుమ జగన్‌గా, వాల్మీకి జగనన్నగా, జగన్ యాదవ్‌గా, జగన్ గౌడ్‌గా ఆలోచించి, బీసీలందరికీ న్యాయం చేసే విధంగా జగన్‌మోహన్‌రెడ్డిగారు పని చేస్తున్నారు. ఇలాంటి ఆలోచన రావాలంటే a person has to stand in the place of BC, SC, ST and Minority. Our Chief Minister is a man of vision. ఆ విజన్‌లో Lot of potentiality ఉంది కాబట్టి ఈరోజు ఇటువంటి కన్‌స్ట్రక్టివ్ ఐడియాస్‌తో ముందుకు పోతున్నారు. నిజంగా ఇది బీసీలందరు చాలా గర్వించే విషయం.

అదే విధంగా బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావ్ పూలే గారు కూడా మహిళాసాధికారత జరగాలని, వారి ధర్మపత్ని సావిత్రీబాయ్ పూలే గారిని వివాహం చేసుకున్న తర్వాత ఆమెను బాగా చదివించిన తర్వాత, She became the first female teacher in India. అటువంటి ఒక మహిళాసాధికారత జరగాలని, ఈరోజు జగనన్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఉండి, మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టి, మహిళలందరికీ ఆకాశంలో సగం అవకాశంలో సగం అంటూ ఈరోజు 50 పర్సెంట్ మహిళా రిజర్వేషన్‌తో, మహిళల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా 50 పర్సెంట్ రిజర్వేషన్లను కల్పించారు. భ్రూణ హత్యలు జరిగే తరుణంలో మహిళలందరికీ అండగా ఉండి, వైఎస్ఆర్ పోషణ, వైఎస్ఆర్ పోషణ ప్లస్‌తో మహిళలకు, చిన్నారులకు, బాలింతలందరికీ ఒక మంచి న్యూట్రీషియస్ ఫుడ్‌ను అందిస్తూ, మన గవర్నమెంటు సపోర్టు చేస్తోంది. అమ్మఒడి, నాడు-నేడు పథకాలను ప్రవేశపెట్టడం ద్వారా ప్రైవేటు స్కూల్స్‌తో పోటీపడి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీషు విద్యను అందిస్తున్నాము. ధన్వంతరే స్వయంగా వచ్చి రాష్ట్రాన్ని పాలిస్తే అమృతం మనది అన్నట్లుగా వైద్య రంగంలో చాలా మెరుగైన ట్రీట్‌మెంటును అందిస్తున్నాము. ఆ రోజు ద్వారా

అక్కచెల్లెమ్మలందరికీ కూడా పసుపుకుంకుమ పేరుతో రూ.10 వేలను అకౌంటులో వేస్తూ ఎట్లా మోసగించారో మనం చూశాము. అయితే జగనన్న, ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా సంఘాల్లో ఉండే మహిళలందరికీ ఋణమాఫీ చేసి నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ మహిళలందరికీ న్యాయం చేసే విధంగా మన ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అదేవిధంగా వైఎస్ఆర్ పింఛన్ పథకం ద్వారా అవ్వా తాతలందరికీ పరిపూర్ణమైన న్యాయాన్ని అందిస్తున్నాము. వైఎస్ఆర్ చేయూత గురించి చాలా డిస్కషన్స్ జరిగాయి. ఒక చిన్న సంఘటనను తమరి దృష్టికి తీసుకొస్తున్నాను. 1974-76 పీరియడ్‌లో సుధామూర్తిగారు అంటే అందరికీ సుపరిచిత మహిళ. ఆమె ధార్వాడ్ యూనివర్శిటీలో She was the first Engineering graduate to come out of the University. బాంబేలో ఉన్న తెలుగు కంపెనీలో ఆమె ఇంటర్వ్యూకిపోతే అక్కడ ఒక బోర్డును డిస్‌ప్లే చేశారు. Ladies need not come, ladies need not apply అని ఒక బోర్డు డిస్‌ప్లే చేస్తే, ఆమె జెమ్‌షెడ్‌జి టాటా గారి దగ్గరకు వెళ్లి, కొట్లాడి లేదు మీరు ఇట్లా చేయకూడదు, మహిళలకు ఒక అవకాశం ఇవ్వాలని జాబ్‌లో చేరింది. After four to five years ఇన్ఫోసిస్ చైర్‌పర్సన్ నారాయణమూర్తిగారు ఆ జాబుకి రిజైన్ చేసిన తర్వాత ఒక మంచి కంపెనీని పెట్టాలంటే సుధామూర్తి గారు రూపాయి, రుపాయి కూడబెట్టిన పది వేలు ఇచ్చి this is what I have saved for a rainy day అంటూ నారాయణ మూర్తికి అందించారు.

ఈరోజు వైఎస్ఆర్ చేయూత ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే మహిళలందరికీ నిజంగా ఒక మహిళాసాధికారత జరగాలని, Women empowerment జరగాలని, 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్కులైన మహిళలందరికీ మనం నాలుగు సంవత్సరాల్లో రూ.75 వేలను అందించి, వాళ్లందరికీ రిలయన్స్ కంపెనీతో, ఐటీసీ కంపెనీతో, Procter and Gamble company తో టైఅప్ అయ్యి, వాళ్లు కూడా ఒక పెద్ద బిజినెస్ ఉమెన్‌గా ఎదగాలని, women empowerment జరగాలని మన ముఖ్యమంత్రిగారు నిజంగా తపిస్తున్నారు. అటువంటి తరుణంలో వారికి ఆర్థికంగా సహాయాన్ని అందించాలని, పలు బ్యాంకులతో టైఅప్ అయ్యాము. అంటే ఈ చేయూత ద్వారా ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకుపోవాలనేది మన ముఖ్యమంత్రిగారి లక్ష్యం. కాబట్టి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న మహిళలందరికీ న్యాయం చేస్తూ "నమ్మించే వాడు నాయకుడు కాదు, నడిపించేవాడే నాయకుడు" అనే విధంగా పని చేస్తూ, జగనన్న నిజంగా ఒక భరోసాను కల్పించడం జరిగింది. ఒక ఆసరా, ఒక తోడు పథకాల ద్వారా ప్రతి మహిళకు ఆయన న్యాయం చేస్తున్నారు. ఇటువంటి ముఖ్యమంత్రిగారి దగ్గర పని చేస్తున్నాననే గర్వం నాకు ఉంది. కాబట్టి మనమందరం కూడా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మహిళలందరు కూడా ఆయనకు నిండు హృదయంతో ధన్యవాదాలను తెలియజేస్తూ జై అంబేద్కర్, జై మహాత్మా జ్యోతిరావ్ పూలే, జయహో జగన్.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH) (పెడన): ధన్యవాదాలు అధ్యక్షా. సత్యమేవ జయతే అంటే జాతిపిత మహాత్మాగాంధీగారు గుర్తొస్తారు. మాట తప్పనినేత మడమ తిప్పని నేత అంటే డా.వైఎస్.రాజశేఖరరెడ్డిగారు గుర్తొస్తారు. చెప్పాడంటే చేస్తాడంతే ఆ మాట వింటే వైఎస్

జగన్‌మోహన్‌రెడ్డిగారు గుర్తొస్తారు. ఫిబ్రవరి 17, 2019వ సంవత్సరంలో ఏలూరులో ఒక పెద్ద బీసీ గర్జన జరిగింది. ఆ గర్జనలో ఒక మాట చెప్పారు. ఆ ప్రభంజనాన్ని చూసి, కురుక్షేత్ర సంగ్రామంలో ఇదే చివరిరోజులాగా ఉందని ఆయన చెప్పిన మాట- ఆరోజు బలహీనవర్గాల ప్రజల గుండెల్లో నిలిచిపోయాయి. జగన్‌మోహన్‌రెడ్డిగారు ఏ మాటైతే ఆరోజు వేదిక మీద చెప్పారో తు.చ తప్పకుండా 18 నెలల కాలంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బలహీనర్గాల ప్రజలందరు తలఎత్తుకుని తిరిగేలా చేసిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారని చెప్పకతప్పదు. ఆరోజు ప్రతిపక్ష నేతగా చెప్పిన మాటలు ముఖ్యమంత్రి అయిన తర్వాత మొట్టమొదటి బడ్జెట్ సెషన్‌లోనే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ప్రభుత్వంలో భాగస్వామ్యాన్ని కల్పిస్తాను అంటూ ప్రభుత్వంలో ఉన్న నామినేటెడ్ పదవుల్లో, నామినేటెడ్ పనుల్లో 50 శాతం రిజర్వేషన్లను కల్పించి ఆ చట్టాన్ని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు చుట్టంలా మార్చి ఇచ్చిన జగనన్నకు సభాముఖంగా సెల్యూట్ చేస్తున్నాను.

మ.1.50

అధ్యక్షా, భారతదేశంలో చాలా రాష్ట్రాల్లో చాలా మంది ముఖ్యమంత్రులు పనిచేశారు. వాళ్లల్లో బలహీన వర్గాలకు చెందిన వాళ్లు కూడా ముఖ్యమంత్రులుగా పనిచేసినారు. కానీ ఏరోజైనా సరే బలహీన వర్గాలకు చెందిన ముఖ్యమంత్రులైనప్పటికీ ఆయా రాష్ట్రాల్లో బి.సీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీ వర్గాలకు సంబంధించిన ఒక చట్టం చేయాలి, తద్వారా బలహీన వర్గాలను సమాజంలో, ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యులను చేయాలి, ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఆయా వర్గాలను బలోపేతం చేయాలన్న ఆలోచన ఏ ముఖ్యమంత్రికి కూడా రాలేదు. కానీ ఈనాటి మన ముఖ్యమంత్రి గారు బాధ్యతలు చేపట్టిన తరవాత మంత్రివర్గ కూర్పు దగ్గర్నుంచి 60% బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు ఆ శాతం మేరకు భాగం కల్పించడం జరిగింది. అదే కాదు అత్యున్నత స్థానమైన గౌరవ స్పీకర్ స్థానంలో బలహీన వర్గానికి చెందిన వ్యకిని ఎంపిక చేయడం, మిమ్మల్ని ఆ స్థానంలో కూర్చుబెట్టడం జరిగింది. జగన్మోహన్ రెడ్డి గారు మహా సంకల్ప యాత్రలో భాగంగా రాష్ట్రంలో 3,648 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేస్తున్నప్పుడు రాష్ట్రంలో, సమాజంలో బలహీన వర్గాలు పడుతోన్న బాధలు, కష్టాలు, కన్నీళ్లు, వేదనలు అన్నీ కూడా ఆయన పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. వాస్తవంగా చెప్పాలంటే బలహీన వర్గాల్లో 139 కులాలుంటాయనే విషయం బలహీనవర్గాల్లో పుట్టిన మాకే తెలియదు. 139 కులాలు బలహీన వర్గాలకు చెందినవి సమాజంలో ఉంటాయనే విషయాన్ని కేవలం మాటకు మేము చెబుతాం. కానీ ఏయే కులాలు అనే వివరాలు మాకే తెలియదు. కానీ 139 కులాలకు చెందిన ప్రజలను జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర సందర్భంగా కలుసుకుని, వాళ్ల ఇబ్బందులు, ఈతిబాధలను తెలుసుకున్న ఏకైక నాయకుడు ఆయనే అనే విషయాన్ని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, 139 కులాలను ఒకే చోటుకు చేర్చి 56 కులాలకు సంబంధించిన కార్పోరేషన్లను ఏర్పాటుచేసి ఆయా కార్పోరేషన్లకు ఛైర్మన్లతో పాటు సుమారుగా 672 మందిని డైరెక్టర్లుగా నియామకం

చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిదే. రాష్ట్ర వ్యాప్తంగా 218 మార్కెట్ యార్డ్‌లు ఉండగా సగ భాగం బీసీలు, ఎస్టీలు, ఎస్సీలు, మైనారిటీ వర్గాలకు చెందిన వాళ్లు ఉన్నారు. అందులో సగభాగం డైరెక్టర్లు కూడా ఆయా వర్గాలకు చెందిన వాళ్లనే ముఖ్యమంత్రి గారు నియమించారు. ఈ రాష్ట్రంలో సుమారుగా 1,510 సంఖ్య మేరకు అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పదవులను కట్టబెట్టి సమాజంలో తలెత్తుకుని తిరిగేలా చేసిన ఘనత ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది.

అధ్యక్షా, సమాజంలో ఉన్న 139 బలహీన వర్గాలకు చెందిన కులాల్లో కనీసం వార్డు మెంబర్‌గా గెలవలేని వాళ్లను, వార్డు మెంబర్ అంటే తెలియని కులాలకు చెందిన వాళ్లను చైర్మన్ స్థానంలో, డైరెక్టర్ స్థానంలో కూర్చోబెట్టి గౌరవించారు మన ముఖ్యమంత్రి గారు. మాకిచ్చిన గౌరవానికి గాను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి ఋణపడి ఉంటామనే విషయాన్ని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో సగ భాగం ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రి గారికి అభినందనలు, జేజేలు పలుకుతున్నాను.

అధ్యక్షా, మనం చూశాం. మొన్నీమధ్య రాష్ట్రానికి సంబంధించి నాలుగు రాజ్యసభ స్థానాలకు ఎం.పి. పదవులు ఖాళీలు ఏర్పడితే అందులో రెండు స్థానాలను బలహీన వర్గాలకు ఇచ్చి, బలహీన వర్గాలకు సగ భాగం పదవులిచ్చి బలహీన వర్గాలను గౌరవించిన ఘనత ముఖ్యమంత్రి గారిది. మనకు తెలుసు. రాజ్యసభలో ఎం.పీ.లుగా టాటాలు, బిర్లాలు, అంబానీ వంటి పెద్ద పెద్ద వ్యక్తులు, వ్యాపార వేత్తలు, పారిశ్రామిక వేత్తలు కూర్చునే స్థానాలు ఉంటాయి. అటువంటి రాజ్యసభలోని ఎం.పీ.లుగా తాటి చెట్లు ఎక్కి కల్లు తీసే మాకు, చేపలు పట్టే వృత్తిపైన ఆధారపడిన మాకు, కనీసం రాజ్యసభ గడప చూడటానికి కూడా అవకాశం లేని పరిస్థితుల్లో అంతటి ఉన్నత స్థానాల్లో ఎంపికచేసి కూర్చోబెట్టిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మా బలహీన వర్గాల ప్రజానీకం ఏమిచ్చి ఋణం తీర్చుకోవాలి?

(మధ్యాహ్నం గం. 1.52 ని.లకు గౌరవ ఉప సభాపతి గారు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

నిజంగా అసలు ఒక నాయకుడు అంటే, ఒక ముఖ్యమంత్రి, ప్రజల ముఖ్యమంత్రి ఈ విధంగా ఉంటాడనే భ్రమ అందరిలో కల్గుతోంది. ఈ రాష్ట్రంలో సుమారు 5,65,97,092 మందికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఫలాలు అందుతున్నాయి. అందులో ప్రత్యక్షంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొరకు రూ. 77,731.00 కోట్ల మేరకు ఖర్చు చేయడం జరుగుతోంది. నేరుగా Chief Minister to Common man కు అనుసంధానం చేయబడింది. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో కూడా ఏ ముఖ్యమంత్రి కూడా ఈ విధంగా ముఖ్యమంత్రి గారు బటన్ క్లిక్ చేస్తే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి ముఖ్యంగా అక్క చెల్లెమ్మల బ్యాంకు ఖాతాలకు, అన్నదమ్ముల బ్యాంకు ఖాతాల్లోకి, అవ్వా తాతల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లిన దాఖలాలు లేవు. ఎక్కడా లేదు, కేవలం ఒకే ఒక్క రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒకే ఒక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. ఇందులో

సగభాగం 2,83,57,941 మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజానీకానికి లబ్ధి చేకూరుతోంది. అందు నిమిత్తం రూ.37,931.00కోట్లు నేరుగా బలహీన వర్గాలకు చెందిన అక్క చెల్లెమ్మల ఖాతాల్లో, అన్నదమ్ముల ఖాతాల్లో సొమ్ము పడిన కారణంగా లబ్ధి చేకూరుతోంది.

అధ్యక్షా, మతం లేదు, కులం లేదు, పార్టీ లేదు, జెండా లేదు, రంగు లేదు. అర్హులైన వారందరికీ లబ్ధి చేకూర్చేందుకు గౌరవ ముఖ్యమంత్రి గారు అవకాశం కల్పించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేస్తోన్న ముఖ్యమంత్రి గారిని అభిమానించని వాళ్లు సమాజంలోనే ఉండరు. ఈరోజున మనం చూస్తున్నాం. ప్రతిపక్ష నాయకులు అన్నింటికి వక్రభాష్యం పలుకుతున్నారు. వక్ర బుద్ధితో వక్ర మాటలు ప్రతిపక్షపార్టీ సభ్యులు మాట్లాడే దురదృష్టకరమైన పరిస్థితి దాపురించింది. కానీ ముఖ్యమంత్రి జగనన్నకు సాటి ఎవరూరారనే విషయాన్ని ప్రతిపక్ష పార్టీ సభ్యులు గమనించాల్సిన అవసరం ఉంది. నక్కకు నాగలోకానికి ఉన్నంత వ్యత్యాసం జగనన్నకు చంద్రబాబు నాయుడు గారికి ఉందన్న సంగతి గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారికి ఎంతటి హుందాతనం ఉందో ప్రతిపక్షనాయకులు గమనించాలి, సింహావలోకనం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో జరుగుతోన్న పరిస్థితులు అందరూ చూస్తున్నారు. ఎవరైనా ఒకరు కార్పోరేషన్ డైరెక్టర్, వార్డు మెంబర్ కావాలంటే మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ కాళ్లు అరిగిపోయేలా తిరిగే పరిస్థితుల్లో మమ్మల్ని ఆదరించి, హుందాతనం కల్పించి, చైర్మన్, డైరెక్టర్ వంటి ఉన్నత హోదాల్లో కూర్చోబెట్టి గౌరవిస్తోన్న ముఖ్యమంత్రి గారు జగన్మోహన్ రెడ్డి గారు.

అధ్యక్షా, నేను కృష్ణా జిల్లాలో పుట్టాను. మా జిల్లాలో 20 మార్కెట్ యార్డులు ఉంటే ఏ రోజు కూడా బలహీన వర్గాలకు చెందిన వాళ్ల మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్, డైరెక్టర్ వంటి స్థానాల్లో నియమింపబడలేదు. బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ వర్గాలకు చెందిన వ్యక్తులకు మార్కెట్ యార్డ్ కమిటీ పదవులంటే ఏమిటో కూడా తెలియని పరిస్థితిని గత ప్రభుత్వాల హయాంలో మనం చూశాం.కానీ మేము ఈరోజున గర్వంగా చెబుతున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 219 మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్లు ఉండగా అందులో 110 మంది మా బలహీనవర్గాలకు చెందిన వ్యక్తులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆయా పదవులు దక్కాయనే వాస్తవాన్ని గమనించాలి. అంటే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఏ విధంగా బలహీన వర్గాలను గౌరవిస్తున్నారో, అందలం ఎక్కిస్తున్నారో, ఎంతగా మమ్మల్ని ప్రేమిస్తున్నాడో గమనించవల్సిందిగా ప్రజానీకాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, మనం గతంలో చాలా మందిని చూశాం. మాది బీసీల పార్టీ, బీసీలంతా మా వాళ్లు, బీసీలు మా పార్టీ వెన్నెముకలని చెప్పుకునే వాళ్లు ఎన్నికల సమయంలో మాత్రమే, ఎన్నికలకు ఒక సంవత్సరం సమయం ఉందనగా "ముందడుగు", ఎన్నికలకు ఒక సంవత్సరం సమయం ఉందనగా "ఆదరణ" వంటి పథకాలను గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ పాలనలో మనం చూశాం. కానీ ఆయా

పథకాలు ఏమిటంటే లోన్లు ఇస్తామనే పేరుతో పెద్ద జాతరలాగా కార్యక్రమాలను నిర్వహించే సందర్భాలను మనం చూశాం. ముఖ్యంగా ఆయా పథకాల ద్వారా కల్లు గీసుకునే వాళ్లకు ముంతలు, తాళ్లు, అదేవిధంగా యాదవులకు కంబళ్లు, రజకులకు ఇస్త్రీ పెట్టెల వంటివి ఇచ్చి పెద్దగా లోన్లు ఇస్తున్నామనే రీతిలో ప్రచారం పెద్దయెత్తున చేసుకుంటూ తెగ పండగ చేసుకునేది గత ప్రభుత్వం. మనం అందరం చూశాం. కానీ అదంతా బానిసలుగా బతుకుతోన్న కులవృత్తుల్లో కనబడింది. అదే విధంగా అణగారిన వర్గాలను ఇంకా అట్టడుగుకు దిగజార్చేందుకే లోన్ల ప్రక్రియకు గత ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇటువంటి దుర్మార్గమైన ఎత్తుగడలతో బీసీలను మోసం చేసి, బీసీల ఓట్లతో గద్దెనెక్కి ఆ తరవాత బీసీలను, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను మోసం చేసే ప్రక్రియలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఆయా వర్గాలను దగా చేసింది.

అధ్యక్షా, 2004 వ సంవత్సరం ముందు ప్రజా ప్రస్థానం పేరుతో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు పాదయాత్ర చేశారు. నాకు అత్యంత ఆప్తుడు ఆయన. నేను నిత్యం ఉదయం లేవగానే దేవుళ్లందరినీ కొలుస్తాను కానీ రాజశేఖరరెడ్డి గారి ఫోటోకు ఒకసారి దండం పెట్టుకున్న తరవాతే అడుగు బయటకు వేస్తాను. ఎందుకంటే రాజశేఖరరెడ్డి గారంటే నాకు అంత అభిమానం, పిచ్చి. నాకు వేంకటేశ్వర స్వామి కనిపించడు, అల్లా కనిపించడు, ఏసుప్రభు కనిపించడు. కనిపించిన దేవుడు, కనిపించి, మననుంచి దూరమైన దేవుడు ఎవరైనా ఉన్నారంటే వారే డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారని నా ప్రగాఢ నమ్మకం. నిజంగానే ఆయన దేవుడు. చాలా మంది మంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారిని దైవాంశ సంభూతుడు అని అంటున్నారు. కానీ దైవాంశ సంభూతుడు కాదు నిజమైన దేవుడు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అని చెప్పక తప్పదు. ఎందుకంటే ఈ రాష్ట్రంలో అనే కాకుండా సమైక్య రాష్ట్రంలో, భారతదేశంలో నివసిస్తున్న తెలుగు ప్రజల గుండెల్లో, యావత్తు ప్రపంచంలో ఉన్న తెలుగు ప్రజల గుండెల్లో చిరస్మరణీయ నేత ఎవరైనా ఉన్నాడంటే అది డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు. ఆ మహనీయుడు 2004 వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరవాత మా బలహీనవర్గాలైన బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు అప్పటి వరకు గ్రామాల్లో దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కొనే వాళ్లం. ఆనాటికి గ్రామాల్లో ఇంజనీరింగ్, మెడిసిన్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ. వంటి విద్యలంటే బలహీన వర్గాల్లో తెలియదు. ఆయా చదువులు ఆనాడు అగ్రవర్ణాలకు చెందిన పిల్లలకే అబ్బేది. వాళ్లను చూసి బలహీనవర్గాలకు చెందిన తల్లిదండ్రులు పరితపించేవాళ్లు కానీ ఆనాటికి పిల్లలను ఉన్నత చదువులు చదివించుకునే పరిస్థితి తల్లిదండ్రులకు ఉండేది కాదు.

మ.2.00

గ్రామాలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల పిల్లలు ఇంజనీరింగ్, డాక్టర్, వంటి వృత్తి విద్యలతోపాటుగా, ఎంబీఏ, ఎంసీఏ వంటి పెద్దపెద్ద చదువులు చదువుకొని దేశ, విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు అంటే

ఆదేవుడు వై.ఎస్. రాజశేఖరరెడ్డి గారి పుణ్యమే. ఈరోజున సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది ఈ ప్రభుత్వం. నిన్నమొన్న పెట్టుబడులు రాష్ట్రానికి రావడం లేదంటూ చర్చ బయట జరుగుతోంది, పెట్టుబడులు అంటే ఒకచోటే లక్ష కోట్ల రూపాయలు కేంద్రీకృతం అయితే ఈ ప్రాంతంలోనే లక్ష కోట్లు కుమ్మరిస్తే పెట్టుబడులు వచ్చినట్లా ? రూ.77,731 కోట్లు పెట్టుబడులు కాదా ? ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల పిల్లల చదువులకు జగనన్న అమ్మ ఒడి కింద డబ్బులు జమచేస్తే అవి పెట్టుబడులు కావా అధ్యక్షా? వైఎస్ఆర్ చేయూత కింద కొన్ని లక్షల మంది అక్క చెల్లెళ్లకు రూ.18,750 నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు చేర్చితే అవి పెట్టుబడులు కావా అధ్యక్షా, జగనన్న విద్యా దీవెన కింద మన పిల్లలకు డబ్బులు వేస్తే అది పెట్టుబడి కాదా, అంటే మన పిల్లలు, అక్క చెల్లెళ్లు వ్యాపారాలు చేసుకోకూడదు, అమ్మఒడి కింద డబ్బులు వేయకూడదు, తీసుకుని మన పిల్లలు చదువుకోకూడదు అంటే లక్ష కోట్ల రూపాయలు ఒక్కచోటకు చేర్చి, దిగమింగి, దోచుకుంటే అవి పెట్టుబడులు అవుతాయా? దయచేసి దీనిపై ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు సంక్షేమ సమసమాజ నిర్మాణం కోసం పాటుపడుతున్నారు. సమాజంలో తారతమ్యాలకు చిన్న ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. విజయవాడ నగరంలో హోటల్స్, సినిమాహాల్స్, మాల్స్, హాస్పిటల్స్ ఉన్నాయి వాటిలో కనీసం ఒక్కటంటే ఒక్కటి మచ్చుకైనా కూడా ఒక బీసీ, ఎస్సీ, ఎస్టీ,మైనారిటీ వ్యక్తికి కాని ఉన్నాయా చెప్పండి. అంటే 74 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో మా వర్గాల్లో ఎవరికీ హోటల్, కట్టుకునే స్థాయి లేదు, స్కూల్ పెట్టుకునే స్థాయి లేదు, హాస్పిటల్ కట్టుకునే స్థాయి లేదు. అంటే ఇన్ని రకాలుగా దోపిడీ జరిగింది అన్నమాట. సమసమాజ స్థాపన అంటే మా కోసం, మా పిల్లల భవిష్యత్తు కోసం, సమ సమాజ నిర్మాణం కోసం ఈ రోజు ముఖ్యమంత్రి గారు పడుతున్న కష్టం, ఆయన మా వర్గాలపట్ల చూపిస్తున్న చొరవ, విశాల దృక్పథం, మనసును గురించి ఈ రోజు గర్వంగా చెబుతున్నాను. రాష్ట్ర జనాభాలో సగభాగం ఉన్న బలహీన వర్గాల ప్రజలున్నారు. వారి పక్షాన కూడా చెబుతున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు మా పట్ల చూపుతున్న చొరవకు కంకణబద్ధులమై ఉన్నాం. గత రెండు రోజుల కిందటే గ్రామాలలోకి వెళ్లాను అక్కడ ఎక్కడా కుల, మత, వర్గ తారతమ్యాలు లేవు. వారంతా జయహో జగన్మోహన్ రెడ్డి గారు జయహో జగనన్న అంటున్నారు. గ్రామాల్లో పరిస్థితులు ఏంటంటే ఇళ్ల పట్టాల విషయంలో ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తు అడ్డుకుంటున్నారు. ఇప్పటికే ముప్పై లక్షల మంది పేద వారికి అందులో 85 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. గ్రామాల్లో పేదవారు స్థలం కొనుగోలు చేసి సొంత ఇల్లు కట్టుకునే స్థోమత లేక, స్థో మత ఉన్నా స్థలం దొరకని స్థితిలో ఉమ్మడి కుటుంబాల్లో అద్దె ఇంటిలో మగ్గుతున్నారు. విధి వశాత్తు ఆ పేదలు చనిపోతే వెనువెంటనే ఆ శవాన్ని ఇంటికి తీసుకు రానీయని అద్దె ఇంటి యజమానులు కూడా కొందరు ఉన్నారు. చనిపోయిన చోటు నుండే స్మశానానికి తీసుకుపోతున్న సంఘటనలు చూస్తున్నాం. ఈ రాజధాని ప్రాంతంలో సుమారు 54వేల మంది పేదవారికి ఇంటి స్థలాలు ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుడితే అడ్డుకున్నారు. ఎందుకు వీరికి ఇంతటి కడుపుమంట అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలచే ఓట్లు వేయించుకుంటారు కానీ వారు ఈ అమరావతిలో ఉండకూడదు అంటున్నారు. ఎంత కుల పిచ్చి, అగ్రవర్ణ జాతి అహంకారంతో చంద్రబాబునాయుడు గారు ఉన్నారో

దీనినిబట్టి తెలుస్తోంది. ఎన్నికలు వచ్చే సరికి మేము జెండా పట్టుకోవాలి, పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లాలి, మేము గొడవలు పడాలి. మాకు మాత్రం ఇళ్ల స్థలాలు వద్దు మా పిల్లలు మాత్రం ఇంగ్లీషు మీడియంలో చదువుకోకూడదు. ఇంగ్లీషు మీడియం చదువులపై న్యాయస్థానంకు వెళ్లారు. తమద్వారా ఆ జ్యుడిషియల్ వ్యవస్థను కానీ న్యాయవాదులను కానీ అభ్యర్థించుకునేదేమనగా న్యాయస్థానాలు ఏ భాషలో తీర్పులు ఇస్తున్నారు అంటే ఇంగ్లీషు భాషలోనే తీర్పులన్నీ వస్తున్నాయి. ఇంగ్లీషు మీడియంలో చదువుకోకూడదు అని ఇచ్చిన తీర్పులు కూడా ఇంగ్లీషు భాషలోనే ఉన్నాయి. తెలుగులో ఇవ్వలేదు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుకో కూడదా? న్యాయ వ్యవస్థకు తమద్వారా విజ్ఞప్తి చేసుకునేదేమనగా, పెద్దపెద్ద చదువులు చదువుకునే కదా వారు జడ్జి స్థానంలో కూర్చున్నారు. ఆ కుర్చీలో కూర్చొనే కదా న్యాయమూర్తులు తీర్పులు ఇస్తుండేది. వారు మాట్లాడేది ఇంగ్లీషు భాషనే కదా తెలుగులో కాదు కదా అధ్యక్షా, ఇంగ్లీషులో మాట్లాడుతారు, ఇంగ్లీషులో ఉత్తర్వులు ఇస్తారు కానీ మేము మాత్రం ఇంగ్లీషులో విద్యను అభ్యసించకూడదు. ఇది చంద్రబాబు నాయుడు గారి నైజం. వ్యవస్థలను అడ్డం పెట్టుకుని, వ్యవస్థలను మేనేజ్‌చేసి మాకు అన్యాయం చేయాలని చూసే నువ్వు అన్యాయం అయిపోయావు. చంద్రబాబు నాయుడు గారికి, జగన్మోహన్ రెడ్డి గారితో ఎందులోనూ పోలికే లేదు, నక్కకూ నాగ లోకానికి ఎంత తేడా ఉందో అంతటి తేడా ఉంది. ప్రస్తుత ముఖ్యమంత్రి ఒక ధీరుడు, ధీశాలి. 3648 కిలో మీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన ఒక యోధుడు. జగన్మోహన్ రెడ్డి గారు ఎకాఎకిన వచ్చి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేదు. కష్టాలు, కన్నీళ్లు, బాధలు తెలుసుకుని వచ్చి కూర్చున్నారు. తండ్రి గారు చనిపోయిన బాధల్లో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి కావాలంటూ నేను కూడా సంతకం చేశాను. అంతటి దుఖంలో ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు రాజశేఖర రెడ్డి గారి మరణ వార్త విని ఆగిపోయిన గుండెలను నేను పలుకరిస్తాను అని ఒకే ఒక మాట చెప్పారు.

మ.2.10

రాజశేఖరరెడ్డిగారి మరణాన్ని తట్టుకోలేక ఆగిపోయిన గుండెలను నేను పలకరిస్తాను, ప్రయాణమై వెళ్తాను, ఓదార్చి వస్తాను అన్నారు. వారిలాగా ఎవరో పెట్టిన పార్టీని తీసుకోలేదు. సొంతంగా పార్టీ పెట్టి ఈరోజు ఈ రాష్ట్రానికి ఐకాన్ కాదు, జగన్మోహన్‌రెడ్డిగారు భారతదేశానికే ఒక ఐకాన్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): ప్లీజ్ వైండప్.

శ్రీ జోగి రమేశ్ (SRI JOGI RAMESH): రాబోయే 25సంవత్సరాల పాటు ఈ రాష్ట్రానికి జగన్మోహన్‌రెడ్డిగారే ముఖ్యమంత్రిగా ఉంటారు ఇది నిజం కాబోతుందని తెలుపుకుంటూ ఈ సభ ద్వారా సగభాగం ఉన్న బీసీల పక్షాన మాకు ఇంత విలువ, గౌరవాన్ని ఇచ్చి, మాకు స్వాతంత్ర్యం వచ్చిన 74 సంవత్సరాల తరవాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మేము తలెత్తుకుని తిరిగే విధంగా మాకు బలాన్ని ఇచ్చి, మీరు బలహీనులు కాదు, శక్తివంతులు అని, నేను ఉన్నంతవరకూ మిమ్మల్ని అందలం ఎక్కిస్తానని చెప్పి

మాకు చట్టాలు ఇచ్చి, కార్పోరేషన్లు ఇచ్చి, రాజ్యసభ సీట్లు ఇచ్చి గౌరవించిన జగన్మోహన్‌రెడ్డిగారికి. ఆంధ్రప్రదేశ్‌లో 50శాతం ఉన్న బలహీనవర్గాల ప్రజల తరఫున, మీరు అనుమతిస్తే ముఖ్యమంత్రిగారి దగ్గరకి వెళ్లి ఒక్కసారి అందరి పక్షాన మీకు పాదాభివందనం చేస్తున్నాను. పాదాభివందనం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి ఆర్.కె.రోజా (SMT. R.K.ROJA) (నగరి): అధ్యక్షా. మహిళా సంక్షేమం, మహిళా సాధికారత అనే ఈ అంశం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చిన మీకు, మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ దేశంలో, ఈ రాష్ట్ర చరిత్రలో మహిళా సాధికారత గురించి మాట్లాడే అధికారం, హక్కు కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని నేను ఘంటాపథంగా చెప్పగలను. నేను ఒక మహిళా అధ్యక్షురాలిగా పనిచేశాను. మహిళా ఎమ్మెల్యేగా పనిచేశాను. అనేక సంవత్సరాలు మహిళల సమస్యల గురించి అనేక వేదికల మీద కూడా మాట్లాడటం జరిగింది. 17సంవత్సరాలు నా రాజకీయ జీవితంలో అనేక వేదికల మీద మహిళా సమస్యల గురించి మాట్లాడటమే కాకుండా మహిళల గురించి ఏమి జరిగింది అని చూస్తే ఎన్నికల ముందు మాటలు చెప్పి మహిళలతో ఓట్లు వేయించుకోవడం, ఆ తరవాత వాళ్లను మోసం చేయడం, వాళ్లకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడం మనం చూశాము. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న చిత్తశుద్ధి ఉన్నవాళ్లు చాలా అరుదు అని కూడా చెప్పగలను. ఈ 17 నెలల కాలంలో నేను ప్రత్యక్షంగా నా కళ్లారా చూస్తున్నాను. ఆడబిడ్డకు హామీ ఇస్తే తన కన్నతల్లికి ప్రమాణం చేసినంత పవిత్రంగా భావించి ఈరోజు ప్రతి ఒక్కటి కూడా జగన్మోహన్‌రెడ్డిగారు అమలుచేస్తున్నారు అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈరోజు ఇలాంటి మహిళా పక్షపాతి ముఖ్యమంత్రిగా ఉన్న ఈ రాష్ట్రంలో ఉన్న ఆడబిడ్డలందరూ కూడా అదృష్టవంతులని చెబుతున్నాను. అలాంటి ముఖ్యమంత్రిగారి దగ్గర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నేను పనిచేయటం నా పూర్వ జన్మ సుకృతం అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, మహిళల కోసం ఇప్పటి వరకూ ఈ భూమి మీద పుట్టిన ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలు, చట్టాలు, నిర్ణయాలు చేసిన రికార్డు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిదేనని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ దేశంలో చాలా పార్టీలు ఉన్నాయి. అలాగే చాలామంది నాయకులు ఉన్నారు. కానీ కొంతమందే ప్రజా నాయకులు. ప్రజా నాయకులంటే ఏంటి అని మీకు అనుమానం రావచ్చు. వచ్చే

ఎన్నికల గురించి ఆలోచించే వాళ్లను రాజకీయ నాయకులు అంటారు. నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచించే వాళ్లను ప్రజా నాయకులు అంటారు.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

జగన్మోహన్‌రెడ్డిగారు ఎప్పుడూ కూడా నెక్స్ట్ ఎలక్షన్స్ గురించి ఆలోచించరు. నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచించే ప్రజా నాయకుడు అని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. నెక్స్ట్ జనరేషన్ గురించి ఆలోచించాలీ అంటే ఆ నాయకుడికి ఒక విజన్ ఉండాలి. విజన్ అంటే చంద్రబాబునాయుడుగారిలా **420విజన్ కాదు.** విజన్ అంటే టెలివిజన్‌లలో పబ్లిసిటీ చేసుకోవడం కాదు. విజన్ అంటే టెలిస్కోప్ పెట్టి చూసినంత స్పష్టంగా భావితరాల భవిష్యత్తు కనిపించాలి. ఈరోజు చంద్రబాబునాయుడుగారి విజన్ చూస్తే టెలివిజన్లో ఎలా కనిపించాలి, జగన్మోహన్‌రెడ్డిగారిమీద ఏవిధంగా బురద చల్లాలి, ఏవిధంగా నిజాలను సత్యదూరమైన మాటలుగా చూపించాలి, సత్యదూరమైన మాటలను నిజాలుగా చూపించాలన్న ప్రయత్నం చేస్తుంటారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారి విజన్ టెలిస్కోప్‌లో చూసినంత స్పష్టంగా ఈరోజు అందరి ఉజ్వల భవిష్యత్తు కూడా కనిపిస్తుంది. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారి విజన్ ఒక విప్లవమైందని చెప్పవచ్చు. ఈ విప్లవం రాష్ట్రంలోని మహిళల తలరాతలనే మార్చేస్తున్న సువర్ణాధ్యాయంగా మిగిలిపోతుందని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈ జనరేషన్ మాత్రమే కాదు, ఇకమీదట వచ్చే ప్రతి జనరేషన్‌లోని మహిళలు తిరుగులేని శక్తిగా ఎదిగే గొప్ప సాధికారతను ఈరోజు జగనన్న సాకారం చేసి చూపిస్తున్నారు.

అధ్యక్షా, మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎప్పుడు సాధికారత సాధిస్తారో అప్పుడే నిజమైన మహిళా సాధికారత అని గతంలో అనేకసార్లు మనం విన్నాం. కానీ ఈరోజు అది అక్షరాలా ఆంధ్రప్రదేశ్‌లో నిజం చేసి చూపిస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అని గర్వంగా చెప్పగలను.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే, మా జగనన్న ప్రతి పథకం మహిళలకే, ప్రతి ప్రయత్నం మహిళా అభ్యున్నతికే అని చెబుతున్నాను. ఆకాశంలో సగం, అవకాశంలో సగం, అన్నింటా సగం అని అనేక సందర్భాల్లో అనేక మంది మాట్లాడటం మనం విన్నాం. కానీ ఈరోజు మీరు చూస్తే జగనన్న అన్న ఈ మాటలను నిజం చేస్తూ గ్రామ వాలంటీర్లలో సగం మహిళలకే ఇచ్చారు, నామినేటెడ్ పదవులు సగం మహిళలకే, నామినేషన్ వర్క్స్ సగం మహిళలకే, మార్కెట్ కమిటీలు సగం మహిళలకే, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో కూడా సగం మహిళలకే ఇచ్చారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు కూడా సగం మహిళలకే. ఒక డెప్యూటీ సిఎంగా పుష్పశ్రీవాణిగారు మహిళే. అలాగే హోం మంత్రి సుచరితగారు కూడా మహిళే. 30లక్షల ఇండ్ల పట్టాలు మా మహిళలకే ఇచ్చారు. 28లక్షల పక్కా గృహాలు కూడా కట్టబోయేది మా

మహిళలకే. 43లక్షల మంది మా మహిళలకే అమ్మఒడి పథకాన్ని ఇవ్వడం జరిగింది. 88లక్షల మంది మా డ్వాక్రా మహిళలకే వైఎస్సార్ ఆసరా ఇవ్వడం జరిగింది. అలాగే 24లక్షల మంది మా మహిళలకే వైఎస్సార్ చేయూత ఇవ్వడం జరుగుతోంది. 90లక్షల మంది మా డ్వాక్రా మహిళలకే సున్నా వడ్డీ రుణాలు కూడా ఇవ్వడం జరుగుతోంది. ప్రతి ఆడబిడ్డను రక్షించే దిశ చట్టం కూడా మా మహిళల కోసమే జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకొచ్చారు. అలాగే ప్రతి మహిళ పసుపు-కుంకుమను కాపాడాలనే ఉద్దేశంతో దశలవారీ మద్యపాన నిషేధాన్ని కూడా జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకొచ్చారు. ఇలా ఎన్నో పథకాలను, చట్టాలను చేసిన వాళ్లను మనం లీడర్ అనాలా, లేకపోతే క్రియేటర్ అనాలా అని ఒకసారి మనం ఆలోచించాలి. నో డౌట్. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు is not only a leader, he is a creator అని కూడా చెప్పవచ్చు. ఇలాంటి క్రియేటర్ గురించి మహిళలకు ఇన్ని గొప్ప కార్యక్రమాలు చేస్తోన్న జగన్మోహన్‌రెడ్డిగారి గురించి **ఒక చీటర్** ఏవిధంగా మొదటి రోజు నుంచీ మాట్లాడుతున్నారో మనం కళ్లారా చూస్తున్నాము. అతను 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు మహిళలను గౌరవించడం తెలియదు, మహిళాభ్యున్నతికి చేసింది ఏమీ లేదు. మహిళల పసుపు-కుంకుమలు నాశనం అయ్యేలా ఏవిధంగా బెల్టు షాపులను క్రియేట్ చేసి, మద్యాన్ని ప్రవహింపజేసి వాళ్ల జీవితాలను నాశనం చేశారో మనం చూశాము. మహిళల జీవితాలను నాశనం చేసేలా కాల్‌మనీ సెక్స్ రాకెట్‌ను వాళ్ల ప్రజా ప్రతినిధులతోనే ముందుకు నడిపించడం మనం చూశాము. ఇవన్నీ ఒక ఎత్తు అయితే కోడలు మగపిల్లాడు కంటే అత్త సంతోషించదా అని ఆడదాని పుట్టుకనే ఏ రకంగా హేళన చేసిన ఆ ప్రతిపక్ష నాయకుడు... జగన్మోహన్‌రెడ్డిగారి గురించి మాటలు బయట మీడియాలో వాళ్లు మాట్లాడింది వింటే రక్తం సలసల మరిగిపోయింది. జగన్మోహన్‌రెడ్డిగారు వ్యవస్థలను నాశనం చేశారంట, ఈరోజు వ్యవస్థలను, అలాగే ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబునాయుడుగారు. ఆయన ఏమి మిగిల్చారని మేము నాశనం చేయాలో ఒకసారి ఆయన చెప్పాలని ఈ సందర్భంగా అడుగుతున్నాను. అలాగే జనం పూనకం వచ్చి ఓట్లు వేశారంట. వాళ్లను జగన్మోహన్‌రెడ్డిగారు మోసం చేశారంట. ఈరోజు చంద్రబాబునాయుడుగారికి మీద్వారా చెబుతున్నాను. జనం పూనకం వచ్చి ఓట్లు వేయలేదు, వాళ్ల భవిష్యత్తు గురించి ఆలోచించి ఓట్లు వేశారన్న సంగతి ఆ పెద్దమనిషికి చెప్పమని కూడా ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. (బెల్)

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అంతేగాకుండా జగన్మోహన్‌రెడ్డిగారిని ఫేక్ ముఖ్యమంత్రి అని అంటున్నారు. ఆయన ఫేక్ ముఖ్యమంత్రి కాదు, చంద్రబాబునాయుడుగారిని, ఆయన పార్టీని కింద నుంచి మీద వరకూ షేక్ చేసే ముఖ్యమంత్రి. మొదటి రోజే ఆయనకు అర్థమయింది. 40ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే ఆయన ఎలా షేక్ అయిపోయి కింద వచ్చి కూర్చున్నాడో.

మ.2.20

ఆరోజు చంద్రబాబు నాయుడు గారు వెల్‌లో కూర్చుని పైకి చూస్తుంటే నాకు దూకుడు సినిమా గుర్తుకొచ్చింది అధ్యక్షా. ఆ సినిమాలో బ్రహ్మానందం మాటిమాటికి కెమెరా ఉందని ముందుకు వచ్చి నా పర్‌ఫార్మెన్స్ నచ్చితే నాకు ఓటెయ్యండి అని, నాగార్జున గారు నన్నే నమ్మండి, నాకే అవార్డు ఇవ్వండని అంటుంటారు. ఆవిధంగా చంద్రబాబు నాయడు గారికి కరోనా సమయంలో జూమ్ కెమెరాల్లో జూమ్ డ్యాన్సులు చేసి అలవాటు అయి మీ టేబుల్ దగ్గర జూమ్ కెమెరా ఉందనుకున్నాడు, కింద కూర్చొని పైకి చూస్తున్నాడు అధ్యక్షా. రేపు చంద్రజ్యోతిలో, చంద్రనాడులో ఏమి ఫోటో రావాలో, ఏమి హెడ్‌లైన్ రావాలో ముందే నిర్ణయించుకొని దానికి తగ్గట్టు సభకు వచ్చి నాటకాలు ఆడడమే తప్ప ప్రజా సమస్యల గురించి మాట్లాడాలి, ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలి, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చేసే మంచి కార్యక్రమాలను అభినందించాలి అనే పెద్ద మనసు ఆయనకు లేకపోవడం చాలా బాధాకరం.

తండ్రి ఈ టైపు అయితే కొడుకు ఇంకో టైపు. వీరిద్దరు ఒకే తానులో ముక్కలే. కానీ వీరు మాట్లాడే మాటలు చూస్తుంటే జనాలకు నవ్వు వస్తుంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ రాష్ట్రంలో ఉన్న మహిళల్ని తన సొంత ఆడ బిడ్డలుగా భావించి ప్రతి దశలో వారికి అండగా నిలిచారు. మహిళల కళ్లల్లో ఏ రోజు ఊహించనన్ని సంక్షేమ పథకాల్ని, చట్టాలను, నిర్ణయాలను ఈరోజు తీసుకొస్తుంటే అన్ని కాపీ పథకాలని లోకేష్ బాబు అంటారు. సొంతంగా ఏ పథకం కూడా ఆయన చేయలేదని ఆయనే చెబుతున్నారు. అమ్మఒడి అనే పథకం ఎవరు తీసుకొచ్చారు, వాళ్ల నాయన తీసుకొచ్చాడా, వాళ్ల అమ్మ చెప్పిందా అని నేను అడుగుతున్నాను. అమ్మఒడి పథకం కింద రూ.15,000 ఏ రోజైనా వీళ్ల నాయన గానీ, వీళ్ల ప్రభుత్వం గానీ ఇచ్చిందా అని నేను సూటిగా అడుగుతున్నాను.

30 లక్షల ఇళ్ల పట్టాలను ఇవ్వాలని 30 నిమిషాలు వాళ్ల నాయన ఆలోచించాడా, ఆ పార్టీ ఆలోచించిందా అని నేను అడుగుతున్నాను. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎవరిచ్చారు, వీళ్ల నాయన ఇచ్చాడా లేకుంటే వై.ఎస్. ఇచ్చాడా. వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత ఎవరిచ్చారు? ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు అమలు చేస్తున్న పథకాల లాంటి పథకాలు ఒక్కటైనా చంద్రబాబు నాయుడు గారు ఒక్క నిమిషమైన కూడా ఆలోచించాడా, ఎప్పుడైనా చేశారా అని నేను అడుగుతున్నాను. 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకొని తిరుగుతుంటాడు. ఎప్పుడూ ఎన్టీఆర్ గారు ఇది చేశారు, ఎన్టీఆర్ గారు అది చేశారు అని వెనక సీట్లో ఉన్న వాళ్లు చెబుతూనే ఉంటారు, ముందు ఉన్న చంద్రబాబు నాయుడు గారి గురించి ఏ ఒక్క రోజైనా మాట్లాడారా, అంతకన్నా సిగ్గుచేటు ఏమైనా ఉందా.

MR.DEPUTY SPEAKER: Please wind up.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT.R.K.ROJA): లోకేష్ ఎవరో రాసిచ్చింది ట్విటర్‌లో పెట్టడం మాట్లాడడం చూస్తుంటే ఈయన హెరిటేజ్ పాలు తాగి పెరిగాడా లేదా డ్రైనేజ్ నీళ్లు తాగి పెరిగాడా అని డౌట్ వస్తుంది. ఒక ఇష్యూ జరుగుతుంటే మధ్యలో కామెడీ విలన్‌లాగా వచ్చి పెద్ద పెద్దగా మాట్లాడితే పెద్ద

హీరోలు అవుతామని మాట్లాడుతున్నారు. తన సొంత పార్టీ జెండాతో, సొంత అజెండాతో 151 స్థానాలు గెలిచిన జగన్మోహన్ రెడ్డి గారి గురించి మాట్లాడే అర్హత గ్రామ సర్పంచ్‌గా కూడా గెలవలేని లోకేష్ బాబు గారికి, చంద్రబాబు గారికి లేదని ఈ సందర్భంగా గట్టిగా చెబుతున్నాను.

MR.DEPUTY SPEAKER: Please wind up.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT.R.K.ROJA): ఒక్క నిమిషం అధ్యక్షా, జగనన్న తన సొంత తోబుట్టువు కంటే ప్రతి మహిళలకు ఎక్కువగా అభిమానిస్తాడు. మేమందరం దాదాపు పది సంవత్సరాల నుంచి చూస్తున్నాం. ఎవరు కనిపించినా తల్లీ ఎలా ఉన్నావమ్మా అని ఎంతో గౌరవంగా, ఎంతో ప్రేమగా, ఎంతో అభిమానంగా ఆయనతో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరికీ, ఆయనను పాదయాత్రలో చూసిన వారికి అర్థమవుతుంది. ఏ ఇంటికి ఇల్లాలు అయినా ఏ తల్లికి పుట్టిన చెల్లి అయినా 'అన్నా' అని ఆప్యాయంగా పిలుస్తుంది. అన్నా అంటే పిలుపు మాత్రమే కాదు ఒక పెద్ద బాధ్యత, ఈ బాధ్యతను రాష్ట్రంలోని మహిళలందరూ 151 సీట్లను మహిళందరూ ఇచ్చి బాధ్యతతో ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెడితే కూర్చున్న మొదటి రోజు నుంచే జగన్మోహన్ రెడ్డి గారు ప్రతి అక్కకు ప్రతి చెల్లికి పాదయాత్రలో ఇచ్చిన మాటను 17 నెలలలోపే నెరవేరుస్తూ ప్రతిఒక్క కార్యక్రమాన్ని చేపట్టి ఈరోజు అందరితో శభాష్ అనిపించుకున్నారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.

సభలో చాలా సీనియర్ రాజకీయ నాయకులు ఉన్నారు, ఏ ముఖ్యమంత్రి అయినా 30 లక్షల ఇళ్లు మహిళల పేర్ల మీద ఇవ్వాలనే ఆలోచన చేశారా, అలాంటి క్రియేటివ్ ఆలోచనలు వచ్చేది జగన్మోహన్ రెడ్డి గారికి మాత్రమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఆనాడు మహిళలలకు ఎన్టీఆర్ ఆస్తి హక్కులో భాగం కల్పించారని విన్నాం. దానివల్ల ఎంతమంది మహిళలకు ఆస్తిలో భాగం లభించిందో నాకు తెలయదు, ఎన్టీఆర్ గారిని నేను గౌరవిస్తాను. చరిత్రలో ఎవరి ఆస్తిలో వారికి వాటా కల్పించారు గానీ ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి గారు ఆస్తిని క్రియేట్ చేసి ఇస్తున్నారన్న విషయాన్ని గమనించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

(సభ్యులు బల్లలు చరిచారు)

చంద్రబాబు నాయుడు గారికి మహిళలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలనే ఆలోచన రాదు గానీ అమరావతిలో భూములు ఏవిధంగా స్కామ్ చేసి ఎలా కొట్టేయాలని ఆలోచన బ్రహ్మాండంగా వస్తుంది. దాని కోసం హైదరాబాదు నుంచి డ్రామా ఆర్టిస్టులు బస్సులలో తీసుకొనివచ్చి రైతుల పేరు మీద అమరావతిలో ఏవిధంగా ధర్నాలు చేయించారో, వారి ఫోటోలు ఏవిధంగా బయటికి వచ్చాయో మనం చూశాం. చంద్రబాబు నాయుడు గారి లాంటి చీటర్‌ను జగన్మోహన్ రెడ్డి గారి లాంటి క్రియేటర్ చేస్తున్న మంచి పనులను ఆహ్వానించే గొప్ప మనస్సు చంద్రబాబు నాయుడు గారికి లేదు. వారి సభ్యులను రెచ్చగొట్టి ముందుకు పంపిస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారిని, గొడవ చేయని వారిని, సస్పెండ్

వేయకపోయినా గొర్రెల మందలాగా సస్పెండ్ అయిన వారి వెనకాల వీరందరూ పోతుంటే మనం అర్థం చేసుకోవచ్చు, కేవలం సభకు డిస్టర్బ్ చేయాలని, చర్చను డైవర్ట్ చేయాలని, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం మీద బురదజల్లే కార్యక్రమం తప్ప మరొకటి కాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఇళ్ల పట్టాలను పేదవాళ్లకు ఇవ్వాలని, జగన్మోహన్ రెడ్డి గారికి మంచి పేరు రాకూడదని, కోర్టుల్లో కేసులు వేయించి, కోర్టులు ఆపమంటే జగన్మోహన్ రెడ్డి గారికి షాక్ అని పేపర్లో వేస్తున్నారు. 30 లక్షల ఇళ్లు ఆగిపోతే జగన్మోహన్ రెడ్డి గారికి ఎందుకు షాక్, పేద ప్రజలకు షాక్, వీళ్లు కడుపుకు అన్నం తింటున్నారా గడ్డి తింటున్నారో తెలియదు. ఏమి టైటిల్స్, సబ్‌టైటిల్స్ పెడతారో, ఎవరికి షాకో వీళ్లకు అర్థం కావడం లేదు. పేదవారికి ఇచ్చే ఇళ్లపై కుట్రలు చేసే వీళ్లకు వచ్చే ఎన్నికల్లో 23 సీట్లు కాక ఒకటి, రెండు సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేకుండా పోతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈరోజు మహిళలకు పథకాలు అందించడమే కాకుండా ఆ పథకాలను అమలు చేసే ఉద్యోగాలు కూడా మహిళలకు ఇచ్చి ఏ మహిళ కూడా గడప దాటి బయటకు వెళ్లకుండా గ్రామం దాటి బయటకు వెళ్లకుండా ఒక గొప్ప వ్యవస్థను జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొని వచ్చారు. గ్రామ సచివాలయ వ్యవస్థ మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

1,34,000 మందికి శాశ్వత ఉద్యోగాలు ఇస్తే అందులో సుమారు 50 శాతం ఉద్యోగాలు మహిళలకే దక్కాయి. 2,52,000 పైగా వాలంటీర్లను నియమిస్తే అందులో 80 శాతం మంది మహిళలకే అవకాశం దక్కింది. సొంత గ్రామాల్లో ఎన్ని లక్షల ఉద్యోగాలు ఏనాడు పొందిన దాఖలాలు లేవు, అది ఒక్క జగన్మోహన్ రెడ్డి గారికి దక్కిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Please wind up.

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT. R.K.ROJA): ప్రజలకు చెప్పిన ప్రతి పథకం ప్రజల ఇంటి గుమ్మం ముందు తీసుకొని వెళ్లేలాగ గ్రామవార్డు సచివాలయ వ్యవస్థను తీసుకొని వచ్చారు. ఈ వ్యవస్థ ఇపుడు ఓ వినూత్నమైన పాలనా సంస్కరణగా మారింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ద్వారా పౌర సేవల్ని ప్రజల ఇంటికి అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం. మహిళలకు ప్రత్యేకంగా ప్రతి గ్రామ సచివాలయంలో కూడా ఒక మహిళా పోలీసును నియమించి మహిళ పక్షపాతి అని జగన్మోహన్ రెడ్డి గారు అనిపించుకున్నారు. మహిళా సమస్యల్ని గ్రామ స్థాయి నుంచి తెలుసుకోవాలన్న చిత్తశుద్ధితో పనిచేశారన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

దేశంలో దేశానికి సుపరిపాలన ఫార్ములా అందించిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్మోహన్ రెడ్డి గారు మాత్రమే. ఈ సచివాలయ వ్యవస్థని దేశంలోని చాలామంది ముఖ్యమంత్రి వారి వారి రాష్ట్రాల్లో ప్రారంభించాలని అధ్యయనం చేస్తున్నారు. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారు చేస్తున్న ఇన్ని కార్యక్రమాలకు కేంద్ర చేసిన సర్వేలో 15 నెలల్లోనే బెస్ట్ సీఎంలల్లో థర్డ్ ప్లేస్‌లో వచ్చారు.

(సభ్యులు బల్లలు చరిచారు)

వచ్చే సంవత్సరంలో నంబర్ వన్ సీఎంగా జగన్మోహన్ రెడ్డి గారు ఉండడంలో ఎటువంటి అతిశయోక్తి ఉండదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చంద్రబాబునాయుడు గారి పాలనలో వెలిసిన 43 వేల బెల్టుషాపులను ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు నియమితులైన మొదటిరోజే తీసేయాలని నిర్ణయించి తీసేసిన విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా మద్యం షాపులను 33 శాతం అంటే సుమారు పదిహేను వందల షాపుల్ని తొలగించి వేశారు. మద్యం రేట్లు విపరీతంగా పెంచి సామాన్యుడికి షాక్ కొట్టేవిధంగా చేశారు. మహిళలకు పసుపు కుంకుమ చాలా ముఖ్యమైన అంశం, వారి పసుపు కుంకుమను కాపాడాలనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఆదాయ వనరైన మద్యాన్ని దశలవారీగా తగ్గించుకుంటూ వెళ్లడం, బెల్టు షాపుల్ని తొలగించడం, 1500 షాపులు తొలగించిన విషయాన్ని మనం గమనించాలి. పేదవాడితో అడుగులో అడుగు వేసి ముందుకు సాగిన జగన్మోహన్ రెడ్డి గారు పేదవాడి బిడ్డలు బుడిబుడి అడుగులు వేసి బడికి వెళ్లేందుకు ఒక గొప్ప పథకాన్ని తీసుకొచ్చారు అదే అమ్మఒడి పథకం.

మ.2.30

అమ్మఒడి ద్వారా వాళ్లను స్కూల్‌కి పంపించే విధంగా అమ్మకి సపోర్టు ఇవ్వడమేగాకుండా ఆ స్కూల్‌కి పిల్లవాడు సంతోషంగా, గర్వంగా వచ్చే విధంగా ఆ స్కూల్‌ని నాడు-నేడు కింద రెనొవేట్ చేయడమేగాకుండా కార్పొరేట్ స్కూల్స్‌కి దీటుగా వాళ్లకు ఇచ్చిన స్కూల్ యూనిఫాం, బ్యాగు, షూలు, బెల్టు ఈరోజు ప్రైవేటు స్కూల్‌లో చదువుకుంటున్నామని చెప్పడం కన్నా ప్రభుత్వ స్కూల్లో చదువుకుంటున్నామని చెప్పడమే చాలా గర్వంగా భావిస్తున్న పరిస్థితికి ఈరోజు జగన్మోహన్ రెడ్డిగారు తీసుకొచ్చారు. ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు అమ్మఒడి పథకాన్ని అమలు చేసి ఎక్కడా కూడా డ్రాప్‌అవుట్స్ లేకుండా చేసిన సంగతి మనం గమనించాలి. చంద్రబాబునాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు సుమారుగా ఆరు వేల స్కూల్స్‌ని మూసేస్తే ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ఆ స్కూల్స్‌ని మరలా ఓపెన్ చేయించి అందులో ఇంగ్లీషు మీడియం పెట్టడం వల్ల ఈ ఏడాదిలోనే కొత్తగా మూడు లక్షల మంది స్కూల్లో చేరారంటే అది జగన్మోహన్‌రెడ్డిగారి క్రెడిట్ అని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఇక చివరిగా దిశ చట్టం. ఇది చాలా ముఖ్యమైన అంశం. ప్రతిపక్షం వాళ్లకు బుద్ధి లేకుండా దిశ చట్టం గురించి మాట్లాడేటప్పుడు ఉదయం ఎలా వాకౌట్ చేశారో మీరు చూశారు. ఎందుకంటే, వాళ్లకు భయం, వాళ్ల ఐదు సంవత్సరాల్లో ఏవిధంగా క్రైమ్ రేటు పెరిగింది, ఏవిధంగా కాల్‌మనీ సెక్స్ రాకెట్‌లోకి ఆడవాళ్లు వ్యభిచారంలోకి దిగారనేది, ఎలా ఉమెన్ ట్రాఫికింగ్ జరిగిందో అప్పుడున్న రికార్డులు చూస్తే అర్థమౌతుంది. అంతేగాకుండా నేరస్థులను వాళ్లు ఏవిధంగా సపోర్టు చేశారో కూడా మనం చూశాం. మాజీ సభ్యులు

చింతమనేని గారు ఉన్నారు. వారు వనజాక్షిని ఇసుకలో వేసి కొడితే ఆయనకు సెటిల్‌మెంట్ చేస్తారు. బండారు సత్యనారాయణ గారి మనుషులు పెందుర్తి ఎస్సీ మహిళలను వివస్త్రను చేస్తే ఎమ్మెల్యేగారికి సపోర్టు చేస్తారు కానీ ఎవరైతే బాధితులు ఉన్నారో వారికి సపోర్టు చేయరు. అలాగే రిషితేశ్వరి చావుకి కారణమైన ప్రిన్సిపల్‌ను, ఆ స్టూడెంట్స్‌ను మాజీ సభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కాపాడటమే కాకుండా ఆ ఇష్యూని నేను అసెంబ్లీలో మాట్లాడుతుంటే ఎంత వెటకారంగా మాట్లాడారో మీరు చూశారు. అలాగే కాల్ మనీ సెక్స్‌రాకెట్‌లో మాజీ సభ్యులు బోండా ఉమ గారు ఇంకా తదితరులు ఎవరైతే ఉన్నారో వారి పేర్లు అప్పుడు చూడటం జరిగింది. అలాగే రావెల కిషోర్‌గారు జానీమూన్ అనే జిల్లాపరిషత్తు మహిళను చంపేస్తానని అన్నారని ఆమె ఏడవడం మనం చూశాం. ఇలా ఆడవాళ్ల జీవితాలు నాశనం చేసిన వాళ్లు అధికారం ఉందని తప్పించుకున్నారు కానీ మొన్న ఎలెక్షన్స్‌లో మహిళలు ఏవిధంగా బుద్ధి చెప్పారో మీరు చూశారు. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు మహిళా సాధికారత అంటే ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా మహిళలు ఎదగటమే కాదు భద్రత అనేది కల్పించినప్పుడే అది పరిపూర్ణం అవుతుంది అన్న చిత్తశుద్ధితో దిశ చట్టాన్ని , దిశ పోలీసు స్టేషన్లని ఇలాంటి మహిళల మీద జరిగిన అఘాయిత్యాలు మీద ఏవైతే కేసులు ఉన్నాయో, వాటికి స్పెషల్ కోర్టులు ఇమ్మీడియట్‌గా పెట్టి సాల్వ్ చేయాలని ఒక గొప్ప ఆలోచన చేయడమనేది మహిళల అదృష్టమని కూడా ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరాష్ట్రంలో ఉన్న ప్రతి ఆడబిడ్డకు ఆత్మరక్షణ కల్పించేలాగా ఈ దిశ చట్టం తీసుకువచ్చారు. చట్టాలు చేయాలంటే దమ్ము, ధైర్యం, చిత్తశుద్ధి అమలు చేయగలనన్న నమ్మకం ఉండాలి. అవన్నీ పుష్కలంగా ఉన్నది మా జగన్మోహన్‌రెడ్డిగారికి. దిశ అనే పేరులోనే ఉంది D for dedication, I for inspiration, S for security, H for honour, A for assurance. That is called DISHA Act. ఇంత గొప్ప చట్టాలను ప్రభుత్వం చేస్తుంటే ప్రతిపక్ష పార్టీ ఏవిధంగా రాజమండ్రిలో ర్యాలీలు చేసి అపహాస్యం చేశారో మీరు చూశారు. ఉదయం ప్రతిపక్ష సభ్యులు సభనుంచి ఎలా వాకౌట్ చేశారో మీరు చూశారు. అంటే మహిళ మీద గౌరవం లేదు, మహిళలకు రక్షణ కల్పించాలన్న చిత్తశుద్ధి లేదు. ప్రతీ దానిని కూడా రాజకీయం చేసి ఏవిధంగా పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారో మీరందరు చూశారు. కానీ ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారు ఎవరు ఏమనుకున్నా కూడా తన పాదయాత్రలో మహిళలను చూసి వారి కష్టాలను తెలుసుకుని వాటన్నింటికీ పరిష్కారంగా ఏవిధంగా గర్భవతిగా ఉన్న మహిళ నుంచి కాటికి కాలు చాపుకున్న ముసలివారి వరకు ప్రతీ వర్గానికి, ప్రతీ కులానికి, ప్రతీ పార్టీకి కూడా న్యాయం చేసే విధంగా ఆయన ముందుకెళ్లడం చూస్తుంటే ఇలాంటి గొప్ప నాయకుడిని మాకిచ్చినందుకు గౌరవ అధ్యక్షురాలు మా విజయమ్మకి పాదాభివందనం ఈ అసెంబ్లీ సాక్షిగా చేసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): ప్లీజ్ వైండప్

శ్రీమతి ఆర్.కె.రోజా(SMT.R.K.ROJA): జగనన్నకి మహిళలందరి ఆశీస్సులు ఉండాలి ఆయన 30,40 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి మా మహిళలకు ఎప్పుడూ అండగా ఉండి తన సొంత అక్కచెల్లెమ్మలుగా భావించి మా అభ్యున్నతి కోసం పాటుపడాలని కోరుకుంటూ ఈ రోజు నాకు మాట్లాడే

గొప్ప అవకాశం ఇచ్చినందుకు మీకు అలాగే ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జై జగన్ .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): మీరు క్రియేటర్ అని అన్నారు, నేను ట్రెండ్‌సెట్టర్ అని అనుకుంటూ ఉంటాను. మాట్లాడే సభ్యులు ఉన్నారు దయచేసి కొంచెం బెల్ కొట్టినప్పుడు attention లోకి రండి. మీదోవ మీరు మాట్లాడుతూ పోతే నా దోవన నేను బెల్ కొట్టుకుంటూ కూర్చోవాలి. రెడ్డిశాంతిగారు ఐదు నిమిషాల్లో ముగించండి.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT.REDDY SHANTHI) (పాతపట్నం): ధన్యవాదాలు అధ్యక్షా, మహిళా అభ్యున్నతికోసం, మహిళా సాధికారత కోసం చర్చలో నాకు మాట్లాడే అవకాశమిచ్చినందుకు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రజాస్వామ్య ఆలయంలో నాకు స్థానం కల్పించి, నాకు ఉన్నతమైన స్థానాన్నిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిగారికి పాతపట్నం ప్రజలకు,దేవుడికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈరోజు మహిళల కోసం మాట్లాడుతున్నప్పుడు మహిళలంటే చాలా సున్నితమైన మనస్తత్వం కలిగిన వారు అలాగే మహిళ ఏదైనా చెప్పాలన్నా బిడియం ఉంటుంది. మహిళలు సమాజంలోకానీ, కుటుంబపరంగా కానీ మాట్లాడితే ఎవరైనా తిరస్కరిస్తారనే భావనతో ఉంటారు. అలాంటి మహిళల కోసం తను ఒక ఐకాన్‌గా ఆదర్శంగా ప్రతీ అమ్మకు బిడ్డగా, ప్రతీ అక్కకు తమ్ముడిగా, ప్రతీ చెల్లికి ఒక అన్నగా ప్రతీ ఆడపిల్లకు ఒక ఆపద్బాంధవుడిగా ఈరోజు జగన్మోహన్‌రెడ్డి గారు చేసిన సాహసోపేతమైన నిర్ణయాలు, కార్యక్రమాలే ప్రజా సంక్షేమానికి నిదర్శనమని తెలియజేస్తున్నాను.

అలాగే ప్రతీ రాజకీయ బహిరంగ సభల్లో మహిళలను గౌరవించే మహిళా దినోత్సవాల్లో రాజకీయ నాయకులు దేశంలో ఎక్కడ ఏ సభల్లో చూసినా సామాన్యంగా మహిళలకు హక్కులను ఇస్తాం, మహిళలను అత్యున్నతమైన స్థానాల్లో ఉంచాలి అని చెప్పడమేగానీ ఎవరూ కూడా చేతల్లో చేయలేని వాస్తవాలు. మరి అటువంటి ఈ సమాజంలో 21వ శతాబ్దంలో ఇప్పటికి కూడా మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబడిన ప్రాంతాల్లో అన్ని విధాలా వెనుకంజలో ఉన్నారు. గతప్రభుత్వం మన ఆంధ్రప్రదేశ్‌లో మహిళలను ఎన్నో విధాలుగా అన్యాయం చేసి, మోసం చేసి వాళ్ల నమ్మకాలకు ద్రోహం తలపెట్టి ప్రతీ మహిళకు సంక్షేమ పథకాలు అందించకుండా ప్రతీ మహిళకు దుస్థితిగా, వాళ్ల నిరాశకు, నిస్పృహకు లోనైయ్యే విధంగా ద్రోహం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఆరుకోట్లమంది ప్రజలు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో మూడు కోట్ల మంది పైన ఉన్న మహిళలను కలుస్తూ ప్రతి మహిళ యొక్క కష్టాలు, కన్నీటి గాథలు, వాళ్ల చిన్నప్పటి నుంచి పడుతున్న బాధలు, ఆడపిల్లలుగా చదువుకుంటున్న దశ నుంచి కన్నవారి ఇంట్లో, అత్త వారి ఇంట్లో, సమాజపరంగా పడుతున్న ఎన్నో రకాల ఇబ్బందులు తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి వారు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు, మహిళా సాధికారతే ముఖ్యం, మహిళా సాధికారతతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

ముందుకు వెళుతుందని తెలియజేసిన మహా నాయకుడు , ఆపద్బాంధవుడు జగనన్న అని మీఅందరికి తెలియజేస్తున్నాను.

మేముండే ప్రాంతాల్లో వెనుకబాటుతనం ఎక్కువగా ఉంటుంది. జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతి తల్లి మమకారాన్ని భద్రపరుస్తూ, తల్లి బిడ్డకున్న అనుబంధానికి ఒక చిహ్నంగా అమ్మఒడి. ప్రతీ తల్లి తన బిడ్డ బాగా చదువుకోవాలి, బిడ్డ కలలు కనే చదువుని సాకారం చేయాలంటే ఆర్థికంగా బలపడాలి అని ప్రతీ తల్లి కోరుకునేది. ఇంతకుముందు దివంగత నేత రాజశేఖర్ రెడ్డిగారు కంట్లో వెలుగుల్ని నింపుతూ, ముఖంలో చిరునవ్వు తెప్పించే విధంగా సంక్షేమ పథకాలను అందించారు. ఇప్పుడు రాజశేఖర్ రెడ్డిగారి బిడ్డ అయినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ఆ వెలుతురును పూర్తిగా సమాజంలో విస్తరింపజేసి మహిళల అభ్యున్నతే తనకు ముఖ్యం, మహిళల తాలుక సాధికారత, ఈ ఎంపవర్‌మెంటే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లక్ష్యమని తెలియజేసిన నాయకుడు. (బల్లలు చరిచారు)

మ.2.40

మహిళలంతా ఈరోజు సంతోషంగా, ఆనందంగా ఉన్నారు. ఎక్కడకు వెళ్లినా సచివాలయ ఉద్యోగస్తులు, వాలంటీర్ ఉద్యోగస్తులు, ప్రతీ చిన్న విషయంలో మహిళలకు 50శాతం కన్నా ఎక్కువ రిజర్వేషన్ కల్పించారు. మన రాష్ట్రంలో ఈ విషయమై ప్రతీ ఆడబిడ్డ చాలా ఆనందంగా, ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉన్నారు. దేశంలో ఎక్కడ చూసినా బేటీ బచావో, బేటీ పడావో అని అంటున్నారు. రాజకీయ పార్టీలు, నాయకులు ఈ విషయంపైనే ఎక్కువగా నినదిస్తున్నారు. ఆడపిల్లలను ఫోకస్ చేస్తూ ఈ సంక్షేమ పథకం పైననే మాట్లాడుతున్నారు. Save the girl child, educate the girl child. ఆడబిడ్డలని నువ్వు రక్షించు, ఆడబిడ్డలని నువ్వు చదివించు అనే సూత్రాన్ని సంపూర్ణంగా పాటించిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు అని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అలాగే ప్రతీ ఇంటి అమ్మకు ఒక బిడ్డగా, ప్రతీ ఇంటి ఆడబిడ్డకు అన్నగా ఎంతో అభిమానంగా ఈరోజు వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా పథకాలను అందిస్తున్నారు. మధ్యవయస్కులో ఉన్న మహిళలకు ఇంట్లో ఆర్థిక సమస్యలు ఎదుర్కోవాలంటే, తన వ్యక్తిత్వాన్ని సమాజంలో చూపించాలంటే తన చేతిలో ఒక పని ఉండాలి. తను ఒక బిజినెస్‌వుమెన్‌గా ముందుకు వెళ్లాలి అని పాడి పరిశ్రమను తీసుకువచ్చి ప్రతీ మహిళను ఈరోజు ఒక బిజినెస్‌వుమెన్‌గా తయారు చేసిన జగన్మోహన్‌రెడ్డిగారికి నేను ఒక మహిళగా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే అమ్మఒడితోపాటు వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ఇలా మహిళల కోసం చేసిన మంచి కార్యక్రమాలు దేశ చరిత్రలోనే ఎక్కడా కనీవిని ఎరుగని రీతిలో ఉన్నాయి. జగన్మోహన్‌రెడ్డిగారికి మహిళల పట్ల అపారమైన

గౌరవం, ఆత్మీయత, అభిమానం ఉన్నాయి. ఈవిధంగా మహిళలందరూ అనుభూతి పొందడం నిజంగా దేవుడు ఇచ్చిన వరం అని మరొక్కసారి మీ అందరికీ కూడా తెలియజేస్తున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

అలాగే మహిళలు ఎల్లప్పుడూ ముందు ఉండాలి, మహిళలను సాహసోపేతమైన చదువులు చదివించాలి అని జగన్మోహన్‌రెడ్డిగారు ప్రతి మహిళను ముందుకు తీసుకుని వెళ్తూ, మహిళ పట్ల అమితమైన గౌరవం చూపిస్తూ, మహిళను సమాజంలో ప్రతీ ఒక్కరు కూడా గౌరవించేలా చేశారు. సచివాలయ ఉద్యోగస్తులు ఎక్కడికి వెళ్లినా కూడా చాలా ఆరోగ్యంగా, ఆనందంగా ఉన్నారు. ఇంతకుముందు మహిళకు ఏవైనా కావాలంటే గ్రామంలో ఏ రాజకీయ నాయకుడు ఇంటికో వెళ్లాలి, లేకపోతే ఏ ఆఫీసర్ ఇంటికో వెళ్లాలి. ఇప్పుడు మహిళల గౌరవం తన దగ్గర భద్రపరుస్తూ జగనన్న ఇచ్చిన మంచి కానుక ఏమిటంటే ప్రతీ ఒక్క విషయం కూడా తన ఇంటి దగ్గర అవుతుంది. గ్రామ సచివాలయాల ద్వారా మహిళకు తన ఊరిలోనే ఉద్యోగం రావడం అనేది ఒక మహిళగా, ఒక ఆడపిల్లగా వాళ్లు చేసుకున్న అదృష్టం అని మరొక్కసారి మీ అందరికీ కూడా తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారు మహిళల పట్ల చూపిస్తున్న ప్రేమ, అభిమానం, ఆత్మీయత చాలా గొప్పది. ఎందుకంటే సమాజంలో అత్యంత వెనుకబడిన తరగతుల వారికి, అత్యంత వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న ఆడపిల్లలకి చూపించిన గౌరవం, అభిమానం చాలా గొప్పది. జగన్మోహన్‌రెడ్డిగారు దేవుడు పంపించిన దూతగా ప్రతీ ఆడబిడ్డ గుండెల్లో ఉంటారు. ఎందుకంటే జగన్మోహన్‌రెడ్డిగారు మహిళలపట్ల చూపించిన అభిమానం, ఔదార్యం, మహిళలను ముందుకు తీసుకువెళ్లాలన్న ఆలోచన ప్రపంచంలో ఏ నాయకుడికీ రాలేదు. వారిని ఆదర్శంగా తీసుకుని ప్రతీ రాజకీయ నాయకుడు ముందుకు వెళ్లాలని నేను మనసారా కోరుకుంటున్నాను.

దేశంలో ఎక్కడ చూసినా ఆడపిల్లలకు ఎన్నో కష్టాలు. ఇప్పుడు దిశా చట్టం ద్వారా ప్రతి సచివాలయంలో ఒక మహిళా పోలీసును పెట్టారు. ఇంతకుముందు పల్లెటూర్లలో, చిన్న,చిన్న టౌన్‌లలో వెనుకబడిన గ్రామాలలో, పట్టణాలలో ఎక్కడ చూసినా ఆడపిల్లల మీద అఘాయిత్యాలు, దారుణాలు, ఎన్నో అమానుషాలు జరుగుతూ ఉండేవి. కానీ జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి ఆడపిల్లను ఏమైనా అనాలంటే భయం, జగనన్న వస్తాడు మా తొక్క తీస్తాడు అనే భయం ప్రతీ ఒక్కరిలో ఉందని మరొక్కసారి తెలియజేస్తున్నాను. ప్రతి ఊరిలో జగన్మోహన్‌రెడ్డిగారంటే ప్రేమ. మాకు జగన్మోహన్‌రెడ్డిగారు ఉన్నారు అని ప్రతి ఒక్క మహిళా నవ్వులో కనిపిస్తోంది, ఈరోజు కరోనా కష్టాలలో మొత్తం అగ్ర రాజ్యాలు కూడా కూలిపోయిన సమయాలలో, మొత్తం భారతదేశమంతా అతలాకుతలమైన సమయాలలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ప్రతి ఇంట్లో పొయ్యి వెలిగింది. ప్రతి పేదవాడి ఇంట్లో అన్నం వండుకున్నారని మరొక్కసారి తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

జగన్మోహన్‌రెడ్డి గారి వల్లనే మా ఇంట్లో ఈరోజు భోజనం పెట్టగలుగుతున్నాం. జగన్మోహన్‌రెడ్డిగారి వల్లనే నా పిల్లవాడిని ఈరోజు చదివించుకోగలుగుతున్నాను. జగన్మోహన్‌రెడ్డి గారి వల్లనే ఈరోజు ఇంత సంతోషంగా ఉన్నాం. జగన్మోహన్‌రెడ్డి అన్న వల్లనే రేపొద్దున నేను ఒక బిజినెస్‌వుమెన్‌గా అవుతానని ప్రతి ఆడబిడ్డ అనడం నేను చెవులారా విన్నాను. మా ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు కూడా ఇదే అనుభూతిని పొందుతున్నారని నేను మనసారా తెలియజేస్తున్నాను. ఇంత గొప్ప నాయకులు, మనసున్న నాయకులు ఎల్లప్పుడు మహిళల మనోభావాలు తెలుసుకుని మహిళల గౌరవం పట్ల మహిళల కోసం ఇంత చక్కనైన రీతిలో సంక్షేమ పథకాలు అందిస్తున్న మహానాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారికి మనసారా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సభకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): బీసీ వెల్ఫేర్ కోసం సంక్షోభంలో ఉన్న వాళ్లను సంక్షేమం వైపు నడిపించడం కోసం బీసీ వర్గాల కోసం మాట్లాడే సదవకాశం నాకు కల్పించిన మన ప్రియతమ నేత ముఖ్యమంత్రిగారికి, మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మన ప్రభుత్వం, మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి ఆధ్వర్యంలో బీసీ వెల్ఫేర్ కోసం బలహీన వర్గాలు సంక్షేమంగా, సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలని సమాజంలో తలెత్తుకుని తిరిగే విధంగా అద్భుతమైన, అమోఘమైన నవసమాజ నిర్మాణానికి ఈరోజు పునాది వేసి, అనాదిగా సమాధవుతున్న బడుగుల జీవిత గమనానికి, గమ్యానికి పటిష్టమైన మార్గాన్ని ఏర్పాటు చేసి కేవలం ఒక సంవత్సరంన్నరలోనే రూ.37,930కోట్లు ఖర్చుపెట్టి డిబిటి ద్వారా ఈ సంవత్సరం 2020-21లోనే రూ.26,932కోట్లు బీసీ వెల్ఫేర్ ద్వారా, డైరెక్ట్ బెనిఫిట్ స్కీమ్ ద్వారా బీసీ వర్గాలన్నింటికీ ఇవ్వాలని ఒక ధైర్యాన్ని, ఒక శౌర్యాన్ని, ఒక నమ్మకాన్ని, ఒక విశ్వాసాన్ని విశ్వసనీయతకు అద్దం పట్టే విధంగా ఈరోజు ఒక బ్రహ్మాండమైన అవకాశం కల్పించారు. అందుచేత ఈరోజు చెబుతున్నాను.

అన్నలగన్న యన్న
అందరికన్నా మిన్న
ఆయన మనసు వెన్న
ఆయనే మన అన్న జగనన్న అని మాత్రం చెబుతుంటాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఇది నూటికి నూరుపాళ్లు నిజం. ఎందుకంటే ఆయన మనసు వెన్న అనేది అడగడమే పాపం ఏది అడిగినా లేదు అనరు. చూసిన వెంటనే ఆలోచించి సంతకం పెట్టి ఇచ్చే మనసు అని నాకు అనిపిస్తోంది.

నేను చాలా మీటింగులలో ఇది చెప్పాను. రాజశేఖర్‌రెడ్డిగారి దగ్గర, ఆయన తనయుడు అయిన జగన్మోహన్‌రెడ్డి గారి దగ్గర పనిచేసే అదృష్టం నాకు కలిగింది. దానివల్ల నిజంగా రాజశేఖర్‌రెడ్డిగారు ఆయన హృదయంలో దూరిపోయారా అని అనిపిస్తుంది. ఆయన మేనరిజం, చూపులు, ఔదార్యం, ఆ నవ్వు-లవ్వు ఆయనకు ఎంత ఉందో అదే రీతిలో మన ముఖ్యమంత్రిగారికీ ఉంది. అందుకనే బీసీలు అంటే వెనుకబడిన కులాలు కాదు. వెన్నెముక కులాలు అని అలాగే బ్యాక్‌వర్డ్ క్లాసులు కాదు, బ్యాక్‌బోన్ క్లాసులు అని అలాగే సమసమాజ నిర్మాణానికి రియల్ బాసులని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఎందుకంటే సామాజిక న్యాయం కావాలని సమాజంలో సమానత్వం సాధించాలనే ఉద్దేశంతో బీసీ కులాలకు పెద్ద పీట వేస్తూ 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేశారు. ఆ కార్పోరేషన్లు చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో 136 కులాలు ఉన్నా అన్నింటిని కూడా ఒక తాటిమీదకు తీసుకువచ్చి అక్కడ ఉన్న ఆచార, సంప్రదాయాలకు అనుగుణంగా 56కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బీసీలకు ఒక గౌరవ స్థానాన్ని సమాజంలో ఇచ్చి నిలబెట్టిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు.

మ.2.50

రాష్ట్ర చరిత్రలో ఇంతకుముందు ప్రభుత్వాలు ఈవిధంగా ఎప్పుడూ ఆలోచించలేదు. కనీసం ఆ వర్గాల స్థితిగతులెలా ఉన్నాయని, వారిపట్ల చిన్నచూపు చూస్తున్నారని, వారికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరముందని ఎవరూ గుర్తించలేదు. మన విజన్ వేరు, వారి రీజన్ వేరనే విషయం కూడా చెప్పాలి. అవతలివారి ఉద్దేశం వేరుగా ఉంటుంది. మన స్కీం, టీంలు చూడముచ్చటగా ఉంటాయి. గతంలో స్కీం స్కాంలాగా మారే అవకాశముంది. బీసీల ఆర్థిక, సామాజిక ప్రగతే మన స్కీంల ఆశయం. బీసీలలో 136 కులాలున్నాయనే విషయం బీసీలకు కూడా తెలియదు. బీసీలలో ముందున్న రెండు మూడు కులాలకు ఏవో పదవులిచ్చి బీసీలను ప్రోత్సహిస్తున్నాం, ప్రోత్సహిస్తున్నామని చెప్పుకొనే డబ్బా కబుర్లు చూశం తప్ప 136 కులాల ఆచార సంప్రదాయాలు వేరుగా ఉన్నాయి, ఆ కొలమానాలే మన సంస్కృతికి అద్దంపట్టే విధంగా ఆయా కులాలు వారి కులవృత్తులు చేస్తున్నందున ఈరోజు సమాజంలో వారికి గుర్తింపు తెచ్చేవిధంగా 136 కులాలకు 56 కార్పోరేషన్లు ఏర్పాటుచేసినందున వారికి సమాజంలో గుర్తింపు వచ్చింది. మా జిల్లాలోనూ, చోడవరం నియోజకవర్గంలోని నాలుగైదు కులాలకు ఏవో కార్పోరేషన్ పదవులిచ్చి వారికి అన్నీ చేశామని చెప్పుకొనేవారు. అన్ని కులాలను గుర్తించాలని, అత్యంత వెనుకబడిన కులాలను కూడా పైకి తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రిగారు దూరదృష్టితో, దృఢసంకల్పంతో ఆయా కులాలకు ప్రత్యేకంగా కార్పోరేషన్లు ఏర్పాటుచేశారు.

పేదలు, బడుగు బలహీనవర్గాల కోసం తాడిత పీడిత ప్రజానీకంకోసం, అణగారినవర్గాల అభ్యున్నతికోసం సమసమాజ నిర్మాణం చేయాలని ఆర్థిక, సామాజిక న్యాయం సాధించే దిశలో విద్యాభివృద్ధి చెందాలని, అందరూ వాటిని పొందాలని ఇన్ని సంక్షేమ కార్యక్రమాల ద్వారా సుమారు రూ.76వేల కోట్లు కేటాయించి అందరినీ సమాన స్థాయికి తీసుకురావాలనే ఉద్దేశంతో పరితపించిన

విషయం చాలా సాహసోపేతమైనది. 3648కి.మీ పాదయాత్రచేసి ఆయన హృదయఫలకంపై లిఖింపబడిన ముద్రలే ఈరోజు మేనిఫెస్టోలో అక్షరరూపం పొందిన పథకాలు, అవే వెనుకబడిన వర్గాల నుదుట చెరగని తిలకాలు. వైఎస్సార్ పింఛను పథకం కింద బలహీనవర్గాలలో 30,27,350 మంది లబ్ధి పొందుతున్నారు. అందులో పింఛనుకోసం రూ.5731కోట్లు బీసీలు పొందుతున్నారు. ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తారీకున జీతాలు వస్తాయో, లేదో తెలియదు కానీ తెల్లవారి అయిదు గంటలకు తలుపుతట్టి రూ.2,250 ఇస్తున్నారంటే అది భారతదేశంలో కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉందంటే అది జగన్మోహన్‌రెడ్డిగారి గొప్పతనం. పింఛను ఇవ్వడంవల్ల గ్రామాలలో అత్తాకోడళ్ల మధ్య మమకారాన్ని, అన్యోన్యతను, మంచి సంబంధాలను కూడా తీసుకొచ్చింది. పింఛను తీసుకుంటున్నవారి ఇళ్లలో 25వ తేదీ నుంచి ఒకటో తేదీవరకు అత్తా, నీకు ఒకటో తేదీన కోడిమాంసం తెమ్మంటావా, మటన్ తెమ్మంటావా అని అడుగుతుంది. ఎందుకంటే అలా అడిగి పింఛనులో కనీసం వెయ్యి రూపాయలైనా నొక్కేద్దామని కోడలు అడుగుతుంది. అలా కుటుంబంలో ఆప్యాయతను, అనురాగాన్ని, మమకారాన్ని పేదల కుటుంబాలలో తీసుకొచ్చారు. అత్తా కోడళ్ల మధ్య మమకారాన్ని, అన్యోన్యతను పెంచిన ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారికి చెప్పాలి. ఉత్తరాంధ్రలో వికలాంగులను ప్రత్యేకమైన యాసతో అనేవారు. ఆ విషయం మీకు కూడా తెలుసు. గోరుచుట్టు వచ్చినా...........

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇంతకు ముందు మీరు చెప్పినది ముఖ్యమంత్రిగారు కూడా వింటారు. మరొకసారి చెప్పండి.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అత్తా కోడళ్ల మధ్య ఇంతకు ముందు ఘర్షణ ఉండేది. ఇపుడు అలా కాదు. ఎపుడైతే అత్తకు ప్రతి నెలా మొదటి తేదీన రూ.2250 పింఛను వస్తుందో 25వ తేదీ నుంచే బుధవారం సంతకెళ్లమంటావా, మంగళవారం సంతకు వెళ్లమంటావా, కోడిగుడ్డు వండమంటావా, కోడికూర కావాలా, మటన్ కావాలా అని అడుగుతుంటుంది. మనసులో ఎలా ఉన్నా సరే ప్రతి నెలా మొదటి తేదీకి రూ.2250 పింఛను వస్తున్నాయి కాబట్టి, తెల్లవారుజామున మూడు గంటలకు వాలంటీర్లు వారు లేవక ముందే తలుపు తట్టి పింఛను అందిస్తున్నారు కాబట్టి ఆ డబ్బులు అత్తాకోడళ్ల మధ్య మమకారాన్ని పెంపొందించింది. ఇలాంటివి గతంలో ఏ ప్రభుత్వమూ ఆలోచించలేదు. గతంలో వికలాంగులపట్ల సమాజంలో చిన్న చూపు చూసేవారు. చిన్న ప్రమాదం జరిగినా కాలు, చెయ్యి వంకరపెట్టి ఫోటోలు తీయించుకొని పంపించి నాకు కూడా మూడు వేల పింఛను కావాలని దరఖాస్తు చేసుకుంటున్నారు. చిన్న అంగవైకల్యం ఉన్నా వారిని చిన్నచూపు చూడకుండా వారికి కూడా మూడు వేల రూపాయల పింఛను వస్తుందనే భావన కలిగింది. అంతకు ముందు చాలా కష్టంగా ఉండేది. వికలాంగులకు రూ.3000 పింఛను కూడా మొదటి తేదీనే వారికి అందిస్తున్నది మన ప్రభుత్వం.

జగన్మోహన్‌రెడ్డిగారు 3648కి.మీ. పాదయాత్ర చేసినపుడు పొలంలో పనిచేసుకుంటున్న రైతులు పరుగుపరుగున జగన్ బాబు వస్తున్నారని తెలుసుకొని వచ్చాక వారు చూపిన ధ్యాస, శ్వాస, ఆశ వారు అందించిన రైతు భరోసా. రైతులకు న్యాయం చేయాలి, సహాయం చేసినపుడే బాగుంటుంది. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఉంది. రైతులకు రూ.13500 రైతు భరోసా పథకం కింద వ్యవసాయానికి పెట్టుబడిగా ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారు. ఇలాంటి ఆలోచన గత ప్రభుత్వాలకు ఎపుడూ కలగలేదు. ఈరోజు అలాంటి ఆలోచనతో రైతు భరోసా పథకం తెస్తే దానిని చూసి జీర్ణించుకోలేకపోతున్నారు ప్రధాన ప్రతిపక్ష నాయకులు. రైతు భరోసా పథకం తీసుకురావడం వలన రైతులకు భరోసా కలిగింది. ఇటీవల మమ్మల్ని పది రోజులపాటు పాదయాత్ర చేయమని మా పార్టీ అధిష్టానం చెప్పింది. పాదయాత్రలో భాగంగా మా నియోజకవర్గంలో ఉన్నప్పుడు రోడ్డుపక్కనున్న పొలంలో తడిసిన పంటను నూరుస్తున్న మహిళను ఏమమ్మా మీ ఆయన లేరా అని అడిగితే ఇటీవల మా ఆయన చనిపోయారని, రైతు భరోసా పథకం వచ్చిందా అని అడిగితే వచ్చిందని చెప్పింది. మాకు ఎకరన్నర పొలం ఉంది, మావారు చనిపోయిన తరవాత ముగ్గురు కొడుకులు అర ఎకరం చొప్పున పంచుకున్నారు, రైతు భరోసా పథకం కింద ఒక్కొక్కరికి రూ.13,500 వచ్చింది, పంట తడిసిపోతే తడిసిపోయింది కానీ జగన్ బాబు పుణ్యాన మా ముగ్గురు కొడుకులకు ఒక్కొక్కరికి ఈ పథకం కింద రూ.13,500 వచ్చాయని అప్పియ్యమ్మఅనే మహిళ చెప్పింది. రైతులంటే ఈ సమాజంలో చిన్నచూపు ఉండేది. వ్యవసాయదారులకు పిల్లను ఇవ్వాలన్నా కూడా సంకోచించేవారు. వ్యవసాయం మనం చేస్తున్నాం, పెట్టుబడి ముఖ్యమంత్రిగారు ఇస్తున్నారని, రైతు భరోసా ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమం జరుగుతున్నది. బలహీనవర్గాలకు, కౌలుదారులకు ఇపుడు ధైర్యం కలిగింది. ఇంతకు ముందు ఇలాంటి భరోసా లేక వ్యవసాయం చేయలేక వలసలు వెళ్లేవారు ఉత్తరాంధ్ర ప్రజలు. వైఎస్సార్ వాహనమిత్ర, వైఎస్సార్ విద్యాకానుక ద్వారా పేదలకు మేలు కలుగుతున్నది.

జగన్మోహన్‌రెడ్డిగారు పాదయాత్ర చేస్తున్నప్పుడు ఆటోవాలాలు వచ్చి జగనన్న గారితో ఫొటోలు తీసుకున్నప్పుడు పరిస్థితి ఏమిటని అడిగితే మాగురించి పట్టించుకున్నవారు లేరని వారు చెప్పినపుడు, నేను అధికారంలోకి వస్తే తప్పకుండా మీకు సహాయం చేస్తానని చెప్పి అందులో భాగంగానే వైఎస్సార్ వాహనమిత్ర పథకాన్ని తీసుకొచ్చారు. ఆటోవాలాలు, ట్యాక్సీవాలాలు ఎక్కువగా బలహీనవర్గాలకు చెందినవారే ఉంటారు. దానివలన ఎక్కువగా బీసీలకే మేలు జరిగింది. సంక్షేమంవైపు ఈ ప్రభుత్వం ఎలా బాటలు వేసినదీ, ఎలా నడిచింది అంటే పాదయాత్రలో వారు అందరి పరిస్థితులు గమనించారు కాబట్టి ఆయన హృదయఫలకంపై లిఖింపబడిన ముద్రలే ఈరోజు మేనిఫెస్టోలో చెరగని తిలకాలుగా ఉన్నాయి. ఆవిధంగా అనేకమందికి మేలు కలిగే కార్యక్రమం జరిగింది. చూశారు ఆనాడు, చెప్పారు అలనాడు, అందుకే పెట్టారు జగనన్న తోడు. ఆ జగనన్న తోడు ద్వారా 2,25,900 మందికి రూ.226కోట్లు కేటాయించారని తెలియజేస్తున్నాను.

మ.3.00

అధ్యక్షా, జగనన్న అమ్మఒడి పథకం గురించి చెప్పాలి. (బెల్) అధ్యక్షా, ఒక్క నిమిషం. ఇది మంచి అంశం. మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మాట్లాడేవాళ్లు ఇంకా చాలా మంది ఉన్నారు.

శ్రీ కరణం ధర్మశ్రీ (SRI KARANAM DHARMASRI): అమ్మఒడి పథకం ద్వారా 19,57,760 మందికి రూ.2636 కోట్లు ఇచ్చారు. అందులో బలహీన వర్గాలకు ఎక్కువ మేలు జరిగింది. ఆరోజు క్లియర్‌గా చూశారు. ఆరోజు అక్కడున్న వాళ్లందరూ నా చెల్లెమ్మలకు లేదు తడి, వాళ్లు తప్పనిసరిగా కట్టుకోవాలి గుండెల్లో గుడి, ప్రవేశ పెట్టాలి చదువుల బడి, అదే అమ్మఒడి అని అమ్మఒడి ద్వారా రూ.15,000లు ఇచ్చే అవకాశం గౌరవ ముఖ్యమంత్రి గారు కలిగించారు. ఇంత మహత్తరమైన ఆలోచనా సరళి ఎవరికి వస్తుంది? ఇది పొగడ్త కాదు. వయస్సులో మాకన్నా నాలుగు సంవత్సరాలు చిన్న అయినా, ఆయనను అన్నగా ఎందుకు చూస్తున్నామంటే ఆయన మనస్సు పెద్దది. మనసు పెద్దది కాబట్టే, ఆయన నుంచి నేర్చుకోవలసినవి ఉన్నాయి కాబట్టే ఆ విధానంలో నేను చెబుతున్నాను.

వై.ఎస్.ఆర్.ఆసరా పథకం ద్వారా 37,85,220 మంది లబ్ధిదారులు ఉండగా రూ.3020 కోట్లు బలహీన వర్గాలకు దీంట్లో మేలు జరిగింది. వై.ఎస్.ఆర్.చేయూత పథకాన్ని మా కె.కోటపాడు మండలంలోనే ఆరోజు ప్రకటించడం జరిగింది. ఎట్టి పరిస్థితుల్లోనూ మా చెల్లెమ్మలందరికీ కూడా బ్యాంకుల్లో తెరవాలి ఖాతా, మార్చాలి తలరాత, నేను ప్రవేశ పెడుతున్నాను వై.ఎస్.ఆర్.చేయూత అనే రీతిలో సంవత్సరానికి రూ.18,750 చొప్పున అలా నాలుగు విడతలుగా రూ.75,000 ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. వై.ఎస్.ఆర్.చేయూత ద్వారా రూ.2,703 కోట్లు కేటాయించి 14,41,662 మందికి ఆ విధంగా ప్రతీ ఏడాది కాదు, రూ.18,750 చొప్పున నాలుగు సంవత్సరాలు ఇచ్చి రూ.75,000 ఇవ్వాలని ఆలోచించారు. అదే విధంగా జగనన్న వసతి దీవెన కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగింది. ఏమాటకు ఆమాటే చెప్పుకోవాలి. ఒక మనిషిని చూస్తే పెట్టాలని ఉంటుంది. ఒక మనిషి మనస్తత్వం చూస్తే తిట్టాలనిపిస్తుంది. కానీ మనకు పెట్టాలనే భావనతో ఆలోచించే గౌరవ ముఖ్యమంత్రి గారు వచ్చారు. ఈరోజు జగనన్న ప్రభుత్వంలో బీసీలకు పెద్దపీట వేస్తూ 60 శాతం మందికి మంత్రి పదవి ఇవ్వడం గానీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన నలుగురికి డెప్యూటీ సిఎంలు ఇవ్వడం గానీ, అంతెందుకు ఇక్కడ ఒక మాట చెప్పాలి. మా ఉత్తరాంధ్ర వాసి, కళింగ దేశ వజ్రాల రాశి, సభాపతి బీసీ... అంటే బీసీలను ఎంత అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టారో ఒకసారి మీరు ఆలోచించండి. ఇదీ మన ముఖ్యమంత్రి గారి మనస్తత్వం. రాజ్యసభ సభ్యులుగా నలుగురిని పంపిస్తే అందులో ఇద్దరు బీసీలే ఉన్నారు.

అధ్యక్షా, బీసీలుగా గొప్పలు చెప్పుకున్న వాళ్లందరూ బీసీలకు ఏమి చేశారో చెప్పమనండి. మన ఉత్తరాంధ్రకు ఏమి చేశారు? ఉత్తరాంధ్ర ప్రజలందర్నీ వాడుకున్నారు తప్ప ఉత్తరాంధ్రకు మేలైన

కార్యక్రమం ఒక్కటైనా చేశారా, ఏదైనా ఆలోచించారా? ఆరోజు రాజశేఖర్ రెడ్డి గారు పోలవరం ప్రాజెక్ట్ వచ్చేటప్పుడు కూడా ఒకటే చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రాలిక్ క్లియరెన్స్ రాకపోయినా, ఫారెస్ట్ క్లియరెన్స్ రాకపోయినా తరువాత చూద్దాం ముందు మీరు కాలువలు తవ్వించండి అని అప్పుడున్న కలెక్టర్ ప్రవీణ్ ప్రకాశ్ గారికి ఆదేశాలివ్వడం జరిగింది. ముందుగా ఆ ప్రాజెక్టు కొరకు ల్యాండ్ ఎక్విజిషన్ చేసి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఏర్పాటు చేయాలి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా విశాఖ జిల్లాతో పాటు విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు కూడా మేలు జరుగుతుందని శంకుస్థాపన చేసి వెంటనే ఆరోజు వంద కోట్ల రూపాయలు కేటాయించిన పరిస్థితి. వారి డిఎన్ఎ నుంచి వచ్చిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో ఉన్న పథకాలు మీకు తెలుసు. ఒక చేత్తో పెడతారు, ఇంకో చేత్తోటి పీకేస్తారు. అప్పుడు పెట్టిన పథకాలు ధూపం అన్నారు, దీపం అన్నారు, మంగళవారం కత్తి అన్నారు, చాకలోళ్ల పెట్టు అన్నారు, ఆడదాని పొయ్యి అన్నారు, ఇంటి ముందు కొయ్యి అన్నారు, ఇంటి వెనకాల నుయ్యి అన్నారు, వ్యవసాయం అంటే నోరుముయ్యి అన్నారు, అవినీతి అంటే సై అన్నారు. అవి వాళ్ల పథకాలు. ఒక్క పథకమైనా వాళ్లవి వాళ్లకు జ్ఞాపకం ఉన్నాయేమో చెప్పమనండి. మన పథకాల గురించి గౌరవప్రదంగా చెప్పగలము. రాజశేఖర్ రెడ్డి గారి హయాం నుంచి ఇప్పటి వరకూ మనం ఎలాంటి పథకాల గురించైనా బ్రహ్మాండంగా చెప్పగలము. మీ పేటెంట్ ఏమిటని ఇందాక మునిసిపల్ శాఖా మంత్రి గారు అడిగినప్పుడు కూడా వాళ్లు ఒక్కటి కూడా చెప్పలేకపోయారు. వాళ్లకు వాయిస్ లేదు, వాళ్లకు ఛాయిస్ లేదు. ఈరోజు అనేకమైన అద్భుతమైన కార్యక్రమాలు మనం అధికారంలోకి వచ్చిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు చేపడుతున్నారు. ఆయన 3645 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తరువాత, క్లియర్‌గా అబ్‌జర్వ్ చేసిన తరువాత సమ సమాజ నిర్మాణం చేపట్టాలి, నవ సమాజ నిర్మాణానికి దోహదపడాలి అనే సదుద్దేశంతో అద్భుతమైన కార్యక్రమాలకు రూపకల్పన చేశారు.

అధ్యక్షా, అందరి ముందు ఒక మాటైతే నేను చెప్పాలి. అబ్దుల్ కలాం ఒక మాటన్నారు. ఒక మంచి ఆలోచన వస్తే కొన్నాళ్లు పోయిన తరువాత ఆటోమేటిక్‌గా అది ఆచరణ కింద మారుతుంది. ఆ ఆచరణ వారం రోజులు పోయాక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటు ప్రవర్తనగా మారుతుంది. ఆ ప్రవర్తనే ఒక వారం పోయాక వ్యక్తిత్వాన్ని మారుస్తుందట. ఆ వ్యక్తిత్వమే తలరాతగా మారుతుందట. తలరాత వ్యక్తిత్వాన్ని మారుస్తుంది. అలాంటి వ్యక్తిత్వం ఉంది కాబట్టే ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న బడుగుల తాలూకు తలరాతను మార్చడం కోసమే ఈరోజు ఒక విధాతగా, ఒక మంచి నేతగా, మంచి దూతగా మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్నారు. ఆయన ఆధ్వర్యంలో పనిచేసే అదృష్టం, ఆయన నడిచే విధానంలో మాకు కూడా అడుగులో అడుగు వేసే అవకాశం కలిగించిన ముఖ్యమంత్రి గారికి, మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను. నమస్కారం.

శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ (SRI CHELLUBOINA SRINIVASA VENUGOPALA KRISHNA): అధ్యక్షా, బీసీ వర్గాల్లో పుట్టిన నాకు పవిత్ర దేవాలయమైన ఈ

శాసనసభలో ప్రవేశించే అవకాశం దొరికింది. ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సరం కాలంలో ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో విప్లవాత్మకమైన మార్పులను ముఖ్యమంత్రి గారు తీసుకొని రావడం జరిగింది. ప్రభుత్వం ద్వారా బీసీలకు వరాలు ఇచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారి సమక్షంలో, ఒక మంత్రిగా తమరి ద్వారా వరం ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి ముందుగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అధ్యక్షా, ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గారు పాదయాత్ర చేస్తూ బీసీల సమస్యలు నేరుగా తెలుసుకోవడం జరిగింది. బీసీల సమస్యలు రాష్ట్ర వ్యాప్తంగా ఏయే ప్రాంతాల్లో ఏయే విధంగా ఉన్నాయి, వాటిని పరిష్కరించడానికి పెద్దలు జంగా కృష్ణమూర్తి గారి నేతృత్వంలో బీసీ అధ్యయన కమిటీని వేసి ఏలూరులో బీసీ గర్జన సభ చేశారు. నాకు తెలిసి ఈ దేశ చరిత్రలో ఏ నాయకుడూ, ఏ వ్యక్తి కవులూ, రచయితలూ చెప్పి ఉండరు. బీసీలంటే భారతదేశ కల్చర్ అన్న మొట్ట మొదటి నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. వేల సంవత్సరాల నుండి చేతి వృత్తుల ద్వారా పల్లె జీవనానికి పట్టుగొమ్మలుగా నిలిచింది బీసీలని, శ్రమైక జీవన సౌందర్యానికి ఇరుసుగా పనిచేసింది బీసీ కులాలేనని, ఇప్పుడు వాళ్ల రుణం తీర్చుకునే అవకాశం ఆసన్నమైందని పిలుపునిచ్చిన ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారు బీసీల హృదయాల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారు.

బీసీల గురించి భారతదేశ చరిత్రలో రాజకీయ నాయకులే కాదు, కవులు, రచయితలు ఆఖరుకి చరిత్రకారులు కూడా చెప్పని విధంగా ముఖ్యమంత్రి గారు బీసీల స్థితిని గమనించారు. సమాజం పట్ల స్థితిగతుల్ని ఆయనకు అవగాహన ఉంది. పాదయాత్ర చేసిన సమయంలో ఆయన ప్రతీ అంశాన్ని స్పృశించి సామాజికంగా వెనుకబడి ఉన్న కులాలను ముందుకు తీసుకు రావాలని ఆయన అధ్యయనం చేశారు కాబట్టే బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కాదు, బ్యాక్‌బోన్ క్లాసెస్ అని బీసీల ఆత్మగౌరవాన్ని పెంచిన వ్యక్తిగా, యావత్ బీసీ కులాల బంధువుగా శ్రీ జగన్మోహన్ రెడ్డి గారుంటారు. భారతదేశ చరిత్ర, సంస్కృతి మొత్తం బలహీన వర్గాల జీవన విధానంలో దాగివుందని భారతీయ సంస్కృతిని సంరక్షించింది బీసీలు అనడంలో ఎటువంటి సందేహం లేదని, త్రాగడానికి గ్లాసు, వండటానికి కుండ తయారు చేసిన కుమ్మరి బీసీ. త్రాగడానికి బావి, వర తయారు చేసి నీళ్లు తోడటానికి తాడు తయారు చేసిన కుమ్మరి బీసీ.

మ.3.10

చీకటి నుంచి వెలుగునిచ్చే లాంతరును తయారు చేసిన కంచరు బీసీ, శిరోజాలను సంస్కరించి మనిషిని సౌందర్యంగా తీర్చిదిద్దిన నాయీ బ్రాహ్మణుడు బీసీ, శరీరాన్ని కప్పే బట్టనిచ్చిన నేతన్న బీసీ, శయనించే మంచాన్ని చేసిన వడ్రంగి బీసీ, శుభకార్యాలకు మంగళ వాయిద్యాలను వాయిస్తూ ఆశీర్వదించే నాయీబ్రాహ్మణుడు బీసీ, పండుగలకు పల్లెశోభను తెచ్చే కళకారులు, గంగిరెద్దులు, జంగమదేవర, బుడబుక్కల, తోలుబొమ్మలు, ఇలా కళా ప్రదర్శకులందరూ బీసీలే. భారతీయ సంస్కృతిని సజీవంగా ఉంచడానికి ప్రచారకులుగా ఉన్న బీసీలను గుర్తించిన నాయకుడు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు. ఆ రోజు రాజశేఖరరెడ్డిగారు అన్నారు, ఆరు గజాల చీరను అగ్గి పెట్టెలో ఇముడ్చగలిగిన గొప్ప నేర్పరి నేతన్న

బీసీ అన్న మాట ఈరోజుకు కూడా నా మనస్సులో తిరుగుతోంది. బీసీల ఔన్నత్యాన్ని ఎరిగి వాళ్ల సామాజిక సంస్కర్తలు సంభోదించిన, అంటే నేను అనడం లేదు, బీసీగా నేను పొందుతున్న అనుభూతి ఇది. ఈ తరం సామాజిక సంస్కర్తే శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారని చెప్పడానికి నేను ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నాను. భారతీయ సంస్కృతికి బీసీలు వెన్నెముకలైతే వారికి వెన్నెముకగా జగన్‌మోహన్‌రెడ్డిగారు నిలుస్తారు. గత పాలకులు బీసీలు మా వెనకాలే ఉన్నారన్నారు. వారి వెనుక ఎప్పుడూ లేరు. బీసీలను ఎంత హీనంగా చూశారో, బీసీల పట్ల వారి భావన ఏంటనేది అనేక ఉదాంతాలు ఉన్నాయి. ముమ్ముందు మనం మాట్లాడుకుంటాము. సామాజిక న్యాయం కోసం నినదించిన మహాత్మా జోతిరావ్ పూలే, బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు, బాబు జగ్‌జ్జీవన్‌రామ్ గారు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జీవనాన్ని మార్చడానికి ఏ కలలైతే కన్నారో ఆ కలలను నెరవేర్చడానికి వచ్చిన ప్రభుత్వం ఇది. జగనన్నలో నేను చూసిన కోణం ఒకటి ఉంది. సమస్యలు వస్తే రానీ, సవాళ్లు ఎదురైతే ఎదురవ్వనియ్, వాటిని తలుపుతడితే తట్టనియ్, నిలుద్దాం-పోరాడుదాం-గెలుద్దాం ఇది జగన్‌మోహన్‌రెడ్డి గారి నినాదం. అంటే ప్రజల పట్ల ఆయనకున్న అంకితభావం ప్రతి నాయకుడు ఆయన్ని చూసి నేర్చుకోవాలి. ఇన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయగలుగుతున్నారంటే, మంత్రాంగం, యంత్రాగమని చాలా మంది పెద్దలంటుటారు. మంత్రాగం ఉన్నవారికి మనస్సుఉండాలి. చంద్రబాబు నాయుడు గారు యంత్రాగం టైపు మనిషి నేను సీఇఓనని చెప్పుకునేవారు. ఆయన మనస్సు పెట్టి ఆలోచించలేడు మైండ్‌తో ఆలోచిస్తాడు. మనం చాలా మందిని చూశాము. తండ్రి ఆస్తికి వారుసులను మనం చూశాము, కానీ తండ్రి ఆశయాలకు వారసుడిగా శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు నిరూపించుకోబోతున్నారు. చంద్రబాబు నాయుడుగారిని నమ్మి పిల్లనిస్తే వెన్నుపోటు పొడిచి, ఆయన్ని పదవీచ్యుతుడ్ని చేశాడు. అలాగే బీసీలు కూడా చంద్రబాబు నాయుడు గారిని నమ్మారు. చంద్రబాబు నాయుడ్ని ఎవరు నమ్మితే వారిని మోసగిస్తాడు. అది ప్రూవ్ అయ్యింది. చంద్రబాబు నాయుడు గారు గతం నుంచి నేటివరకు, ఈరోజు డీబీటీ గురించి చర్చ జరుగుతుంటే, చాలా సందర్భాల్లో మనం చూశాము అసత్యానికి సత్యమంటే భయం. ఆయన అన్నీ సత్యదూరమైన మాటలు చెప్పి ఏ పథకాన్ని కూడా ప్రజలకు అందకుండా మధ్యలో దళారీ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజా సంక్షేమం పేరుతో సంక్షోభాన్ని సృష్టించే ఆలోచన చేశాడు. ఆయన ప్రజలకు సంక్షేమాన్ని అందించలేదు ఆయన సంక్షేమాన్ని చూసుకున్నాడు. ఆయన రాజకీయ జీవితం, ఆయన పరిపాలన అంతా కూడా ఆయన సన్ కోసమే చేశాడు.

కానీ ఈరోజు డిబిటి గురించి మాట్లాడుతూ మా సోదరుడు అన్నారు. ప్రభుత్వం నేరుగా ప్రజల దగ్గరకు, సిఎం టు సిఎం అన్నారు అంటే చీఫ్ మినిస్టర్ దగ్గర నుంచి కామన్‌మ్యాన్‌కి పథకాలు అందుతుంటే చూసి కంపించిపోయాడు. రామానాయుడు గారుగానీ ప్రతిపక్ష నాయకులుగానీ, ఈ ప్రభుత్వం చేసే సంక్షేమం గురించి మాట్లాడే అర్హత వాళ్లకు లేదు. ఎందుకంటే ఏనాడూ ఈ తరహా ఆలోచనలు వాళ్లు చేయలేదు. సంక్షేమ పథకాలు ఈ రాష్ట్రంలో అమలు జరుగుతున్న తీరుగానీ, జగన్‌మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం అనేది సంస్కరణల ప్రభుత్వం అంటారు. ఎందుకంటే ఇప్పుడే

సోదరీమణి రోజా గారు మాట్లాడారు. అందరూ ఇది సాధ్యంకాదనుకున్నారు. చూడండి అధ్యక్షా ఏ పథకాన్ని తీసుకున్నా 50 శాతం మంది మహిళలు ఖచ్చితంగా ఉన్నారు. 50 శాతం మంది మహిళలకు ప్రాధాన్యతనివ్వాలి. అది మార్కెటింగ్ కమిటీలుగానీ, దేవాలయాల కమిటీలుగానీ ఈరోజు బలహీనవర్గాల ప్రజలు ఎప్పుడూ ఊహించని విధంగా, 56 కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, 139 కులాలకు ఈ రాష్ట్రంలో ఒక సామాజిక భద్రత, ఆత్మగౌరవ రక్షణ ఈ రెండు కల్పించిన నాయకుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు.

మనం మన కోసం చేసుకుంటే మనతోటే అంతరించిపోతుందని, ఇతరుల కోసం చేసే ప్రతి పని శాశ్వతంగా నిలిచిపోతుందని నమ్మిన వ్యక్తి శ్రీవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు. ఈ సందర్భంలో కొన్ని కులాల పేర్లు ఈ రాష్ట్రంలో తెలియని పరిస్థితుల్లో, 156 కార్పొరేషన్లలో 29 మంది మహిళలకు స్థానాన్ని కల్పించి, 672 మంది డైరెక్టర్లలో 339 మంది మహిళలకు స్థానం కల్పించారు. బీసీ మహిళల పక్షాన, బీసీ కులాల పక్షాన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఇందులో కొన్ని కులాలను మనం గమనించినట్లయితే, కమ్మరి, కుమ్మరి, కోమటి, కళింగ, రజక, రెడ్డి, దేవంగ, ఈడిగ ఈ కులాలు కొన్ని తెలియవు. మేదర, మత్స్యకార, గౌర, నగరాల, కురవ, దొమ్మర, మేదర, సగర, దాసరి, కంజర, జోగి, పాముల, మందుల, పంబల, కృష్ణ బలిజ, సూరి బలిజ, శెట్టి బలిజ, వాడ బలిజ, తూర్పు కాపు, జంగము, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, నాయీ బ్రాహ్మణ, గౌడ, ముస్లిం, సంచార జాతులు, వన్యకుల క్షత్రియ, వాల్మీకి, బోయ, యాదవ, శిష్టికర్ణి, అతిసార, బెస్త, నాగవంశ, ముదిరాజు, కుర్ని, భట్రాజ, ఇలా 139 కులాలకు ఈరోజు ఈ ఆంధ్రరాష్ట్రంలో అంటే మా సోదరుడు అన్నట్లుగా, రాజకీయ పరంగా కనీసం వార్డు మెంబర్‌గా కూడా నెగ్గలేని వారికి, రాష్ట్ర స్థాయి పదవులను ఇచ్చి ఆ కులాల యొక్క సమస్యలను ఎప్పటికప్పుడు అధ్యయనం చేయడం కోసం, ఏ కులాలవారైనా మాకొక నాయకుడు ఉన్నాడు, మా ప్రస్తావనను తీసుకెళ్లి గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తే మా సమస్య తీరుతుందని చెప్పడానికి ఒక భద్రతను కల్పించిన గొప్ప నాయకుడు శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారు.

అధ్యక్షా మంత్రివర్గం కూర్పు గురించి ఇప్పుడే మాట్లాడటం జరిగింది. ఆ కూర్పులో 60 శాతం ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీలకు స్థానం కల్పించడం, అందులో ఇప్పుడే కళింగ దేశం గురించి చెప్పినప్పుడు స్పీకర్ స్థానంలో తమరిని కూర్చోబెట్టడం, నాలుగు రాజ్యసభ స్థానాలు వస్తే రెండు రాజ్యసభ స్థానాలను బీసీలకు ఇవ్వడమంటే, బీసీల పట్ల జగన్‌మోహన్‌రెడ్డిగారికి ఉన్న ప్రేమ బీసీల ఉన్నతి కోసం ఆయన చేసే ఆలోచన గురించి ఇక్కడ ఒక్కసారి ప్రస్తావించుకోవాల్సిన అవసరం ఉంది. గతంలో 2014లో చంద్రబాబు నాయుడుగారు ఇంటింటికీ ఉద్యోగం ఇస్తానన్నాడు. ఇంటింటికీ ఉద్యోగం అన్న సమయంలో ఆయన కారులో తిరగడాన్ని మేము చూశాము. ఎట్లా ఇస్తారు ఎలా సాధ్యం అంటే నేను చాలా మంత్రాలు వేస్తాను, మాయలు చేస్తానన్నాడు. ఇంటింటికీ ఉద్యోగం ఇచ్చాడా ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు. కానీ జగన్‌మోహన్‌రెడ్డిగారు అధికారంలోకి వచ్చిన వెంటనే 4 లక్షల ఉద్యోగాలను ఇచ్చారు. అందులో 82 శాతం మంది బలహీనవర్గాల వారికి అవకాశం దక్కిందంటే బలహీన వర్గాల ఆత్మ బంధువుగా శ్రీ వైఎస్

జగన్‌మోహన్‌రెడ్డిగారిని మనం భావించాలి. రాజు మంచి మనస్సున్నవాడై ఉండాలి. అప్పుడే ప్రజలకు మేలు జరుగుతుంది. నేను జగనన్నలో చూసిందేమంటే ఆయన ప్రతి క్షణం మనం కష్టాన్ని కళ్లతో పరికిస్తే మనస్సుతో పరిష్కరిస్తాడు. ఇది మనస్సున్న మహారాజు ప్రభుత్వం అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. అది చూసి ప్రతిపక్షాలు తట్టుకోలేక (వరుసగా మన సభ జరిగిన తీరును చూస్తుంటే) ఆయన (గౌరవ ప్రతిపక్ష నాయకుడ్ని ఉద్దేశించి) పోడియం దగ్గర కూర్చునప్పుడు గానీ, ఎలా బయటకు వెళ్లాలని గానీ, ఏదోలా రెచ్చగొట్టాలనిగానీ ఇదంతా చేస్తున్నారు. ఇవాళ రాష్ట్రంలో సంక్షేమ యజ్ఞం జరుగుతోంది అధ్యక్షా.

మ.3.20

ఈరాష్ట్రంలో మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు మేలు జరుగుతోంది. చంద్రబాబు నాయుడు గారు 14 సంవత్సరాల పాటు రాష్ట్రంలో ప్రజల గురించి, సంక్షేమం గురించి కనీసం పట్టించుకోకుండా పరిపాలన సాగించారు. ధర్మాన ప్రసాదరావు గారు ఇందాక చెప్పారు. కేవలం పత్రికలు, మీడియాల ద్వారా ఏదో ఒక అసత్యాన్ని ప్రచారం చేసి తద్వారా ప్రజల్లోకి పంపి అధికారం పొందాడు తప్ప మరొకటి కాదు. కష్టపడి, కష్టమెరిగి మామూలు కష్టమా జగన్మోహన్ రెడ్డి గారు పడింది, ఆయన నిర్వహించిన ఓదార్పు కార్యక్రమం, మహా సంకల్పం, ప్రజా సంకల్పం వంటి కార్యక్రమాలను నిర్వహించిన తీరు అందరికీ విదితమే. ప్రజా సంకల్ప యాత్ర ఎవరి కోసం వారు నిర్వహించారు? ప్రజల కష్టాలు తీర్చాలనే తపస్సు జగన్మోహన్ రెడ్డి గారు చేశారు. ఆ తపస్సులో రాయి, రప్ప, ఎండ, వాన, దుమ్ము, ధూళి వంటివేమి లేవు, 14 మాసాలు తపస్సు చేశారు. మనం భారతంలో విన్నాం. కానీ 14 మాసాలు ప్రజా సేవ కోసం పరితపించారు. ఆయన రాజకీయాలను ఎంచుకున్నదే ప్రజాసేవ కోసం. అందుకే మేము పాలకులం కాదు, సేవకులం అని చెప్పిన మొట్టమొదటి రాజకీయ నాయకుడు భారతదేశ చరిత్రలో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు. వారి సేవాభావమే రాష్ట్ర ప్రజల మనస్సులో సుస్థిరంగా ఉంది.

అధ్యక్షా, ఈ సందర్భంలో గాంధీజీ కలలుకన్న స్వరాజ్యం గురించి గుర్తు చేసుకోవాలి. అంటే రెండు వేల జనాభా ఉండే ప్రతి గ్రామంలోనూ గౌరవ ముఖ్యమంత్రి గారు గ్రామ వాలంటీరు వ్యవస్థను తీసుకురావడంతో పాటు సచివాలయ వ్యవస్థను కూడా తీసుకువచ్చారు. అంటే చెడిపోయిన వ్యవస్థలో మార్పు తీసుకువస్తాననే మాట చాలా సందర్భాల్లో మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు చెప్పారు. ఇవాళ అది సాకారం కాబోతోంది. వ్యవస్థలన్నింటినీ చంద్రబాబు నాయుడు గారు వారి హయాంలో చెడగొట్టాడు. రాజకీయ వ్యవస్థలు, రాజ్యాంగ వ్యవస్థల వంటి అన్నింటినీ చెడగొట్టిన ఘనత వారికే దక్కింది. ఆనాడు ఆయన చెప్పిన వాటికి భిన్నంగా ఈరోజు ప్రవర్తిస్తున్నాడు. చరిత్ర మిమ్మల్ని హీనులుగా చూస్తుందని ఆయన మనల్ని అంటాడు. ఆయన మాట్లాడిన మాటలు ఏవైతే ఉన్నాయో ఇవాళ ప్రజలందరూ గమనిస్తున్నారు. ప్రజలు విశ్వసించే పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు గారు లేరనే

సత్యాన్ని వారు, వారి పార్టీ నాయకులు గ్రహించాల్సిన అవసరం ఉంది. ప్రజలు విశ్వసించే పరిస్థితిలో వారు లేరు.

అధ్యక్షా, ప్రతిపక్షమంటే పాలక పక్షానికి మంచి చేస్తున్న విషయాల్లో తోడ్పాటు ఇవ్వాలి. ప్రజలకు మంచి చేసే కార్యక్రమాల్లో ఎక్కడైన లోపాలుంటే ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన బాధ్యత, అగత్యం ప్రతిపక్షానికి ఉంది. మహిళల కోసం తీసుకున్న ఋణాలను మాఫీ చేస్తానని వారి హయాంలో మాటిచ్చి అధికారంలోకి వచ్చిన తరవాత వాళ్లను పట్టించుకోకుండా చివర్లో ఓట్ల కోసం ఓటుకు నోటులాగా పసుపు కుంకుమ పేరుతో డబ్బులు పంచిన వ్యక్తి పొద్దున పాలకపక్షాన్ని ప్రశ్నించడం దురదృష్టకరం. అడగడానికి ఆయనకున్న అర్హత ఏమిటి? వై.ఎస్.ఆర్. చేయూత, వై.ఎస్.ఆర్. ఆసరా వంటి పథకాల వల్ల 45 సంవత్సరాలు పైబడిన మహిళలు లబ్ధిపొందుతారు. అంటే 45 సంవత్సరాలు పైబడిన మహిళకు ఎక్కడైనా చెయ్యి బలహీన పడుతుందేమో అనే ఉద్దేశంతో అక్కకు, చెల్లెమ్మకు నేను బలం అవుతానని చెప్పి సంవత్సరానికి రూ. 18,750/- ల చొప్పున నాలుగు సంవత్సరాలకు రూ.75 వేలు అక్కా చెల్లెమ్మలకు వై.ఎస్.ఆర్. ఆసరా, చేయూత వంటి పథకాల ద్వారా లబ్ధిచేకూర్చే ఆలోచనతోపాటు వాళ్లను వ్యాపారవేత్తలుగా చూడాలనుకున్నారు. తద్వారా గ్రామ స్థాయిలో లబ్ధిపొందిన మహిళలను కూడా బయటకు తీసుకువచ్చి వారిని అమూల్, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, రిలియన్స్, హెచ్.యు.ఎల్. (Hindustan Unilever Limited), I.T.C. వంటి పెద్ద పెద్ద వ్యాపార సంస్థలతో అనుసంధానం చేసి వాళ్లందరినీ అందులో భాగస్వామ్యులను చేసే ప్రయత్నం చేస్తున్నారు. అందులో సఫలీకృతులౌతారనే విశ్వాసం అందరిలో ఉంది. గ్రామాల్లో ఇప్పటికే మహిళలకు భద్రత వచ్చింది. గ్రామ స్థాయిలో ఉన్న మహిళలు గ్రామాలను వదిలి పట్టణాలకు వెళ్లాలంటే ఇబ్బందులు పడే పరిస్థితి ఆనాడు ఉండేది. నేడు ఆ పరిస్థితి కనుమరుగైంది. నేడు పట్టణాల నుంచి గ్రామాలకు వచ్చి ఆనందంగా జీవించే రోజులు ఇవాళ మనం చూడబోతున్నాం.

అధ్యక్షా, ప్రజా సంక్షేమం విషయానికొస్తే, ఒక ప్రభుత్వానికి జీవిత కాలం 60 మాసాలు అంటే ఐదేళ్లు. మనం వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక పథకంపై మొన్న సభలో చర్చించుకున్నాం. ఆ సందర్భంలో చంద్రబాబు నాయుడు గారి 57 మాసాల పాటు సాగిన పాలనలో పెన్షన్ ఇవ్వాలనే ఆలోచన వారు ఆ కాలంలో చేయలేదు. 57 మాసాల పాటు పాలన సాగిపోయింది, మిగిలింది మూడు మాసాలే. కానీ ఆలోచన చేయలేదు. అలాగే బీసీలను కూడా వారి హయాంలో దగా, మోసం చేశారు. పాలన అయిపోయే మూడు మాసాల ముందు బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటుచేస్తానని చెప్పాడు. కనీసం చివరి సంవత్సరం బడ్జెట్‌లో కేటాయింపులు కూడా చేయకుండా ప్రకటించారు. వచ్చే ప్రభుత్వం చూసుకుంటుందిలే అనే ధోరణిలో బీసీలను చివర్లో కూడా మోసం చేయడం మనం చూశాం. ఆనాడు వారు వ్యవహరించిన తీరును కూడా మనం ఈ సందర్భంలో ప్రస్తావించుకోవాల్సిన అవసరం ఉంది.

అధ్యక్షా, ఇవాళ గ్రామ స్థాయిలో జగనన్న తీసుకున్న నిర్ణయం వల్ల ఒక తల్లి తన పిల్లలను పాఠశాలకు పంపి చదివించుకోడానికి పడే బాధ, ఆవేదన, అయ్యో నా కష్టం నేను తినడానికే సరిపోవడంలేదు, నా పిల్లలను ఎట్లా చదివించాలని పడే తపన ఎక్కువగా ఉండేది. అటువంటి తల్లికి అమ్మఒడి ద్వారా బిడ్డ మాదిరిగా అండగా ఉండి, అమ్మా నీ కోరిక నేను తీరుస్తానని మాటిచ్చి ప్రతి సంవత్సరం తల్లి బ్యాంకు ఖాతాకు రూ. 15 వేలు పంపడం ద్వారా అమ్మఒడి పథకంతో ఆదుకున్న తీరును చూస్తున్నారు. అంతటితో సరిపెట్టకుండా అమ్మఒడి పథకం క్రింద సొమ్ము ఇవ్వడంతో పాటు చదువుకునే విద్యార్థులకు స్కూల్ యూనిఫార్మ్స్ జగనన్న విద్యా కానుక ద్వారా ఇచ్చిన తీరును అందరూ చూస్తున్నారు. ఇది ఏ తల్లి ఊహించలేదు. జగనన్న గోరు ముద్ద పథకం క్రింద సంపూర్ణ ఆహార పోషణ కల్పించడం జరుగుతోంది. అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారు. గతంలో ప్రభుత్వ పాఠశాలలను పూర్తిగా చంద్రబాబు నాయుడు గారు వారి హయాంలో నిర్లక్ష్యం చేశారు. ఇవాళ వాటిని నాడు నేడు కార్యక్రమం ద్వారా గత పాఠశాలల రూపురేఖలను మార్చడం జరిగింది. తద్వారా ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సుమారుగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. అంటే ప్రభుత్వ పనితీరుకు ఇది కొలమానంగా చూడాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా 43 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చే విధంగా జగనన్న విద్యా కానుక క్రింద రూ. 650.00 కోట్లు ప్రభుత్వపరంగా ఖర్చు చేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న ఒక్కొక్క విద్యార్థికి సంవత్సరానికి 3 జతల యూనిఫార్మ్స్, 1 జత బూట్లు, 2 జతల సాక్స్‌లు, బెల్ట్, పాఠ్య పుస్తకాలు, 1 నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థికి వర్క్ బుక్స్, 6 నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థికి పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలతో పాటు బ్యాగ్ మరియు స్టూడెంట్ కిట్ కూడా అందించిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశంలో ఏదైనా ఉందంటే జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే.

అధ్యక్షా, ఈ పథకం ద్వారా రాష్ట్రంలో సుమారు 42,34,322 మంది విద్యార్థులు లబ్ధి పొందారు. అందు నిమిత్తం ప్రభుత్వం రూ. 647.86 కోట్లు వెచ్చిస్తోంది. అందులో 21,95,057 మంది బీసీ విద్యార్థులు లబ్ధి పొందారు. బీసీ విద్యార్థుల కోసం రూ.335.84 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోంది. జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా పాఠశాల స్థాయిలో చదువుకునే విద్యార్థులు మధ్యాహ్నం పూట రుచికరమైన భోజనం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయడం జరిగింది. అంటే ఎంత పెద్ద మనస్సు ముఖ్యమంత్రి గారికి ఉందో చూడండి. 32,51,714 మంది విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం క్రింద జగనన్న గోరు ముద్ద ద్వారా ప్రభుత్వం రూ.740.99 కోట్లు ఖర్చుచేయడం జరుగుతోంది. అందులో 17,23,408 మంది బీసీ విద్యార్థులకు లబ్ధిచేకూరింది. అందు నిమిత్తం రూ.393.00 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ పథకం క్రింద రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతోన్న బాలింతలు, గర్భిణీ స్త్రీలతో పాటు 6 నుండి 72 మాసాల లోపు వయస్సు ఉన్నటువంటి

పిల్లలకు పౌష్టికాహారం అందించాలనేదే పథకం ముఖ్యోద్దేశం. పిల్లలు, బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యంతో ఉండాలని విశాల హృదయంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతోంది. ఈ పథకం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 30,16,000 మంది లబ్ధి పొందారు. అందు నిమిత్తం రూ. 1,863.13 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. అందులో బలహీనవర్గాలకు చెందిన వాళ్లు 14,77,840 మంది తల్లులు, పిల్లలు ఆ పథకం క్రింద లబ్ధిపొందుతున్నారు.

అధ్యక్షా, జగనన్న వసతి దీవెన పథకం గురించి చెప్పుకోవాలి. జగనన్న గారు పాదయాత్ర చేస్తున్నప్పుడు మా ప్రాంతంలో చాలా మంది బడికి వెళ్లే విద్యార్థులు ఎదురుపడ్డారు. అన్న, మాకు ఇస్తోన్న స్కాలర్‌షిప్స్ అరకొరగా ఉన్నాయనే విషయాన్ని చెప్పడం జరిగింది. ఆ సందర్భంలో జగనన్న గారు చలించి సంవత్సరానికి రూ.20 వేలు ప్రతి విద్యార్థికి ప్రభుత్వపరంగా వెసులుబాటు కల్పించే పథకమే జగనన్న వసతి దీవెన పథకం. సంవత్సరానికి I.I.T. చదివే విద్యార్థికి రూ.10 వేలు, పాలిటెక్నిక్ చదివే విద్యార్థికి రూ.15 వేలు, డిగ్రీ చదివే విద్యార్థికి రూ.20 వేలు అందుతోంది. ఈ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 15,56,956మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుతోంది. అందుకోసం ప్రభుత్వం రూ.1,220.99 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోంది. అందులో 7,43,030 మంది బీసీ విద్యార్థులు ఉన్నారు. వారి కోసం రూ. 552.68కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయడం జరుగుతోంది.

అధ్యక్షా, జగనన్న విద్యా దీవెన పథకం క్రింద విద్యార్థులకు ఫీజు రీఇంబర్స్‌మెంట్ ద్వారా వెసులుబాటు కల్పించబడుతోంది. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఒక బలహీన వర్గానికి చెందిన బిడ్డగా చూశాను. పదవ తరగతి చదివిన తరవాత ఉన్నత చదువులు చదవించాలంటే బలహీనవర్గాలకు చెందిన తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించలేమో అనే భావనతో తల్లడిల్లిపోయేవాళ్లు. ఆ సమయంలో రాజశేఖరరెడ్డి గారికి వచ్చిన ఆలోచనే ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకం. వారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలోనే ఆ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. తద్వారా ఆనాటి నుంచే బీసీ విద్యార్థులకు పైచదువులు చదువుకునే అవకాశం కల్గింది. అందులో ఒక నేత పిల్లవాడు, మత్స్యకారు పిల్లవాడు, గీత కార్మికుడి పిల్లవాడు అనే తారతమ్యం లేకుండా అందరికీ సమానంగా ఫీజు రీఇంబర్స్‌మెంట్ పథకాన్ని అమలుచేయడం వల్లే నేడు ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి ఉన్నత చదువులు చదువుకున్న కారణంగా ఇంజనీర్లు, డాక్టర్లు అయినారు. కానీ ఆ తరవాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు గారు ఫీజులు పెంచారు. ముఖ్యంగా ప్రైవేటు కాలేజీల్లో ఫీజులను పెంచడం వారి హయాంలోనే జరిగింది. ఆనాడు చంద్రబాబు నాయుడు గారు అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థుల ఫీజు పెంచాడు, ఫీజు రీఇంబర్స్‌మెంట్ మొత్తాన్ని తగ్గించాడు. చెప్పాలంటే వారి హయాంలో 30 శాతం ఫీజులు పెంచి రూ. 35 వేలకే ఫీజు రీఇంబర్స్‌మెంట్ మొత్తాన్ని కుదించిన ఒక హీన చరిత్ర తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి, చంద్రబాబు నాయుడు గారికే దక్కింది.

మ.3.30

రాజశేఖరరెడ్డి గారి ఆలోచనే ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్. రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో చదువుకున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, నేత, గీత కార్మికులకు చెందిన వారి పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారు. కానీ చంద్రబాబు నాయుడు గారి హయాంలో ప్రైవేట్ కళాశాల ఫీజులు పెంచారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ తగ్గించారు. ఎలాగంటే 30 శాతం చొప్పున ఫీజులు పెంచారు. రూ.35,000కు ఫీజు రీయింబర్స్‌మెంట్ కుదించారు. ఆ హీన చరిత్ర తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకు ఉంది. ఈ పథకం కింద 18,51,043మంది విద్యార్థులకు రూ.3,857.39కోట్లు కాగా అందులో 9,30,004 మంది బీసీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.1,683.92 కోట్లు వచ్చింది. ఏ పథకం చూసుకున్నా కూడా అందులో జగనన్న మనసు ఉంది. వైఎస్ఆర్ చేయూత కింద 45 సంవత్సరాలు నుండి 60 సంవత్సరాల వయసున్న అక్కచెల్లెమ్మల ముఖాల్లో ఆనందం, వెలుగులు చూడాలని ఈ పథకాన్ని తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 24,55,334 మంది మహిళలకు రూ.4,604 కోట్లు అందిస్తే అందులో బీసీలు 14,81,489 మంది అక్కచెల్లెమ్మలు ఉన్నారు వారికి రూ. 2,777.80 కోట్లు అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డి గారిది. వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం ద్వారా 90,37,255 మంది ఆడపడుచులకు రూ.1,408 కోట్లు ఇవ్వగా అందులో 48,38,886 మంది బీసీ మహిళలు ఉన్నారు. అందుకు రూ.720.16 కోట్లు ఖర్చు చేశాం. మహిళలు చంద్రబాబునాయుడు గారిచే అతి దారుణంగా మోసగింపబడ్డారు. జగనన్న చెప్పినట్లుగా నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా చంద్రబాబు, జగనన్న పాలనకు ఉంది. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 61,94,243 మంది పింఛనుదారులు ఉండగా వారికి రూ.2,35,55.02 కోట్లు పింఛను సొమ్ము అందించగా అందులో 30,27,349 మంది బీసీ లబ్ధిదారులున్నారు. జగనన్న నేత కార్మికుడు పడే కష్టాన్ని ఎంతో గొప్పగా చెప్పారు. తెలుగుదేశం హయాంలో నేతన్నలకు కేవలం రూ.200కోట్లు ఖర్చు చేశారు. నేతన్న నేస్తం ద్వారా సంవత్సరానికి రూ.24,000 గత డిసెంబరు 21తేది ముఖ్యమంత్రి గారు పుట్టిన రోజున ఇచ్చారు. కరోనా కష్ట కాలంలో ఉన్నారని మొన్న జూన్ నెలలో ఇచ్చారు. ఎవరన్నా మిగిలిపోతే నేరుగా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లా ఇచ్చారు. మత్స్యకారుల కష్టాలు చూసిన ముఖ్యమంత్రి గారు నేను విన్నాను, నేను ఉన్నాను అంటూ ఆదుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గానికి సంబంధించి 2013లో రూ.78కోట్లు 600మందికి మొదటి విడత ఇవ్వాల్సి ఉండగా, చంద్రబాబు నాయుడు గారు ఐదు సంవత్సరాలు కేంద్రంలో చక్రం తిప్పారు. కానీ రూ.78కోట్లు ఇప్పించలేక పోయారు ఆ నిధులు కేంద్రం నుండి రావాల్సి ఉండగా మత్స్యకారుల కష్టం చూసిన జగనన్న ఆ నిధులు వస్తే వస్తాయి, రాకపోతే రాకపోతాయి ఇవ్వాల్సిన మొత్తం ఇచ్చేయాలంటూ గత మత్స్యకార దినోత్సవం నాడు రూ.78కోట్ల బకాయిలు ఇచ్చారు. వారంతా తాళ్లరేవు, యానాం, రామచంద్రాపురం, మండపేట నియోజకవర్గాలకు చెందిన మత్స్యకారులు. వారికి ఇంకా డీజిల్ సబ్సిడీ రూ.6.00 నుండి రూ.9.00లకు పెంచారు. ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబానికి పరిహారం రూ.5.00 లక్షలు నుండి రూ.10.00

లక్షలకు పెంచారు. ఇవన్నీ సామాన్య మానవుని జీవితానికి ఒక భద్రత. ఏ పథకం తీసుకున్నా నాకు జగనన్న ఉన్నాడన్న భరోసాయే. వాహనమిత్ర గురించి మిత్రులు మాట్లాడారు. 2,74,015 మంది ఆటో డ్రైవర్లకు రూ.513 కోట్లు ఇస్తే అందులో 1,22,337 మంది బీసీ లబ్ధిదారులున్నారు. బీసీలకు జరిగినటువంటి మేలు, వాస్తవాలను ఒప్పుకోవాల్సిన అవసరం ఉంది. అది ఎవరైనా కావచ్చు చంద్రబాబు నాయుడు కావచ్చు తెలుగుదేశం కావచ్చు వాస్తవాలు ఎప్పుడూ వాస్తవాలే, ఎవరైనా ఒప్పుకుని తీరాల్సిందే. నిన్న సభలో పోలవరం గురించి వాస్తవాలు చెబుతుంటే చంద్రబాబు నాయుడు గారు ఏమి మాట్లాడటం లేదు. జగనన్న చేయూత గురించి ఒప్పుకునే స్థితి వారికి లేదు. అంటే సత్యమంటే అసత్యానికి ఎంత భయమో జగన్మోహన్ రెడ్డి గారు అంటే అసత్యవాది చంద్రబాబు నాయుడు గారికి అంతే భయం అనేది స్పష్టంగా మనకు అర్థం అవుతుంది. చంద్రబాబు నాయుడు, చంద్రజ్యోతి, చంద్రనాడు పత్రికలు ఎంతటి ప్రచారం చేసినా గ్రామాల్లో చాలా సందర్భాల్లో అడిగితే చెబుతూనే ఉన్నాం. సాక్షి పేపరు వాస్తవాలు రాస్తుంది. ఆ పేపర్ తీసుకున్న వాళ్లు అందరూ సాక్షులే. చంద్రజ్యోతి, చంద్రనాడు వారి మనసులను మార్చలేవు. జగనన్న ప్రభుత్వంలో లబ్ధి పొందిన వారందరు మనకు సాక్షులుగా ఉన్నారు. వాళ్లు ప్రచారకులుగా ఉన్నారు. అటువంటి మేలు ఎప్పుడన్నా జరిగాయా ఇంత ప్యాండమిక్ సిట్యుయేషన్, కరోనా వచ్చింది. కరోనా సమయంలో వాళ్ల ఖాతాలోకి డబ్బులు వచ్చినట్లు ఆ లబ్ధిదారులకే తెలియదు. అటువంటి పరిస్థితి. నేను జన్మించిన గ్రామంలో నేటి వరకు నా వర్గీయులు ఎవరూ గ్రామ సర్పంచ్ కాలేదు. అటువంటి నన్ను స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారు జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా కూర్చోపెట్టారు. జగనన్న శాసనసభ్యులుగా సీటు ఇచ్చి జగనన్నే నన్ను గెలిపించారు. రామచంద్రాపురంలో నాకు ఎవరూ తెలియదు రామచంద్రాపురంలో జగనన్నకు ఓటు వేస్తే నేను శాసనసభ్యునిగా గెలిచి ఇక్కడ కూర్చున్నాను. మరలా వారు ఈ మంత్రి పదవి ఇచ్చి బలహీన వర్గాలకు సేవచేసే భాగ్యాన్ని నాకు ఇచ్చారు. అంటే కోరుకుంటే వరం ఇచ్చేవారు మనిషి అయితే కోరుకోకుండానే వరమిచ్చే దేవుడే వైఎస్.జగన్మోహన్ రెడ్డి గారు.

శ్రీమతి తానేటి వనిత (SMT.TANETI VANITHA): ధన్యవాదాలు అధ్యక్షా, మన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు రాజకీయాలలోకి ఒక పవిత్రమైన ఆశయంతో వచ్చారు. కష్టాలు దాటుకుంటూ అవమానాన్ని దిగమింగుకుంటూ కుట్రలను చేధిస్తూ, కుతంత్రాలను కనిపెడుతూ తండ్రి వైఎస్ ఆశయాన్ని సాధించాలన్న లక్ష్యంతో రాజకీయాలలోకి వచ్చారు. ముఖ్యమంత్రి గారు ఒకసారి చెప్పారు. ప్రతి ఇంట్లో తండ్రి ఫోటోతోపాటుగా నా ఫోటో కూడా పెట్టుకునేలా పరిపాలిస్తానని తన పవిత్ర ఆశయాన్ని ప్రజల మందుంచారు. దానికి అనుగుణంగానే ఈరోజు ఆయన పరిపాలన ఉంది. వారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మా మహిళా పక్షపాతిగా మాకు పెద్ద స్థానం కల్పించడం జరిగింది. భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా ఒక విప్లవాత్మకమైన అమ్మఒడి పథకం తీసుకువచ్చారు.

మ.3.40

ఈ అమ్మఒడి పథకం ద్వారా నేరుగా తల్లుల ఖాతాల్లోకే సంవత్సరానికి రూ.15,000లు చొప్పున తమ పిల్లలను చదివించే బాధ్యతను తీసుకునే విధంగా తల్లులకు అప్పజెప్పడం జరిగింది. ఒక మేనమామగా ఎన్నో లక్షల కుటుంబాలలో విద్యా దీపాన్ని వెలిగించిన ఘనత మన జగనన్నది. సమాజంలో చాలామంది బాలకార్మికులు ఉంటారు. ఆ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలన చేయటం కోసం అందర్నీ కూడా విద్యావంతులను చేయాలనే ఉద్దేశంతో.... చాలామంది స్కూల్‌కు వెళ్తూ మానేస్తూ ఉంటారు. వాళ్లను డ్రాపౌట్స్ అంటారు. ఆ డ్రాపౌట్స్ లేకుండా చేయటం కోసం ఈ అమ్మఒడి పథకం చాలా ఉపయోగపడతుంది. అంటే ఇది కూడా తల్లికే అప్పజెప్పడమనేది చాలా గొప్ప విషయం. పేదరికానికి మూల కారణం విద్య లేకపోవడమే అని, విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చు అని, పేదపిల్లలను ఉన్నత చదువులు చదివించాలనే ఉద్దేశంతో ఈ అమ్మఒడి పథకాన్ని తీసుకురావడం జరిగింది. ఈ పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే కాకుండా అగ్ర కులాలలో ఉన్న పేద తల్లులుకు కూడా తమ బిడ్డలను చదివించే బాధ్యతను జగనన్న ఇవ్వడం ఒక వరం. ఈరోజున అమ్మఒడి పథకం ద్వారా 42,33,000 మంది తల్లులకు వారి ఖాతాలలో రూ.6,349కోట్లు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి మన జగనన్న.

అధ్యక్షా, ఈరోజున చెప్పాలంటే ఈ అమ్మఒడి వెనకాల, అంటే జగనన్న మొదట్లో రాజకీయాల్లోకి వచ్చినప్పుడు దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు లేరు అనే విషయాన్ని తెలుసుకున్న తరవాత కొంతమంది ఆకస్మికంగా మృతి చెందినప్పుడు ఆ కుటుంబాలను ఓదార్చడం కోసం జగనన్న వెళ్లినప్పుడు ఆ పేద కుటుంబాలలో ఉన్న పరిస్థితులను జగనన్న స్వయంగా చూశారు. అక్కడ కటిక దారిద్ర్యంలో పేద ఇండ్లలో ఉన్న పిల్లలు పస్తులుండటం చూశారు. ఆ దృశ్యాలు జగనన్నను కలిచివేశాయి. బిడ్డలను చదివించలేక వారితోపాటే పనులకు తీసుకువెళ్తున్న వాస్తవాలు జగనన్నను ఆలోచింపజేశాయి. పసిబిడ్డలకు పట్టెడు అన్నం పెట్టలేక, పలక, బలపం పట్టి చదువు చెప్పించలేక తల్లడిల్లిపోతున్న తల్లుల ఆవేదనను అర్థం చేసుకున్నారు. వాళ్ల బిడ్డలు కూడా అందరిలా చదువుకోవాలన్న ఆశ ఉన్నా ఆకలి పోరాటంలో వాళ్ల ఆశలు అడియాసలు అయిన కుటుంబాల వేదన జగనన్న మథన పడేలా చేశాయి. ఈ ఆలోచనల పర్యవసానంతో అమ్మఒడి పథకం రూపొందింది. ఈరోజున గ్రామాల్లోకి వెళ్లి ఏ తల్లిని కదిపినా కూడా ఇంతకుముందు మేము చదువుకునే రోజుల్లో ఇలాంటి పథకాలు లేవు, ఈ పథకాలు ఉండి ఉంటే మేము కూడా చక్కగా చదువుకునేవాళ్లం. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం మా పిల్లలు చేసుకున్న అదృష్టం అని చాలామంది మహిళలు చెప్పడం జరుగుతోంది.

అదేవిధంగా, విద్యా రంగంలో ఎన్నో వినూత్నమైన మార్పులు తీసుకొచ్చారు. అందులో విద్యా కానుక అనేది ఒక సువర్ణాక్షరాలతో లిఖింపబడ్డ పథకం. ఈరోజున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులందరూ చక్కగా యూనిఫాం, షూస్ వేసుకుని బ్యాగు పట్టుకుని వెళ్లడమనేది వారి చిరకాల కల లాంటిది.

చాలామంది ప్రైవేటు స్కూల్స్‌కు వెళుతున్నవాళ్లని, కార్పొరేట్ స్కూల్స్‌కు వెళ్తోన్న విద్యార్థులను చూసి తమ పిల్లలు కూడా ఎప్పుడు ఇలా మంచి దుస్తులు వేసుకుంటారు, ఇట్లా మంచి బ్యాగ్‌తో స్కూల్‌కు పంపించగలుగుతామని వాళ్ల తల్లిదండ్రులు ఆలోచించి బాధపడేవారు. ఈరోజున ఏ తల్లికి కూడా మన రాష్ట్రంలో అలాంటి బాధ లేదు. తల్లిదండ్రుల బాధ్యతను మన జగనన్న ఒక మేనమామగా మన ముఖ్యమంత్రిగారు ఈరోజున తీసుకుని ప్రతి పిల్లవాడికి కూడా స్కూల్ బ్యాగ్, బుక్స్, బూట్లు, సాక్సులు, టై, ఐడి కార్డు, నోట్‌బుక్స్ యిచ్చారు. గత ప్రభుత్వాలలో ఏదో నాణ్యత లేనివి ఇచ్చేవారు, కానీ ఈరోజున క్లాస్‌మేట్ అనే నాణ్యత కలిగిన నోట్‌బుక్స్ ఇవ్వడం, అట్లానే యూనిఫామ్ కూడా గత ప్రభుత్వాలలో పిల్లలకు సరిగా కొలతలు తీసుకోకుండా కొంతమందికి అయితే యూనిఫామ్ లూజ్ అయిపోయేది, కొంతమందికి సరిపోయేది కాదు. అంటే కుట్టడం కూడా నాణ్యత లేకుండా ఉండేది. కానీ ఈరోజున మనమే మెటీరియల్‌ను ఇవ్వడం వలన చాలామంది టైలర్లు కూడా మాకు గౌరవ ముఖ్యమంత్రిగారు ఉపాధి కల్పించారని సంతోషపడుతున్నారు. పిల్లలు కూడా వాళ్లకు సరిపడే విధంగా కుట్టించుకోవడం, కుట్టు కూలి కూడా మనమే ఇవ్వడం జరుగుతోంది. పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎంతగా ఆలోచిస్తారో వాళ్ల పిల్లలకు మంచివి ఇవ్వాలని ఆ విధంగా ఈరోజున ముఖ్యమంత్రి వాళ్లందరకీ కూడా ఇవ్వడమనేది చాలా గొప్ప విషయం. నిజంగా ఈరోజు పేద విద్యార్థులందరూ కూడా చాలా సంతోషిస్తున్నారు. ఎందుకంటే ఈరోజున కార్పొరేట్ స్కూల్స్‌కు వెళ్లి చదువుకునే పరిస్థితులు వాళ్లకు లేకపోయినప్పటికీ కూడా ఈ ప్రభుత్వ పాఠశాలల్లోనే ఇన్ని సదుపాయాలు కల్పించడం వలన వాళ్లు ఇది కలా, నిజమా అనే విధంగా ఆలోచిస్తున్నారు. ఈరోజున ఈ కిట్ విలువ రూ.1600లు. వీటి ద్వారా లబ్ధి పొందినవాళ్లు 20,47,000 మంది బాలలు, 21,86,000 బాలికలు.

అధ్యక్షా, నిజంగా కార్పొరేట్ స్కూల్స్‌తో పోలిస్తే, అంటే వాళ్లు ఫస్ట్ డే ఏవిధంగా ఫీజులు కట్టి వాళ్లకు కావలసిన బుక్స్, యూనిఫాం, బ్యాగ్స్ ఇవన్నీ ఎట్లా తీసుకుంటారో ఈరోజున ఒక్క పైసా కూడా కట్టకుండా ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కిట్ తీసుకోవడమనేది చాలా అదృష్టం. ప్రతి తల్లి కూడా చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈరోజున 43,34,000 జతల బూట్లు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఈరోజున ఏ ప్రభుత్వ పాఠశాలలో చూసినా సదుపాయాలు అర కొర ఉంటున్నాయి. అలాంటి పరిస్థితిని కూడా నాడు-నేడు ప్రోగ్రామ్ ద్వారా అక్కడ మౌలిక సదుపాయాలను ఏర్పాటుచేయడం జరుగుతోంది.

అంతే గాకుండా అక్కడ ఇచ్చే మిడ్ డే మీల్‌లో కూడా పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలి, వాళ్లంతా చక్కగా చదువుకోవాలీ అంటే ఆరోగ్యవంతులుగా ఉండాలి, ఎక్కడా కూడా రక్తహీనత ఉండకూడదని, ముఖ్యమంత్రిగారు అధికారులతో కూర్చుని సమీక్షలు జరిపి అందులో మెనూను కూడా స్వయంగా తానే నిర్ణయించడమనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎప్పుడూ జరగలేదు. ఈవిధంగా కిట్స్ కూడా ఒకేసారి ఇవ్వడం మన దేశ చరిత్రలోనే ప్రప్రథమం. ఈ రోజున విద్యా కానుక ద్వారా మన ప్రభుత్వ పాఠశాలల్లో సంవత్సరానికి 2,50,000 మంది విద్యార్థులు జాయిన్ కావడం జరిగింది.

ఇదివరకు చిరిగిన బట్టలతో, పాత బట్టలతో స్కూల్‌కు వెళ్లే పిల్లలు ఈరోజున ఈ విద్యా కానుక వలన చాలా సంతోషాన్ని వ్యక్తం చేస్తూ వాళ్ల తల్లిదండ్రులతోనూ, వాళ్లతోపాటు స్కూల్లో ఉన్న పిల్లలందరితోనూ వాళ్లు చెప్పే మాట ఏంటంటే "ఆకాశంలో చందమామకు తిరుగులేదు ఆంధ్రాలో జగన్ మామకు తిరుగులేదు".

ఈ రోజున జగనన్న వసతి దీవెన పథకం ద్వారా హాస్టల్స్‌కు సంబంధించిన చార్జీలు, మెస్ చార్జీలు ఇవ్వడం జరుగుతోంది. ఐటిఐ విద్యార్థులకు సంవత్సరానికి రూ.10,000లు, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంవత్సరానికి రూ.15,000లు, ఇతర కోర్సుల్లో డిగ్రీ చదివే విద్యార్థులకు సంవత్సరానికి రూ.20,000లు ఇవ్వడం జరుగుతుంది.

ఇదే కాకుండా జగనన్న విద్యా దీవెన. దివంగత నేత డా.రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎట్లా ఇచ్చేవాళ్లో ఈ రోజున పాలిటెక్నిక్, ఐటిఐ, డిగ్రీ చదివే పిల్లలకు, ఆ పై స్థాయి చదివే పిల్లలందరికీ కూడా ఇవ్వడం జరుగుతోంది. ఈ రోజున విద్యా శాఖలో చాలా మార్పులు తీసుకొచ్చి ఒక విప్లవాన్నే తీసుకొచ్చారు. ఇది ఒక చరిత్ర.

ఈరోజున వైఎస్సార్ ఆసరా, చేయూత పథకాల ద్వారా మా మహిళలందర్నీ కూడా ఆర్థికంగా బలవంతులు చేసిన ఘనత మన ముఖ్యమంత్రి గారిదే. గత ప్రభుత్వంలో ఈ డ్వాక్రా అక్క చెల్లెమ్మలందరూ కూడా వాళ్లు చెప్పిన మాటలు నమ్మి ఎక్కడా కూడా వాళ్లు రుణాలు, అసలు చెల్లించకుండా, వాళ్లు అధికారంలోకి వచ్చిన తరవాత ఆదుకుంటారనే ఉద్దేశంతో ఎదురుచూసి మోసపోయారు. వాళ్ల ప్రభుత్వం వచ్చిన తరవాత కూడా డ్వాక్రా అక్క చెల్లెమ్మలను ఎక్కడా ఎవరూ పట్టించుకోలేదు. కానీ తన సుదీర్ఘ పాదయాత్రలో జగనన్న దగ్గరికి అక్క చెల్లెమ్మలందరూ వచ్చి వాళ్ల బాధలు చెప్పుకున్నప్పుడు ఆయన మాట ఇవ్వడం జరిగింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ రోజుకి ఈ డ్వాక్రా అక్క చెల్లెమ్మలకు ఎంత అప్పు అయితే ఉందో దానిని నాలుగు దఫాలుగా రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగింది.

మ.3.50

ఆవిధంగా కరోనా విపత్తులను లెక్కచేయకుండా జీరోవడ్డీ పథకం కింద రూ.1,400 కోట్లు ఇచ్చాం. ఆసరా పథకం ద్వారా మొదటి విడత రుణమాఫీని ఇచ్చాం.

మహిళలందరూ కూడా చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నారు, ఎందుకంటే గత ప్రభుత్వంలో మహిళలు మోసపోయిన విధానంలో, బ్యాంకులు వడ్డీలకు చక్రవడ్డీలు వసూలుచేశారు. గత ప్రభుత్వం వాగ్దానం చేసిన రూ.14,200 కోట్ల రుణమాఫీని ఎగ్గొట్టారు. డ్వాక్రా మహిళల నుంచి రూ.3,000 కోట్లు అపరాధ వడ్డీ కట్టాల్సివచ్చింది. దీనివల్ల డ్వాక్రా సంఘాలలో ఉన్న Non-performing Assets (NPA)

18.36 శాతానికి పెరిగింది. మూడు నెలల కాలంలో వీళ్లకున్న అప్పులు, వడ్డీలు కట్టకపోతే అవి నిరర్థక ఆస్తుల కింద మారిపోతాయి. ఆవిధంగా మారిపోవడం వల్ల డ్వాక్రా సంఘాల పరపతిపోయింది, ఆనాడు వారి ప్రతిష్ఠ తీవ్రంగా దెబ్బతినింది. కరోనా విపత్తును లెక్కచేయకుండా జగన్మోహన్ రెడ్డి గారు జీరో వడ్డీ కింద రూ.1,400 కోట్లు కట్టడంతో మొదటి విడత రుణాన్ని రద్దు చేయడంలో ఇప్పుడు 0.73 శాతానికి తగ్గింది. డ్వాక్రా మహిళలందరికీ ప్రత్యక్షంగా దేవుడు కనిపించకపోయినా జగనన్నే దేవుడు. ఆవిధంగా ఈరోజు జగనన్నను వారందరూ ఆరాధ్యదైవంగా భావిస్తున్నారు.

నవరత్నాల్లో భాగంగా ఉన్న చేయూత పథకం ద్వారా 23 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన అక్కచెల్లెమ్మలు లబ్ధి పొందారు. వారికి దాదాపు రూ.4,312 కోట్లు ప్రభుత్వం అందించింది. అంతేకాకుండా మహిళలందరికీ అండగా ఉండేందుకు, Amul firm, Hindustan Unilever, Procter and Gamble, Reliance లాంటి పెద్ద పెద్ద కంపెనీల ద్వారా సపోర్ట్ తీసుకోవడం జరుగుతుంది.

మహిళలందరూ ఇళ్ల దగ్గర ఉండి చిన్న, పెద్ద వ్యాపారులు చాలా ఓపికగా చేస్తారు, కనుక పాడి ఆవులను, గేదెలను మహిళ రైతులకు ఇచ్చి పాడి పరిశ్రమను నడిపించాలని ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయం చాలా అభినందనీయం. ఇన్ని సంక్షేమ పథకాలు పొందుతున్న మహిళలు ఇదివరకు క్యాలండర్ చూసి మంచి రోజులు, పండగలు ఎప్పుడొస్తాయని క్యాలండర్లు తిరిగేస్తూ ఉండేవారు, కానీ ఇప్పుడు జగనన్న ఇచ్చే పథకాలు ఎప్పుడు వస్తాయా అని క్యాలండర్‌లో నోట్ చేసుకునే పరిస్థితిలో రాష్ట్రం ఉంది.

(అధికారపార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

దిశ చట్టం గురించి మాట్లాడాల్సి వస్తే మనకు దేవుడు కనబడితే మనం అడిగితేనే వరం ఇస్తాడు, కానీ మేము అడక్కుండా వరాలిచ్చే దేవుడు ఎవరంటే జగనన్న అని చెప్పడానికి మేము చాలా గర్వపడుతున్నాం. మహిళల పట్ల, చిన్న పిల్లల పట్ల ఎంతో భయంకరంగా ప్రవర్తించే మానవ మృగాలను నియంత్రించడం కోసం వారికి వెంటనే శిక్ష పడేలా ఈ దిశా చట్టాన్ని తీసుకొచ్చారు.

మహిళలందరూ జగనన్న ఉన్నాడన్న ధైర్యంతోనే ఈ సమాజంలో బ్రతకగలుగుతున్నాం. పక్క రాష్ట్రంలో ఎక్కడో జరిగిన సంఘటనకు ముఖ్యమంత్రి గారు చలించిపోయి, మన రాష్ట్రంలో ఏ చిన్నారి, ఏ బాలికా, ఏ మహిళ ఇబ్బంది పడకూడదన్న మంచి ఉద్దేశంతో ఈ దిశా చట్టాన్ని తీసుకొచ్చారు. దీని గురించి ఈరోజు ఉదయం ప్రతిపక్ష సభ్యులు కూడా మాట్లాడారు. దిశా చట్టం వల్ల చాలా మంది మహిళలు, ఉద్యోగాలు చేస్తున్న మహిళలు, టీనేజ్‌లో ఉన్న ఆడపిల్లలు చాలా ధైర్యంగా జీవించగలుగుతున్నారు. దిశా చట్టం చేసి మనం ఖాళీగా కూర్చోలేదు. ఆ చట్టం అమలు అయ్యేలా ప్రతి

జిల్లాలో దిశా పోలీస్ స్టేషన్స్‌ను ఏర్పాటు చేశాం. కావలసిన forensic labs ఏర్పాటుచేయడానిక నిధులను ప్రభుత్వం విడుదల చేసింది.

మనమంతా గర్వపడేలా మన రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన దిశా చట్టం గురించి తెలుసుకోవడం కోసం ఢిల్లీ, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చి ఆ చట్టం ఏవిధంగా ఏర్పాటుచేశామో తెలుసుకొని వెళ్లడం జరుగుతోంది. ఈ చట్టం ప్రకారం 21 రోజులకే విచారణ, దర్యాప్తు, నేరస్తులకు శిక్ష పడాలి అని రోజులు తగ్గించి నిర్ణయం తీసుకోవడం వల్ల తప్పు చేయాలనే ఆలోచన వచ్చిన వాళ్ల వెన్నులో వణుకు పుట్టేవిధంగా ఈ శిక్ష ఉంటుంది. బాలికలను, మహిళలను తప్పుగా చూసినా, తప్పుగా ఆలోచన చేసే పరిస్థితులు మన ఆంధ్ర రాష్ట్రంలో లేవు.

డీఎస్పీ స్థాయి అధికారిని నేర పరిశోధన కోసం నియమించాం. అంతేకాకుండా forensic labs ను ఆధునీకరించి మంగళగిరి, తిరుపతి, విశాఖపట్నం ప్రాంతాల్లో కొత్తగా ల్యాబ్స్ ఏర్పాటుచేశాం. సోషల్ మీడియాలో ఇబ్బంది పడే కుటుంబాల నుండి మహిళల్ని ఈ చట్టం ద్వారా రక్షించుకునే పరిస్థితి ఉంది. మా శాఖ నుంచి One Stop Centre అని ఉంటుంది, ఎవరైనా బాలికలు గానీ, మహిళలు గానీ అత్యాచారానికి గురైతే వారిని ఈ కేంద్రంలో పెట్టి వారికి కావలసిన సహాయం ప్రభుత్వమే అందిస్తుంది. సైబర్ నేరాలను అరికట్టడానికి Cyber Mithra App ను ఏర్పాటుచేశాం. ఆటోల్లో, క్యాబ్స్‌లో ప్రయాణిస్తున్న మహిళల రక్షణ కోసం అభయం అనే యాప్‌ను గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రారంభించారు.

మద్యపాన నిషేధం గురించి మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు. ఎందుకంటే మద్యం అనేది రాష్ట్రానికి ఆదాయ వనరు. మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చూస్తే మద్యంపై వచ్చే ఆదాయం రాష్ట్రానికి అవసరం ఉంటుంది. కానీ ఆంధ్ర రాష్ట్రంలోని మహిళల ముఖాల్లో సంతోషం చూడాలని, వారి జీవితాల్లో ఆనందం నింపాలని, వారి భర్త సంపాదించిన సంపాదన వారి కుటుంబాలకే ఉపయోగపడాలని, ఈ మద్యం వల్ల వచ్చే ఆదాయం ప్రభుత్వానికి అవసరం లేదని గౌరవ ముఖ్యమంత్రివర్యులు మద్యపాన నిషేధాన్ని దశల వారీగా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. మా ప్రభుత్వం వచ్చిన వెంటనే బెల్టు షాపులను రద్దుచేశాం. అంతేకాకుండా మద్యం షాపులను 33 శాతం తగ్గించడం, ప్రభుత్వమే మద్యం షాపులను నడపడం, మద్యం రేట్లు పెంచి సామాన్యుడికి మద్యం ఎక్కడా అందుబాటులో లేకుండా చేయడం ముఖ్యమంత్రివర్యులు తీసుకున్న నిర్ణయం.

సా.4.00

గత ప్రభుత్వంలో గ్రామాల్లో మందుల షాపులు ఉండేవి కావు కానీ మద్యంషాపులు ఎక్కడపడితే అక్కడ ఉండేవి. వీధికి ఎంత లేదన్నా ఐదారు బెల్టుషాపులుండేవి. గుడీ లేదు బడీ లేదు. ఎక్కడపడితే అక్కడ మద్యం దుకాణాలు పెట్టి మహిళలను చాలా ఇబ్బంది పెట్టిన ఘటనలను చూశాం.

వీటన్నింటి గురించి తెలుసుకున్న ముఖ్యమంత్రిగారు ఈరోజున మద్యపాన నిషేధానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అట్లాగే గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ఎంతోమంది యువతకి ఉద్యోగవకాశాలు ఇవ్వడం జరిగింది. అందులో కూడా మహిళలే ఎక్కువ శాతం ఉండటమనేది మనం గమనించదగ్గ విషయం. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి గారు గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చారు. అలాగే వాలంటీర్ వ్యవస్థను కూడా తీసుకొచ్చి ప్రతి ఒక్క రికి కూడా పరిపాలన వారి గుమ్మంలోకే పంపించే విధంగా చర్యలు తీసుకోవడం ముఖ్యమంత్రిగారి పరిపాలనలో మనం గ్రహించవలసిన ముఖ్యమైన అంశాలు. ఈరోజున ముఖ్యమంత్రిగారి పరిపాలన గురించి మాట్లాడాలంటే ఐదు, పది నిమిషాలు సరిపోదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఇంకా నాలుగు బిల్లులు ఉన్నాయి. అన్నీ వెల్ఫేర్ బిల్సే ఉన్నాయి.

శ్రీమతి తానేటి వనిత (SMT. TANETI VANITHA): నాకు మాట్లాడేందుకు కొంచెం సమయమివ్వండి అధ్యక్షా. ఏ పథకం చూసినా ఈరోజు మహిళలకే ఇవ్వడమనేది చాలా గర్వించదగ్గ విషయం. ఈరోజున ఇళ్లపట్టాలు, పింఛన్లు, మహిళలకు నామినేటెడ్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్, నామినేటెడ్ పనుల్లో 50శాతం రిజర్వేషన్, అలాగే బీసీలకు ఈ మధ్యకాలంలో ఇచ్చిన ఛైర్మన్ పదవుల్లో, డైరెక్టర్స్‌లో అక్కడ కూడా 50శాతం మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడమంటే, కొన్ని ఉపకులాలలో అసలు గుర్తింపు లేని, ఎక్కడా అవకాశం లేని వాళ్లను కూడా గుర్తించి ముఖ్యమంత్రిగారు వాళ్లకు అవకాశాలు కల్పించడం అనేది చాలా గొప్ప విషయం. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ఎంతో సంక్షేమాన్ని మహిళలకు అందిస్తూ ఈరోజు ముఖ్యమంత్రిగారు చక్కగా పరిపాలన అందిస్తున్నారు. అలాగే మా శాఖ నుండి కూడా మహిళలు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, ప్రీ స్కూల్ చిల్డ్రన్ ఆరోగ్యవంతంగా ఉండాలన్న మంచి ఉద్దేశంతో వారికి, అదేవిధంగా గిరిజన ప్రాంతాలకు సంబంధించి వైఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ రెండు కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. గిరిజన ప్రాంతాల్లో ఎక్కువ శాతం మాతా శిశు మరణాలు ఉంటాయి. రక్త హీనత వల్ల ఇబ్బందిపడే పరిస్థితి ఉంటుందని తెలుసుకొన్న ముఖ్యమంత్రిగారు ఆ పరిస్థితి లేకుండా వైఎస్సార్ సంపూర్ణ పోషణకు మొదటి సంవత్సరం రూ.1000కోట్లు కేటాయించడం జరిగింది. అలాగే ఈ సంవత్సరం రూ.1800కోట్లు కేటాయించడం జరిగింది. నిజంగా ఈ పౌష్టికాహారం తినడం మూలాన చాలా మంది గర్భిణులు సుఖ వంతమైన ప్రసవానికి, బిడ్డ ఆరోగ్యంగా ఉండటానికి చాలా మంచి అవకాశాలు ఉన్నాయి. అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా ఇస్తున్న మీల్‌లో కూడా ఎన్నో మార్పులు తీసుకొచ్చి వాళ్లందరకీ మంచి ఆహారం ఇస్తూ ఎక్కడా కూడా రక్తహీనతతో బాధపడకూడదు, అలాగే చిన్నపిల్లలు వయసుకు తగ్గ ఎత్తు, ఎత్తుకు తగ్గ బరువు ఉండే విధంగా చర్యలు తీసుకున్నారు. స్కూల్స్‌లోనూ, ఆసుపత్రులలోను నాడు-నేడు కార్యక్రమం టేకప్ చేశారు. అంగన్‌వాడీ సెంటర్స్ చాలా చిన్నగా ఉన్నప్పటికీ వాటిని కూడా ఏమాత్రం మరచిపోకుండా నాడు-నేడు కార్యక్రమం ద్వారా టేకప్ చేసినందుకు మీద్వారా ముఖ్యమంత్రిగారికి

ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు తీసుకున్నే ప్రతి నిర్ణయం, అందిస్తోన్న ప్రతీ సంక్షేమ పథకం గురించి మేము ఎంత చెప్పినా తక్కువే. ఈరోజున ముఖ్యమంత్రిగారు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ముఖ్యంగా ఎక్కువ శాతం మహిళలే ఉంటూ రాజకీయాల్లో కూడా మహిళలను ప్రోత్సహిస్తూ మహిళా సాధికారత సాధించే దిశగా మా అందరినీ ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రిగారికి రాష్ట్ర మహిళలందరి తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాంటి ముఖ్యమంత్రిగారి కేబినెట్‌లో పనిచేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తూ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి పాముల పుష్ప శ్రీవాణి (SMT.PAMULA PUSHPA SRIVANI): అధ్యక్షా, ఈరోజు గిరిజన సంక్షేమంపై చర్చ చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరాష్ట్రంలో గిరిజనుల సంక్షేమం కోసం సగర్వంగా మాట్లాడే అర్హత ఒక్క మా వైఎస్సార్ పార్టీకి, మా జగన్మోహన్ రెడ్డిగారికే ఉందని గర్వంగా తెలియజేస్తున్నాను. గిరిజనుల అభివృద్ధి కోసం మేము ఏమి చేస్తున్నామో మేము మాటల్లో చెప్పవలసిన అవసరం లేదు. మేము చేసిన పనులే చెబుతాయి. సాధారణంగా మనం ప్రపంచ చరిత్ర గురించి మాట్లాడుతుంటే క్రీస్తుపూర్వం, క్రీస్తుశకం అని చెప్పుకుంటాం. దేశ చరిత్ర గురించి మాట్లాడేటప్పుడు స్వాతంత్ర్యానికి ముందు స్వాతంత్ర్యం తరవాత అని మాట్లాడుకుంటాం. అదే మన ఆంధ్రప్రదేశ్‌లో గిరిజనుల సంక్షేమం కోసం గిరిజనుల ప్రాంత అభివృద్ధి కోసం మాట్లాడుతుంటే జగన్మోహన్‌రెడ్డిగారి పరిపాలన ముందు, పరిపాలన తరవాత అనుకొనే విధంగా ఈరోజు మా నాయకుడు మేలు చేస్తున్నారని గొప్పగా చెప్పగలను. ఇదేదో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగారు కాబట్టి ఆయన కేబినెట్‌లో ఉపముఖ్యమంత్రిని కాబట్టి పొగడటం లేదు. ఇక్కడ ఈ సభలో మీతోపాటు చాలా మంది సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీలో కూడా సీనియర్ శాసనసభ్యులు ఉన్నారు. ఎన్నో ప్రభుత్వాలను, ఎంతోమంది ముఖ్యమంత్రుల పాలనను చూసి ఉంటారు, తెలుసుకొని ఉంటారు. ఈ 17నెలల కాలంలోనే జగన్మోహన్‌రెడ్డిగారు మా గిరిజనులకు ఏమి ఇచ్చారని తెలుసుకుంటే గిరిజన పక్షపాతి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారని ప్రతి ఒక్కరికీ అర్థమవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గిరిజనులకు ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం 17నెలల్లోనే అమలు చేసి మా గిరిజనుల కష్టాలు తీర్చిన నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు. మన రాష్ట్రంతోపాటు పక్క నున్న తెలంగాణా, ఒడిశా, చత్తీస్‌ఘడ్‌లలో కూడా చాలా గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. దేశంలో చాలా రాష్ట్రాల్లో గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. కానీ గిరిజనులకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి మాత్రం ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే ఉన్నారని గొప్పగా తెలియజేస్తున్నాను. ఈ మాట నేను ఎందుకు అంటున్నానంటే కేవలం 17నెలల్లోనే DBT(Direct Benefit Transfer) ద్వారా 19,25,382 మంది లబ్దిదారులకు రూ.3180కోట్లు నేరుగా వాళ్ల ఖాతాల్లో జమ చేశారు. అలాగే Non DBT ద్వారా 9,47,174 మందికి రూ.696కోట్లను ఇవ్వడం జరిగింది. ఈ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడైనా ఇంతమంది గిరిజనులకు లబ్ది చేకూర్చిన ప్రభుత్వం ఒక్కటైనా ఉందని, ఎవరైనా చెప్పగలరా అని ప్రశ్నిస్తున్నాను. అంతే

కాదు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ట్రైబల్ సబ్‌ప్లాన్ నిధులకు రూ.5177కోట్లు కేటాయించిన ఘనత మా ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. మా గిరిజన ప్రాంతాలంటే పోరాటాలకు పురిటిగడ్డలు. మా ప్రాంతంలో ఎన్నో పోరాటాలు జరిగాయి. ఆనాడు అల్లూరి సీతారామరాజుగారి విప్లవం చూసిన మా గిరిజనులు ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు చేస్తున్న అభివృద్ధి విప్లవాన్ని చూస్తున్నారని తెలియజేస్తున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు గిరిజనులకు సరైన వైద్యం అందక ఎంతోమంది పిట్టల్లా రాలిపోతుంటే కనీసం ఒక్క ఆసుపత్రిని కూడా కట్టించలేదు. ఈరోజు మా జగన్మోహన్‌రెడ్డిగారు పాడేరు వంటి గిరిజన ప్రాంతాల్లో రూ.500కోట్లతో గిరిజన మెడికల్ కాలేజీను ఏర్పాటు చేస్తున్నారు. ఐదు ITDA (Integrated Tribal Development Agency) పరిధిలో సూపర్ స్పెషాలిటీ హస్పిటల్స్‌ని ఏర్పాటు చేసి ఈరోజు గిరిజనులకు కార్పొరేట్ వైద్యం అందించబోతు న్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు గారు మా గిరిజన ప్రాంతాల్లో పిల్లలు లేరని పాఠశాలలను మూసివేశారు. ఈరోజు మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు నాడు-నేడు అనే గొప్ప కార్యక్రమం ద్వారా మా గిరిజన ప్రాంతాల్లో ఉన్న స్కూల్స్‌ని కార్పొరేట్ స్కూల్స్‌కు ధీటుగా తయారు చేయబోతున్నారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

సా.4.10

అధ్యక్షా, మారుమూల నియోజకవర్గం అయిన కురుపాం నియోజకవర్గంలో ఈరోజు రూ.153కోట్లతో ట్రైబల్ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయబోతున్నారు. తద్వారా ఆ ప్రాంత అభివృద్ధి ముందుకు వెళుతుందని మీ అందరికీ తెలియజేస్తున్నాను. గిరిజన ప్రాంతమైన సాలూరు నియోజకవర్గంలో సెంట్రల్ ట్రైబల్ యూనివర్శిటీని ఏర్పాటు చెయ్యబోతున్నారు. ఈ రకంగా జగన్మోహన్‌రెడ్డిగారు మా గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. సంక్షేమ విషయానికి వస్తే చంద్రబాబునాయుడు గారు గిరిజన రైతులకు ఒక్క రూపాయి కూడా పెట్టుబడి సహాయం ఇవ్వలేదు. కానీ ఈరోజు మా ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో ఉన్న 5,96,500 మంది గిరిజన రైతులకు రైతు భరోసా అందించారు. గతంలో చంద్రబాబునాయుడు ఒక్క ఉద్యోగం కూడా గిరిజనులకు ఇవ్వలేదు. మోసం చేశారు. కానీ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే పదివేలకు పైగా శాశ్వత ఉద్యోగాలు మా గిరిజనులకు ఇచ్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిగారిది. గత ప్రభుత్వంలో గిరిజనుల హక్కులను కాలరాస్తూ తెలుగుదేశం పార్టీవాళ్లు బాక్సైట్ తవ్వకాల జీవోను తీసుకువచ్చారు. బాక్సైట్ తవ్వకాల ద్వారా వచ్చే వేలకోట్ల రూపాయలు నాకు వద్దు గిరిజనుల మనోభావాలే నాకు ముఖ్యం అని బాక్సైట్ తవ్వకాల జీవోను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గారిది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

అలాగే మా గిరిజన ప్రాంతంలో 100శాతం ఉద్యోగాలను మా గిరిజనులకే ఇవ్వడం జరిగింది. గిరిజన ప్రాంతాలలో స్థానిక సంస్థలన్నీ గిరిజనులకే ఇవ్వడం జరిగింది. నామినేటెడ్ పదవులలో మా గిరిజనులకు అవకాశం కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ కమీషన్ కలిపి ఉండేది. దానివల్ల గిరిజనులు నష్టపోతున్నారని భావించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఈరోజు ప్రత్యేక ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దానికి కేంద్రం ఆమోదం తెలిపింది. దానికనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక ఎస్టీ కమీషన్ ఏర్పాటుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. గిరిజనుల హక్కులను కాపాడే గిరిజన సలహా మండలిని అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే ఏర్పాటు చేశారు. మేనిఫెస్టోలో చెప్పినట్లుగా 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను కూడా ఇస్తున్నాం. అలాగే గిరిజన ప్రాంతాలలోని Community Health Workers (CHW)కు honorarium రూ.400 నుంచి రూ.4000లకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిది. జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకువచ్చిన పథకాలన్నీ ఒక ఎత్తైయితే మా గిరిజన ప్రాంతంలో అమ్మఒడి పథకం ఒక ఎత్తు. ఎందుకంటే గిరిజన ప్రాంతంలోని ఆడపిల్లలకు చాలా చిన్న వయసులోనే పెళ్లి చేస్తారు. ఆ తరవాత భర్తలు మద్యానికి బానిసలై ఆరోగ్యం బాగోక చనిపోయినప్పుడు కుటుంబ భారాన్ని అంతా ఆడపిల్లలు చూసుకునే పరిస్థితి ఉంటుంది. అటువంటి పరిస్థితుల్లో ఆర్థిక స్తోమత సరిగా లేక, పిల్లల్ని చదివించలేక వాళ్లతోపాటే కూలి పనులకు తీసుకువెళ్లే దుస్థితులు మా గిరిజన ప్రాంతంలో ఉన్నాయి. జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకువచ్చిన అమ్మఒడి పథకం ద్వారా చిమ్మచీకటిలో అగ్గిదివిటీని వెలిగిస్తే ఎంతటి వెలుగునిస్తుందో ఈ అమ్మఒడి అనే పథకం మా గిరిజనుల జీవితాల్లో అంతటి వెలుగులను తీసుకువచ్చింది. ఈరోజు అందరూ కూడా పిల్లల్ని చాలా సంతోషంగా బడికి పంపిస్తున్నారు. ఈరకంగా 2,76,155 మంది గిరిజన తల్లులకు అమ్మఒడి పథకాన్ని ముఖ్యమంత్రిగారు అందించడం జరిగింది. జగనన్న విద్యా దీవెన ద్వారా 85,939 మందికి లబ్ధి చేకూరింది. జగనన్న వసతి దీవెన ద్వారా 54,287 మందికి లబ్ధి చేకూరింది. వైఎస్ఆర్ చేయూత ద్వారా 1,44,409 మందికి లబ్ధి చేకూరింది. ఈ వైఎస్ఆర్ చేయూత విషయంలో నేను ఒక మాట చెప్పాలనుకుంటున్నాను. వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం 45 ఏళ్ల నుంచి 60 ఏళ్ల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళలకు ఇవ్వాలని నిర్ణయించారు. 45-60 ఏళ్ల మధ్యలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళల్లో ఎవరైతే పెన్షన్ హోల్డర్స్ ఉంటారో వాళ్లు దీనికి అర్హులు కారని గైడ్‌లైన్స్ వచ్చాయి. కేబినెట్‌లో జగన్మోహన్‌రెడ్డిగారు ఒక మాట అన్నారు. 45-60 ఏళ్ల మధ్యలో ఉన్న మహిళలే ఎక్కువ కుటుంబ భారాన్ని మోస్తారు. ఎవరైతే పెన్షన్ హోల్డర్స్ ఉన్నారో భర్త లేని వాళ్లు, భర్త చనిపోయిన వాళ్లు. వాళ్లకే ఎక్కువ కుటుంబ భారం ఉంటుంది. వాళ్లకు అమ్మఒడి పథకం లాంటి పథకాలు వచ్చే అవకాశం లేదని వాళ్లకి వైఎస్ఆర్ చేయూత కూడా ఇవ్వండి అని చెప్పడం జరిగింది. సాధారణంగా జగన్మోహన్‌రెడ్డిగారు ఆడబిడ్డలకు ఏదైనా ఇవ్వాలి అని అనుకున్నప్పుడు ఒక అన్నలా ఆలోచిస్తారు. కానీ ఇక్కడ అమ్మలాగా ఆలోచించారు. సాధారణంగా ప్రభుత్వాలన్నీ ఎంతమంది లబ్ధిదారులను తగ్గించుకోవాలి ఎంత తగ్గిస్తే అంత బడ్జెట్ తగ్గుతుంది అని ఆలోచిస్తారు. ఎందుకు అమ్మలా అన్నానంటే ఒక అమ్మ మాత్రమే కష్టాలలో ఉన్న తన బిడ్డ బాగుండాలని ఆలోచించేది. అలా

జగన్మోహన్‌రెడ్డిగారు అమ్మలా ఆలోచించారు. అలాగే వైఎస్ఆర్ ఆసరా ద్వారా 3,34,307 మందికి లబ్ధి చేకూరింది. వైఎస్ఆర్ పెన్షన్ ద్వారా 3,61,000 మందికి లబ్ధి చేకూరుతోంది. గతంలో పెన్షన్ కోసం గిరిజన ప్రాంతాలలోని వృద్ధులు, వితంతువులు, వికలాంగులు ఎక్కడో హిల్ టాప్ ఏరియా నుంచి ఎక్కడ సిగ్నల్ వస్తే అక్కడ బయోమెట్రిక్ వెయ్యడానికి ఎంతో వ్యయప్రయాసలతో వస్తే సిగ్నల్ లేక అక్కడ పెన్షన్ ఇవ్వడం కుదిరేది కాదు. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ముందుచూపుతో తీసుకువచ్చిన వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఉదయం గం.6.00లకు తలుపు కొట్టి మా గిరిజన ప్రాంతాలలో పెన్షన్ ఇస్తున్నారు. ప్లెయిన్ ప్రాంతంలో అయితే 50 ఇండ్లు అన్ని ఒకేచోట ఉంటాయి అక్కడ పెన్షన్ ఇవ్వడం సులభమే. కాని గిరిజన ప్రాంతాల్లో ఇక్కడ 10 ఇళ్లు ఉంటే 10 కి.మీల అవతల 10ఇళ్లు ఉంటాయి. అయినప్పటికీ జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పినట్టుగా ఉదయమే వెళ్లి గిరిజనులకు టైమ్‌కు పెన్షన్ అందిస్తున్న ఘనత వాలంటీర్లది. ఈ వ్యవస్థను తీసుకువచ్చిన జగన్మోహన్‌రెడ్డిగారికి గిరిజనుల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

జగనన్న గోరుముద్ద ద్వారా 1,62,586 మందికి లబ్ధి చేకూరుతుంది. మా గిరిజన ప్రాంతంలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ ద్వారా 1,80,960 మందికి లబ్ధి చేకూరుతుంది. అలాగే జగనన్న విద్యా కానుక ద్వారా 4,36,018 మంది గిరిజన విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది. ఈరకంగా డిబిటి ద్వారా, నాన్‌డిబిటి ద్వారా కలిపి గిరిజన లబ్ధిదారులు 28,72,557 మందికి రూ.3,878కోట్లను మన ప్రభుత్వం అందిస్తోంది అని చెప్పి గర్వంగా తెలియజేస్తున్నాను.

మా గిరిజనుల భవిష్యత్తు కోసం, వారి జీవనోపాధి కోసం ఈ మధ్యే RoFR (Recognition of Forest Rights) పట్టాలు ఇచ్చారు. RoFR పట్టాల విషయానికి వస్తే ఇందులో జగన్మోహన్‌రెడ్డిగారి కమిట్‌మెంట్, గిరిజనులంటే ఆయనకు ఎంత అభిమానం అన్నది నేను రెండు విషయాలలో చెప్పాలనుకుంటున్నాను. ఆగష్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజు గిరిజనులకు ఏమైనా చెయ్యాలని తెలియజేసినప్పుడు ఆరోజుకి RoFR పట్టాలు రెడీ చెయ్యమని జగన్మోహన్‌రెడ్డిగారు చెప్పడం జరిగింది. ఆ తరవాత డేట్ దగ్గరకు వచ్చేసరికి రివ్యూ మీటింగ్ పెట్టారు. ఆ మీటింగ్‌కు మేమందరం వెళ్లడం జరిగింది. ఆయన మమ్మల్ని ఎంతమందికి ఎన్ని పట్టాలు ఇస్తున్నామని అడిగారు. మా డిపార్ట్‌మెంట్ 10,000 మందికి 50,000ఎకరాల వరకు ఇస్తున్నామని చెప్పడం జరిగింది. ఆయనకు చాలా కోపం వచ్చింది. గిరిజనులకు ఏదైనా చేస్తే ఈ రకంగా తూతూ మంత్రంగా చెయ్యకూడదు. కచ్చితంగా వాళ్లకు భారీ ఎత్తున చెయ్యాలని చెప్పి ఆరోజు మాకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత మళ్లీ వర్కౌట్ చేశాం. మళ్లీ 50,000 మంది లబ్ధిదారులకు లక్ష ఎకరాల వరకు ఇస్తున్నాం ఈ సారి జగన్మోహన్‌రెడ్డిగారు ఒప్పుకుంటారని చాలా సంతోషంగా వెళ్లాం. దానికి కూడా ఆయన సంతృప్తి చెందలేదు. ఆయన నేను చెప్పాను గిరిజనులకు ఏదైనా చేస్తే భారీఎత్తున చెయ్యాలి అని చెప్పి 1,53,000మంది గిరిజనులకు 3,00,000 ఎకరాలు ఇవ్వాల్సిందేనని మాకు ఆరోజు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

సా.4.20

అక్టోబర్ రెండో తేదీన RoFR పట్టాలివ్వడం జరిగింది. జగన్మోహన్‌రెడ్డిగారికి గిరిజనులంటే ఎందుకు ఇంత ప్రేమ అనిపించింది. ప్రస్తుతం ఎన్నికలు లేవు, ఓట్లు అవసరం లేదు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో కేవలం చాలా తక్కువ అనగా ఏడు మాత్రమే గిరిజన నియోజకవర్గాలున్నాయి. గిరిజన నియోజకవర్గాలలో అభివృద్ధి కేవలం తూతూ మంత్రంగానే చేసేవారు. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు చేసిన మేలును మా గిరిజనులంతా గుర్తుపెట్టుకొని ఆయన చనిపోయిన తరవాత వారి తనయుడు జగన్మోహన్‌రెడ్డిగారి మీద నమ్మకం పెట్టుకున్నారు. 2014 ఎన్నికలలో ఏడు ఎస్టీ నియోజవర్గాలలో ఆరు నియోజకవర్గాలలో మా పార్టీకి చెందినవారు గెలిచారు. గిరిజనులకు జగన్మోహన్‌రెడ్డిగారు అంటే ఎంత గౌరవమో జగన్మోహన్‌రెడ్డిగారికి కూడా మా గిరిజనులంటే అంతే గౌరవముందని నేను చెబుతాను. అరకు పార్లమెంట్ నియోజకవర్గంనుంచి 2019లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా కిశోర్‌చంద్రదేవ్‌గారిని నిలబెట్టారు. వారు కేంద్రమంత్రిగా పనిచేశారు, మీకూ తెలుసు వారు చాలా పెద్ద నాయకులు. ఆవైపు నుంచి అంత పెద్ద నాయకున్ని నిలబెట్టినపుడు మా పార్టీనుంచి ఒక సామాన్య మహిళ అయిన గొడ్డేటి మాధవిగారిని నెలబెట్టారు. గిరిజనులు కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తారు, నేనంటే గిరిజనులకు నమ్మకముందని ఆయన నమ్మారు. అరకు పార్లమెంట్ నియోజకవర్గంనుంచి మా అభ్యర్థికి 2,40,000 పైచిలుకు మెజారిటీ గిరిజనులు అందించారు. మా గిరిజనులు ఒక నాయకుని మీద నమ్మకం పెట్టుకుంటే ప్రాణాలు పోయినా ఆ నమ్మకాన్ని పోగొట్టుకోరు. గిరిజనులను మోసం చేసిన నాయకులున్నారు కానీ నాయకులను మోసం చేసిన గిరిజనులు ఎక్కడా లేరనే విషయాన్ని నేను చాలా గర్వంగా తెలియజేస్తున్నాను.

నాడు రాజశేఖరరెడ్డిగారు 50వేల మంది గిరిజనులకు పట్టాలిస్తే నేడు జగన్మోహన్‌రెడ్డిగారు లక్షా యాభై వేల మంది గిరిజనులకు పట్టాలిచ్చారు. భూమిలేని గిరిజనులందరికీ రెండెకరాల చొప్పున భూమినిచ్చి తన తండ్రికంటె గొప్పగా ఆలోచిస్తారని నిరూపించుకున్నారు. గిరిజన గ్రామాలన్నింటిలో వైఎస్సార్ గారి విగ్రహం, ఫోటో ఉంటుంది. ఇపుడు గిరిజనుల గుండెల్లో జగన్మోహన్‌రెడ్డిగారి రూపం ఉంటుందని తెలియజేస్తున్నాను. గతంలో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గిరిజనులకు తెలివితేటలు ఉండవని అన్నారు. కానీ మా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు RoFR పట్టాల పంపిణీ కార్యక్రమంలో గిరిజనులు నా కుటుంబసభ్యులతో సమానమన్నారు. చరిత్రలో ఏ రాజకీయ పార్టీ గానీ, ఏ ముఖ్యమంత్రి గానీ, ఏ రాజకీయ నాయకుడు గానీ మా గిరిజనులను కుటుంబసభ్యులుగా అభివర్ణించలేదు. ఒక్క జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే గిరిజనులను మా కుటుంబసభ్యులని అభివర్ణించారు. ఇంతకన్నా గిరిజనులకు ఆత్మగౌరవం ఎవరు ఇవ్వగలరు?

గిరిజనులకు ఆత్మగౌరవంతోబాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని, హక్కులను ఇస్తున్నారు. అందుకే మా గిరిజనుల జీవితాలలో ఇది జగనన్న నవశకం. మా గిరిజనులకు జగన్మోహన్‌రెడ్డిగారి దయవలన అవమానాలు పోయి ఆత్మగౌరవం, అలజడిపోయి అభివృద్ధి, సమస్యలు పోయి సంక్షేమం దక్కుతున్నది. పోరాటాలు పోయి పథకాలు, అణచివేత పోయి హక్కులు దక్కుతున్నాయి. చివరగా ఒక మాట చెప్పి ముగిస్తాను. చరిత్రలో రాజ్యాలెన్ని ఉన్నా రామరాజ్యాన్ని మించినది లేదు. ప్రపంచంలో శిఖరాలెన్ని ఉన్నా ఎవరెస్టు శిఖరాన్ని మించినది లేదు. దేశంలో ప్రభుత్వాలెన్ని ఉన్నా సంక్షేమ పాలనలో జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వాన్ని మించినది ఈ దేశంలో లేదని చాలా గర్వంగా తెలియజేస్తూ ఇంత గొప్ప మేలు చేస్తున్న జగన్మోహన్‌రెడ్డిగారికి గిరిజనుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చెట్టి ఫల్గుణ (SRI CHETTI PALGUNA)(అరకు వ్యాలీ): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలో దేవాలయంలాంటి శాసనసభకు ఎన్నికయ్యేందుకు అవకాశం కల్పించిన ప్రియతమనేత జగన్మోహన్‌రెడ్డిగారికి, అలాగే నాకు ఈ అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు. గిరిజన ప్రాంత అభివృద్ధికి, గిరిజనులు బాగుండాలని అహర్నిశలు కృషిచేస్తున్న ముఖ్యమంత్రిగారికి నా తరఫున, మా గిరిజనుల తరఫున ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి, పెన్నిధి ప్రియతమ జగన్మోహన్‌రెడ్డిగారు. ఎందుకు చెబుతున్నానంటే అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జీవో నంబరు 97 ద్వారా గిరిజన ప్రాంతంలో బాక్సైట్‌ను వెలికితీయాలని ప్రయత్నిస్తే లక్షల కోట్ల విలువైన సంపద వద్దు, గిరిజనులే ముద్దు అని అధికారంలోకి వచ్చిన 45రోజులలోనే జీవో నం.97ను ముఖ్యమంత్రిగారు రద్దుచేశారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులే పాలించేలా హక్కు కల్పించాలని నూరుశాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా ముఖ్యమంత్రిగారికి దక్కింది. గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలు కేవలం గిరిజనులకే కల్పించాలని జీవో నం.3 ఉంటే దానిని సుప్రీంకోర్టు రద్దుచేస్తే మరలా ట్రైబల్ వెల్ఫేర్ మీటింగ్‌లో పెట్టి దానిని కొనసాగించాలని సుప్రీంకోర్టులో రెవ్యూ పిటీషన్ వేసిన ఘనత కూడా ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. ఇపుడు సభలో తెలుగుదేశం పార్టీ సభ్యులు ఉండే బాగుండేది. అరకు వ్యాలీని చంద్రబాబు నాయుడుగారు దత్తత తీసుకున్నారు. కానీ అరకు వ్యాలీని అంధకారంలో నెట్టిన ఘనుడు చంద్రబాబు నాయుడుగారు. ఇప్పుడిప్పుడే మేం అరకు వ్యాలీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకుంటున్నాం. కనీసం టౌన్‌షిప్‌లో మంచినీరు, రోడ్లు, కరెంటు లేదు. అలా అంధకారంలో నెట్టి గిరిజన సంపదను దోచుకోవాలని అరకును దత్తత తీసుకున్నారు. కానీ అభివృద్ధి మాత్రం ఏమీ చేయలేదు. ఇపుడు ఈ ప్రభుత్వంలో సీసీ రోడ్లు, కరెంట్, నీటిపైపులు వేస్తూ అభివృద్ధి చేసుకుంటున్నాం. దత్తత పేరుతో మా ప్రాంతంలోని గిరిజనులను మోసం చేయాలని ప్రయత్నించారు. మాయమాటలు చెప్పి, ప్రలోభాలు పెట్టి మా గిరిజనులు గెలిపించిన శాసనసభ్యుడిని సంతలో పశువులను కొన్నట్లు కొన్న ఘనుడు చంద్రబాబు నాయుడుగారు. ఇందాక మేడం గారు మాట్లాడుతూ గిరిజనులు తమను పాలించేవారిని దేవుడిలాగా భావిస్తారు. కానీ ఈరోజు మమ్మల్ని, మా నాయకులను మోసం చేసి అవసరం లేకపోయినా ఎమ్మెల్యేలను సంతలో పశువులలాగా కొన్నారు.

ఇపుడు ముఖ్యమంత్రిగారు మా గిరిజన మహిళ సభ్యురాలైన పుష్పశ్రీవాణిగారిని డిప్యూటీ ముఖ్యమంత్రిగా నియమించారు. గతంలో చంద్రబాబు నాయుడుగారి ప్రభుత్వంలో గిరిజనశాఖకు మంత్రి లేరు. ఒకతనికి ఆరు నెలలు మంత్రిపదవి ఇచ్చారు, ఆ ఆరు నెలలలో ఆయన మంత్రిపదవి గురించి తెలుసుకొనేలోపు ఆయన సమయం సరిపోయింది. బీచ్‌లకు, పబ్బులకు, రిసార్టులకు తిరగడంలో ఆయన ఆరు నెలలు మంత్రిగా ఉన్న సమయం సరిపోయింది. కానీ ఈరోజు మా ప్రభుత్వం గిరిజనులను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నది.

సా.4.30

అధ్యక్షా, మా అరకువ్యాలీ నియోజకవర్గంలో 6 మండలాలున్నాయి. వాటిలో కేవలం రెండు మాత్రమే ఇంగ్లీష్ మీడియం స్కూళ్లు ఉన్నాయి. కానీ ఈరోజు సుమారుగా 6 మండలాల్లో 68 స్కూళ్లు ఇంగ్లీషు మీడియం స్కూళ్లుగా మారుతున్నాయి. ఎందుకంటే పేద గిరిజన విద్యార్థులు మంచి డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐఆర్ఎస్ అధికారులు, గ్రూప్.1, గ్రూప్.2 అధికారులు కావాలని ఈరోజు అన్ని ప్రభుత్వ పాఠశాలల్ని ఇంగ్లీషు మీడియం చేస్తున్న ఘనత మా ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిది. గిరిజన ప్రాంతంలో అపారమైన సంపద ఉంది. అందాల అరకు లోయని ఆదాయం వచ్చేలా అభివృద్ధి చేసే దిశగా ఈరోజు జగనన్న అడుగులు వేస్తున్నారు. ఎన్నో ప్రకృతి అందాలు, జలపాతాలు, పర్వతాలు, నదీ పరివాహక ప్రాంతాలు, ఇవన్నీ అభివృద్ధి చేస్తే మా గిరిజన యువతకి నిరుద్యోగ సమస్య ఉండదు. చెడు వ్యసనాలకు బానిసలయ్యే అవకాశం కూడా ఉండదని మనవి చేస్తున్నాను. గత ప్రభుత్వం మా గిరిజనులను అంధకారంలోకి నెట్టి అభివృద్ధికి నోచుకోకుండా చేశారు. కనీసం గ్రామాల్లో మంచినీరు లేదు, గ్రామాల్లో సిసి రోడ్లు లేవు, ఇప్పటికీ కూడా కరెంటు లేని గ్రామాలు చాలా ఉన్నాయి. దానికి కారణం గత ప్రభుత్వం, గత పరిపాలకులు అని ఈ సందర్భంగా తెలియచేసుకుంటున్నాను. కానీ ఈరోజు మన ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యూనికేషన్, రోడ్లు, ఎడ్యుకేషన్‌లకి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి సుమారు రూ.555 కోట్లతో అరకువ్యాలీ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తోంది.

ఇందాకనే గౌరవ ఉపముఖ్యమంత్రి గారు చెప్పారు. ప్రతీ పేదవాడికి RoFR పట్టాలివ్వాలని సంకల్పించి అధికారులు రాత్రి పగలు కష్టపడి, మా నియోజక వర్గంలో, పాడేరు నియోజక వర్గంలో 50,500 మంది లబ్ధిదారులకి 84,165 ఎకరాలిచ్చి అందులో రైతు భరోసా పథకం కింద రూ.59 కోట్ల 54 లక్షలు ఇచ్చి, ఈరోజు మా గిరిజనులను, రైతులని ఆదుకున్న ఆపద్బాంధవుడు మన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారని మనవి చేస్తున్నాను. అమ్మఒడి పథకం ద్వారా ప్రతీ పేద విద్యార్థి చదువుకోవాలి. లిటరసీ పెంచాలని సంకల్పించారు. ట్రైబల్ ఏరియాలో 29.80 శాతం మాత్రమే లిటరసీ ఉంది. దీనిని పెంచాలి, తద్వారా గిరిజనుల అభివృద్ధి జరగాలి, ఉద్యోగాలు రావాలని సంకల్పిస్తూ అమ్మఒడి పథకాన్ని పెట్టడం జరిగింది. అరకు నియోజక వర్గంలో 40,947 అక్క, చెల్లెమ్మలకు రూ.60

కోట్ల 42 లక్షలు వారి వారి అకౌంట్లల్లోకి నేరుగా జమ చేసిన ఘనత మన ప్రభుత్వానిది, మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. రైతు భరోసా కింద అరకు నియోజక వర్గానికి సంబంధించి 36,165 మంది రైతు సోదరులకు రూ.59 కోట్ల 54 లక్షలు వారి వారి అకౌంట్లల్లో నేరుగా జమ చేసిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి గారిదని తెలియచేస్తున్నాను. కోవిడ్ సందర్భంలో ప్రతీ పేదవాడికి అన్నం పెట్టిన ఘనత కూడా మన ప్రియతమ ముఖ్యమంత్రి గారిదని తెలియచేసుకుంటున్నాను. సుమారుగా 51,53,240 మంది పేదలకు ఉచితంగా బియ్యం ఇచ్చి కడుపు నిండా అన్నం పెట్టిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి గారిదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మా గిరిజన ప్రాంతంలో ఒక ఊరు వెళ్లాలన్నా, ఒక ప్లేసుకి వెళ్లాలన్నా చాలా దూరం ఉంటుంది. ట్రాన్స్‌పోర్టేషన్ ఉండదు. కమ్యూనికేషన్ ఉండదు. కానీ సచివాలయ వ్యవస్థ ద్వారా ఈరోజు వంద శాతం ప్రభుత్వం ఇచ్చిన పథకాలన్నీ నేరుగా లబ్దిదారులకి అందుతున్నాయని ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. గతంలో పింఛన్లు బ్యాంకుల్లో వేసేవారు. బ్యాంకులకి వెళితే ఒకరోజు సెలవు అంటారు, ఒకరోజు డబ్బు లేదంటారు ఇటువంటివి మా గిరిజన ప్రాంతంలో జరిగేది. కానీ ఈరోజు తెల్లవారుజామునే సుదూర ప్రాంతాలు వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి మ.12.00 గంటల లోపే వంద శాతం పింఛన్లు ఇవ్వగలుగుతున్నారు. గత నెల పింఛన్ల సరఫరాలో మారుమూల ఒడిశాకు దగ్గరలో ఉన్న ముంచింగిపుట్టు మండలానికి జిల్లాలోనే మొదటి స్థానం వచ్చింది. పింఛన్ల సరఫరాలో ఈ వ్యవస్థ ఎంత బాగా పనిచేస్తున్నదో అది చూసిన వాళ్లకే తెలుస్తుంది. దాని ఫలితం అనుభవించిన వాళ్లకే తెలుస్తుంది. కానీ పచ్చపార్టీ వాళ్లకు అభివృద్ధి ఏమీ తెలియదు. గిరిజన ప్రాంతాన్ని గతంలో పట్టించుకోలేదు. గిరిజన ప్రాంతమంటే వాళ్లకు అసూయ. గిరిజనుల్లో ఒక్క మంత్రి లేరు, అభివృద్ధి లేదు. ఆ విధంగా గత ప్రభుత్వం, గత పాలకులు చేశారు. అందుకు మా అన్నగారు ఈరోజు సుమారుగా మా నియోజక వర్గంలో బీటీ రోడ్లు కావచ్చు, సీసీ రోడ్లు కావొచ్చు మొత్తం 514 కిలోమీటర్ల రోడ్లు వేసుకుంటున్నాం. సుమారుగా రూ.226 కోట్లతో ఈ రోడ్లు వేయడం వలన మా ప్రజలందరూ చాలా సంతోషంగా ఫీల్ అవుతున్నారు. ఎక్కడకు వెళ్లినా సరే ఏ గ్రామానికి వెళ్లినా సరే జగనన్న, జగనన్న అంటున్నారు. ప్రభుత్వ పథకాలు ఏవైనా అందలేదంటే ఎందుకు రాలేదని సచివాలయ ఉద్యోగులు అన్నీ తెలుసుకుని ఇంటింటికీ తలుపు కొట్టి మరీ ఏ ప్రభుత్వం చేయలేని పనులు చేస్తున్నారు, అంతకంటే ఇంకేమి కావాలి అని చెబుతున్న సందర్భాలున్నాయి.

అధ్యక్షా, ఇటీవల అరకువ్యాలీ హెడ్‌క్వార్టర్‌లో సుమారు 3400 RoFR పట్టాలు ఇచ్చాము. అక్కడ మాట్లాడమని ఒక చెల్లిని అడిగారు. అమ్మా నీకు పట్టా ఇచ్చాము గదా ఏ విధంగా ఫీల్ అవుతున్నావని అడిగితే గత ప్రభుత్వంలో తిరిగి తిరిగి మా చెప్పులు అరిగిపోయాయి, గానీ ఒక్క పట్టా కూడా ఇవ్వలేదు. కానీ ఈరోజు ఒక్క పైసా ఖర్చు లేకుండా అధికారుల చుట్టూ తిరగకుండా మాకు ఇంటికే వచ్చి పట్టాలిచ్చారని ఆ మహిళ తెలియచేసింది. నేను గతంలో SBI Manager గా పనిచేశాను. అప్పుడు ఈ ఆనందం లేదు. ఆ చెల్లి అట్లా అన్నప్పుడు మీకు తోడు, నీడ జగనన్న ఉన్నారమ్మా మీకేమీ

పరవాలేదు. ఇంటికి వచ్చి అన్ని ఇస్తామని తెలియచేశాను. గిరిజనుల సంక్షేమం గురించి మేడమ్ గారు(గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మరియు డెప్యూటీ చీఫ్ మినిస్టర్) స్టేట్ లెవెల్లో చెప్పేశారు. నేను కేవలం నియోజకవర్గం లెవల్లో చెబుతున్నాను. గిరిజన ప్రాంతంలో మొదట సున్నా వడ్డీ కింద మొదటి ఇన్‌స్టాల్‌మెంటు కింద 38,561 మంది లబ్ధిదారులకి రూ.13,31,46,113/-ల మొత్తాన్ని వారి వారి అకౌంట్లలో నేరుగా జమ చేయడం జరిగింది. ఇంత చేస్తున్న ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక, బుద్ధిలేక, గాలి చేష్టలు చేస్తూ చంద్రబాబు నాయుడు గారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. నేను కొత్తగా ఎన్నికైన సభ్యుడిగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు నాకు అవకాశం ఇవ్వడం వలన ఇక్కడకు వచ్చాను. మేము నేర్చుకుని మా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజల దగ్గర మన్ననలు పొందాలని ఇక్కడకు వచ్చాము. మేము అసెంబ్లీని దేవాలయం లాగా ఫీల్ అయ్యేవాళ్లము. కానీ ఇక్కడకు వచ్చిన తరువాత ప్రతిపక్ష సభ్యుల గొడవ వలన మాకు ఏమీ అర్థం కావడం లేదు. ఏమైనా మాట్లాడాలన్నా ఏమి మాట్లాడాలో వారి అంతరాయాల వలన మరచిపోతున్నాము. వారు చెప్పేవన్నీ సత్యదూరమైన విషయాలే. గత అసెంబ్లీ సమావేశాల్లో అరకులో ఒక అమ్మాయిని రేప్ చేశారని చంద్రబాబు నాయుడు గారు ఈ సభలో చెప్పారు. నేను వెంటనే ఖండించాను. కుటుంబ గొడవల వలన ఒక వ్యక్తి యొక్క ఇద్దరు భార్యలు గొడవపడటం వలన ఒకామె కింద పడిపోయి చనిపోయింది. దాని గురించి అరకువ్యాలీలో రేప్ జరిగిందని ఆయన చెప్పారు. ఇది చాలా సత్యదూరమైన విషయం. ఒక గిరిజన మహిళను ఆ విధంగా ఆయన అనవచ్చా? ఇదెంత దురదృష్టకరము. మాట్లాడితే ఆయన సత్యదూరమైన విషయాలు చెబుతున్నారు. గిరిజన ప్రాంతమంటే గిట్టదు. గిరిజనులంటే ఇష్టము లేదు. గిరిజనులుగా ఎవరైనా పుడతారా, వారికి శుచీ, శుభ్రత ఉండదు, వాళ్లకు జబ్బులు వస్తాయి అని చంద్రబాబు నాయుడు గారు అన్నారు. వారికి జబ్బులు వస్తున్నాయంటే దానికి కారణం ఆయనే. గత పాలకులు, గత ప్రభుత్వంలో తప్ప ఇప్పుడు జబ్బులు లేవు, మరణాలు లేవు, అందరూ హ్యాపీగా ఉన్నారు. ప్రతి దినమూ వాళ్లు జగనన్న గారు రావాలి, జగనన్న గారు కావాలి అని అంటున్నారు.

సా.4.40

చాలా గ్రేట్, నేను రాజకీయాల్లోకి వచ్చి జగనన్నగారి ద్వారా చాలా ఆనందాన్ని అనుభవిస్తున్నాను. మారుమూల ప్రాంతమైనా మా ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేసుకుంటున్నాము. నా నియోజకవర్గం 175 కిలో మీటర్ల పరిధిలో ఉంటుంది. నా నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి ఇల్లు ఇస్తున్నాము. 16,198 ఇళ్లను నా నియోజకవర్గంలో శాంక్షన్ చేయడం జరిగింది. ప్రజలందరు బ్రహ్మాండంగా సంతోషంగా ఆనందంగా జీవిస్తున్నారు. కాబట్టి మన ప్రభుత్వానికి, జగనన్నకి నేను నా గిరిజన ప్రజలంతా చివరి శ్వాస వరకు ఋణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ ఈ అవకాశాన్ని కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI) (పాలకొండ): ధన్యవాదాలు అధ్యక్షా గిరిజన సంక్షేమం గురించి నాకు ఈరోజు మాట్లాడే అవకాశం కల్పించిన మీకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీవైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారికి నమస్కారాలను తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా గిరిజన సంక్షేమం గురించి మేము ఎన్ని విధాలుగా ఇక్కడ కృతజ్ఞతలను తెలియజేసుకున్నా సరిపోదని తెలియజేసుకుంటున్నాను. ఇదంతా జగనన్న వల్ల సాధ్యమైయ్యిందని తెలియజేస్తూ ఆరోజు జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రజాసంకల్ప యాత్ర ద్వారా రాష్ట్రంలో ఉన్న ఈ కష్టాలన్నింటినీ చూసి, సాధించిన ఫలితమే ఇదని మేము భావిస్తున్నాము. అయితే దాని కంటే ముందు, కన్నీళ్లు కారిస్తే కాదు చెమటచుక్క చిందిస్తేనే చరిత్రను రాయగలమనే మాటకు నిలువెత్తు రూపం జగనన్న, ఆటుపోట్లను తట్టుకుని నిలబడిన విజయకెరటమే జగనన్న. నాటి ప్రజా సంకల్ప యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడింది. నాటి పాదయాత్రలో ప్రజలు పడుతున్న కష్టాలను చూసి, ప్రజలకు ఇచ్చిన నాటి హామీలను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన మరుక్షణమే ప్రజల కోణంలో ఆలోచన చేసి, ఏ వర్గాల ప్రజలు ఏ పథకాలను కోరుకున్నారో, ఆయా పథకాలకు రూపకల్పన చేసి, ప్రజాభీష్టం మేరకు ప్రతి అడుగు సంక్షేమం కోసం ముందుకేస్తూ ఆంధ్రరాష్ట్ర ప్రగతికి అనుక్షణం తపిస్తూ భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో తొలిసారిగా సంక్షేమ పథకాలను కేలండర్ ద్వారా విడుదల చేసి, చీకట్లను చీల్చే వెలుగు కిరణమై గడువిచ్చిన తేదీకే ఇంటి తలుపుతట్టి ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలను అందించిన ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం, ఏకైక నాయకుడు మన జగన్‌మోహన్‌రెడ్డిగారని తెలియజేసుకుంటున్నాను.

కరోనా సంక్షోభంతో ప్రపంచంలో అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికి రోడ్డున పడ్డాయి. కరోనా మనిషికీ మనిషికీ దూరాన్ని పెంచింది. కరోనా కష్టాలతో తల్లడిల్లుతున్న పేద ప్రజలకు జగనన్న పథకాలు చేరువైయ్యాయి. కొండంత అండగా నిలిచాయి. ఈ ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రజలను ఆదుకుంటుందనే భరోసాను ప్రజల మాటల్లో విన్నాను. మొన్ననే జగనన్న ఆదేశాల మేరకు ప్రజా సంకల్ప యాత్ర మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, నేను ప్రజల మధ్యకు సగర్వంగా వెళ్లగలిగానని తెలియజేస్తున్నాను. ఆ సందర్భంగా ప్రజలందరు జగనన్నని కృతజ్ఞతలతో దీవించారని తెలియజేస్తున్నాను. ఎందుకంటే కరోనా సమయంలో కష్టం తెలియకుండా జగనన్న మాకు అండగా నిలిచాడని జగనన్నకి తమరి ద్వారా తెలియజేయమని మహిళలందరూ హారతులు పట్టి తెలియజేశారని తమరి ద్వారా విన్నవిస్తున్నాను. ఈ సందర్భంగా మా ఆదివాసి గిరిజన ప్రాంతాల్లో పూర్తిగా లబ్ధి చేకూరిందని తెలియజేసుకుంటున్నాను. ఈ కరోనా కష్ట కాలంలో పేద కుటుంబం ఆనందంగా ఉందంటే కారణం జగనన్న ప్రభుత్వమేనని ఒక పేద మహిళ అన్నప్పుడు ఒక ప్రజాప్రతినిధిగా నా జీవితం ధన్యమైందని అనిపించింది. గత ప్రభుత్వాల్లో అనేక అన్యాయాలకు మా గిరిజన సమాజం, అన్ని వర్గాల ప్రజలు, పూర్తిగా అన్యాయమైపోయారు. కానీ ఇప్పుడు అన్ని సంక్షేమ పథకాలు అభివృద్ధి విషయంలో తిరుగులేని చరిత్రను జగనన్నగారు మనకు అందించారని మేము చాలా గర్వంగా చెప్పుకుంటున్నాము.

గిరిజన సంక్షేమం కోసం, ఈ ప్రభుత్వంలో మాకు అన్ని విధాలుగా విద్యా వైద్యం అందని ద్రాక్షగా ఉంటున్నప్పుడు, విద్యా వ్యవస్థను పూర్తిగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేయడం ద్వారా ఈరోజు డ్రాపవుట్స్‌ని అరికట్టగలుగుతున్నాము. జగనన్న గోరుముద్దలు, అమ్మఒడి పథకం, జగనన్న దీవెన, వసతి దీవెన, విద్యా దీవెన, ఉచిత కానుకలు, అవన్నీ కూడా పిల్లల్లో చదువుకోవాలనే ఆసక్తి, తల్లిదండ్రుల్లో ధైర్యం, జగనన్న ఎంతవరకైనా చదివిస్తాడు, వారికి చదువును ఒక ఆస్తిగా ఇస్తాడనే నమ్మకం కలిగి, డ్రాపవుట్స్ లేకుండా, కరోనా కష్టకాలం లేకుండా ఉంటే స్కూల్స్ అన్నీ కిటకిటలాడుతూ చదువుకునే అవకాశం కలిగేది. అటువంటి అవకాశాన్ని జగన్‌మోహన్‌రెడ్డిగారు ఇచ్చారు. అలాగే వైద్యం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈరోజు మెడికల్ కాలేజీని పాడేరులో ఇవ్వడం, అలాగే అయిదు ఐటీడీఏల్లో కూడా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను సుమారు రూ.50 కోట్లతో మాకు ఇవ్వడం నిజంగా ఒక వరంగా మేము భావిస్తున్నాము. అలాగే అదే ప్రాంతంలో మాకు పీహెచ్‌సీలను కూడా రూ.20కోట్లతో అప్‌గ్రెడేషన్‌కి నిధులు మంజూరు చెయ్యడం, మాకున్న పీహెచ్‌సీలను 50 పడకల ఆసుపత్రులుగా ఆర్ అండ్ బి వారితో సమన్వయం చేసుకుని, వాటిని రెనొవేషన్ చేయడం, అంటే వైద్యం పరంగా ఇంతకుముందు అందని పరిస్థితి ఉండేది, కానీ ఈరోజు మాకు చాలా ధైర్యం వచ్చింది. ఆరోగ్యవంతమైన సమాజంలో బ్రతికే అవకాశం మాకు కలిగిందని తెలియజేస్తున్నాను.

అలాగే వైఎస్ఆర్ చేయూత, ఆసరా పథకాల వల్ల కూడా మా గిరిజన ప్రజల్లో ముఖ్యంగా మహిళలకు చాలా నమ్మకం, అభిమానం మరింత రెట్టింపు అయ్యింది. ఎందుకంటే 2013లో అప్పటి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి ఋణాలను మేము తీరుస్తాము మీరు కట్టొద్దన్నప్పుడు ఆ ఋణభారం అధికమై చంద్రబాబు నాయుడు గారు 2014లో అధికారంలోకి వచ్చి 2017లో ఇచ్చినప్పుడు బ్యాంకుల్లో డ్వాక్రా మహిళా సంఘాలు డీలా పడిపోయాయి. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు జగనన్న వాళ్లందరికీ విడతల వారీగా రూ.75 వేలను ఇవ్వడం, అలాగే చేయూత పథకం ద్వారా 45 నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అక్కచెల్లెమ్మలకు రూ.18,500 లను నేరుగా వారి అకౌంటులో జమ చేయడం, అన్ని పథకాల్లో కూడా మహిళలకు ప్రాధాన్యతనిచ్చి వారి ద్వారా కుటుంబాలకు వెలుగునింపే కార్యక్రమాలను చేయడం వల్ల మా ఆదివాసీల్లో చైతన్యం ఎక్కువైయ్యిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అదే విధంగా కొండపోడు పట్టాలు, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఇంతకు ముందు మాకు రాని పరిస్థితులు ఉండేవి. ఏ తుపాను వచ్చినా, ఏ ఇబ్బందులు వచ్చినా, ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, మాకు ఒక్క రూపాయి కూడా అకౌంటులో జమ అయ్యే పరిస్థితి లేదు. అటువంటి పరిస్థితుల్లో ఈరోజు జగనన్న ఎక్కడా చరిత్రలో లేని విధంగా ఈ 18 నెలల కాలంలో, రాష్ట్ర అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి అనేక పథకాలను రూపొందించి, ప్రతి నెల ఒక కొత్త పథకంతో ముఖ్యంగా మహిళలు, అక్కచెల్లెమ్మల పేరున డబ్బులను జమచేస్తూ, కొండపోడు పట్టాల విషయంలో భారతదేశ చరిత్రలో ఎక్కడా కనీవినీఎరుగని రీతిలో మాకు అందజేయడం పట్ల, నిజంగా మా గిరిజన సమాజమంతా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారికి హృదయపూర్వక నమస్కారాలను తెలియజేసుకుంటుంది. భారతదేశంలో ఏ

రాష్ట్రంలో తలపెట్టని విధంగా గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం. ఏళ్ల తరబడి భూమిని సాగు చేసుకుంటున్నప్పటికీ భూహక్కు పత్రాలు లేనందున ప్రభుత్వం నుండి ఎటువంటి సహాయము, రాయితీ పరిహారాలు పొందలేని దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్న మా గిరిజనులకు నేనున్నాను అని గాంధీ జయంతి రోజున ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు, డికెటి పట్టాలను అందజేయడం జరిగింది. ఆరోజు తమరు కూడా ఆ కార్యక్రమానికి హాజరయ్యారు అధ్యక్షా ఆ సందర్భంలో మహిళల ఆనందాన్ని మీరు కళ్లారా చూశారు.

సా.4.50

మహిళల చైతన్యానికి జగనన్న మీద ఉన్న అభిమానంతో జగనన్నకు కృతజ్ఞతలు చెప్పేందుకు స్వచ్ఛందంగా మహిళలు స్టేజి మీదకు ఆనాడు రావడాన్ని మీరు ప్రత్యక్షంగా చూశారు. ఇంతటి అవకాశాన్ని మాకిచ్చి మహిళా సాధికారత అంటే కేవలం మాటలే కాదు చేసి చూపించాలనే విధంగా ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదరించి, గిరిజన మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది. అందులో భాగంగా మంత్రి వర్గ కూర్పులో ఉప ముఖ్యమంత్రి స్థానాన్ని కూడా గిరిజన మహిళకు కల్పించడంతో మంత్రివర్గంలో గిరిజనులకు సముచిత స్థానం దక్కేలాగా చూడటం జరిగింది. గిరిజన సలహా మండలి ఏర్పాటుకు కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు తోడ్పాటునందించడం జరిగింది. దానితో పాటు ఎస్సీ, ఎస్టీ కమీషన్ కూడా వేరుగా ఉండాలనే ఆలోచనచేసి గొప్ప మనసుతో జగనన్న గారు ఆరోజున సభలో ప్రవేశపెడితే ప్రతిపక్షపార్టీ దాన్ని అడ్డుకోవడం జరిగింది. అంటే అడుగడుగున గత ప్రభుత్వం గిరిజన సంక్షేమాన్ని, అభ్యున్నతిని అడ్డుకోవడం జరిగింది. గిరిజనుల పట్ల కక్షపూరితంగా గత ప్రభుత్వం వ్యవహరించింది. గత ప్రభుత్వ హయాంలో మేము పడిన వేదన అంతా నేడు జగనన్న ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతికాలంలోనే పటాపంచలైంది. మేము నేడు చాలా ధైర్యంగా, సగౌరవంగా, గర్వంగా చెప్పుకునే అవకాశం కల్గింది. గిరిజనులకు పెద్ద దిక్కు దొరికిందని మేమంతా భావిస్తున్నాం. గిరిజన సమాజం అంతటికీ ఎంతో నమ్మకం జగనన్న ప్రభుత్వం పైన ఉంది. గిరిజన సమాజం అంతా చాలా సంతోషంగా ఉందని తెలియజేసుకుంటున్నాను. గిరిజనుల్లో మనోధైర్యం నింపిన ప్రభుత్వం ఏదైనా భారతదేశంలో ఉందంటే అది మన ప్రభుత్వమే, జగనన్న ప్రభుత్వమేనని గర్వంగా చెప్పుకోవచ్చు. గతంలో చరిత్ర చూశాం. ఎంతో మంది గొప్ప వాళ్లు కూడా మహిళ గురించి ఆలోచన చేయడం, మహిళల గురించి వ్రాయడం మనం విన్నాం కానీ నేడు జగనన్న ప్రభుత్వంలో మేము ప్రత్యక్షంగా చూస్తున్నాం. "I measure the progress of a community by the degree of progress which women have achieved." "మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నా సమాజపు పురోగతిని కొలుస్తాను" అని ఆనాడు డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు చెప్పారు. అలాగే ఈరోజు పాలకులు ఎలా ఉండాలో అనేది జగనన్నను చూసిన తరవాత తెలిసింది. పాలకులు ఎలా ఉండాలంటే సహృదయంతో మంచి చేయాలనే తపన, ఈ సమాజానికి ఏమి చేస్తే బాగుంటుందనే విధంగా ఆలోచించి, గుర్తించి

దాన్ని నూటికి నూరు శాతం అమలుచేయాలని అనుకోవడం ఎవరికి సాధ్యం అవుతుంది, అది మనసున్న మనిషికే సాధ్యమవుతుంది, ఆ మనిషి ఎవరో కాదు, ఒకే ఒక వ్యక్తి గౌరవనీయులు మన ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే అన్నింటిలో గౌరవ ముఖ్యమంత్రి గారు మహిళలకు సమాజంలో సముచిత స్థానం ఇచ్చి ఇంత గౌరవప్రదంగా చూడబడుతున్నామంటే అందుకు కారణం జగనన్న పెట్టిన పార్టీ, వై.ఎస్.ఆర్. సి.పి. ద్వారానే అని గర్వంగా చెప్పుకోవాల్సిన అవసరం ఉంది. మేము శాసనసభకు రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికకావడం, ఈ స్థానంలో నిలబడటం జరిగింది. తద్వారా ఎంతో గౌరవాన్ని పొందుతున్నాం.

అధ్యక్షా, ఒక మహిళ సమాజంలో ఎంతో ఉన్నతంగా ఎదగాలంటే అందరి సహాయ సహకారాలు, సహృదయత, రక్షణ వంటివన్నీ ఉంటేనే అది సాధ్యపడుతుంది. తద్వారా మహిళలు సమాజంలో మరింత గౌరవం పొందే అవకాశం పుష్కలంగా ఉంటుంది. నేడు మహిళా సాధికారత వంటి అన్ని అంశాల్లో మహిళలు ముందున్నారు. జగనన్న ఇచ్చే భరోసాతో మాత్రమే అది సాధ్యపడుతోంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెలుగు రేఖ కనిపిస్తోంది. జగనన్న ఒక మాట చెప్పాడంటే అది చేసి చూపిస్తాడనే మాట నేడు పబ్లిక్‌లో ఉంది. పల్లె, పట్టణాల్లో కూడా అదే మాట వినిపిస్తుంది.

అధ్యక్షా, గ్రామ వాలంటీరు వ్యవస్థ ఏర్పాటు వల్ల మా గిరిజన ప్రాంతాల్లో ఎంతో ప్రయోజనం కల్గుతోంది. చాలా మేలు జరుగుతోంది. ముఖ్యంగా గ్రామ వాలంటీర్లతో పాటు గ్రామ సచివాలయ ఉద్యోగులు చేస్తోన్న సేవలు చెప్పనలవికావు. గ్రామ సచివాలయ ఉద్యోగులు చాలా పారదర్శకతతో పనులు చేస్తున్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లోని ఒక గిరిజన గ్రామమైన కిల్లాడ అనే గ్రామం ఉంది. ఆ గ్రామంలో కేవలం 40 ఇండ్లే ఉన్నాయి. కానీ అక్కడ 23 మంది సచివాలయ ఉద్యోగులుగా ఎంపిక కావడం జరిగింది. అంటే చరిత్రలో ఎప్పుడు కూడా అంత పెద్ద సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేయలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల ఉద్యోగాలు కల్పించడం ప్రభుత్వానికి ఒక ఎత్తైతే, గిరిజన ప్రాంతాల్లో ఎప్పటినుంచో లేని ఉద్యోగ కల్పనకు దూరంగా ఉన్న యువత ఉండేది. గ్రామ వాలంటీరు, గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా అనేక మంది గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయి. ప్రస్తుత పోటీ ప్రపంచంలో గిరిజనులకు ఉద్యోగాలు కల్పించబడలేదు. కానీ జగనన్న ప్రభుత్వం ఇచ్చిన అవకాశాల ద్వారా అది సాధ్యపడింది. ఒక చిన్న గిరిజన గ్రామంలోనే 23 మంది గ్రామ సచివాలయ ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది. పారదర్శకంగా పార్టీలు, కులాలు, మతాలు, జెండాలు చూడకుండా, అవినీతి అక్రమాలకు తావు లేకుండా ఉద్యోగాల ఎంపిక జరిగింది. అలాగే మరో గిరిజన గ్రామమైన రూపై అనే గిరిజన గ్రామం మా ఏజెన్సీ ప్రాంతంలో ఉంది. ఆ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడికి సంబంధించిన ముగ్గురు ఆడపిల్లలు సచివాలయ ఉద్యోగులుగా ఒకేసారి ఎంపిక కావడం జరిగింది. మన ప్రభుత్వ పారదర్శక పాలనకు దాన్ని ఉదాహరణగా చెప్పుకోవాలి.

అధ్యక్షా, గతంలో ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్, రేషన్ తీసుకోలేక చాలా కుటుంబాలు ఇబ్బందులు పడేవి. మన ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి రేషన్‌ను ఇంటింటికి తీసుకువెళ్లి గ్రామ వాలంటీర్లు పంపిణీ చేస్తున్నారు. రేషన్ పంపిణీలో కూడా గత ప్రభుత్వం మోసపూరితంగా వ్యవహరించింది. బయోమెట్రిక్ ద్వారా రేషన్ పంపిణీ గత ప్రభుత్వ హయాంలో జరిగింది. వేలి ముద్రలు పడకపోతే అందవలసిన రేషన్‌లో కోత విధించేవారు. కోత విధించిన రేషన్ తరవాత మాసంలో అందే రేషన్‌తో పాటు కలిపి ఇవ్వకపోవడం కూడా గత ప్రభుత్వ హయాంలో చూశాం. ఆ విధంగా మా గిరిజన ప్రాంతాల్లో టన్నుల కొద్ది రేషన్ బియ్యం కూడా పక్కదోవ పట్టిన ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. గిరిజన ప్రాంతాల్లోనే కాకుండా రాష్ట్రం అంతటా అదే పరిస్థితి ఆనాటిది. నేడు అటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజల ఇంటివద్దకే రేషన్ వెళ్తున్నప్పుడు దాన్ని ప్రశ్నించే అర్హత, హక్కు తెలుగుదేశం పార్టీ నాయకులకు లేదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, కొంత మంది తెలుగుదేశం పార్టీ నాయకులు సరైన విజన్ లేకుండా హీరోయిజాన్ని ప్రదర్శిస్తున్నారు. కానీ మా నాయకుడు విజన్ ఉన్న నాయకుడు, వాస్తవికత ఉన్న నాయకుడు. మా గిరిజన ప్రాంతాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని సుప్రీమ్ లీడర్‌గా కూడా పబ్లిక్ పిలుస్తోంది. నిజంగా మాకు గర్వంగా ఉంది. అలాంటి నాయకుడి దగ్గర మేం పనిచేయడమనేది పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాం. ఆయన ముఖ్యమంత్రిగా ఉంటున్న కాలంలో వారు మేనిఫెస్టోలో చేర్చిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో మేము ఎమ్మెల్యేలుగా భాగస్వామ్యులైనందుకు గర్వంగానే ఉంది. ఆ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు నేరుగా ప్రజలకు అందుతున్నాయంటే నిజంగా మా జన్మ ధన్యమైంది. అటువంటి నాయకుడు ఎప్పుడు కూడా ముఖ్యమంత్రి స్థానంలోనే ఉండాలి, ఆయన ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం కొనసాగి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధికి, సంక్షేమాభివృద్ధికి మరింతగా పాటుపడాలని, అందులో మేము కూడా భాగస్వామ్యులుగా ఉండాలని తద్వారా ప్రతి ఒక్కరూ లబ్ధిపొందాలని ఈ సందర్భంగా తెలియజేసుకుంటూ నాకిచ్చిన ఈ అవకాశానికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే ఇంతటి వ్యక్తిత్వం గల మనిషికి జన్మనిచ్చిన గౌరవనీయురాలు, మా వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలైన శ్రీమతి వై.ఎస్. విజయమ్మ గారికి కూడా మేము హృదయపూర్వక నమస్కారాలు తెలియజేసుకుంటూ, నాకీ అవకాశం ఇచ్చిన మీఅందరికీ కూడా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, let us take up Supplementary Estimates of Expenditure for 2020-21. I shall now request the Minister for Finance to move the motion.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE AND PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.18791,52,69,000/- for further expenditure from 1st April, 2020 to 25th November, 2020 in the financial year

2020-21 as per the Heads of Demands shown in the Notice dated 3rd December, 2020."

MR.SPEAKER: Motion moved. Now, the question is:

"That the Government be granted a sum not exceeding Rs.18791,52,69,000/- for further expenditure from 1st April, 2020 to 25th November, 2020 in the financial year 2020-21 as per the Heads of Demands shown in the Notice dated 3rd December, 2020."

(PAUSE)

The motion was adopted and the first batch of Supplementary Estimates of Expenditure from 1st April, 2020 to 25th November, 2020 in the financial year 2020-21 was granted.

(గౌరవ సభాపతి గారు గౌరవ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ చప్పట్లు కొట్టండయ్యా, మీకు జీతాలు అక్కర్లేదా అని అనసాగారు. అదే సందర్భంలో గౌరవ సభ్యులు బల్లలు చరిచారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): భాగ్యలక్ష్మి గారూ ....

సా.5.00

శ్రీమతి కొట్టగుల్లి భాగ్యలక్ష్మి (SMT. KOTTAGULLI BHAGYA LAKSHMI) (పాడేరు): అధ్యక్షా, షెడ్యూల్డు తెగల సంక్షేమం గురించి ఈ నాటి సభలో నాకు మాట్లాడే భాగ్యం కల్పించినందుకు ముందుగా తమకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి కూడా ఈ సందర్భంగా తమ ద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గిరిజనుల పక్షపాతిగా ఉన్నారు. మా గిరిజనులందరి తరఫున ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే ఇంతకు మునుపెన్నడూ లేని విధంగా గిరిజనుల సంక్షేమ, అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారు. గిరిజనులకు అండగా నిలుస్తున్న ఏకైక నాయకులు జగన్మోహన్ రెడ్డి గారు. దివంగత ముఖ్యమంత్రి శ్రీవైఎస్ రాజశేఖరరెడ్డి గారు గిరిజనులలో ఒక గొప్ప స్థానాన్ని సంపాదించుకున్న నాయకుడు. రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అంటే రాజశేఖరరెడ్డి గారు గుర్తుకు వస్తారు. ఆరోగ్య శ్రీ అంటే రాజశేఖరరెడ్డి గారు గుర్తుకు వస్తారు. 2006వ సంవత్సరంలో రాజశేఖరరెడ్డి గారి పరిపాలనా కాలంలో అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు వ్యవసాయం చేసుకునే నిరుపేద గిరిజనులకు భూ హక్కులు కల్పించినటువంటి గొప్ప నాయకుడు శ్రీ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు. తండ్రి బాటలో నడుస్తూ గౌరవ ముఖ్యమంత్రి గిరిజనులకు సంక్షేమ, అభివృద్ధిపరంగా అండగా నిలుస్తున్నారు. అక్టోబరు నెల రెండవ తేదీ గాంధీ జయంతి రోజున పాడేరులో మెడికల్ కళాశాల ఏర్పాటు, ఇళ్ల పట్టాల పంపిణీ వంటి కార్యక్రమాలను ఇనాగురేట్ చేయడం జరిగింది. ఆరోగ్యపరంగా శాశ్వత పరిష్కారం చూపిస్తూ మెడికల్ కళాశాలను మా ప్రాంతానికి తీసుకువచ్చారు. మలేరియా, డెంగ్యూ జరాల బారిన పడుతున్న గిరిజనులను ఆదుకోవాలని, శాశ్వత పరిష్కారం

కనుగొనాలనే సంకల్పంతో మెడికల్ కళాశాలను తీసుకువచ్చారు. ఐటీడీఏ పరిధిలో ఒక వైద్య కళాశాల ఉండాలని ఇచ్చిన మాటను తూ.చా. తప్పకుండా విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంత 11 మండలాలకు సంబంధించిన ప్రజలందరకూ ఉపయోగపడే విధంగా వైద్య కళాశాలను స్థాపించడం ఒక చరిత్ర. సువర్ణ అధ్యాయంగా చరిత్రలో లిఖించవచ్చు. గిరిజన ప్రాంతంలో ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు కొన్ని మెజర్స్ తీసుకుని రక్షించడాన్ని చూశాము కానీ ఈ రోజు అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన డాక్టర్లు ఉండే విధంగా ఒక వైద్య కళాశాలనే స్థాపించడం ద్వారా మెరుగైన వైద్యం అందించడానికి సమీప గిరిజనులకు మెరుగైన వైద్య సదుపాయం కల్పిస్తూ వైద్యకళాశాలను మంజూరు చేయడం సంతోషించదగిన విషయం. మా గిరిజన ప్రాంతం కురుపాంలో ఒక ఇంజనీరింగ్ కళాశాల, సాలూరులో ట్రైబల్ యూనివర్సిటీ మంజూరు చేస్తున్నందుకు చాలా గర్వంగా మా గిరిజనులందరం భావిస్తున్నాం. ప్రతి ఒక్క గిరిజన విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో ముందుకు వచ్చింది ఈ ప్రభుత్వం. మధ్యప్రదేశ్‌లో అమర్ కంటక్ అనే ఇందిరాగాంధీ ట్రైబల్ యూనివర్సిటీ ఉంది, ఆ తరువాత మన రాష్ట్రం సాలూరులో ఉంది. అందుకు మా గిరిజనులంతా సంతోషంగా ఉన్నారు. గిరిజనుల సంస్కృతీ సంప్రదాయాలను గౌరవిస్తూ, భావితరాలకు తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమాలను గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకురావడం చాలాచాలా సంతోషం. గత ప్రభుత్వాలు గిరిజనులను ఎలా విస్మరించారో చూశాం. కనీసం ఒక మంత్రి హోదాని కూడా ఇవ్వలేదు. కనీసం గిరిజనుల సమస్యలు చెప్పుకునేందుకు ట్రైబల్ అడ్వయిజరీ బోర్డును కూడా ఏర్పాటు చేయలేదు. కానీ ఈ రోజు జగన్మోహన్ రెడ్డి గారు గిరిజన మహిళను ఉపముఖ్యమంత్రిని చేశారు. ఆ ఘనత కూడా ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. సబ్‌ప్లాన్ ద్వారా నిధులు కేటాయిస్తూ ఆదుకుంటున్నారు. విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న లక్షల కోట్లు విలువ కలిగిన బాక్సైట్ నిక్షేపాలను దోచుకోవడానికి అనేక మల్టీ నేషనల్ కంపెనీలతో టైఅప్ అయిన గత కొన్ని ప్రభుత్వాలు అవి ఏ ప్రభుత్వాలో అన్నది అందరికీ తెలుసు అధ్యక్షా. గిరిజనుల మనోభావాలతో ఆడుకుంటూ, గిరిజనుల మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చే ప్రయత్నం గత ప్రభుత్వాలు చేశాయి. ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు గిరిజనుల మనోగతాలను గుర్తెరిగిన వ్యక్తిగా చింతపల్లి మహా సభలో మాట్లాడుతూ నేను అధికారంలోకి వచ్చిన తరువాత జీఓ నంబరు. 97 ను రద్దు చేస్తాను అని మాటిచ్చి ఇచ్చిన మాట మేరకు ఆ జీఓను రద్దు చేసిన మహానీయుడు. నామినేటెడ్ పదవులు, పనులలో యాభై శాతం రిజర్వేషన్ మా గిరిజనులకు కల్పించారు. మా గిరిజనులకు సంబంధించి నూరు శాతం ఉపాధి కొరకు ఉద్దేశించిన జీఓ నం. 03 ను సవాలు చేస్తూ సుప్రీమ్ కోర్టులో దాఖలు పరచబడిన వ్యాజ్యంపై తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకచోట చేరి సాధ్యాసాధ్యాలపై చర్చించుకొని దానిపై రెవ్యూ పిటీషన్ వేసి జీఓ నంబరు 03 అమలు చేసేందుకు చర్యలు తీసుకున్న విషయాన్ని ఈ సభాదృష్టికి తీసుకువస్తున్నాను. ROFR (Recognition of Forest Rights) పట్టాలకు సంబంధించి దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు ఆనాడు 2006 సం.లో అటవీ హక్కుల చట్టాన్ని తీసుకువస్తే వారి తనయుడు జగన్మోహన్‌రెడ్డి గారు రాష్ట్ర చరిత్ర లోనే ఎన్నడూ కనీవినీ ఎరుగని విధంగా సుమారు 1.53 లక్షల గిరిజన లబ్ధిదారులకు సుమారు

03 లక్షల ఎకరాల భూమి ఇచ్చి పోడు వ్యవసాయం చేసుకుని జీవనం కొనసాగించుకునేందుకు అటవీ బిడ్డలకు భూమిపై హక్కులు కల్పించారు. అమ్మ ఒడి, వైఎస్ఆర్ చేయూత, నాడు నేడు పేరుతో అనేక సంక్షేమ అభివృద్ధి పనులు చేపడుతోంది ఈ ప్రభుత్వం. అంతే కాదు కార్పోరేట్ విద్య అందించాలని సంకల్పించిన ఈ ప్రభుత్వం పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్యను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోంది. గిరిజన గ్రామాల్లో తెలుగు కూడా రాని వారికి కువీ భాషలో శిక్షణ ఇవ్వడంతో భాషపై పట్టు తీసుకు వస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం విద్య తీసుకువస్తున్నందుకు గిరిజన ప్రాంతాల ప్రజల తరఫున సగర్వంగా తెలియజేసుకునేది ఏమగా This will definitely change the fate of all the tribal people గిరిజన విద్యార్థులు ఇంగ్లీషు మీడియంలో విద్యనభ్యసించేందుకు ఉత్సాహవంతంగా ఉన్నారన్న విషయాన్ని సభదృష్టికి తీసుకువస్తున్నాను. ఈ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటికి గిరిజనుల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు గాను 28,72,557 మందికి దాదాపు రూ.3,878 కోట్లు రూపాయలు నేరుగా లబ్ధిదారుని బ్యాంకు ఖాతాకు చేర్చింది. మా గిరిజనుల అభిప్రాయాలను ఇటువంటి చట్టసభల్లో చెప్పుకునేందుకు అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. డా.బీఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ నిర్మాణ సమయంలో దూరదృష్టి, ముందుచూపుతో ఆలోచన చేసి మాకు ఈ అవకాశం కల్పించారు. చట్టసభలలో వారికి స్థానం కల్పించినప్పుడే గిరిజనులు అభివృద్ధి చెందగలరు, దేశం అభివృద్ధి చెందగలదని వారు ఆశించిన విధంగానే ఆ ఆశయాలకు అనుగుణంగానే మా గిరిజనులకు తోడ్పడుతున్న ముఖ్యమంత్రి గారిని తమ ద్వారా అభినందిస్తున్నాను అభినవ అంబేద్కరుగా జగన్మోహన్‌రెడ్డి గారిని కొలుస్తున్నాం. అడగనిదే అమ్మ అయినా పెట్టదు అంటారు. మేము అడుగకుండానే మా పక్షాన ఇంతగా ఆలోచన చేసి ఉపముఖ్యమంత్రి పదవిని మా గిరిజన మహిళకు కట్టబెట్టి మమ్మల్ని ఈ స్థాయికి తీసుకువచ్చినందుకు వారి రుణాన్ని ఏ విధంగా తీర్చుకోగలం అధ్యక్షా. కేవలం విశ్వసనీయత, విధేయత తప్ప మరే విధంగానూ తీర్చుకోలేము. అందుకు మా జీవితకాలం ఆయనకు రుణపడి ఉంటాం. ఈ అవకాశం ఇచ్చినందుకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జై జగన్, జై ఆదివాసి.

సా.5.10

శ్రీ పినిపె విశ్వరూపు (SRI PINIPE VISWARUPU): అధ్యక్షా, మా ప్రభుత్వం సంక్షేమ ప్రభుత్వం. మా నాయకుడు సంక్షేమ రంగ రారాజు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారు. మా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారి నాయకత్వంలో, ఈ ప్రభుత్వం సంక్షేమంలో భారతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయని ఎన్నో అద్భుతమైన సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మా మానిఫెస్టోలో పేర్కొన్న నవరత్నాల ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్న 84,69,278 మంది షెడ్యూల్డ్ కులాల వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తోందని చెప్పడానికి గర్వంగా ఉంది. సంక్షేమంలో భారతదేశంలోని ఇతర రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ పాలసీని కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రశంసించిన విషయాన్ని ఈ

సభ దృష్టికి తీసుకొస్తున్నాను. నేషనల్ ఎస్సీ కమిషన్ నేరుగా ఫోన్ ద్వారా ఈ ప్రభుత్వాన్ని అభినందించిందని, భారతదేశంలోనే ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగులను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయడానికి ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడిగారి నాయకత్వంలో విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ ఇండస్ట్రియల్ పాలసీని మెచ్చుకుందని భారతదేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూస్తోందన్న విషయాన్ని మీద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, ఈ ఇండస్ట్రియల్ పాలసీని దివంగత నేత ప్రియతమ నాయకులు డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ప్రారంభిస్తే, ప్రస్తుత ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మరింత మెరుగులు దిద్ది ఎస్సీ యువజన పారిశ్రామిక వేత్తలకు సబ్సిడీని రూ.1కోటి పెంచిన విషయాన్ని ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అధ్యక్షా, సంక్షేమానికి పెట్టింది పేరు దివంగత నేత ప్రియతమ నాయకులు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు. సంక్షేమ రంగంలో డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు రెండు అడుగులు వేస్తే మా గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారు నాలుగు అడుగులు ముందుకేసి ఈ రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల వరద పారిస్తున్నారు.

అధ్యక్షా, ఈ రాష్ట్రంలో తుపాన్లు వచ్చినా, వరదలు వచ్చినా, కరోనా కల్లోలం సృష్టిస్తున్నా, ఆర్థిక రంగం కుదేలైనా సంక్షేమ రంగం మాత్రం గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిగారు మానిఫెస్టోలో చెప్పిన ప్రకారం సంక్షేమ నవరత్నాలు మాత్రం అప్రతిహతంగా కొనసాగుతూనే ఉన్నాయి.

గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు ఎస్సీల పక్షపాతి. అధ్యక్షా, రాష్ట్ర జనాభాలో ఎస్సీల జనాభా 84,69,278 మంది. కానీ అధ్యక్షా, జనాభా కన్నా లబ్ధిదారులు అంటే 1,03,45,532 మందికి రూ.13,251.41కోట్లతో వివిధ పథకాల ద్వారా ఎస్సీ లబ్ధిదారులకు వారి జీవితాలలో వెలుగులు నింపే అవకాశం గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిగారి నాయకత్వంలో ఇవ్వడం మా అదృష్టంగా భావిస్తున్నాము. 86 లక్షల జనాభా ఉన్న ఎస్సీల్లో కోటి పైచిలుకు లబ్ధిదారులు వస్తున్నారు. ఒక్కో కుటుంబానికి రెండు లేదా మూడు పథకాలు వచ్చిన ఘనత ఈ ప్రభుత్వానిది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అదేవిధంగా ఇందాక గౌరవ బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ గారిని అడిగాను. మా జనాభా 87లక్షల చిల్లర అయితే కోటి చిల్లర పథకాలు వస్తున్నాయంటే ఆయన కూడా చెప్పారు, ఏమనంటే వాళ్ల జనాభా కూడా 2.22కోట్లు అయితే వాళ్ల

పథకాలు కూడా 2.50కోట్లమందికి పథకాలు లభిస్తున్నాయని చెప్పారు. అంటే బహుశా భారతదేశ చరిత్రలో రాష్ట్ర జనాభా కంటే కూడా ఎక్కువ మంది లబ్దిదారులకు అంటే ఒక్కో ఇంటిలో రెండు, మూడు పథకాల ద్వారా ఈ రాష్ట్ర జనాభాను ఆదుకున్న, ఒక మనిషికి రెండు, మూడు పథకాలు, అంటే 45సంవత్సరాలు నిండిన ఒక మహిళకు ఇవాళ చేయూత పథకం వస్తే, అదే మహిళకు ఇద్దరు పిల్లలు ఉంటే అమ్మఒడి ద్వారా రూ.15,000లు వస్తుంది. అదే విధంగా వారి భర్త రైతు అయితే రైతు భరోసా పథకం కూడా వస్తుంది. ఆవిధంగా ఒక్కో కుటుంబంలో రెండు, మూడు పథకాలు వచ్చి జనాభాను మించి సంక్షేమ కార్యక్రమాలను అమలుచేసే ఘనత జగన్మోహన్‌రెడ్డిగారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, అమ్మఒడి పథకం ద్వారా 8,68,233మంది ఎస్సీ లబ్దిదారుల తల్లుల అకౌంట్లలో Direct Benefit Transfer (DBT) ద్వారా రూ.1302.34కోట్లు జమ చేయడం జరుగుతుంది. వైఎస్సార్ చేయూత ద్వారా 5,83,571మందికి రూ.1094.20కోట్లు, సున్నా వడ్డీ ద్వారా 16,24,826 స్వయం సహాయక సంఘాలకు రూ.239.03కోట్లు, వైఎస్సార్ పింఛను కానుక ద్వారా 10,03,679మందికి రూ.3,773.84కోట్లు ప్రయోజనం చేకూరుతుందని గర్వంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా వైఎస్సార్ రైతు భరోసా ద్వారా 5,33,774మంది ఎస్సీ లబ్ధిదారులకు రూ.1187.50కోట్లు, అదేవిధంగా మత్స్యకార భరోసా ద్వారా 439ఎస్సీ మత్స్యకారులకు రూ.0.44కోట్లు, జగనన్న వసతి దీవెన ద్వారా 3,36,964మంది ఎస్సీ విద్యార్థులకు రూ.265.50కోట్లు, జగనన్న విద్యా దీవెన ద్వారా ఎస్సీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ 3,77,270మందికి రూ.743.35కోట్లు, విదేశీ విద్యా దీవెన ద్వారా 162మందికి రూ.10.18కోట్లు, వైఎస్సార్ వాహన మిత్ర (ఆటో కలిగిన ఎస్సీ యజమానులకు) 64,091మందికి రూ.119.48కోట్లు, లా నేస్తం (లా డిగ్రీ చదివిన ఎస్సీ విద్యార్థులకు) 372మందికి రూ.1.67కోట్లు, వైఎస్సార్ నేతన్న హస్తం (ఎస్సీ చేనేత కార్మికుల కొరకు)837మందికి రూ.4.05కోట్లు, MSME Re-Start (సూక్ష్మ, చిన్న, మధ్యతరగతి ఎంటర్‌ప్రైజెస్) ద్వారా 4,093మందికి రూ.237.36కోట్లు, జగనన్న చేదోడు (ఎస్సీ దర్జీలకు) ద్వారా 21,641మందికి రూ.21.64కోట్లు, వైఎస్సార్ ఆసరా ద్వారా 18,79,695మందికి రూ.1360.36కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ (రైతులకు) ద్వారా 85,730మందికి రూ.63.11కోట్లు, ఈవిధంగా Direct Benefit Transfer (DBT) ద్వారా 73,86,377మందికి రూ.10,424.05కోట్లు, దీంట్లో ఏవిధమైన పక్షపాతం లేకుండా, అవినీతికి తావు లేకుండా నేరుగా వాళ్లకు బదిలీ చేయడం జరుగుతుంది.

అదేవిధంగా నాన్ డిబిటిలో, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 1,34,910మందికి రూ.320.98కోట్లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 44,091మందికి రూ.27.56కోట్లు, జగనన్న గోరుముద్ద ద్వారా

5,85,309మందికి రూ.133.56కోట్లు, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా 4,82,560మందికి రూ.298.10కోట్లు, జగనన్న విద్యా కానుక ద్వారా 11,06,240మంది విద్యార్థులకు రూ.169.25కోట్లు, ఇళ్ల స్థలాలు (భూ సేకరణ మరియు భూమి అభివృద్ధి కొరకు) 6,07,046మందికి రూ.1,877.90కోట్లు ఈ విధంగా Non Direct Benefit Transfer (NDBT) ద్వారా 29,60,155మందికి రూ.2,827.36కోట్లు, ఈవిధంగా మొత్తం 1,03,45,532మందికి రూ.13,251.41కోట్లు అవుతుంది. జనాభాను మించి ఈరోజు రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయి.

సా.5.20

అధ్యక్షా, గతానికి నేటికి దృక్పథాల్లో ఉన్న తేడా చూసినట్లయితే, గత ప్రభుత్వ కాలం 2018-19 సంవత్సరంలో 30,835 మంది ఎస్సీ లబ్ధిదారులకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రూ.283.47 కోట్ల సహాయం అందించారు. దానితో పోల్చితే, ప్రస్తుత ప్రభుత్వం వైఎస్సార్ చేయూత పథకం ద్వారానే 2020-21 సంవత్సరంలో 5.55 లక్షల ఎస్సీ మహిళలకు రూ.1,040.83కోట్లతో ప్రయోజనం కల్పించింది. ఈవిధంగా అనేక కార్యక్రమాలు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా SC Corporation, Gurukula Patasalalu, Lidcap (Leather Industries Development Corporation of A.P.Ltd) ద్వారా అనేక కార్యక్రమాలు ఎస్సీల అభ్యున్నతి కోసం జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం చేస్తోంది.

ఎస్సీల లబ్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎస్సీ కార్పోరేషన్ల ద్వారా 2300 మందికి ఒక్కొక్కరికి రూ.5,81,190 విలువ గల వాహనాలు ఇచ్చి, అందులో 60 శాతం సబ్సిడీతో, పది శాతం లబ్ధిదారుని వాటాతో, 30 శాతం బ్యాంకు రుణంతో ఇస్తున్నాం. ఏ పథకంలో పక్షపాతం, అవినీతికి ఆస్కారం లేకుండా, చేసిన ప్రతి సహాయం లబ్ధిదారులు లబ్ధి పొందేవిధంగా ప్రభుత్వం చేస్తుంది.

సాంఘిక సంక్షేమ వసతి గృహాల గురించి మాట్లాడాల్సి వస్తే రాష్ట్రంలో 759 ప్రీమెట్రిక్ వసతి గృహాలు ఉంటే అందులో 469 బాలురకు, 290 బాలికలకు, సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణలో 3 నుంచి 10వ తరగతి చదువుతున్న 77,478 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 308 పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు ఉంటే అందులో 153 గృహాలు బాలురకు, 155 గృహాలు బాలికలకు సాంఘిక సంక్షేమ శాఖ నియంత్రణలో ఉన్నాయి. ఇందులో ఇంటర్మీడియట్ నుంచి పీహెచ్‌డీ వరకు చదువుతున్న 1.03లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూర్చాం.

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ గురించి మాట్లాడాల్సి వస్తే షెడ్యూల్డ్ కులాల కాంపోనెంట్ కింద మొత్తం జనాభాలో ఎస్సీ, ఎస్టీ జనాభా నిష్పత్తి మేరకు ప్రణాళికలందు నిధులను కేటాయిస్తాం. దీని ముఖ్య

ఉద్దేశం షెడ్యూల్డ్ కులాల, ఇతర కులాల అభివృద్ధికి మధ్యన ఉన్న అంతరం తగ్గించడానికి ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ ముఖ్య ఉద్దేశం.

ఈ పథకం అమలు పర్యవేక్షణ కొరకు గౌరవ ముఖ్యమంత్రి అధ్యక్షులుగా ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి రాష్ట్ర కౌన్సిల్‌ను, గౌరవ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షులుగా నోడల్ ఏజెన్సీ, జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా జిల్లా పర్యవేక్షణ కమిటి ఏర్పాటు చేశాం. ఈ పథకం కింద గత 18 నెలల్లో 44 శాఖల ద్వారా రూ.22,197.10 కోట్లు ఖర్చు చేశాం, ఇది ఒక చరిత్ర. గతంలో ఎస్సీ సబ్-ప్లాన్‌కు ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించింది ఎన్నడూ జరగలేదు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చివరి సంవత్సరం 2018-19లో కేవలం రూ.8,903.44 కోట్లు మాత్రమే ఖర్చు పెడితే, మా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే రూ.11,205.40 కోట్లు ఖర్చు పెట్టామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

సంక్షేమ పథకాల అమలులో జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం ఒక చరిత్ర. రాబోయే రోజుల్లో మరెన్నో సంక్షేమ పథకాల వరద ఈ రాష్ట్రంలో పారనుంది. ముఖ్యంగా సాంఘిక సంక్షేమంలో కోటి మంది లబ్దిదారులకు మేలు చేసే అవకాశం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా నాకు ఇచ్చినందుకు జగన్మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

డా. మేరుగు నాగార్జున (DR.MERUGU NAGARJUNA) (వేమూరు): ఎస్సీ సంక్షేమంపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. భారతదేశ రాజకీయ వ్యవస్థలో భారతదేశానికి రాజ్యాంగాన్ని ప్రసాదించిన మహనీయుడు అంబేద్కర్ గారు. సమాజంలో ఉన్న అస్పృశ్యత, అంటరానితనాన్ని ఎదురొడ్డి జీవనం కొనసాగిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీల స్థితిగతులను మెరుగుపరచడానికి రాజ్యాంగంలో అనేక విషయాలు ఆయన పొందుపరిచారు. వాటిని భారతదేశంలో అమలు చేయడానికి అవకాశం వస్తే, దళిత సంక్షేమానికి పెద్దపీట వేసిన పరిస్థితి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తుంది. 2019-20 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ అభ్యున్నతి, సంక్షేమం కోసం రికార్డు స్థాయిలో వ్యయం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు. రాబోయే రోజుల్లో ఇంకా మిన్నగా దళిత సంక్షేమానికి బాటలు వేయాలనే ఆలోచనలతో ముఖ్యమంత్రి గారు ఉన్నారు.

గతంలో ప్రభుత్వాలు ఏమి చేశాయో గౌరవ మంత్రి గారు ఇప్పుడే చెప్పారు. 2018-19 సంవత్సరానికి సంబంధించి ఆనాటి ప్రభుత్వం ఎస్సీలకు రూ.8,903 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే, ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీలపై ప్రత్యేకమైన అభిమానం, ఆదరణ ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు దాదాపు రూ.13,251 కోట్లు దళిత సంక్షేమానికి ఖర్చుచేస్తున్నారంటే ఒక చరిత్ర.

గత ప్రభుత్వం ఎస్సీలకు ఏమి చేశారు, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఒక్కరికైనా లోన్ ఇచ్చారా అని అడుగుతున్నాను. ప్రతిపక్షంలో ఉన్న వారు ఎస్సీలను విడగొట్టాలని చూస్తున్నారన్న విషయాన్ని మాజీ

ముఖ్యమంత్రి గారు తెలుసుకోవాలి. గతంలో ఎస్సీలకు లోన్ మంజూరు కావాలంటే ముగ్గురికో, నలుగురికో ఇచ్చేవారు లేదా జన్మభూమి కమిటీలకు బత్తాలు ఇస్తే మంజూరు చేసేవారు. అటువంటి పరిస్థితులను ఇవాళ ముఖ్యమంత్రి గారు నిర్మూలించారు.

(Hon'ble Deputy Speaker in the Chair)

రాష్ట్రంలో దాదాపు 22 పథకాల్లో 1,03,045,532 మందికి రూ.13,251 కోట్లు పైబడి ఖర్చు చేశారు. ఒక ఇంట్లో ఒక వ్యక్తికి దాదాపు రెండు, మూడు పథకాలు వచ్చే పరిస్థితులు ప్రభుత్వం కల్పిస్తుంది. వేరే ప్రభుత్వాలు ఏమి చేస్తాయంటే దళితులకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన ప్లాన్ బడ్జెట్ పూర్తిగా తగ్గించి, నాన్-ప్లాన్‌ను పెంచి వాడే పరిస్థితులు ఉంటాయి. ఈరోజు ఆ పరిస్థితులు లేవు. జనాభా ప్రాతిపదిక చూడకుండా మిన్నగా ఖర్చు చేస్తున్నారు.

జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల స్థితిగతులను మెరుగుపరచడానికి ముందుగా వారికి రక్షణ కావాలనే ఆలోచనతో రాజ్యాంగబద్ధమైన ఎస్సీ ఎస్టీ కమీషన్‌ను, విడిగా ఎస్సీలకు ఒక కమీషన్‌ను, ఎస్టీలకు ఒక కమీషన్‌ను ఈ చట్టసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే, ప్రతిపక్షం ఏమి చేసిందంటే, ఎస్సీలు ధైర్యంగా బ్రతకడానికి వీలులేకుండా చేయాలని, ఎస్సీ, ఎస్టీ కమీషన్లను విభజిస్తుంటే, దాన్ని అడ్డుకొని గొడవ చేసి 'జై అమరావతి' అని నినాదాలు చేశారు. ఈ రాష్ట్రంలో దళితులు బతకడానికి చంద్రబాబు నాయుడు గారు అవకాశం ఇస్తాడా అని అడుగుతున్నాను. దళితులు, గిరిజనులు అంటే వారికి అంత తేలిక స్వభావం.

ఈ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరవాత దళితుల అభ్యున్నతికి, సామాజికంగా అసౌకర్యం ఉండకూడదని ఎస్సీ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేసి మాల కార్పోరేషన్, మాదిగ కార్పోరేషన్, రెల్లీ ఇతర కులాలకు సంబంధించి కార్పోరేషన్లు ఏర్పాటుచేశారు. రూ.13,000 కోట్లు దళితుల, గిరిజనుల అకౌంట్లలోకి పోతుంటే అంతకన్నా ఏమి కావాలి. లోన్లు ఇస్తే మీ బత్తాలు, కమీషన్ల కోసం గతంలో వాడుకున్నారు. గతంలో ఎస్సీ కార్పోరేషన్లల్లో చాలా అవినీతి జరిగిందని చాలాసార్లు చట్టసభలో మాట్లాడాం. చివరకు చంద్రబాబు నాయుడు గారి కొడుకే ఆడించాడు. డూడూ బసవన్న లాగా ఆయన కూర్చోని.. ఈ విషయంలో ఒకటి రెండు విషయాలు చెప్పాలి.

సా.5.30

2015-2019కి సంబంధించి ఎస్సీ కార్పోరేషన్‌లో ఎంత అవినీతి జరిగిందంటే, 1600 ఇన్నోవా కార్లు కొన్నారు. టెండరు పిలవకుండా నేరుగా Toyota కు వాళ్లకు ఇచ్చారు. దీనికోసం రూ.272కోట్లు ఖర్చు పెట్టారు. అదేగాకుండా DCM Vans ను కూడా మొన్నటివరకు పంచలేదు. వీటికొరకు సుమారు రూ.91,000కోట్లు ఖర్చు చేశారు. వీటికి కూడా టెండర్లు పిలవలేదు. అలాగే 2500 పవర్ ఆటోలు కూడా కొన్నారు. వీటి ధర ఒక్కొక్కటి సుమారుగా రూ.2,00,000లు ఉంటుంది, వీటి కొరకు సుమారు

రూ.51కోట్లు ఖర్చు చేశారు. అదేగాకుండా భూమి కొనుగోలు పథకంలో కూడా అనేక అవకతవకలు జరిగాయి.

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల అకౌంట్లో నేరుగా డబ్బులు పడుతుంటే దానికి ఇంకా మిన్నగా చెయ్యాలనే ఆలోచనతో ముఖ్యమంత్రిగారు ముందుకు వస్తుంటే, రాష్ట్రంలో చంద్రబాబునాయుడుగారు ఏమి చేస్తున్నారో తెలుసా అధ్యక్షా, దళితుల మధ్య మంట పెట్టాలనే ఉద్దేశంతో బయట కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులతో ఒక టీమ్‌ని తయారు చేశారు. ఈరోజు దళితుల సంక్షేమం మా హక్కు, మా బంధుత్వమని చెప్పిన కుటుంబం రాజశేఖరరెడ్డిగారి కుటుంబం. ఆ రాజశేఖరరెడ్డిగారి కుమారుడు జగన్మోహన్‌రెడ్డిగారు దళితులను నెత్తిమీద పెట్టుకొని మోస్తుంటే ఈరోజు చాలా నియోజకవర్గాల్లో మేము గెలిచాం. రెండు నియోజకవర్గాల్లో మాత్రమే మేము ఓడిపోయాం. ఒక ఆయన మాతోనే ఉన్నాడు. మరొక ఆయనతో ఈరోజు అసెంబ్లీలో బంట్రోతు ఉద్యోగం చేయిస్తున్నాడు. ఇక్కడ కూడా అస్పృశ్యత జరుగుతోంది. ఈరోజు అసెంబ్లీలో చంద్రబాబునాయుడుగారి దగ్గర ఉన్న శాసనసభ్యుడితో అస్పృశ్యత, అంటరానితనంతో పని చేయిస్తున్నాడు. మాట్లాడితే మీకు, లేకపోతే అక్కడ వాళ్లకు కాగితాలు, పుస్తకాలు తెచ్చి అందించడం. మా నాయకుడు ఎప్పుడైనా ఇలా చేశాడా? మేము శాసనసభ్యులం అంటే చట్ట సభల్లో ప్రత్యేకంగా అంబేద్కర్‌గారి ఆలోచనా విధానంతో వచ్చిన వాళ్లం. వాళ్ల దగ్గరకి ఎవరినైనా తీసుకెళ్తే ఆ విధంగా పనిచేయిస్తుంటారు. ఇలాంటి వ్యక్తులు ఉన్న సభల్లో, మాకు సంక్షేమాన్ని ఏవిధంగా చంద్రబాబునాయుడుగారు అందించారనేది అందరికీ తెలిసిందే. ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్య మంత్రి అయిన తరవాత ఆరుగురు ఎమ్మెల్యేలను మంత్రులుగా చేసి, ఇద్దరు ఎమ్మెల్యేలను ఉపముఖ్యమంత్రులుగా చేశారు. మహిళా సోదరి ఎమ్మెల్యేకు హోం మినిస్టర్ ఇచ్చారు. నారాయణ స్వామిగారిని ఉపముఖ్యమంత్రిగా చేశారు. వారికి ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్సు శాఖ ఇచ్చారు. ఇదివరకు చదువుకోవాలంటే నాలుకలు కోసే పరిస్థితి ఉండేది. అలాంటి నా సోదరుడు సురేష్‌ను ఎడ్యుకేషన్ మినిస్టర్ ని చేశారు. ఇలాంటి చరిత్ర ఎక్కడైనా ఉందా? సంక్షేమం అంటే జగన్మోహన్‌రెడ్డిగారు చేసి చూపిస్తున్నారు. దళితులకు ఏమి చేశారని బయట పుకార్లు వచ్చాయి. పథకాలన్నీ అందరికీ ఇస్తే మాకే ఇచ్చారని అన్నారు. పథకాలు అందరికీ ఇచ్చారు, 22పథకాలలో ప్రతి పథకం మన ఇంటి తలుపులు తడుతూ ఉంది. ఎక్కడా అవినీతి, ఆశ్రిత పక్షపాతం లేదు. ఇందాక సభ్యులు ధర్మాన ప్రసాదరావుగారు చెప్పారు. అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచిస్తే, మంచి రాజ్యాంగం రచించినా పాలకుడు కరెక్టుగా లేక పోతే ఆ రాజ్యాంగం పనికిరాకుండా పోతుంది, అదేవిధంగా మంచి రాజ్యాంగంలో తప్పులు ఉన్నా మంచి పాలకుడు ఉంటే ఎక్కడైనా ఉన్నత శిఖరాలకు వెళ్లవచ్చని అంబేద్కర్ గారి ఆలోచనా విధానం ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో కనిపిస్తోంది. మా దళిత సభ్యులందరం జగన్మోహన్‌రెడ్డి గారి దగ్గరకు వెళ్లి ఏవైనా మాకు తెలియనివి అడిగితే వారు మాకు చెప్పేవారు. నేను ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్‌గా కూడా పనిచేశాను. దళిత సంక్షేమం కోసం ఆనాడు రాజశేఖర రెడ్డిగారు అనేక విషయాలు చెప్పేవారు. ఈరోజు అంతకన్నా మిన్నగా మేము అడగకుండానే అన్ని కార్యక్రమాలు చేస్తోన్న పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతోంది.

ఈరోజు మా మంత్రిగారు హాస్టల్స్ గురించి చెప్పారు. చంద్రబాబునాయుడుగారి టైంలో హాస్టల్స్ ఎక్కడపడితే అక్కడ మూసేశారు. చదువుకునే పిల్లల హాస్టల్స్ మూసివేసే చరిత్ర వారిది. ఈరోజు ఆ పరిస్థితి లేదు. ఈరోజు ఎడ్యుకేషన్ సిస్టంను బ్రహ్మాండంగా ముందుకు తీసుకువెళుతున్న పరిస్థితి ఉంది. ఈరోజు 22 పథకాల గురించి వివరంగా చెప్పాలనుకున్నాను. ఇప్పటికే మంత్రిగారు వాటిని వివరించారు. వివరంగా చెప్పేందుకు నాకు అవకాశం ఇవ్వలేదు. కానీ ఒకటి, రెండు విషయాలు మీకు చెప్పాలి.

ఈరోజు భూపంపిణీ. ఇళ్ల స్థలాల పంపిణీ ఎవరికి ఉపయోగం? దళితులకు, అణగారిన మా కులాల వారికి ఇళ్లు వస్తే మాకు ఆత్మస్థైర్యం, ఆరోగ్యం, ధైర్యం, భరోసా వస్తుంది. అలాంటి మాకు జగన్మోహన్‌రెడ్డి గారు 30లక్షల ఇళ్లు ఇస్తుంటే, వాళ్లు కిరాయి రౌడీలతో కోర్టుల్లో కేసులు వేయించి మా దళిత సంక్షేమానికి అడ్డుపడలేదా అని అడుగుతున్నాను. ఇళ్లు అనేది ప్రతి ఒక్కరికి కావాలి, ఇప్పటికీ దళితులు కాలువ గట్లపైన, ఇరిగేషన్ గొట్టాల మీద పడుకుంటున్నారు. కొన్ని ఇండ్లకు ద్వారాలు, తలుపులు ఉండవు. అనేక చోట్ల ఇలాంటివి నా కళ్లారా చూశాను. అలాంటిది వాళ్లు ఆపారంటే వాళ్లు దళితులకు, గిరిజనులకు న్యాయం చేసిన వాళ్లా అని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో విద్యను జగన్మోహన్‌రెడ్డి గారు ప్రధాన అంశంగా తీసుకున్నారు. నేను పదవ తరగతి చదువుకునేటప్పుడు నాకు ఇంగ్లీష్ రాదు. టీచర్ నన్ను ఏదైనా ప్రశ్న అడుగుతారేమోనని క్లాస్‌మేట్ పక్కన భయపడి దాక్కునేవాడిని. పిహెచ్‌డి చేసిన తరవాత కూడా ఆ భయం కొనసాగుతూనే ఉంది. కానీ ఈరోజు రాష్ట్రంలో విద్య అనేది ప్రధాన అంశంగా తీసుకున్న జగన్మోహన్‌రెడ్డిగారు ఇంగ్లీషు మీడియంపై ఆలోచన చేశారు. ప్రత్యేకించి అణగారిన కులాలకు, దళిత సంక్షేమానికి, దళితుల అభివృద్ధికోసం ఇంగ్లీషు మీడియాన్ని తీసుకువస్తే వాళ్లు మోకాలు అడ్డుపెట్టారే, అంటే మేము చదువుకోవడానికి అవకాశం లేని పరిస్థితి. అంటే మాకు ఇంగ్లీషు మీడియం విద్య వద్దన్న మాట.

జగన్మోహన్‌రెడ్డిగారి ఆలోచన ఆరు నూరైనా 30లక్షల ఇళ్లపట్టాలు ఈరాష్ట్రంలో ఇచ్చి తీరుతారు. అట్లాగే ఇంగ్లీషు మీడియం విద్యను కూడా రాష్ట్రంలో ప్రవేశపెట్టి తీరుతారని, చంద్రబాబునాయుడుగారిని గమనించమని కోరుతున్నాను. ఈరోజు రాష్ట్రంలో ఒకటి కాదు, సంక్షేమం ఒక ప్రక్క పోతుంటే, మా రక్షణ కూడా, చాలా చోట్ల దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ఎస్సీల్లో కొంత మంది కిరాయి రౌడీలను పెట్టి మా నాయకుడి మీదకు పంపిస్తున్నారు. ఎక్కడ ఏది జరిగినా దళితుల మీద దాడులు అంటారు. చంద్రబాబునాయుడుగారి టైంలో సామాజికంగా దాడులు జరిగాయి. ఈరోజు అట్రాసిటి జరగలేదని అనడం లేదు. మూడు, నాలుగు చోట్ల జరిగిన మాట వాస్తవమే. పర్సనల్‌గా ఒక వ్యక్తికి సంబంధించి జరిగింది. సామాజికంగా ఎక్కడా జరగలేదు. కానీ ఈ రాష్ట్ర ముఖ్య మంత్రిగా జగన్మోహన్‌రెడ్డిగారు ఇన్సిడెంట్ జరిగిన వెంటనే పత్రికా ముఖంగా వచ్చి ఎక్కడన్నా ఎస్సీల మీద దాడులు చేస్తే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోమని చెప్పడం ఈరాష్ట్రంలోనే కాదు ఈ దేశంలోనే లేరు అటువంటి ముఖ్యమంత్రి. దానికి దళితుల మీద దాడులు జరిగాయంట అని వాళ్లు చెప్పడం. ముసుగేసుకొని రేపో, ఎప్పుడో మళ్లీ దాడులు చేస్తారంట అని చెబుతున్నారు. దళిత ఎమ్మెల్యేని ఒక

అతనిని పేపరందించడానికి పెట్టుకొన్నారు, ఏది జరిగినా అతను పోడియం దగ్గరికి వస్తాడు. అంటే నేను అతనిది తప్పు అని అనడం లేదు. అతను చంద్రబాబునాయుడుగారి పార్టీలో ఉన్నాడు. చంద్రబాబునాయుడుగారి దురుద్దేశం దళితులను వాడుకోవడం. ఈరోజు దళితుల మీద దాడులు ఎక్కడన్నా జరుగుతున్నాయి అంటే వెంటనే జగన్మోహన్‌రెడ్డిగారు రియాక్ట్ అవుతున్నారు. వాళ్లు పెయిడ్ ఆర్టిస్టులతో ఈరోజు రాష్ట్రంలో ఉన్న ఎస్సీలను ప్రజల్లోకి పంపుతున్నారు, ఇది మనం గమనించాలి, ఇది అందరికీ తెలియాలి. పల్లెల్లో భార్యా భర్తలకు తగవు వస్తే, అమ్మో జగన్మోహన్‌రెడ్డిగారే తగాదా పెట్టారనే స్థితిలో చంద్రబాబునాయుడుగారు ఉన్నారు. అతని స్థానం నిర్వీర్యం అయిపోతుంది. ఎందుకంటే దళితులు, గిరిజనులు జగన్మోహన్‌రెడ్డిగారి వెంట నడుస్తున్నారు. వాళ్లు ఆపినా ఆగే పరిస్థితి లేదు. ఈ మేరుగు నాగార్జున వచ్చి జగన్మోహన్‌రెడ్డిగారి వెంట నడవకండి అని చెప్పినా వాళ్లు ఆగరు. ఈరాష్ట్రంలో అంబేడ్కరిజం నడుస్తూ ఉంది. చంద్రబాబునాయుడుగారి దగ్గర అలా లేదు. అందుకనే ఈరోజు చిత్తూరులో ఇన్సిడెంట్ జరిగితే అక్కడ ఉన్న మంత్రిపైన నెట్టేశారు. వాళ్లే పార్టీలు పెట్టారు, వాళ్లల్లో అమ్ముడుపోయిన కొంతమంది ఎస్సీలనే పంపుతారు. ఎందుకు ఇదంతా చెబుతున్నానంటే చంద్రబాబు నాయుడు గారి నైజం విభజించి పాలించడం, మండే మంటపైన చలికాచుకోవడం, ఒకసారి ఎస్సీలను విభజించారు, ఇప్పుడు దాడులంటారు. అందుకనే ఈచట్ట సభ ద్వారా అందరికీ తెలియజేస్తున్నాను. ఈరాష్ట్రంలో దళిత సంక్షేమానికి పెద్ద పీట వేసింది జగన్మోహన్‌రెడ్డిగారు. భారతదేశంలోనే దళితుల అభివృద్ధిని ఆకాంక్షించే కుటుంబం రాజశేఖరరెడ్డిగారి కుటుంబం. అట్లాగే దళితుల మీద దాడులు జరుగుతూ ఉంటే జగన్మోహన్‌రెడ్డిగారు కళ్లు మూసుకొని కూర్చోరు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో దళితులపైన ఎన్నోసార్లు దాడులు జరిగితే ఒక్కసారి మాత్రమే మాట్లాడారు. ఆరోజు మా ముఖ్యమంత్రి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు ఎక్కడైనా దాడులు జరిగితే అక్కడికి వెళ్లి నిలబడి నేను అండగా ఉంటాను, మీరు కలిసి ఉండండి, జాగ్రత్తగా ఉండండి, దళితుల మీద దాడులు చేయవద్దు అని చెప్పిన ఏకైక రాజకీయ నాయకుడు జగన్మోహన్‌రెడ్డిగారు. ఆయన కలిసి ఉండమని, అందరూ బాగుండాలని చెప్పారు. వారిలాగా ఎక్కడో హైదరాబాదులో కూర్చొని ఏదో పెయిడ్ ఆర్టిస్టులను పంపించి దళితులపైన దాడులు జరిగాయి అంటే అవుతుందా? నియోజకవర్గాల్లో కుల సంఘాల మధ్య చిచ్చు రేపుతున్నారు. వాళ్లు ఏమి చేసినా ఈ రాష్ట్రంలో దళితుల సంక్షేమానికి ఎక్కడా ఆటంకం కలగదు. వారిలాంటి రాజకీయ నాయకుల మాటలు ప్రజలు నమ్మరు. జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఇంతింతై వటుడింతైయ్యే విధంగా, ఉజ్వలంగా దళితులు, గిరిజనులు నడుస్తారని చెబుతూ నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): మాట్లాడాల్సిన సభ్యులు ఇంకా నలుగురు ఉన్నారు. దయచేసి సమయాన్ని కొంచెం దృష్టిలో పెట్టుకొని మాట్లాడాల్సిందిగా కోరుతున్నాను.

సా.5.40

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU) (సంతనూతలపాడు): ధన్యవాదాలు అధ్యక్షా, అవకాశం ఇచ్చిన మీకు, మీద్వారా సభానాయకులు ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి, సభలో ఉన్న తోటి సహచర మిత్రులందరికీ నమస్కారాలను తెలియజేస్తున్నాను. గత మూడు రోజులుగా జరుగుతున్న చర్చల్లో అనేక అంశాలు చర్చకు వచ్చాయి. ప్రతిపక్షం వాళ్లు ప్రతి అంశాన్ని అడ్డుకునే కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రజలు చూశారు. మీరు దానికి సాక్ష్యంగా ఉన్నారు. ప్రతి చర్చ ముగింపులో గౌరవ ముఖ్యమంత్రిగారు వివరణ ఇచ్చేముందు ప్రతిపక్షం దానిని అడ్డుకోవాలనే ఒక కుయుక్త రాజకీయానికి తెరలేపింది. అపార అనుభవం ఉందని చెప్పుకునే చంద్రబాబునాయుడుగారు 14 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రానికి 9సంవత్సరాలు, ప్రత్యేక ఆంధ్రప్రదేశ్‌కు 5 సంవత్సరాలు, ఒక 15 సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడిగా ఉండి సరిగ్గా 45-50ఏళ్ల మధ్య ఉన్న నవ యువకుడిని చూసి బెంబేలు ఎత్తిపోయి సీట్లో కుదురుగా కూర్చోలేకపోతున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అసమతుల్యతలను, పట్టిన పీడలను, అనేక సంవత్సరాలుగా, దశాబ్దాలుగా, శతాబ్దాలుగా, యుగాలుగా కష్టపడుతూ, నష్టపడుతూ, బాధపడుతున్న జనాభాకు అనేక పరిష్కార మార్గాలను వెతుకుతూ జగన్మోహన్‌రెడ్డిగారు పరిష్కరిస్తున్న ఈ శుభ సందర్భాన్ని చూసి ఓర్చుకోలేని తత్వంతో పారిపోతున్న వైనం మీరే చూశారు. మా వాళ్లందరూ ఒక ప్రతిపక్షనాయకుడికి, పరిపాలన చేసే నాయకుడికి మధ్యలో పోటీ అనుకుంటున్నారు. కానీ ముఖ్యమంత్రిగారు వారి తండ్రిగారైన స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారితో పోటీ పడుతున్నట్టు నాకు అనిపించింది. రాజశేఖర్‌రెడ్డిగారి కంటె ముందు అనేక మంది ఈ ఉమ్మడి రాష్ట్రాన్ని పరిపాలించారు. రాజశేఖర్‌రెడ్డిగారి కంటె ముందు అనేకమంది కాంగ్రెస్ ముఖ్యమంత్రులు కూడా పరిపాలించారు. నారా చంద్రబాబునాయుడు పరిపాలించారు. వెయ్యినోళ్ల ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి గారి యుగాన్ని మాత్రమే స్వర్ణయుగం అంటూ చెబుతారు. ఆ స్వర్ణయుగంలో ఏం జరిగింది అని పరిశీలిస్తే సంపూర్ణమైన న్యాయం జరిగిందని ఎవరిని అడిగినా చెబుతారు. సంపూర్ణమైన న్యాయం అంటే అణగారిన వర్గాలు వారికి చేతకాక, బ్రతకలేక, తినడానికి తిండిలేక, కట్టుకోవడానికి బట్టలు లేక, ఉండడానికి గూడు లేక, పరిపాలకుడు ఏమైనా చేస్తాడేమోనని ఆశగా ఎదురుచూస్తే ఆ ఆశకు సమాధానం ఆరోజున వైఎస్ఆర్ అయ్యారు. దానిలోనుంచే సున్నా వడ్డీ రుణాలు, వేలకొద్దీ ఇండ్ల కట్టడాల నిర్మాణం, లక్షలకొద్దీ దళితులకు భూముల పంపిణీ జరిగింది. నాకన్నా ముందు ఈరోజు మాట్లాడిన నా సోదరులు ఇద్దరు గౌరవ మంత్రివర్యులు, సహచర సభ్యులు నాగార్జున గారు లెక్కలతో సవివరంగా చెప్పారు. ఈ నిండు సభలో నాతోటి సహచర శాసనసభ్యుల సాక్ష్యంగా మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. సభలోని సభ్యులందరినీ ఒక్కసారి గుర్తుచేసుకోమంటున్నాను. ఒక మనిషి మండుటెండలో చెప్పులు లేకుండా ఒక చిన్న నల్లని గొడుగు కింద కుర్చోవడానికి సరిగ్గా వసతులు కూడా లేకుండా చెప్పులు కుట్టుకునే యేసోబుని ఎప్పుడైనా

చూసినప్పుడు లేదా జోరున వర్షం పడుతుంటే చేతికి అందివచ్చిన 13-14 ఏండ్ల పిల్లవాడిని తీసుకుని ఆ పిల్లవాడితో సహా జోరు వానలో కూడా కలుపు తీసుకునే కోటయ్యను చూసి ఉంటారు లేదా చలిలో డిసెంబరు మాసంలో సరిగ్గా కట్టుకోవడానికి బట్టలు కూడా లేకుండా చిరిగిపోయిన బట్టలతో వీధులవెంట పేపర్లు ఎత్తుకునే పేదవాడు ఏలియాను చూసి ఉంటారు. వాళ్లందరినీ చూసి మనం రోడ్డుమీద వెళుతూ పాపం అనుకుంటాం. పరిష్కారం ఎవరు చెప్పాలి అంటే ప్రభుత్వం చెప్పాలి అని చెప్పి సాధారణంగా ప్రతీఒక్కరు చెబుతూ ఉంటారు. చెప్పులు కుట్టుకునే యేసోబుకు, కలుపుతీసుకునే కోటయ్యకు, రోడ్డు వెంట పేపర్లు ఎత్తుకునే ఏలియాకు ఆసరా కావాలి. ఉండడానికి గూడు కావాలి, తినడానికి తిండి కావాలి అని ఆలోచించే సహృదయం కలిగిన నేత ఆనాడు రాజశేఖర్‌రెడ్డిగారు అయ్యారు. ఈనాడు ఈ నిండు సభలో ఈ భారతదేశ రాజకీయాలు మలుపు తిప్పడంలో కీలక భూమిక పోషిస్తున్న వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు అయ్యారని సవినయంగా మీద్వారా చేతులు జోడించి మనవి చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

కొన్ని దశాబ్దాలుగా ఎండలో, చలిలో, వానలో రాత్రి, పగలు రెక్కలు, ముక్కలు చేసుకుని కష్టపడే వారు రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకుంటూ, వ్యవసాయం చేసుకుంటూ వ్యవసాయ కూలీలుగా, ఒక రిక్షావాడిగా, ఆటోవాడిగా, దర్జీగా, చేనేత కార్మికుడిగా, వడ్రంగిగా, గీత కార్మికుడిగా, గొర్రెల కాపరిగా, మెకానిక్‌గా, తోపుడు బండి మీద వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారస్తుడిగా, కమ్మరిగా, కుమ్మరిగా, డ్రైవర్‌గా, జాలరుగా, పేపర్లు అమ్ముకునే చిన్న పిల్లవాడిగా ఎవరైనా మగ్గిపోతూ, చచ్చిపోతూ, బ్రతుకుతూ, చస్తూ మండుటెండలో ఉండే కటిక పేదరికానికి గూడు కావాలని, నీడ కావాలని, అన్నం కావాలని పరిపాలన దక్షత కలిగిన నాయకులమని చెప్పుకునే వాళ్లు ఎవరు ఆలోచించలేదు. కానీ స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డిగారు ఆలోచించారు. ప్రస్తుతం మన మధ్యలో ఉన్న మన ముఖ్యమంత్రిగారు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారు మాత్రమే ఆలోచించారు. అందుకనే సవినయంగా చేతులు జోడించి ఈ నిండు సభలో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారికి నా నిండైన వందనాలు పెడుతున్నాను. అధ్యక్షా, ఇది మాట్లాడితేనో, గంటల కొద్దీ ఉపన్యాసాలు చెబితేనో, టన్నుల కొద్దీ పేపర్లు చదివితేనో, వ్యాసం రాస్తేనో, గ్రంథం రాస్తేనో, కవిత చదివితేనో లేకపోతే మరో ఉపన్యాసాలు చదివితేనో వచ్చే ఆనందం కాదని గ్రామాలలో జరుగుతున్న సమగ్ర సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకు ఈ రోజున మేమందరం సాక్షాత్కారంగా నిలబడుతున్నాం. అట్టడుగు వర్గాలు, అట్టడుగు జాతులు అనండి మేము పుట్టినప్పుడు ఆ మురికి కూడలిలో సరిగ్గా రోడ్డు కూడా లేదు. పల్లెల్లో ఆ మాల పల్లెల్లో, ఆ మాదిగ పల్లెల్లో ఎలుక, యానాది కులాల్లో, కమ్మరి, కుమ్మరి కులాలకు సంబంధించిన బీసీ వర్గాలలో ఎస్టీ కాలనీలలో మా బ్రతుక్కి సరిగ్గా గూడు లేనప్పుడు జోరున వర్షం పడుతుంటే ఆ వర్షానికి కారిపోతున్న ఇంటిలో సగానికే పడుకుని నివాసం ఉండే మా తోటి సహచర దళితుల సమాజానికి మాత్రమే జగన్మోహన్‌రెడ్డిగారంటే అర్థం అవుతారు అని చేతులు జోడించి సవినయంగా మీ అందరి మధ్యలో మనవి చేస్తున్నాను. ఆయన

ఇచ్చిన ఆసరా, చేయూత, సున్నా వడ్డీ రుణాలు, ఆయన చేసిన సహాయం, ఆటోడ్రైవర్లకు ఇచ్చిన రూ.10000, ఆశా వర్కర్లకు ఇచ్చిన రూ.10000, రేపోమాపో ఇవ్వబోయే ఇండ్ల స్థలాలు లేదా కట్టబోయే 15లక్షల ఇండ్లు, ఆ తరవాత కట్టబోతున్న 30లక్షల ఇండ్లు. అధ్యక్షా, ఏ సభ్యసమాజంలో అయినా పరిపాలించే ఏ ప్రభుత్వం అయినా ఆ ప్రభుత్వం పరిపాలించే సమయంలో చేతనైన సహాయం అట్టడుగు వర్గాలకు చెయ్యాలని శాసనసభ సభ్యత్వం పరిధిలోని అనేక గ్రామాలకు ఇండ్లు, రోడ్లు, కాలనీలు రావాలని అనేకమంది ప్రయత్నం చేస్తూ వచ్చారు. కానీ మరెందుకో జగన్మోహన్‌రెడ్డిగారు సాధించినన్ని విజయాలను సాధించడంలో అపారమైన అనుభవం కలిగిన నారాచంద్రబాబునాయుడు గారు నిట్ట నిలువున కుప్ప కూలిపోయారు. నలభై సంవత్సరాల అనుభవం ఉంది అని విర్రవీగుతున్న నారాచంద్రబాబునాయుడు గారిని ఈ ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఆ వెల్‌లో కూర్చోబెట్టే స్థాయికి తీసుకువచ్చిన మొట్టమొదటి రాజకీయ తత్వవేత్త వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిగారని ఈ నిండు సభలో చెబుతున్నాను.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ఆడలేక మద్దెల ఓడు అన్నట్టు తాను పరిపాలించిన కాలంలో కనీసం ఒక మంచి కార్యక్రమం కూడా చేయలేని నికృష్ట రాజకీయాలు చేసినవాడు. ఒక జెర్రిపోతు కాలంలో జరిగిన సంఘటన. మా దళిత మహిళను జుట్టు పట్టుకుని...(తొందరగా ముగించాలని కోరగా) ఐదు నిమిషాలలో ముగిస్తాను సార్. దయచేసి చెప్పాలి మేము. ఈ సభకు చెప్పాలి. అధ్యక్షుల ద్వారా నాయకులకు చెప్పాలి. నాయకుల ద్వారా ఈ వీడియోను చూస్తున్న అనేకమంది రాష్ట్రప్రజలు ఇది వినాలి. ఎందుకు వినాలంటే ఈరోజున బాలగంగాధర్ తిలక్‌ను ఒక అభ్యుదయ కవి అన్నారు. అభ్యుదయ కవులందరూ విప్లవకారులే.

సా.5.50

మార్క్సిజాన్ని నమ్మినవారు, తిరుగుబాటుతనాన్ని నేర్పించినవారు ఈ సమాజంలోని అట్టడుగువర్గాలకు న్యాయం చెయ్యమని పదే పదే కమ్యూనిస్టు భావాలు కలిగిన చాలామంది కమ్యూనిస్టు వాదాన్ని నెత్తిన పెట్టుకుని మోస్తుంటే ఆ కమ్యూనిస్టు వాదాన్ని బీఆర్ అంబేడ్కరిజాన్ని జ్యోతీరావుబాపులే చెప్పిన సభ్యసమాజ న్యాయాన్ని ఈరోజున ఈ నిండు సభలో ఆవిష్కరిస్తుంటే ఆ సమాజంలో పుట్టిన నేను వాటిని ఇక్కడ ఆవిష్కరించకపోతే తప్పు అవుతుంది. మీద్వారా ఈ సభానాయకునికి, సభలోని సభ్యులకు, టెలివిజన్లలో ప్రత్యక్ష ప్రసారాలు చూస్తున్న ప్రజలకు చెప్పాలి. ఈ ప్రపంచంలోని రాజకీయ చరిత్రలో ఏ నాయకుడూ చేయని పాదయాత్ర, ఏ నాయకుడూ సృజించని వైనం, ఏ నాయకుడూ చేయలేని కఠోరదీక్షను కొలిమిలో నలగకొట్టబడిన చువ్వలాగా మంటలో కాలిపోయి, వంగిపోయి, మలచుకొని తానే మారి ఒక మనిషిగా, మహానాయకునిగా ఎదిగిన జగన్మోహన్‌రెడ్డిగారి చరిత్రను ఈ సభలో చెప్పకపోతే కుహనా రాజకీయ నాయకులు, దొంగ రాజకీయనాయకుల చేష్టలతో ప్రజలకు

తప్పుడు సమాచారం అందుతుంది కాబట్టే ఈ నిండు సభలో చెప్పాలి. జగన్మోహన్‌రెడ్డిగారు తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రతి ఇంటికి వెళ్లినపుడు చంద్రబాబు నాయుడుగారి సహచర మంత్రులు మమ్మల్ని చూసి అవహేళన చేశారు. అప్పటి ఒక మంత్రి మాకు చదువుకోవడం రాదన్నారు, మా దగ్గర ఒకరకమైన వాసన వస్తుందన్నారు, మేం శుభ్రంగా ఉండమని చెప్పారు. అలా మాట్లాడిన మంత్రిని మంత్రివర్గంనుంచి బర్తరఫ్ చేయమని అప్పటి ప్రతిపక్ష నాయకునితోబాటు మేమందరం కూడా డిమాండ్ చేశాం. చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంనుంచి ఆయనను ఎందుకు బర్తరఫ్ చేయలేదు? చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దళితుల్లో పుట్టాలని ఎవరైనా కోరుకుంటారా అని అన్నారు.

అభ్యుదయకవులు రాసిన రచనలలో ఏముందో ఈ నిండు సభలో చదివి వినిపిస్తాను. శ్రీశ్రీని ఆదర్శంగా తీసుకున్న కవి బాలగంగాధర తిలక్ అమృతం కురిసిన రాత్రి అనే పుస్తకాన్ని రాశారు. దయచేసి సభ్యులందరూ వినాలి. ఈ ప్రభుత్వ పథకాల పరంపరలు ఎక్కడినుంచి వస్తున్నాయో ఆ బుర్రకు ఎలా ఆలోచనలు వచ్చాయో అనేకమంది మేధావులు, తత్వవేత్తలకు అర్థం కాని తాత్వికతను అర్థం చేసుకున్నాడు, అవలంబిస్తున్నాడు, తను చేస్తున్న పనిని ముక్కుసూటిగా చేస్తున్న నాయకునికి ఈ విషయం కూడా చెప్పాల్సిన సందర్భం వచ్చింది కాబట్టి చెప్తున్నాను. ఆయన అంటున్నాడు నేను చూశాను, నిజంగా ఆకలితో అల్లాడి మర్రిచెట్టు కింద మరణించిన ముసలివాడిని. దానిలోనుంచి అలనాడు రాజశేఖరరెడ్డిగారు రూ.750 రూపాయల పింఛను వచ్చింది. ఈ సంవత్సరం రూ.2250, వచ్చే సంవత్సరం రూ.2500, ఆ తదుపరి మూడు వేల రూపాయలవరకు పెంచుతానన్నాడు, తప్పకుండా ఇస్తాడు, దానినే అభ్యుదయ కవులు 1963లో రాశారు. 1963లో బలగంగాధర తిలక్‌రాసిన రచనలు ఇప్పటికీ సమాజంలో ఉంటే ఇప్పటివరకు పాలించిన పాలకులు పరిష్కార మార్గాలు వెతకపోతే ఈరోజున పరిష్కార మార్గాలు వస్తున్నాయని తెలియజేస్తున్నాను. నేను చూశాను నిజంగా, గిరాంధ్ర వర్షాన వంతెన కింద నిండుచూలాలు ప్రసవించి మూర్ఛిల్లిన దృశ్యాన్ని చూశాను. అందుకే ఆసరా, చేయూతలాంటి పథకాలు వచ్చాయి. నేను చూశాను నిజంగా తండ్రి లేక తల్లి లేక తిండిలేక ఏడుస్తూ ఏడుస్తూ ముంజేతులతో కన్నులు తుడుచుకుంటూ మురికికాలువ పక్కన నిద్రించే మూడేళ్ల పసివాడిని చూశాను. దానిలోనుంచే నాడు-నేడు, అమ్మఒడి, విద్యాకానుక, వసతి దీవెనలాంటి పథకాలు వచ్చాయి. మేం గంటల కొలది ఉపన్యాసాలు చెప్పినా గత ప్రభుత్వంలోఒక్క ఇల్లు ఇప్పించలేం. గంటల కొద్దీ ధర్నాలు చేసినా మా బిడ్డలకు కావలసిన చదువులు చెప్పించుకోలేకపోయాం. ఆ చదువులన్నీ కార్పోరేట్ విద్యాసంస్థల చేతుల్లో మగ్గి ఈరోజున మసిబారిపోతే ఆ మసిబారిన మొత్తాన్ని కడుగుతున్నాడు. అమ్మ ఒడిలాంటి పథకంతో రూ.15,000 విద్యార్థుల తల్లుల అకౌంట్‌లో వేస్తే వారిలో ఎస్సీ వర్గానికి చెందినవారే అత్యధికంగా లబ్దిదారులుగా ఉన్నారని ఇంతకు ముందు మంత్రిగారు చెప్పారు.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU): అధ్యక్షా, అది అమ్మఒడి కావచ్చు, ఆసరా పథకం కావచ్చు, చేయూత కావచ్చు, రైతు భరోసా కావచ్చు, ఆటో డ్రైవర్లకు ఇచ్చిన పది వేలు కావచ్చు, వారిలో ఎక్కువ మంది పేదలు, దళితులున్నారని మనవిచేస్తున్నాను. తోటివారిని గౌరవించడం, సంస్కారవంతంగా చూడడం, వారి రాజకీయ, ఆర్థిక, సామాజికాభివృదిని కాంక్షించే నాయకుడు ఈ రాష్ట్రాన్ని పదికాలలపాటు పాలిస్తాడని మనమందరం కోరుకుంటున్నాం. గ్రామంలోని ప్రతి వీధి, వాడ కోరుకుంటున్నది. మేం గ్రామాలలోకి వెళ్లినపుడు ఆంగ్ల మాధ్యమం పాఠశాలల గురించి చర్చ వచ్చినపుడు జగన్మోహన్‌రెడ్డిగారు మన మాలపల్లెల్లో, మాదిగపల్లెల్లో, ఎరుకుల, యానాది కులాలకు సంబంధించిన పిల్లలతోబాటు బీసీల పిల్లలను ఆంగ్ల మాధ్యమంలో చదివించాలని అనుకుంటున్నారు కానీ చంద్రబాబు నాయుడుగారి సంబంధీకులు కోర్టుకు వెళ్లి ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టకుండా ఆపేశారని చెప్పగానే వారు ఏడుస్తున్నారు. ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టకుండా ఆపుతున్న కుహనా వాదులకు చేతులు జోడించి మనవిచేస్తున్నాను. మహాయజ్ఞాన్ని చేపట్టిన గౌరవ ముఖ్యమంత్రిగారిని బలపరుస్తూ ఆయన మనసులో కలిగిన ప్రతి ఆలోచనను బలపరచమని, ఆంగ్ల మాధ్యమాన్ని అడ్డుకోవద్దని సవినయంగా మనవిచేస్తున్నాను. దానితోబాటు ఆయన చెప్పిన చెప్పినట్లు సింగపూర్, జపాన్‌లకు సంబంధించిన వారికే కాకుండా ఈ రాజధాని ప్రాంతంలో దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలు, మైనారిటీలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని గొప్ప ఆలోచన చేసిన ముఖ్యమంత్రిని ఆరోజు ఆటంకపరచారు.

MR.DEPUTY SPEAKER: Please conclude.

శ్రీ టి.జె.ఆర్. సుధాకర్ బాబు (SRI T.J.R. SUDHAKAR BABU): అధ్యక్షా, ఆ రోజులో కోర్టులో ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇళ్ల స్థలాలిస్తే సోషియో ఇమ్‌బ్యాలెన్స్, డెమోగ్రాఫికల్ ఇమ్‌బ్యాలెన్స్ వస్తుందని చెప్పారు. సామాజిక అసమతుల్యతలు వస్తాయంట, ఈ ప్రాంతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు వచ్చి ఇళ్లు కట్టుకుంటే సామాజిక అసమతుల్యత వస్తుందంట. ఈ న్యాయం, ఈ ధర్మం ఎన్ని యుగాలకైనా అర్థం కావాలని ఈ నిండుసభలో గౌరవ ముఖ్యమంత్రిగారికి దళితుల ఆత్మగౌరవంగా దళితులు దేవుడిగా కొలుచుకొనే బీఆర్ అంబేడ్కర్‌గారి 125 అడుగుల విగ్రహాన్ని ప్రతిష్టించడంకోసం తీర్మానంచేసిన గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా చేతులు జోడించి వారు కలకాలం బాగుండాలని, ఆ ప్రాజెక్టు త్వరితగతిన ఆవిష్కరించి దిక్కులు పిక్కటిల్లేలా జోహార్ బీఆర్ అంబేడ్కర్ అని, జై జగన్ అని రాష్ట్రంలోని దళితవాడల్లో నినాదాలు మారుమోగించే శుభసందర్భాన్ని మాకు త్వరితగతిన అందజేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI) : అధ్యక్షా, ఈరోజు మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు, గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మైనారిటీల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత దివంగత నేత ఆనాటి

ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి ఉంటే నేడు జగనన్న ప్రభుత్వానికే ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మా ప్రభుత్వం పేదల, ఎస్సీల, ఎస్టీల, బీసీల, మైనారిటీల ప్రభుత్వం. ఈ సందర్భంగా మైనారిటీల అభ్యున్నతికోసం అహర్నిశలు కృషిచేస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రిగారికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మైనారిటీల తరఫున కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రపంచ మేధావి, భారతరత్న డా.బీఆర్ అంబేడ్కర్‌గారు రచించిన భారత రాజ్యాంగంలో దేశంలో ప్రతి ఒక్క సామాజికవర్గానికి ముఖ్యంగా మైనారిటీల సామాజిక, ఆర్థికాభివృద్ధికోసం సముచితస్థానం కల్పించారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలైనప్పటికీ కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004వరకు మైనారిటీ వర్గాల ప్రజలు అభివృద్ధికి దూరంగా, విద్య అందని ద్రాక్షగా ఉండడంతో అత్యధికులు నిరక్షరాస్యులుగా మిగిలిపోయిన పరిస్థితి మనందరికీ తెలుసు. అలాంటి పరిస్థితుల్లో మనం ఏ మెకానిక్ షాపులో చూసినా, చిన్న టీ కొట్టులో చూసినా, తోపుడు బండ్లలో అమ్ముకునేవారిని చూసినా, ఏదైనా షాపులలో చూసినా వారిలో మైనారిటీ వర్గాలకు చెందిన యువకులే మనకు అధికంగా కనిపిస్తారు. వాటిని పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం కూడా అనేక కమిటీలు వేసింది.

సా.6.00

అధ్యక్షా, మైనారిటీల స్థితిగతులను అధ్యయనం చేయాలని గతంలో కేంద్ర ప్రభుత్వాలు వేసిన సచార్ కమిటీ గానీ, రంగనాథ్ మిశ్రా కమిటీ గానీ వాళ్ల నివేదికలో స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎందుకంటే మైనారిటీలు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో జీవనం కొనసాగిస్తున్నారు. వాళ్లను అన్ని విధాలా ఆదుకోవలసిన అవసరముందని అన్ని కమిటీల నివేదికలన్నీ స్పష్టంగా కేంద్ర ప్రభుత్వాలకు తెలియపరచడం జరిగింది. ఎంత తెలియపరచినా కూడా ఎక్కడా కూడా దానిమీద ముందుకు వెళ్లిన పరిస్థితులు మనం గతంలో చూడలేదు. మైనారిటీ వర్గాలని ఒకవైపు నిరక్షరాస్యత, మరొకవైపు నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తున్న సందర్భంలో వాళ్లందరికీ ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలు కల్పించే దశలో నేనున్నాను అనే భరోసా కల్పించడం కోసం ఆ దేవుడు, ఆ మహానేత దివంగత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి రూపంలో మైనారిటీలకు ఒక గొప్ప వరంగా ఇవ్వడం జరిగింది. ఎందుకంటే మైనార్టీలు చాలా సున్నితమైన మనస్తత్వం కలిగిన వ్యక్తులు. ఎవరైతే మేలు చేస్తారో, వాళ్లను జీవితాంతం చిరస్థాయిగా గుర్తు పెట్టుకుంటారు. ఎవరైతే కీడు చేస్తారో వాళ్లను కూడా జీవితాంతం గుర్తు పెట్టుకుంటారు. ఆ దశలోనే ఆనాడు ఆ మహానేత దివంగత ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు తమ పాదయాత్రలో మైనారిటీల స్థితిగతులను ఆయన స్వయంగా చూడటం జరిగింది. ఆ స్థితిగతులన్నీ చూసిన తరువాత ఆనాడు మైనార్టీల్లో ఒక నమ్మకాన్ని రాజశేఖర్ రెడ్డి గారు కల్పించారు. కచ్చితంగా రాబోయే రోజుల్లో మా పార్టీ అధికారంలోకి వస్తే మిమ్మల్ని అన్ని విధాలా ఆదుకుంటాను, రిజర్వేషన్లు కల్పిస్తానని మాట ఇచ్చారు. ఆ మాటలకు అనుగుణంగానే యావత్ మైనారిటీ సామాజిక వర్గమంతా

కూడా ఆయనతో నిలవడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆయన చెప్పిన విధంగా మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది.

అధ్యక్షా, మా సామాజిక వర్గంలో నిరక్షరాస్యతా శాతం ఎక్కువ. చాలా మంది చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే వాళ్లు, చిన్న చిన్న పనులు చేసుకునే వాళ్లే. వాళ్ల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉంటుంది. వాళ్ల పిల్లలను స్కూలుకు పంపించే పరిస్థితి ఉండదు. పిల్లవాడు పదేళ్లవాడు అవగానే వాడు ఏదో ఒక పని చేసుకుని వస్తేనే ప్రతీ రోజు రూ.20లో రూ.30లో రూ.50లో సంపాదించుకుని వస్తే ఆ తల్లిదండ్రులు సంతోషపడే పరిస్థితి. అలాంటి పరిస్థితులను అధిగమించడం కోసం ఆనాడు ఆ మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు కల్పించిన రిజర్వేషన్ వల్ల అయితే గానీ, ఫీజు రీయింబర్స్‌మెంటు పథకం ద్వారా వేల మంది ఉన్నత చదువులు చదువుకోవడం జరిగింది. అనేక మందికి ప్రభుత్వ ఉద్యోగావకాశాలు రావడం జరిగింది. వాళ్ల కుటుంబాల్లో ఆనాడు రాజశేఖర్ రెడ్డి గారు వెలుగు నింపడం జరిగింది. ఏదైతే ఫీజు రీయింబర్స్‌మెంటు ద్వారా ఎంతో మంది ఇంజనీరింగ్, ఎంబీబీఎస్, ఎంసిఏ లాంటి ఉన్నత చదువులు చదవడం జరిగింది. అలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రంలో పది శాతం జనాభా కలిగిన ప్రతినిధిగా ఇవాళ నేను మాట్లాడటం జరుగుతున్నది. మైనారిటీ వర్గాలకు సంబంధించి గత 5 సంవత్సరాల కాలంలో చూస్తే మైనార్టీలకు ప్రాతినిధ్యం లేని ప్రభుత్వం ఏదైనా ఈ రాష్ట్రంలో ఉందంటే అది గతంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వమే. ఎందుకంటే ఏ సామాజిక వర్గమైనా అభివృద్ధి వైపుకు ముందుకు వెళ్లాలంటే వాళ్లకు విద్య పరంగా అన్ని రకాల సదుపాయాలు కావాలి, ఆర్థిక పరంగా సదుపాయాలు కావాలి. అదేకాకుండా రాజకీయ పరంగా వాళ్లకు అవకాశం వస్తేనే వాళ్లకు సంబంధించిన సమస్యలన్నీ పరిష్కరించేందుకు అవకాశం వస్తుంది. అలాంటిది గత 5 సంవత్సరాల కాలంలో చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో మైనార్టీలకు సంబంధించిన ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రాతినిధ్యం వహించని ప్రభుత్వం బహుశా ఈ ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఎప్పుడూ మనం చూడలేదు. అలాంటి దుర్మార్గమైన పరిపాలన గత 5 సంవత్సరాల కాలంలో జరిగింది. గత ప్రభుత్వంలో కేవలం ఎన్నికలు మూడు నెలలు ఉండగా అప్పుడు మరొక్కసారి మైనారిటీలు చంద్రబాబు నాయుడు గారికి గుర్తు వచ్చారు.

అధ్యక్షా, ఉదయం నుంచి అనేక మంది చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడారు. ఎందుకంటే ఆయన ఒక అవకాశవాది. ఎవరైతే అవసరమవుతారో వాళ్లను వాడుకోవడం, తరవాత వాళ్లను వదిలేయడం ఆయన నైజం. అనేక సందర్భాల్లో మైనారిటీల ఓట్లతో గద్దెనెక్కిన తరువాత వాళ్లను విస్మరించిన పరిస్థితి. అదే తరహాలో మొన్న ఎన్నికల ముందు ముస్లిం మైనారిటీలను మభ్య పెట్టేందుకు మాత్రమే ముస్లిమ్‌లకు మంత్రి పదవి కట్టబెట్టిన పరిస్థితి మనందరికి తెలిసిన విషయమే. అదేకాకుండా తన తండ్రి ఆశయ సాధనాలే లక్ష్యంగా మహాత్మాగాంధీ, డా.బి.ఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతీరావుపూలే, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి స్ఫూర్తితో మనందరి ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉంటూ ఆనాడు ప్రజలు పడుతున్న

ఇబ్బందులను స్వయంగా చూడాలనే ఆలోచనతో సుదీర్ఘ పాదయాత్రని చేపట్టారు. ఆ పాదయాత్ర అనేది ఒక కఠోర దీక్ష. నిజంగా పాదయాత్ర అనేది రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబానికే పేటెంట్ హక్కు. గతంలో ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు గారు కూడా పాదయాత్ర చేశారు. అది పాదయాత్ర కాదు, అది ఈవినింగ్ వాక్. ఎందుకంటే రోడ్డుపైన నడవకుండా పక్కన మట్టిపైన సాయంకాలం పూట నీళ్లు చల్లుకుని నడచిన పాదయాత్ర అది. అలాంటి పాదయాత్ర కాదు ఇది. 14నెలల పాటు కఠోర దీక్షతో పాదయాత్ర చేస్తూ కోట్లాది మందిని కలిసి కులం లేదు, మతం లేదు అందర్నీ కలిసి వాళ్ల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ప్రజలు పడుతున్న కష్టసుఖాలన్నీ తెలుసుకున్న తరువాత ఒక మేనిఫెస్టోను రూపొందించడం జరిగింది. ఒక మేనిఫెస్టో... ఎందుకంటే గతంలో ప్రభుత్వాలను చూశాము. వందల పేజీల మేనిఫెస్టోను చూశాము. ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తామని చెప్పి, ఆ హామీలతో ప్రజల చేత ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు ఐదు సంవత్సరాలు వాళ్లకు కాలపరిమితి ఇస్తే ఆ ఐదేళ్లలో వాళ్లిచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీ కూడా పూర్తి చేయని పరిస్థితి గత ఐదేళ్లు పాలించిన తెలుగుదేశం ప్రభుత్వానిది. దానికి భిన్నంగా మా ప్రియతమ ముఖ్యమంత్రి గారు రెండు పేజీల మేనిఫెస్టోను రూపొందించి ఈ మేనిఫెస్టో మేము ఒక పవిత్ర గ్రంథంగా భావిస్తామని ఆరోజు ప్రజలకు మాటివ్వడం జరిగింది. ప్రజలు కూడా ఆయన్ని నమ్మారు. విశ్వసించారు. ఆ విశ్వాసమే, ఆ నమ్మకమే మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గతంలో ఎన్నడూ ఎవరికీ రాని రీతిలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీని 51శాతం ఓట్లతో ప్రజలందరూ అధికారంలోకి తీసుకుని రావడం జరిగింది. 151స్థానాలు అంటే గతంలో ఏ పార్టీకి కూడా రానంత మెజార్టీని ఇచ్చి ప్రజలు గౌరవ ముఖ్యమంత్రి గారిని, ముఖ్యమంత్రి పీఠంలో కూర్చోబెట్టడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి ఏదైతే ప్రజలకు మాటిచ్చారో, ఏదైతే పాదయాత్రలో నేను విన్నాను, నేను ఉన్నాను అని ఏదైతే మాటిచ్చారో ఆ మాటలకు అనుగుణంగా వారి 18నెలల పరిపాలన ఒకసారి చూస్తే భారతదేశ రాజకీయ చరిత్రలో ఏ రాష్ట్రంలో, ఏ ప్రభుత్వం కూడా చేయని విధంగా అధికారంలోకి వచ్చిన 18నెలల కాలంలో ఇచ్చిన హామీల్లో 95శాతం పూర్తి చేసిన ప్రభుత్వం అది ఒక్క జగనన్న ప్రభుత్వమని గర్వంగా చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రభుత్వంలో నేను కూడా ఆయన కింద మంత్రివర్గంలో పనిచేస్తున్నందుకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే మొన్ననే సంక్షేమ పథకాల అమలులో భాగంగా ప్రజల్లోకి వెళితే ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నిజంగా ప్రతీ కుటుంబానికి ఒకటీ, రెండు పథకాలు వాళ్ల ఇంటికి చేరుతున్న పరిస్థితి. మైనారిటీ సామాజికవర్గం అనేక సందర్భాల్లో నిర్లక్ష్యానికి గురైన సామాజిక వర్గం. అలాంటి సామాజిక వర్గానికి నాడు ఆ మహానేత దివంగత డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు మేలు చేస్తే, నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు ఒక్కరే మరలా మైనారిటీ సామాజిక వర్గానికి అన్ని విధాలుగా మేలు చేసుకుంటూ ముందుకు వెళుతున్న పరిస్థితి. వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ఒక క్యాలెండర్ పెట్టడం గతంలో, ఎన్నడూ ఎక్కడా ఏ ప్రభుత్వంలో చూడలేదు. గతంలో ప్రభుత్వం

అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు అయిపోయిన తరువాత ఆఖరి సంవత్సరంలో వాళ్లు చెప్పిన హామీలు వారికి గుర్తుకు వచ్చేవి.

సా.6.10

ఇవాళ మా ప్రభుత్వం మా ముఖ్యమంత్రిగారు ఒక క్యాలెండర్‌ని పెట్టి ఈ కేలెండర్ ప్రకారం ఫలానా రోజు ఈ సంక్షేమ పథకం మీకు అందుతుందని స్పష్టంగా ఒక క్యాలెండర్‌ని రిలీజ్ చేసి, ఆ క్యాలెండర్ ప్రకారం గత ఎనిమిది నెలలుగా కరోనా మహమ్మారితో దేశ వ్యాప్తంగానేకాదు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో, రాష్ట్రానికి రావాల్సిన ఆదాయం సమకూర్చుకోని నేపథ్యంలో, భారతదేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేసిన పరిస్థితుల్లో కూడా సమర్థవంతంగా కరోనాను ఎదుర్కొంటూ దాని నివారణా చర్యలలో భాగంగా కోటి టెస్టులను మన రాష్ట్రంలో నిర్వహించి, ఒక్క పేదవాడికి కూడా కరోనా మహమ్మారి వల్ల ఇబ్బందిరాకుండా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నయం చేస్తూ ఒక ప్రక్క ఈ కరోనాను జయిస్తూ మరో ప్రక్క సంక్షేమ పథకాలను ఆపకుండా క్యాలెండర్ ప్రకారం, ఈ కరోనా సంక్షోభ సమయంలో కూడా సంక్షేమ పథకాలను అందించిన గొప్ప నాయకుడు మా ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అంతేకాదు రాష్ట్రాన్ని అనేక మంది నాయకులు పరిపాలించారు, కానీ చరిత్రలో కొందరు మాత్రమే నిలిచిపోతారు. ఆ చరిత్రలో నిలిచిపోయిన వ్యక్తుల్లో ఒకరు ఎన్‌టి రామారావుగారు, ఆ మహానేత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారైతే, నేడు మనందరి ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిగారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదేవిధంగా చరిత్రలో కొందరు ద్రోహులుగా కూడా మిగిలిపోతుంటారు. మన ప్రతిపక్ష నాయకుడు ఆ కోవకే చెందుతాడు. చంద్రబాబు నాయుడుగారు మైనారిటీల ద్రోహిగా చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతాడు. గత ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిన వివరాలను తమరి ముందు ఉంచుతాను. 2014 నుంచి 2019 వరకు అయిదేళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మైనారిటీల సంక్షేమం కోసం వారు ఖర్చు పెట్టిన నిధులు ఈ విధంగా ఉన్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.384.65 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2015-16 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.335.31 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.635.85 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.651.75 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.867.34 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. 2018-19 అనేది ఎలక్షన్ ఇయర్ కాబట్టి అంత మాత్రం ఖర్చు పెట్టిన పరిస్థితి. ఆ విధంగా గత 5 ఏళ్ల తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మొత్తం రూ.2,874.90 కోట్లను మాత్రమే మైనారిటీల సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరిగింది. దానికి పూర్తి భిన్నంగా ఇవాళ జగన్‌మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం కేవలం 18

నెలల కాలంలో రూ.3,700 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది. ఇదొక చరిత్ర. ఈ రూ.3700 కోట్లను ఏదైతే ఖర్చు పెట్టారో, దాంట్లో అనేక పథకాలు ఉన్నాయి. ఒకటా రెండా మూడా నాలుగా అధ్యక్షా ఇవాళ మనం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మాట్లాడుకుంటూ పోతే ఒక్కరోజు సరిపోదు.

అలాంటి పథకాలలో జగనన్న అమ్మఒడి ఇదొక బృహత్తరమైన పథకం. భారతదేశంలో మరే ఇతర రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం అమల్లో లేదు. ఎందుకంటే ప్రతి పేదవాడు ఉన్నతమైన చదువులను చదువుకోవాలి, విద్యకు పేదరికం అడ్డురాకూడదని ఆలోచించి మన ప్రియతమ ముఖ్యమంత్రిగారు జగనన్న అమ్మఒడి అనే పథకానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ పథకం ద్వారా మైనారిటీలకు సంబంధించిన 3 లక్షల 6 వేల మంది విద్యార్థినీవిద్యార్థులకు ప్రతి తల్లి ఖాతాలో రూ.15 వేలు చొప్పున వేయడం జరిగింది. దీనికి రూ.459 కోట్లను వెచ్చించడం జరిగింది. అంతేకాకుండా జగనన్న విద్యా దీవెన పథకం. గతంలో ఆ దివంగత మహానేత డా.వైఎస్ రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంటు పథకానికి మరో రెండడుగులు ముందుకేస్తూ ఇవాళ మా ముఖ్యమంత్రిగారు ఏ కాలేజీలో సీటు వచ్చినా పూర్తి స్థాయిలో ప్రభుత్వమే ఆ ఫీజును చెల్లిస్తుందని జగనన్న విద్యా దీవెన పథకం ద్వారా లక్షా 42 వేల మంది విద్యార్థినీ విద్యార్థుల ఖాతాల్లో రూ.290 కోట్లను జమ చేసిన పరిస్థితి. అంతేకాకుండా పేదరికంలో ఉండే విద్యార్థినీవిద్యార్థులు మంచి కాలేజీల్లో సీటు వచ్చి వాళ్లు చేరినా కూడా, ఎక్కడైనా బయట వెళ్లి హాస్టల్లో ఉండి చదువుకునే దానికి ఆర్థిక పరిస్థితి సరిపోదు. అలాంటి పరిస్థితుల్లో మన ముఖ్యమంత్రిగారు, ఏదైతే ఆయన ఎలక్షన్ మేనిఫెస్టోలో పొందుపరచిన విధంగా జగనన్న వసతి దీవెన అనే సంక్షేమ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ పథకం ద్వారా లక్షా 38 వేల మంది విద్యార్థినివిద్యార్థులకు రూ.93 కోట్లను వారి అకౌంటులో జమ చేయడం జరిగింది.

అంతేకాకుండా, గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం కూడా కార్మికుల గురించి ఆలోచన చేసిన పరిస్థితి లేదు. ఆటో కార్మికుల గురించి గానీ, ట్యాక్సీ కార్మికుల గురించి గానీ ఆలోచించిన పరిస్థితి లేదు. ఇవాళ మా ముఖ్యమంత్రి గారు, తన పాదయాత్రలో, ఆటో కార్మికులు తమ సమస్యలను విన్నవించిన తర్వాత ఆయన ఇచ్చిన హామీ మేరకు మా ప్రభుత్వం అధికారంలోకివస్తే వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం క్రింద మీకు ఖచ్చితంగా ఏటా రూ.10 వేలు చొప్పున ఇస్తానని ఏదైతే మాట ఇచ్చారో ఆ మాట ప్రకారం 30,884 మంది ఆటో మరియు ట్యాక్సీ డ్రైవర్లకు రూ.10 వేల చొప్పున రూ.31 కోట్లను వాళ్ల అకౌంట్లలో జమ చేయడం జరిగింది. అంతేకాదు టైలర్లు, నాయీబ్రాహ్మణులు, రజకుల గురించి ఆలోచించిన ప్రభుత్వాలు గతంలో ఎప్పుడూ లేవు. గతంలో పని చేసిన తెలుగుదేశం ప్రభుత్వం బీసీల పేటెంట్ అని చెప్పుకున్నా కూడా బీసీలను మోసం చేసిన పరిస్థితి. బీసీలందరి ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత వాళ్ల కులవృత్తులకే వారిని పరిమితం చేసిన పరిస్థితి. బీసీలు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆలోచించిన వ్యక్తి ఆ మహానేత దివంగతనేత డా.వైఎస్. రాజశేఖరరెడ్డిగారు ఒక్కరే. ఇలాంటి సందర్భంలో జగనన్న చేదోడు కార్యక్రమం ద్వారా 18,591 మందికి రూ.10 వేల చొప్పున రూ.18 కోట్ల 58 లక్షలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది.

"వైఎస్ఆర్ నేతన్న నేస్తం" అధ్యక్షా, ఈ సంక్షేమ పథకం ద్వారా ఒక్కొక్క కుటుంబానికి రూ.24 వేలు చొప్పున, మొత్తం 2160 మంది చేనేత కుటుంబాలకు రూ.5 కోట్ల 18 లక్షలను వారి ఖాతాల్లో జమ చేసిన పరిస్థితి. అంతేకాదు మరొక బృహత్తర పథకం వైఎస్ఆర్ ఆసరా. గతంలో 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళల గురించి ఏ ప్రభుత్వం కూడా ఆలోచించిన పరిస్థితి లేదు. ఇవాళ మా ముఖ్యమంత్రిగారు ఒక మనసున్న మహారాజుగా ఆలోచించి, 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న డ్వాక్రా మహిళలకు వైఎస్ఆర్ ఆసరా పథకం ద్వారా లక్షా 88 వేల 632 మంది మహిళలకు మొదటి విడతగా రూ.155 కోట్ల 46 లక్షలను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగింది. అదే విధంగా వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా దీనికి సంబంధించి ఇప్పుడే చెప్పాను. రూ.17,500 చొప్పున నాలుగేళ్లకు గాను రూ.75,000 లను 45 నుంచి 60 ఏళ్ల వయస్సున్న మహిళలకు ఇవ్వడం జరుగుతుంది. దీని ద్వారా ఇవాళ 2 లక్షల 33 వేల 136 మందికి రూ.437 కోట్లను వాళ్ల అకౌంటులో జమ చేసిన పరిస్థితి.

అంతేకాకుండా వైఎస్ఆర్ పింఛన్ కానుక, దీని ద్వారా గతంలో వెయ్యి రూపాయలు ఇస్తున్న పింఛన్‌ను ఇవాళ మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.2,250లకు పెంచి 2 లక్షల 54 వేల 893మందికిగాను, రూ.490కోట్లను వారి అకౌంట్లలో జమ చేయడం జరిగింది. అంతేకాకుండా ఇమామ్‌లు, మౌజామ్‌లకు సంబంధించి, ఎందుకంటే మా మసీదుల్లో ప్రార్థనలు చేయించే ఇమామ్‌లు, మౌజామ్‌లు, నిజంగా వాళ్లు అత్యంత పేదలు అధ్యక్షా. వారికి గౌరవ వేతనం క్రింద ఇమామ్‌కు రూ.5 వేలు, మౌజామ్‌కు రూ.3వేలు చొప్పున ఇస్తున్న పరిస్థితి. వీరి విషయంలో గత ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా వ్యవహరించిందంటే 8 నెలలుగా వారికి ఇచ్చే గౌరవ వేతనాన్ని ఇవ్వలేదు.

సా.6.20

గత ప్రభుత్వ పాలన చివరి ఎనిమిది మాసాల్లో వాళ్లకు ప్రతి నెల ఇచ్చే గౌరవ వేతనం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేయడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే పాత బకాయిల మొత్తం సుమారుగా రూ.30.43 కోట్లు మంజూరు చేసి నేరుగా మసీదుల్లో పనిచేస్తోన్న ఇమాములు మరియు మౌజన్లకు గౌరవ వేతనం క్రింద వారి వారి బ్యాంకు అకౌంట్లకు జమ చేయడం జరిగింది. అంతేకాకుండా మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 01.06.2019 తేదీ నాటి నుండి 30.09.2020 వరకు up-to-date గా సుమారుగా రూ.64.00కోట్లు ఇమాములు మరియు మౌజన్ల అకౌంట్లకు జమ చేయడం జరిగింది.

అధ్యక్షా, కరోనా మహమ్మారి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసింది. అయినప్పటికీ కూడా one time relief క్రింద కేవలం ఇమాములు, మౌజన్లకే కాకుండా హాస్టళ్లలో చదువుకుంటున్న ముస్లీమ్ మైనారిటీ విద్యార్థులకు కలిపి మొత్తం 43,487మందికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం రూ.20.74 కోట్ల నిధులు విడుదల చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కింది. ఎన్నికల మేనిఫెస్టోలో

చెప్పిన విధంగా మొన్ననే 2020, నవంబర్ 01వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక మాట చెప్పడం జరిగింది. ఇమాములు, మౌజన్లకు సంబంధించి మేము ఏదైతే గౌరవ వేతనం పెంపు కార్యక్రమం చేపడుతామని చెప్పామో ఆ ప్రకారంగానే వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఇమాములకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5 వేలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఆ విషయాన్ని మా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చడం జరిగింది. చెప్పినట్టుగానే రాబోయే ఆర్థిక సంవత్సరం నుంచి ఆ దిశగా అడుగులువేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా పాస్టర్లకు కూడా రూ.5 వేలు గౌరవ వేతనం ఇస్తామని చెప్పడం జరిగింది. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి పాస్టర్లకు కూడా రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం అందించే చర్యలు అన్ని విధాలుగా చేపడతామని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, రాష్ట్రంలో నిర్వహింపబడుతోన్న మదర్సాల విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేసింది. నిజంగా మదర్సాల్లో చదువుకుంటున్న మైనారిటీ పేద విద్యార్థి, విద్యార్థినులు కడు బీదవాళ్లు. వాళ్లు చాలా పేదరికంలో మగ్గుతున్న పరిస్థితి. ఆ విద్యార్థుల విషయంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆలోచన చేసి అమ్మఒడి కార్యక్రమం ద్వారా ఆర్థిక సహాయం చేయడం, మధ్యాహ్న భోజన పథకంతో పాటు విద్యా కానుకను కూడా మదర్సాలో చదువుకునే ముస్లీమ్ మైనారిటీ విద్యార్థి, విద్యార్థినులకు అందించడం జరుగుతోంది.

అధ్యక్షా, పవిత్ర హజ్ యాత్రకు సంబంధించి ఒక విషయం చెప్పాలి. జీవితంలో ఒకసారైనా హజ్ యాత్రకు వెళ్లాలనే కోరిక ప్రతి ఒక ముస్లీమ్‌కు ఉంటుంది. ఆ విషయాన్ని ఎన్నికలకు ముందు మా గౌరవ జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. ఆ సందర్భంగా మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే కచ్చితంగా హజ్ యాత్రకు వెళ్లే ముస్లీమ్‌లకు ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని మాటివ్వడం జరిగింది. ఆనాడే వారి కోరిక మేరకు సదరు అంశాన్ని అంగీకరించిన పిదప మేనిఫెస్టోలో పొందుపర్చడం జరిగింది. సంవత్సరానికి రూ.3లక్షల లోపు ఆదాయం పొందే వాళ్లు ఎవరైనా హజ్ యాత్రకు పోవాలనుకుంటే అటువంటి వారందరికీ రూ.60 వేలు ఆర్థిక సహాయం, రూ.3లక్షలకు పైబడి ఆదాయం పొందే వాళ్ల విషయంలో కూడా ప్రభుత్వం ఉదారంగా ముందుకు వచ్చి హజ్ యాత్రకు వెళ్లే ప్రతి ముస్లీమ్‌కు ప్రభుత్వం ద్వారా రూ.30వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుచున్నది. హజ్ యాత్ర నిమిత్తం ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలనుకున్నప్పటికీ ప్రస్తుత సంవత్సరం కరోనా మహమ్మారి వల్ల 2020 సాంవత్సరిక సంబంధించిన హజ్ యాత్ర పూర్తిగా రద్దు కావడం వల్ల ప్రభుత్వపరంగా అర్హులైన వాళ్లకు ఆర్థిక సహాయం అందించలేకపోయాము. కచ్చితంగా రాబోయే 2021 సంవత్సరంలో జరగబోయే హజ్ యాత్రకు అర్హులైన ప్రతి హజ్ యాత్రికుడికి ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా క్రైస్తవ సోదరులకు జెరుసలెం యాత్రకు సంబంధించి రూ.3లక్షలు సంవత్సరానికి ఆదాయం ఉన్న వాళ్లకు రూ.60వేలు, అదే విధంగా రూ.3లక్షలకు పైబడి

ఆదాయం ఉన్న వాళ్లకు రూ.30వేల చొప్పున ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందనే మాట ఏదైతే చెప్పామో, ఆ ప్రకారంగానే 2020 సంవత్సరానికి గాను అర్హులైన 576 మంది క్రైస్తవ సోదరులను మాత్రమే జెరుసలెం యాత్రకు పంపించడం జరిగింది. ఎక్కువ మందిని పంపకపోవడానికి కారణం కరోనా మహమ్మారే అని తెలియజేస్తున్నాను. 2021 సంవత్సరంలో కచ్చితంగా పెద్ద సంఖ్యలో జెరుసలెం యాత్రకు పంపించడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వై.ఎస్.ఆర్. లా నేస్తం పథకం క్రింద మైనారిటీ వర్గాల్లో లా చదువుకున్న గ్రాడ్యుయేట్స్ ఎవరైతే 130 మంది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారో వాళ్లకు ప్రతి నెల రూ. 5 వేల చొప్పున వై.ఎస్.ఆర్. లా నేస్తం పథకం క్రింద ఆర్థిక సహాయం ప్రభుత్వపరంగా అందించడం జరుగుతోంది. అందు నిమిత్తం రూ.78.00లక్షలు ప్రభుత్వం ఖర్చు చేయడం జరిగింది. వై.ఎస్.ఆర్. షాదికాతోఫా అంటే పెళ్లి కానుక క్రింద ఆర్థిక సహాయం చేయాలనే విషయాన్ని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఆ పథకం పూర్తిగా నిర్వీర్యమైంది. ఎటువంటి ఆర్థిక సహాయం పెళ్లి కానుక క్రింద అందించిన దాఖలాలు లేవు. గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే మైనారిటీ వెల్ఫేర్ డే రోజైన 2020 నవంబర్ 11వ తేదీ నాడు నిర్ణయం తీసుకుని ప్రకటన చేయడం జరిగింది. రాబోయే ఆర్థిక సంవత్సరంలో వై.ఎస్.ఆర్. షాదికాతోఫా కార్యక్రమం క్రింద అర్హులైన ముస్లీమ్ మహిళలకు ప్రభుత్వం ఆర్థిక సహాయంగా రూ.1.00లక్ష అందించడం జరుగుతుందని, ఆ కార్యక్రమం త్వరలోనే రూపుదిద్దుకుంటుందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వక్ఫ్ విషయాన్ని తెలియజేయాలని నేను భావిస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో వక్ఫ్ బోర్డ్‌ను పట్టించుకున్న పాపాన పోలేదు. వక్ఫ్ ఆస్తుల విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని పూర్తిగా ప్రక్షాళన చేయాలని భావిస్తోంది. అందు నిమిత్తం అన్ని రకాల చర్యలు ప్రభుత్వపరంగా తీసుకోవడం జరుగుతోంది. ఇప్పటికే జి.పి.ఎస్. సర్వే చేయించే ప్రక్రియ మొదలైంది. జి.పి.ఎస్. సర్వే ద్వారా ఇప్పటి వరకు 3,772 వక్ఫ్ ఆస్తులకు సంబంధించిన సర్వేని రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి చేయడం జరిగింది. అంతే కాకుండా ఇప్పటి వరకు ఉన్న un-notified ఆస్తులను అంటే నోటిఫై కానటువంటి ఆస్తులను ప్రభుత్వమే వెలికితీయడం జరిగింది. ఆ మొత్తం 2,364 వక్ఫ్ ఆస్తులను వెలికితీయడం జరిగింది. ఆస్తులను సర్వే చేస్తూ రీనోటిఫై చేయడం జరుగుతోంది. వక్ఫ్‌కు సంబంధించిన prime properties వంటివి కూడా ఐడెంటిఫై చేసే ప్రక్రియ జరుగుతోంది. ఆస్తులను ఐడెంటిఫై చేసిన తరవాత మైనారిటీ సామాజిక వర్గానికి అన్ని విధాలుగా ప్రభుత్వం మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ఆస్తులను వృద్ధిలోకి తీసుకురావాలని ప్రభుత్వం ఆలోచన చేయడం జరిగింది. PPP (Public and Private Partnership) మోడ్‌లో ఆస్తులను వృద్ధి చేస్తూ మైనారిటీ వర్గానికి మేలు చేకూర్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరుగుతోంది. ఇలా చెప్పుకుంటూ పోతే మా ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలుచేస్తోంది. కచ్చితంగా ప్రభుత్వం ఇవాళ ఒకటే దృక్పథంతో ఉంది.

అధ్యక్షా, ఏ సామాజిక వర్గం అభివృద్ధి జరగాలన్నా కూడా Political Empowerment అనేది చాలా ముఖ్యం. ఇవాళ మైనారిటీ సామాజిక వర్గానికి సంబంధించిన ఐదుగురికి జగన్మోహన్ రెడ్డి గారు వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరఫున సాధారణ ఎన్నికల్లో అసెంబ్లీ టిక్కెట్లు ఇవ్వగా అందులో నలుగురం ఎన్నికల్లో విజయం సాధించడం జరిగింది. మాలో ఒకరు ఇక్బాల్ గారు హిందూపురం నియోజకవర్గంలో పోటీ చేసి ఓటమి పాలైనారు. వారి విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు సత్వరమే స్పందించి ఇక్బాల్ అన్న గారు ఓటమి పాలైనాడు కాబట్టి కచ్చితంగా మొదటి ప్రాధాన్యత క్రమంలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని సంకల్పించడం జరిగింది. మైనారిటీ వర్గం నుంచి వచ్చిన ఐదుమందిని ఇవాళ శాసనసభలో చూడాలనుకుంటున్నానని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఓడిపోయిన ఇక్బాల్ అన్న గారికి మొదటి విడతలోనే ఎమ్మెల్సీ పదవినిచ్చి గౌరవించడం జరిగింది. అంతేకాకుండా నన్ను ఈ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిని చేయడం జరిగింది. ఇది సామాన్యమైన విషయం కాదు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైనారిటీ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తిని గతంలో ఎప్పుడూ, ఎవ్వరూ ఈ స్థాయిని కల్పించలేకపోయారు. నాకు ఈ స్థాయిని మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారు కల్పించడం జరిగింది. (చప్పట్లు) ఈ సందర్భంగా ఇవాళ సభాముఖంగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఏమిటంటే ఎప్పటికీ నేను నా జీవితాంతం ఆయనకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. అదే విధంగా మా మైనారిటీ సామాజిక వర్గానికి చెందిన మహిళలు ముందుకు రారు, బయటకు రారు. అలాంటి మా వర్గానికి చెందిన మహిళలను కూడా రాజకీయంగా చైతన్యపర్చాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి గారు రాయచోటికి చెందిన శ్రీమతి జకియా ఖానమ్ గారికి ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టడం జరిగింది. ఇవాళ మా ముఖ్యమంత్రి గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే మైనారిటీ సామాజిక వర్గ ప్రజలందరి తరఫున కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ నాకీ అవకాశం ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి, మీకందరికీ పేరు పేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER): అబ్దుల్ హాఫీజ్ ఖాన్ గారూ..........

సా.6.30

جناب حفیظ خاں(ABDUL HAFEEZ KHAN): شکریہ اسپیکر صاحب! میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے ایس سی، ایس ٹی، بی سی اور اقلیتی بہبود پر بات کرنے کا موقع دیا۔ میں ہمارے جگن موہن ریڈی صاحب کا شکریہ ادا کرتا ہوں کیونکہ پچھلے پانچ سال میں اقلیتوں کا کوئی پرسانِ حال نہ تھا، کوئی ان کی تکلیف کو سننے والا نہ تھا اور ان کی پریشانی کو کہاں بولے، یہ سمجھ میں نہ آتا تھا۔ جس دن راج شیکھر ریڈی صاحب کا انتقال ہوا، اس دن کے بعد سے آندھراپردیش میں اقلیتوں کو کوئی پوچھنے والا نہ تھا۔ راج شیکھر ریڈی صاحب نے اقلیتوں کو بہت قریب سے دیکھا تھا۔ اسی لئے اس وقت انہوں نے اقلیتوں کو چار فیصد تحفظات دئے تھے، اقلیتی قائدین کو ایم ایل ایز اور وزراء بنایا تھا اور ان کی ترقی کے لئے ہر قسم کا کام کیا تھا۔ جس طریقہ سے راج شیکھر ریڈی صاحب نے کیا تھا، اسی طریقہ سے جگن موہن ریڈی صاحب بھی کریں گے، اس بات کا ہماری قوم کو پورا یقین تھا۔ یہ میرا چیلنج ہے کہ جگن موہن ریڈی صاحب کے علاوہ کوئی اور یہ کام کر بھی نہیں سکتا ہے۔ میں یہ بات بار بار کیوں بولنا چاہ رہا ہوں؟ میں راج شیکھر ریڈی صاحب اور چندرابابو نائیڈو صاحب کے درمیان ایک political philosophy بتانا چاہ رہا ہوں۔ چندرابابو نائڈو صاحب تین مرتبہ سی ایم بنے۔ آپ مجھے ایک چیز بتا دیجئے کہ کیا انہوں نے ایس سیز، ایس ٹیز، بی سیز، مائناریٹیز، کسانوں اور خواتین کی بہبود کے لئے کچھ کیا۔ ہر چیز میں انہوں نے کسانوں، ایس سیز، ایس ٹیز، بی سیز اور اقلیتوں وغیرہ کے خلاف کام کیا۔ اس کے برخلاف راج شیکھر ریڈی صاحب نے صرف پانچ سال حکومت کی۔ جس شخص نے چودہ سال حکومت کی، اس کے پاس بولنے کے لئے کچھ نہیں ہے جبکہ جس شخص نے صرف پانچ سال حکومت کی، اس کا انتقال ہو کر دس سال ہو چکے ہیں، مگر لوگ اس شخص کو بھول نہیں سکے ہیں۔ صرف پانچ سال کے عرصہ میں انہوں نے ہر کسی کے دل کو جیتا۔ آج چونکہ وقت کی کمی ہے، میں زیادہ بولنا نہیں چاہتا۔ ہماری حکومت کے پچیس flagship schemes ہیں۔ ایس سیز، ایس ٹیز، بی سیز، او سیز اور اقلیتیں جو غریب ہیں، اگر آپ جملہ رقم کو دیکھیں تو 77,000 کروڑ روپئے ان کو مالی مدد ملی ہے۔ اگر آپ خاص طور پر اقلیتی بہبود کے سلسلہ میں دیکھیں تو 3,700 کروڑ روپئے 17 مہینہ کے عرصہ میں دئے گئے۔ اس کے برخلاف چندرابابو نائڈو صاحب نے کیا دیا؟ آج میں اس اسمبلی کے ذریعہ یہ بات اس لئے کہنا چاہ رہا ہوں کہ ان کی ابھی بھی ایک پیڈ بیک چل رہی ہے۔ وہ اس کے ذریعہ شوشیل میڈیا میں غلط افواہیں پھیلاتے رہتے ہیں اور پوچھتے ہیں کہ آپ لوگوں نے جگن موہن ریڈی صاحب کو ووٹ دیا، انہوں نے آپ کے لئے کیا کیا؟ میں آج اسمبلی میں کھڑے ہو کر کہہ رہا ہوں کہ ہم نے اقلیتوں کے لئے 17 مہینے میں 3,700 کروڑ روپئے دئے۔ اس کے برخلاف چندرابابو نائڈو صاحب نے کیا کیا؟ ان کو پانچ سال اقتدار دیا گیا تو انہوں نے صرف 2,661 کروڑ روپئے دئے۔ انہوں نے اقلیتی قائدین میں سے نہ کسی ایم ایل اے کو منتخب کروایا، نہ کسی

ہ ایل سی کو اور نہ ہی کسی کو وزارت دی۔ مجبوری میں آ کر نندیال کے انتخابات میں ایم ایل سی بھی دیا اور بچے ہوئے چھ مہینوں
ں وزارت بھی دی۔ اس کے باوجود وہ ہماری حکومت کے خلاف بولتے رہتے ہیں۔ مجھے اس پر بہت تعجب ہوتا ہے۔ ہم
چلے دو دن سے دیکھ رہے ہیں کہ یہ لوگ کس طرح سے ڈراما کر رہے ہیں۔ جب ہم ڈراما کا لفظ استعمال کرتے ہیں تو انہیں برا
تا ہے۔ یہ لوگ جھوٹ بولتے ہیں، اور جب ہم کہتے ہیں کہ یہ لوگ جھوٹ بولتے ہیں تو ان کو برا لگتا ہے۔ ہم جھوٹ کو جھوٹ
بولیں تو کیا اس کو سچ بولیں؟ آپ بتائیے کہ ان کی حکومت میں وی آر او کو مارا گیا، ایم آر او کو مارا گیا اور آئی پی ایس عہدیدار
ان کے منتخب نمائندوں نے جا کر ڈرایا، جبکہ سی ایم صاحب نے پنچایت کیا۔ ہماری حکومت میں کوئی بھی اگر غلطی
رے، کسی بھی شخص سے غلطی ہو، وہ کوئی بھی ہونے دو، اس کے خلاف کارروائی کرنے کے بارے میں بولنے والے سی ایم
ن جگن موہن ریڈی صاحب ہیں۔ آج چندرابابو نائیڈو صاحب ہماری طرف انگلی اٹھا کر کہتے ہیں۔ آج یہ کیا ہو رہا ہے
ل میں نے ان سے کہا تھا کہ وہ باؤز کی کارروائی کو چلنے دیں۔ جب ان ہی کا ایک لیڈر بات کر رہا تھا تو وہ کیوں باؤز کی
رروائی کو روکنا چاہ رہے تھے؟ میں نے صرف اتنی بات کی تو آپ نے دیکھا کہ ان لوگوں نے میرے ساتھ کیسا سلوک
یا۔ آپ کو چالیس سال کا تجربہ ہے اور آپ چودہ سال تک سی ایم کے عہدہ پر فائز رہے۔ یہ سب کس لئے ہے؟ آپ کے
ں کوئی ethics نہیں ہیں، کوئی moral values نہیں ہیں اور کوئی family values نہیں ہیں۔ آپ نے این
آر صاحب کے ساتھ اسی طریقہ کا برتاؤ کیا۔ آپ کے پاس political values نہیں ہیں، آپ political
riva کو اچھا نہیں دیکھنا چاہتے، آپ اختلاف رائے کو برداشت نہیں کر سکتے۔ آپ نے اپنے چودہ سالہ دور میں کئی لوگوں
لم و زیادتی کی۔ انہوں نے کہا تھا کہ میں اوقافی جائیدادوں کا تحفظ کروں گا، ٹی ڈی پی میں جو مسلم اقلیتی قائدین ہیں، ان کو
ھے عہدے دوں گا اور اردو اسکولس قائم کروں گا۔ یہ سب باتیں ہمارے نندیال کے اقلیتی نوجوانوں نے ہمیں بتائیں۔ اس
ے بعد ان اقلیتی نوجوانوں کے خلاف کیس بک کئے گئے۔ کیا ہمیں پر ایسا ہوتا ہے؟

ప్రత్యేక దేశం కావాలని కోరుతున్నారు, ప్రజల్ని రెచ్చ గొడుతున్నారు.

صاحب! کیا اس میں کہیں پر یہ لکھا ہوا ہے کہ ایک علحدہ ملک کی ضرورت ہے؟ ان کے منشور میں جو کچھ لکھا ہوا ہے، اس پر عمل کرنے کے لئے کہا گیا تو انہوں نے ہمارے خلاف یہ کہتے ہوئے کیس بک کیا کہ They wanted a separate country, they intended to create panic and terrorise the public. یہ کہتے ہوئے اقلیتی نوجوانوں کے خلاف جھوٹے کیس بک کئے گئے۔ آج ہمارے سی ایم صاحب نے ان جھوٹے کیسوں کو ختم کر دیا۔

اسی طرح گنٹور میں ایک واقعہ پیش آیا۔ اس میں دیگر سیاسی پارٹیوں کے لوگ بھی تھے۔ لیکن جب اس کا جھوٹا ہونا ظاہر ہو گیا تو ہمارے سی ایم صاحب نے اس کی انکوائری کروا کے جی او نمبر 776 جاری کیا اور جھوٹے کیسوں کو ختم کیا۔ اس کے بعد ٹی ڈی پی کے لوگوں نے جا کر اس جی او کو منسوخ کرنے کی کوشش کی۔ یہ کتنی بڑی ناانصافی ہے؟ چونکہ آج وقت کی کمی ہے، اس لئے میں ان کے بارے میں زیادہ بولنا نہیں چاہتا۔ ہمارے عبدالسلام صاحب کے خاندان کا انتقال ہوا جنہوں نے خود کا ایک ویڈیو بنا کر خودکشی کر لی۔ اس طرح سے کسی کے ساتھ بھی نہیں ہونا چاہئے۔ ہمارے جگن موہن ریڈی صاحب ہر کسی کو انسان کی حیثیت سے دیکھنے کے بارے میں بات کرتے ہیں اور ایک غریب کو غریب کی حیثیت سے دیکھنے کی بات کرتے ہیں۔ اس کی کوئی ذات نہیں ہوتی، مذہب نہیں ہوتا اور پارٹی نہیں ہوتی، اس طرح کی بات کرتے ہیں۔ اس واقعہ پر ہمارے سی ایم صاحب نے چوبیس گھنٹے کے اندر کارروائی کی اور اس مقام پر آئی جی صاحب اور ایڈیشنل ایس پی صاحب کو بھیجا۔ آندھرا پردیش کی تاریخ میں کسی پولیس عہدیدار کو آج تک گرفتار نہیں کیا گیا تھا، لیکن یہاں پر خاطی پولیس عہدیدار کو گرفتار کر کے ریمانڈ کو بھیجا گیا۔ اس پر ٹی ڈی پی کے اسٹیٹ سکریٹری نے جا کر اس خاطی پولیس عہدیدار کو ضمانت دلوائی۔ صبح میں ضمانت منظور ہونے کے بعد دوپہر میں چندرا بابو نائیڈو صاحب اور اچن نائیڈو صاحب نے کہا کہ جگن موہن ریڈی صاحب اور وائی ایس آر سی پی والوں نے اس کی ضمانت منظور کروائی۔ تو اس طرح سے ڈراما کیا جا رہا ہے، حالانکہ ڈراما ان ہی کے ایک آدمی راما چندرا راؤ نے کیا۔ اسی شام کو ٹی ڈی پی کے لوگوں نے نندیال میں بینر تھامتے ہوئے دھرنا دیا۔

صاحب! میں ایک بات بولنا چاہتا ہوں اور زیادہ وقت نہیں لینا چاہتا ہوں۔ چندرا بابو نائیڈو صاحب کے پاس جھوٹ و فریب کی ایک فیکٹری ہے۔ میں سی ایم صاحب سے گزارش کرتا ہوں کہ آئندہ اس بات کو یقینی بنایا جائے کہ وہ کسی جھوٹی خبر کو سوشیل میڈیا میں نہ ڈالیں۔ وہ اسی سوشیل میڈیا کی خبر کو ان کے میڈیا چینلس اور اخبارات کے ذریعہ شائع کرتے ہیں۔ پھر اسی خبر کو کورٹ میں لے کر جاتے ہیں اور اسی خبر کو لے کر اپنی پارٹی کے لوگوں سے دھرنا کرواتے ہیں۔ اس طرح کی حرکت وہ روزانہ ہمارے سی ایم صاحب کے ساتھ کرتے ہیں۔ مجھے یہ سب سمجھ میں نہیں آتا تھا۔ مجھے یہ کورونا کے وقت سمجھ میں آیا۔ میں عوام کے درمیان رہ کر کام کر رہا تھا۔ یہ زوم اور ٹویٹر کو استعمال کرتے ہوئے حیدرآباد میں بیٹھے ہوئے تھے۔ ان کی تو عمر زیادہ

(Hon'ble Speaker in the Chair)

ہے، لیکن کیا ان کے بیٹے کی عمر بھی زیادہ ہے؟ کیا ان کا بیٹا ہمارے درمیان نہیں آ سکتا تھا؟ کیا ہم لوگ انسان نہیں ہیں؟ ہمارے ہمارے ایم ایل ایز، ہمارے سرکاری ملازمین، بلدیہ سے لے کر صحت کے تمام ملازمین نے کورونا کے دور میں کام کیا، لیکن یہ کہیں پر بھی نظر نہیں آئے۔ یہ نظر نہیں آتے۔ یہ تو صرف یہی کہتے ہیں کہ ہم لوگوں کی وجہ سے کورونا آیا۔ کیا کورونا ہماری وجہ سے آیا؟ یہ لوگ اتنا ظلم کرتے ہیں۔ وہ یہ کہتے ہیں کہ ایک اقلیتی ایم ایل اے کی وجہ سے کورونا آیا۔ اس وقت قومی میڈیا تبلیغی جماعت والوں کے خلاف ایک مہم چلا رہی تھی۔ اس سے فائدہ اٹھاتے ہوئے انہوں نے کہا کہ کون ہے مسلم ایم ایل اے، اس کو پکڑو! اس کو پکڑ کر اس کے خلاف ایک جھوٹی خبر بنا دو، وائی ایس آر حکومت کا نام خراب کر دو اور جگن موہن ریڈی صاحب کو ایس سیز، ایس ٹیز، بی سیز، اقلیتوں، آئی اے ایس و آئی پی ایس آفیسرس، سرکاری ملازمین اور پولیس ملازمین سے دور کر دو۔ اس چیز کو حاصل کرنے کے لئے روزانہ ایک خبر اپنا دو، آندھرا جیوتی وغیرہ ان کے اخبارات اور ٹی وی چینلس میں آتی ہے۔ اس کے بارے میں بحث و مباحثہ منعقد کیا جانا چاہئے۔ آپ دیکھئے کہ چندرا بابو نائڈو صاحب کا کس طریقہ کا مائنڈ سیٹ ہے اور آج کس طریقہ سے حکومت چلائی جا رہی ہے۔ آج ہمارے جگن صاحب اتنے بہتر انداز میں حکومت چلا رہے ہیں۔ یہ ہماری ویلفیر حکومت ہے تو وہ لوگ اس کو مصیبت میں مبتلا کرنا چاہ رہے ہیں۔ یہ ان کی زندگی میں نہیں ہو سکتا اور نہ ان کے بیٹے سے ہو سکتا ہے۔ یہ سب معلوم ہونے کے بعد بھی وہ لوگ ایسی حرکتیں کر رہے ہیں۔

میں اپنی بات ختم کرتے ہوئے ایک آخری بات کہنا چاہ رہا ہوں کہ ہمارے جگن موہن ریڈی صاحب کی حکومت میں ہر کسی کے ساتھ انصاف ہو رہا ہے۔ کسی کی تکلیف، پریشانی اور مصیبت کو ہمارے سی ایم صاحب نہیں دیکھ سکتے۔ آج کسی کے ساتھ بھی ظلم نہیں ہو رہا ہے۔ اگر کہیں پر کچھ ظلم ہو تو ضرور اس کے خلاف ایکشن لینے والی حکومت ہمارے جگن موہن ریڈی صاحب کی حکومت ہے۔ اس طرح سے وہ لوگ اقلیتوں کے تئیں جھوٹا پیار دکھا رہے ہیں۔ اپنے پانچ سالہ دور میں انہیں اقلیتوں سے کوئی پیار نہیں تھا۔ اپنے چودہ سال میں انہیں کوئی پیار نہیں تھا۔ جب تحفظات کا مطالبہ کیا گیا، اس وقت ان کو اقلیتوں سے کوئی پیار نہ تھا۔ مگر آج کوئی ایک واقعہ پیش آجائے تو تمام اقلیتوں پر حملہ کیا جا رہا ہے۔ وائزاگ میں ایک ایس سی کا کوئی واقعہ پیش آجائے تو تمام ایس سیز پر حملہ کر دے رہے ہیں۔ عوام گڑبڑ نہیں بھی کر رہی ہے تو یہ لوگ میڈیا کو استعمال کرتے ہوئے گڑبڑ کروانے کی کوشش کر رہے ہیں۔ صاحب! میں نے پرسوں بھی کہا تھا کہ آپ ان کو کچھ درس دیجئے۔ ہم لوگ بھی سیکھنا چاہ رہے ہیں۔ ان کے پاس بہت تجربہ ہے، مگر وہ ہمیں غلط چیز سکھانا چاہ رہے ہیں۔ ہم جھوٹ کیسے بولنا، کسی موضوع کو کیسے تبدیل کرنا، لوگوں کو confuse کیسے کرنا، عوام کو کیسے بہکانا، سی ایم صاحب کا اچھا نام نہ ہو، یہ کیسے کرنا، یہ سبق وہ سکھانا چاہ رہے ہیں۔ لیکن ہم اس کے خلاف سیکھنا چاہ رہے ہیں۔ آج اتنے بہترین اسکیمس آرہے ہیں، کیا اس میں اور کچھ

اضافہ ہوسکتا ہے؟ کیا اے پی کے عوام کی مزید بھلائی اور بہبودی ہوسکتی ہے؟ کیا ریاست کی مزید ترقی ہوسکتی ہے؟ روزانہ confusion, deviation اور frustration کی ان کی کلاس ہمارے لئے چل رہی ہے۔ ایس سیز، ایس ٹیز، بی سیز، او سیز اور اقلیتوں میں جو بھی مستحق ہیں، ان کے گھر پر جا کر مختلف اسکیموں کے ذریعہ ان کو فائدہ پہنچایا جا رہا ہے۔ ہندوستان کی کوئی بھی ریاستی حکومت نہیں ہے جو عوام کی بہبود کے لئے 77,000 کروڑ روپے خرچ کر رہی ہے۔ یہاں Direct Benefit Transfer کی سہولت ہے اور درمیان میں کوئی ایم ایل اے بھی نہیں ہے۔ آج بٹن دباتے ہی سی ایم صاحب کی جانب سے استفادہ کنندگان کو پیسے چلے جا رہے ہیں۔ آج تعلیم اور صحت کے سارے نظام کو تبدیل کیا جا رہا ہے۔ تو میں سی ایم صاحب کا بہت بہت شکریہ ادا کرتا ہوں کہ انہوں نے اوقافی جائیدادوں کا سروے بھی شروع کروایا ہے جس کا کام کرنول اور گنٹور میں جاری ہے۔ ہمارے سی ایم صاحب نے آنے والے دنوں میں اوقافی جائیدادوں کے تحفظ کا وعدہ کیا ہے۔ میں آپ کا شکریہ ادا کرتے ہوئے اپنی تقریر کو ختم کرتا ہوں اور اپنی جگہ لیتا ہوں۔ بہت بہت شکریہ۔

సా.6.40

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, చాలా సుదీర్ఘమైన చర్చ జరిగింది. అన్ని విషయాల మీద పార్టీకి సంబంధించిన చాలా మంది వక్తలు చాలా బాగా కూడా మాట్లాడారు. ఈ టాపిక్ ఎటువంటిది అంటే, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు, వాళ్లకు, వాళ్ల అభ్యున్నతికి, వాళ్ల బాగు కొరకు ఏమి చేశాం, ఇంకా ఏమి చేస్తే బాగుంటుందో ప్రతిపక్షం నుంచి ఏవైనా సూచనలు, సలహాలు తీసుకోవాలని ఈరోజు ఈ టాపిక్ అసెంబ్లీ చర్చకు తీసుకొచ్చింది. అయితే అనుకోకుండా మన కళ్లెదుటే చూశాము. ఇంతకుముందు జరిగినట్టుగానే ప్రతి టాపిక్‌లో కూడా సూచనలు, సలహాలు ఎలా ఇవ్వాలనేది పక్కనపెట్టి రాజకీయ లబ్ధి ఎలా పొందాలి అనే తపన, తాపత్రయంతోనే ఉన్నది లేనట్టుగా, లేనిది ఉన్నట్టుగా ఒకసారి చెప్పిన సత్యదూరమైన మాటనే మళ్లీ మళ్లీ చెప్పి, అదే టాపిక్ మీద చర్చ జరిపించే కార్యక్రమం చేయాలంటూ చివరికి అది సత్యదూరమని తెలిసినా కూడా సత్యదూరమైన మాట చెప్పే పరిస్థితిలోకి వాళ్లు వెళ్లిపోయి చివరకు సస్పెన్షన్ వరకూ దారితీయడం మనమంతా చూశాము.

అధ్యక్షా, నాకన్నా ముందు వక్తలు చాలా సుదీర్ఘంగా మాట్లాడారు కాబట్టి ఎక్కువ సమయం తీసుకోకుండా కొన్ని కొన్ని విషయాలు మాత్రమే సుదీర్ఘంగా చెబుతాను. అధ్యక్షా, గతం, దాని తరవాత మనం ఏమి చేశామన్నది క్లుప్తంగా చెబుతాను. చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వాన్ని మనం చూశాము. చంద్రబాబునాయుడిగారి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏ కోశాన ఉంది, ఏ మేరకు ఉందనేది ఒక్కసారి మనం గమనించినట్లయితే రెండు, మూడు ఉదాహరణలు మాత్రమే చెబుతాను.

ఒకటి, వెల్ఫేర్ ఎక్స్‌పెండీచర్. దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను చూపిస్తున్నాను (సభలో ఉన్న స్క్రీన్‌లో ప్లే చేశారు). దీనిని ఒకసారి గమనించమని చెప్పి కోరుతున్నాను. ఇది చంద్రబాబునాయుడిగారి హయాంలో ఐదు సంవత్సరాలకు సంబంధించి బీసీలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, మైనారిటీలకు వారు ఐదు సంవత్సరాలలో ఎంత ఖర్చు పెట్టారనేది ఒకవైపున ఉంది. బీసీలకు రూ.30,976కోట్లు, ఎస్సీలకు రూ.33,629కోట్లు, ఎస్టీలకు రూ.12,488కోట్లు, మైనారిటీలకు రూ.2,713కోట్లు ఐదు సంవత్సరాలకు కలిపి ఖర్చు చేసింది చూస్తే మొత్తం రూ.79,806కోట్లు చంద్రబాబునాయుడుగారు వెల్ఫేర్ ఎక్స్‌పెండీచర్ కింద ఖర్చు చేసినట్లుగా చూపిస్తున్నారు. అంటే సంవత్సరానికి ఆయన ఎంత ఖర్చు చేశారనేది ఒకసారి గమనించినట్లయితే రూ.15,419కోట్లు అని క్లియర్‌గా కనిపిస్తోంది. చంద్రబాబునాయుడుగారు ఐదు సంవత్సరాల్లో బీసీల మీద ఖర్చు పెట్టింది రూ.30,976కోట్లు అయితే దేవుడి దయవల్ల, ప్రజలందరి దీవెనల వల్ల మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత కేవలం 18 నెలల్లోనే రూ.37,931కోట్లు ఖర్చు పెట్టామని గర్వంగా చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, అదేవిధంగా ఎస్సీల మీద, ఎస్టీల మీద, మైనారిటీల మీద కేవలం 18 నెలలలోనే ఎస్సీల మీద మనం రూ.13,251కోట్లు, ఎస్టీల మీద రూ.3,879కోట్లు, మైనారిటీల మీద రూ.3,668కోట్లు కేవలం ఈ 18 నెలల్లో మొత్తం రూ.58,729కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు సంవత్సరానికి ఎంత ఖర్చు పెట్టింది చూస్తే రూ.15,419కోట్లు. మన ప్రభుత్వంలో సంవత్సరానికి ఖర్చుపెట్టింది ఎంత అని చూస్తే రూ.39,153కోట్లు.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అంటే, డబుల్ కూడా కాదు, డబుల్‌కు మించి. రూ.15,000కు డబుల్ అంటే రూ.30,000లు అవుతుంది, మనది రూ.39,133కోట్లుగా కనిపిస్తుంది. ఒక చిన్న ఉదాహరణ. మనకు, వాళ్లకు ఎందుకు ఇంత తేడా కనిపిస్తుందని అంటే చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వంలో ఏరోజు కూడా ప్రజలకు మంచి చేయాలి, చిత్తశుద్ధితో పనిచేయాలని చేయలేదు. చిత్తశుద్ధితో దేవుడు మనకు ఇచ్చిన ఈ అవకాశంతో ప్రజల జీవితాలను మార్చగలిగే పరిస్థితిలో ఉండాలని దేవుడు మనల్ని పెట్టాడు. ఇలా పెట్టినప్పుడు ఆ అవకాశాన్ని ఉపయోగించి చిరస్థాయిగా చరిత్రలో నిలబడిపోవాలి. రేపు పొద్దున్న మనం ఉన్నా లేకపోయినా, మనకు ఏదైనా అయినా కూడా ఎప్పటికైనా ప్రజల జీవితాలలో, ప్రజల గుండెల్లో,

ప్రజల ఇండ్లలో మన ఫొటో ఉండాలన్న తపన, తాపత్రయం లేకపోవడం వలనె చంద్రబాబునాయుడుగారి పరిస్థితి ఇలా ఉంది.

సా.6.50

ఆ తపన, తాపత్రయం మనకు ఉంది కనుకే మా పరిస్థితి ఈవిధంగా ఉంది.

చిత్తశుద్ధి విషయంలో పోలిక ఏవిధంగా ఉందో ఒకసారి గమనిస్తే చంద్రబాబు నాయుడుగారి గత ఐదు సంవత్సరాల కాలంలో పేదవాడికి మంచి చేయాలనే తపన కనిపించదు. ఎన్నికల ముందు వారికి ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు, పేదవాళ్లు గుర్తుకు వస్తారు ఎందుకంటే వారితో ఓట్లు వేయించు కోవాలి. BC Sub-Plan Act ను ఫిబ్రవరి 2019 లో తీసుకొచ్చారు, అంటే ఎన్నికలకు రెండు నెలల ముందు తీసుకొచ్చారు. ఐదు సంవత్సరకాలంలో బీసీలకు యాక్ట్ తీసుకురావాలని గుర్తుకు రాలేదా! బీసీ కార్పోరేషన్లు లేనపుడు 13 బీసీ కార్పోరేషన్లను ఫిబ్రవరి 2019 లో తెచ్చారు, అంటే ఎన్నికలకు రెండు నెలల ముందు. పెన్షన్స్ రూ.1000 నుండి రూ. 2000కు పెంచాడు, అది కూడా ఫిబ్రవరి 2019 ఎన్నికలకు రెండు నెలల ముందు. ఈయన చిత్తశుద్ధి ఏ స్థాయిలో ఉంటుందంటే అక్టోబర్ 2018 దాకా అంటే ఎన్నికలకు ఆరు నెలలకు ముందు వరకు పెన్షన్ల సంఖ్య కేవలం 43 లక్షలు ఉంటే, ఆరునెలల్లో 51 లక్షలకు పెన్షన్లను తీసుకువెళ్లాడు. ఆరు లక్షల మందికి పెన్షన్లు లేవన్న విషయం ఆయనకు తెలుసు అయినా కూడా ఏ రోజూ వారికి పెన్షన్లు ఇవ్వాలని పట్టించుకోలేదు. పెన్షను లేనివారు కళ్ల ముందు తిరుగుతురన్న విషయం తెలుసు. అప్పుడు పెన్షన్లు ఇవ్వాలని గుర్తుకు రాలేదు. అక్టోబర్ 2018 వరకు 44 లక్షల పెన్షను ఉంటే మే నెల ఎన్నికల నాటికి 51 లక్షల పెన్షన్లు పెంచుకుంటూ పోయారు. ఆ ఏడు లక్షల పెన్షన్లు ఎందుకు పెరిగాయి అంటే కేవలం ఎన్నికలు వచ్చాయి కాబట్టే ఆ మేరకైనా పెరిగాయి. అది వేరే విషయం ఈ నాటికి పెన్షన్లు అక్షరాల 61,90,000 ఉన్నాయి.

చంద్రబాబు నాయుడి గారి చిత్తుశుద్ధి ఎలా ఉంది అని చెప్పడానికి ఒక ఉదాహరణ కూడా చెప్పాలి అధ్యక్షా. ఈ మధ్యకాలంలో జరిగిన సంఘటన గుర్తు ఉండే ఉంటుంది. ఈ మధ్య కాలంలోనే బీసీలకు రిజర్వేషన్ ఇచ్చే అంశం మీద గత ఎన్నికల్లో 59.85 శాతం రిజర్వేషన్స్‌తో ఎన్నికలు జరిగాయి. అందులో 34 శాతం బీసీలకు రిజర్వేషన్స్ ఉంటే పరిస్థితి ఉండేది. అప్పుడు ఏం జరిగిందంటే తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉండగా 23-10-2018 లో హైకోర్ట్ ఎన్నికలు నిర్వహించండి, ఇప్పటికే ఆలస్యం అయ్యాయని చెప్పింది. హైకోర్ట్ చెప్పినా కూడా చంద్రబాబు నాయుడు గారు అయినా ఎన్నికలు నిర్విహించలేదు. ఆరోజు చంద్రబాబు నాయుడు గారు ఎన్నీకలు నిర్వహించివుంటే 59.85 శాతం రిజర్వేషన్స్‌తో ఎన్నికలు జరిగివుండేవి, 34 శాతం రిజర్వేషన్స్ బీసీలకు వచ్చివుండేది. ఆనాడు ఎన్నికలు తనకు అనుకూలంగా లేవు కాబట్టి ఎన్నికలు నిర్వహిస్తే తనకు ఇబ్బంది అవుతుందన్న

ఉద్దేశంతోనో, బీసీలు తనకు ఓటు వ్యతిరేకంగా వేస్తారన్న విషయం తెలిసివున్న నేపథ్యంలో ఎన్నికలు జరపలేదు.

మేము అధికారంలోకి వచ్చిన తరవాత అదే 59.85 శాతం రిజర్వేషన్స్‌తోనే ఎన్నికలు జరపాలని నిర్ణయం తీసుకొని జీ.వో.నెం.176 తేది:28-12-2019 లో జారీ చేసి ఎన్నికలు జరపడానికి ముందుకు వెళ్లాం. అధికారంలో మనం ఉన్నాం ఎన్నికలు జరపడానికి జీవో కూడా జారీ చేశాం. అప్పుడు చంద్రబాబు నాయుడు గారు కుట్రపన్ని తన పార్టీకి చెందిన తన వాళ్లతోనే, అతనెవ్వరో స్క్రీన్‌పై తమరి అనుమతితో చూపించాలనుకుంటున్నాను అధ్యక్షా.

(సభలోని స్క్రీన్‌పై ప్రతాప్ రెడ్డి గారికి సంబంధించిన ఫోటోలు ప్రదర్శించారు)

ఈయన పేరు బిర్రు ప్రతాప్ రెడ్డి. ఇతనికి చంద్రబాబు నాయుడు గారితో ఏవిధంగా కనెక్షన్లు ఉన్నాయో మిగతా ఫోటోలు కూడా చూపండి. ఎంత గొప్ప సంబంధాలు ఉన్నాయో చూడండి. ఈయన తెలుగుదేశం పార్టీతో, చంద్రబాబు గారితో ఎంత ఇమిడి పోయి ఉన్నారు.

ఈయనతో కేసు వేయించారు. రిజర్వేషన్లు 50 శాతం ఉండాలి కదా, 59.85శాతం రిజర్వేషనన్లు ఎలా ఇస్తారు అని కేసు వేయించారు. వారికి ఉన్న సామర్థ్యాలు మాకు లేదు. 50శాతమే రిజర్వేషన్లు పెట్టాలని వెనక్కి రావడంతో 50శాతంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎన్నికలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఉంది. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే ప్రతి విషయంలోనూ రాజకీయం, ఏది చేసినా రాజకీయంగా తనకు ఉపయోగం ఉందా లేదా అని చేస్తుంటాడు. మంచి చేయాలనే చిత్తశుద్ధి, తపన, తాపత్రయం ఆ మనిషికి ఎక్కడా ఉండదు.

గతంలో చంద్రబాబు నాయుడు గారు పెట్టిన బకాయిలు ఒకసారి గమనించినట్లైతే పేదవాడు పేదరికం నుంచి బయట పడాలంటే కొన్ని పథకాలు చాలా ముఖ్యం. అందులో మరీ ముఖ్యమైంది ఫీజు రీయింబర్స్‌మెంట్. పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ కథ దేవుడు ఎరుగు, దాన్ని వదిలివేశారు. ఇచ్చేది అరకొర, అది కూడా తక్కువ మందికి, ఆ ఇచ్చే అరకొరలో ఫీజులు కూడా ఇవ్వకపోతే పిల్లలు చదువుకునే పరిస్థితి ఉండదు, చదువు మానేసే పరిస్థితి ఉంటుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అక్షరాలా RTF (Reimbursement of Tuition Fee) కింద రూ.2,134 కోట్లు బకాయిలు పెట్టారు. ఒకసారి గమనిస్తే 2017-18 నుంచి బకాయిలు పెట్టడం ప్రారంభమయ్యాయి. 2018-19 వరకు క్లైమాక్స్‌కు కూడా చేరింది. MTF (Maintenance fees) లో మెస్‌కు సంబంధించి రూ.790 కోట్లు బకాయిలు ఉన్నాయి.

ఫీజు బకాయిలు రూ.2,200 కోట్లు మరియు రూ.800 కోట్లు మొత్తంగా దాదాపు రూ.3,000 కోట్ల బకాయిలు పెండింగ్ పెట్టిపోతే మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ఆ ఫీజులు కట్టడమే

కాకుండా ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం కింద పెండింగ్ లేకుండా ఏ క్వార్టర్‌కు ఆ క్వార్టర్ ఎప్పటికప్పుడు ఇచ్చి పిల్లల తల్లులకు ఒక హక్కు మాదిరిగా వారి అకౌంట్లల్లో వేసే విధంగా వ్యవస్థలో మార్పు తీసుకొని వచ్చాం.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

తల్లుల చేతుల్లోకి సొమ్మును ఇచ్చాం, ఎందుకంటే తల్లి అకౌంట్లోకి మనం డబ్బు వేస్తే ఆ తల్లి కాలేజీకి వెళ్లి ఫీజు కడుతున్నప్పుడు అపుడు ఆ తల్లి ఆ కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించవచ్చు. మీ కాలేజీలో ఎందుకు ల్యాబ్ లేదు, సౌకర్యాలు లేవని ఆ తల్లి ఆ కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించవచ్చు.

రా.7.00

ఆ తల్లి దగ్గర నుంచి డబ్బులు వస్తున్నాయి కాబట్టి కాలేజీలు బాధ్యతగా వాళ్ల పనులు వాళ్లు నిర్వర్తిస్తారు. వ్యవస్థలో ఒకమార్పు వస్తుంది. క్వాలిటీ ఎడ్యుకేషన్‌కు పునాది పడుతుందనే ఉద్దేశంతో మొత్తం వ్యవస్థను పూర్తిగా మార్చేసి అసలు బకాయిలు అనేవి లేకుండా మొత్తం చెల్లించి, ఆ తరవాత ప్రతి క్వార్టర్ ఫీజు కూడా నేరుగా తల్లి చేతితోనే ఫీజు కట్టించే వ్యవస్థకు నాంది పలికాం.

వడ్డీ లేని రుణాల విషయంలో పొదుపు సంఘాలకు రుణాలను మాఫీ చేస్తాం. ఈ పెద్ద మనిషి రూ.14,200కోట్ల చిల్లర రుణాలు ఎలాగూ మాఫీ చేయలేదు. కనీసం అంతవరకు అక్కచెల్లెమ్మలకు సున్నావడ్డీ కింద రుణం వచ్చేది. సున్నావడ్డీ పథకం ఆగస్టు 2016 నుంచి పూర్తిగా ఆపేయడంతో దాని వల్ల అక్కచెల్లెమ్మల మీద పడిన భారం రూ.3,036కోట్లు రుణాలు మాఫీ చేస్తానని చేయకపోగా దానిని ఆగస్టు 2016 నుంచి పూర్తిగా తీసివేయడం వల్ల, పూర్తిగా కట్టకుండా మానివేయడం వల్ల, పూర్తిగా ఆ పథకాన్ని నిర్వీర్యం చేసినందువల్ల ఏకంగా రూ.3036కోట్లు అక్కచెల్లెమ్మలు పూర్తిగా తమచేతుల్లోంచి కట్టవలసిన పరిస్థితిలోకి వచ్చారు.

అదే కంపారిజన్‌ను ఒకసారి చూస్తే, మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత సున్నా వడ్డీ పథకం ఎంత నిజాయితీగా అమలుచేస్తున్నామంటే, 2019-20కు సున్నా వడ్డీ పథకం క్రింద అక్షరాల రూ.1400కోట్లు ఇచ్చామని గర్వంగా చెబుతున్నాను. ఇదొక్కటే కాకుండా ఒక తపన, తాపత్రయం ఉంటే, ఒక వ్యవస్థలో మార్పు తీసుకురావాలనే ఆరాటం ఉంటే, ఏదైనా చూసే ధోరణి మారుతుంది.

ఒకచిన్న ఉదాహరణ చెబుతున్నాను. సంపూర్ణ పోషణ పథకం గురించి చెప్పాలి. ఇది ఎంతో మంచి కార్యక్రమం. ఇది టోటల్‌గా గర్భవతులు, పాలిచ్చే తల్లులు, ఆరునెలల పిల్లలు, ఆరేళ్ల వయసు దాకా పిల్లలకు వర్తిస్తుంది. దీనిని ఒకసారి గమనించినట్లయితే చంద్రబాబునాయుడుగారి ఐదేళ్ల కాలంలో ఆ తల్లులకు, గర్భవతులకు, పాలిచ్చే తల్లులకు ఏమి పెట్టేవారో, వాళ్లు ఆరోగ్యంగా ఉన్నారా, లేదా ఆ ఆరు నెలల పిల్లలకు ఏమి పెట్టారో, ఆరు సంవత్సరాల పిల్లలు బాగుంటే, పిల్లలను బాగా

చూసుకున్నట్లయితే, అన్ని రకాలుగా వాళ్లకు మంచిగా తిండిపెట్టి అన్ని రకాలుగా చూసుకున్నట్లయితే 85 percent of brain development takes place before the age of 6 years. బ్రెయిన్ డెవలప్‌మెంట్ జరగాలి అంటే ఆ తల్లులకు కానీ, పిల్లలకు కానీ, మంచి ఆహారం ఉండాలి, స్కూల్స్‌లో కూడా మంచి పునాదులు ఉండాలి. ఆ పునాదుల్లో నాలెడ్జ్‌ని స్టోర్ చేసే కెపాసిటీకి వెళ్లిపోతారు. మంచి తిండి తింటే సునాయాసంగా కూడా స్టోర్ చేసుకోగలుగుతారు. 40ఏళ్ల ఇండస్ట్రీ, 14సంవత్సరాల ముఖ్యమంత్రి. కనీసం పిల్లలు ఏమి తింటున్నారు, తల్లులకు ఏమి పెడుతున్నారు, గర్భవతులు ఎలా ఉన్నారు, పాలిచ్చే తల్లులు ఎలా ఉన్నారని కనీసం ఒక్కరోజంటే ఒక్కరోజు అయినా ముఖ్యమంత్రి స్థానంలో ఉండి ఆలోచన కూడా చేయలేదు. చంద్రబాబునాయుడుగారి హయాంలో ఐదు సంవత్సరాలు కలిపి ఆయన ఖర్చు చేసింది ఎంత అని చూస్తే కేవలం రూ.2761 కోట్లు. అంటే ఐదు సంవత్సరాలు కలిపి వాళ్ల కోసం ఖర్చు చేసింది చూస్తే సంవత్సరానికి సుమారుగా రూ.500కోట్లు కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అటువంటిది మన ప్రభుత్వం ఈ పథకానికి సంవత్సరానికి రూ.1900కోట్లు ఖర్చు పెడుతున్నాం. గిరిజన ప్రాంతంలో ఉన్న వారికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ అని, మిగిలిన ప్రాంతాల్లో ఉన్న వారికి వైఎస్సార్ సంపూర్ణ పోషణ అని సంవత్సరానికి రూ.500కోట్లు పెట్టే అమౌంట్‌ను మనం రూ.1900కోట్లు ఖర్చు పెడుతున్నామని గర్వంగా చెబుతున్నాం. ఎందుకంటే ఆ పిల్లలు బాగుండాలి, ఆ పిల్లలకు బ్రెయిన్ డెవలప్‌మెంట్ కరెక్టుగా జరగాలి, ఆ తల్లులు ఆరోగ్యంగా ఉండాలి, తలసేమియా వంటివి రాకుండా ఉండాలని ఆ పిల్లల గురించి అంత లోతుగా ఆలోచన చేస్తున్నాం. గతంలో ఒక్కొక్క లబ్ధిదారునికి నెలకు సుమారుగా రూ.210లు మాత్రమే ఖర్చు పెట్టే పరిస్థితి ఉండేది. ఈరోజు చూస్తే గిరిజన ప్రాంతాల్లో గర్భవతులు, పాలిచ్చే తల్లులకు రూ.1100లు, పిల్లలకు 36నెలల నుంచి 72నెలలు వరకు రూ.553లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం రూ.210లు ఇస్తుంటే మనం లీస్ట్ ఫిగర్ ఎంత అని చూసినా చివరికి చిన్న పిల్లలకు ఇచ్చిన, అన్ని కేటగిరీల్లో తీసుకున్నా రూ.553లు చొప్పున ఇస్తున్నాము. Next category children at the age of 6 months to 36 months Rs.620 చొప్పున ఇస్తున్నాము. ఏ కేటగిరిలో తీసుకున్నా సరే చంద్రబాబునాయుడుగారు ఇచ్చే దానికి, మనకు, నక్కకు నాకలోకానికి ఉన్న తేడా కనిపిస్తుంది. ఇంతకుముందు take home ration for distribution కేవలం చేశామంటే చేశామని 2,69,000 anaemic pregnant women, lactating mother అని గుర్తించి వాళ్లకు మాత్రమే టేక్‌హోం రేషన్ కింద ఇచ్చేవాళ్లు. నేడు మనం take home ration కింద 6,46,000 మంది గర్భవతులకు, పాలిచ్చే తల్లులు irrespective of anaemic status ఇస్తున్నాం. రోజూ పాలు, గుడ్లు ఇచ్చే పరిస్థితి. ఇంతకుముందు కేవలం 3,64,000 మంది పిల్లలకు మాత్రమే malnutrition కింద గుర్తించి వాళ్లకు మాత్రమే ఇస్తోన్న పరిస్థితి నుంచి రోజూ పాలు, గుడ్లు ఈరోజు అక్షరాల 23,70,000మందికి 6నెలల నుంచి 72 నెలల వరకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి ఇస్తున్నాం. ఒక చిన్న విషయం మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఆరు సంవత్సరాల లోపు వయసు గల పిల్ల లకు 85శాతం బ్రెయిన్ డెవలప్ అవుతుంది. అటువంటి చిన్న విషయం. మనందరం చదువుకున్న వారం. మనందరికీ తెలిసిన విషయం. మరి ఎందుకు ఆ చిన్న విషయాన్ని సరిదిద్దుకుంటే ఖచ్చితంగా

మార్పు తీసుకురాగలం. అంత చిన్న విషయాన్ని కూడా మనం ఈరోజు పట్టించుకుని, అటెండ్ అయి దానిని కూడా సరి చేశామని ఈసందర్భంగా చెబుతున్నాను. ఎందుకు ఈ మాటలు చెప్పాల్సి వస్తుందంటే పాలకుడనే వాడు దేవుడు ఇచ్చిన అవకాశం, దేవుడు మనకు ఈ అవకాశం ఎందుకిచ్చాడు, పేదలకు మంచి చేయడానికి ఈ అవకాశమిచ్చాడు. ఇచ్చిన ఈ అవకాశంతో మనం ఏ మేరకు మంచి చేస్తున్నాము అని ప్రతీరోజు నన్ను నేను ప్రశ్నించుకుంటాను? నేను చేసేది సరిపోతుందా ఇంకా చేయాలనా అని, ఇది దేవుడు ఇచ్చిన అవకాశమని చెప్పి, నన్ను ఈ స్థానంలో పెట్టినందుకు ఒకవైపు దేవుడికి కృతజ్ఞతలు చెబుతాను. మరోవైపు నేను చేస్తున్నది సరిపోతుందా ఇంకా ఎక్కువ ఏమైనా చేయాలా, ఎక్కడైనా పొరపాట్లు చేస్తున్నానా అని రోజూ ఆలోచన చేస్తాను. నా భాషలో నేను ప్రేయర్ అని అంటాను. రోజూ దేవుడ్ని ఈవిధంగా కూడా సహాయం అడుగుతాను. ఎందుకు ఈ విషయం చెబుతున్నానంటే ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. నేను ముఖ్యమంత్రి కాకముందు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పరిస్థితి లేదు. పిల్లల డ్రాప్‌వుట్స్ ఎక్కువగా ఉండేవి, ఎందుకంటే బాత్‌రూంలు కూడా సరిగా లేని పరిస్థితి. బాత్‌రూంలో నీళ్లు కూడా ఉండని పరిస్థితి, ఫర్నీచర్ ఉండదు, బ్లాక్ బోర్డులు సరిగా ఉండవు, శిథిలావస్థలో ఉన్న స్కూల్ బిల్డింగులు, కావాలనే ప్రభుత్వ స్కూల్స్‌ని నిర్వీర్యం చేయడం, అక్కడ టైంకి మధ్యాహ్న భోజన బిల్లులు కూడా సరిగా ఇవ్వలేదు.

రా.7.10

ఎనిమిది నెలల నుంచి బిల్స్ పెండింగ్‌లో ఉన్నాయి. బుక్స్ టైమ్‌కి ఇవ్వరు. స్కూల్ తెరిచే టైమ్‌కి ఇవ్వవలసిన పుస్తకాలు స్కూల్ తెరచి ఆరు నెలలు అయిపోయినా సరిగ్గా ఇవ్వరు. ప్రైవేట్ స్కూల్స్ అన్నీ ఇంగ్లీషు మీడియంలో పనిచేస్తున్నాయి అని తెలిసినా మన స్కూల్స్‌ని తెలుగు మీడియంలో నడిపించే కార్యక్రమం చేస్తారు. కారణం మన స్కూల్స్ నిర్వీర్యం అయిపోవాలి. మన స్కూల్స్‌లో పిల్లలు చదవకూడదు. మన పిల్లలు మన స్కూల్స్‌లో చదివితే ప్రభుత్వం మీద భారం పడుతుంది. ఆ భారం తగ్గించుకోవాలి. కాబట్టి మన స్కూల్స్ నిర్వీర్యం అయిపోవాలి. ఇది వారి ఆలోచన. ఈ ఆలోచన మారాలి. దేవుడు ఇచ్చిన ఈ అవకాశంతో మన పిల్లలకు మంచి జరగాలి. మనకు మంచి చేసే అవకాశం దేవుడు ఇచ్చినపుడు ఆ పిల్లలకు ఎలా మంచి చెయ్యాలి అనే ఆలోచన చేశాం. ఎంతగా ఆలోచన చేశామంటే ప్రతి స్కూల్‌లో నాడు-నేడు కార్యక్రమంతో 45,000 స్కూల్స్‌కు దాదాపు రూ.10000కోట్ల పైచిలుకు ఖర్చు పెడుతున్నాం.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ప్రతీ స్కూల్‌లోను బాత్‌రూం, ఆ బాత్‌రూంలో నీళ్లు, తాగేనీరు, కాంపౌండ్ వాల్, ఫర్నీచర్, బ్లాక్‌బోర్డ్, కిచెన్ ఉండాలి. ప్రతీ స్కూల్లోను పెయింటింగ్స్, ఫినిషింగ్స్ అన్నీ ఉండాలని insist చేస్తున్నాం. స్కూల్ పిల్లలకు ఇచ్చే బ్యాగ్ దగ్గర నుంచి పిల్లలు వేసుకునే బట్టల దాకా, నోట్స్‌లు, పిల్లలు వేసుకునే సాక్స్ దగ్గర నుంచి బూట్ల దాకా అన్నీ అందిస్తున్నాం. ప్రతీ చిన్న అంశాన్ని మానిటర్ చేసి ఆ పిల్లలకు తోడుగా ఉండే

కార్యక్రమం చేస్తున్నాం. ఇది ఒక్కటే సరిపోదు అనే ఉద్దేశంతో ఆ పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం. గతంలో మధ్యాహ్న భోజనం పిల్లలు తినే పరిస్థితి లేదు. ఆయాలకు ఎనిమిది నెలల బిల్స్ పెండింగ్‌లో పెడితే వాళ్లు పిల్లలకు ఏమి వండి పెడతారు? ఆ పరిస్థితిని పూర్తిగా మార్చి ఆయాలకు ఇచ్చే హానరోరియం రూ.1000 నుండి రూ.3000 చేశాం. ఆయాలు బాగుంటే, సంతోషంగా ఉంటే పిల్లలకు తిండి బాగా పెడతారు అనే ఉద్దేశంతో వాళ్లకు రూ.3000 హానరోరియం పెంచి వాళ్లను గ్రీన్‌ఛానల్‌లో పెట్టి ఆ పిల్లలు తినే తిండిని కూడా సోమవారం నుండి శనివారం వరకూ ప్రతీరోజూ ఒక మెనూ ఏర్పాటు చేస్తున్నాం ఆ మెనూతో పాటుగా చిక్కీని కూడా కలిపి ఆ పిల్లలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం చేశాం. అంత మైన్యూట్ డిటేయిల్స్ లోకి వెళ్లి చూశాం. అధ్యక్షా, ఒకసారి గమనించినట్లైతే ప్రతీ విషయంలోను ఎన్నెన్నో జాగ్రత్తలు తీసుకుని ప్రతీ విషయంలోను అడుగులు వేశాం. ట్రాన్స్‌పరెంట్ పద్ధతిలో లబ్ధిదారులకు మంచి జరగాలి. ఏ ఒక్క లబ్ధిదారుడు మిస్ కాకూడదు. ఏ ఒక్క లబ్ధిదారుడు మిస్ అయినా ప్రభుత్వం తన పని తాను చేసినట్లు కాదు అనే ఉద్దేశంతో గ్రామ సచివాలయాలు తీసుకువచ్చాము. గ్రామ సచివాలయాలు తీసుకురావడమే కాకుండా గ్రామ వాలంటీర్లను తీసుకువచ్చాము. ప్రతి 50 ఇండ్లకు ఒక వాలంటీరును పెట్టి పూర్తిగా 50 ఇండ్లలో ఏ ఒక్క లబ్ధిదారుడు మిస్ కాకుండా చర్యలు తీసుకున్నాం. చర్యలు తీసుకోవడమే కాకుండా ఎవరికైనా పొరపాటున రాకపోతే గ్రామ సచివాలయంలో డిస్‌ప్లేలో పెట్టిన లిస్ట్ ద్వారా ఎవరైనా మిస్ అయిపోయి ఉంటే వాళ్లకు అప్లికేషన్ పెట్టుకోవడానికి మళ్లీ ఒక నెల సమయం ఇస్తున్నాం. ఆ తరవాత మళ్లీ అప్లికేషన్ పెట్టుకుని వాళ్లకు కూడా వెరిఫికేషన్ కంప్లీట్ చేసి మళ్లీ పథకాలు అందించామంటే ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా చూడాలని ఏ లెవెల్‌లో తాపత్రయపడ్డామో చూడవచ్చు.

(సభలో లబ్ధిదారుల వివరాలను డిస్‌ప్లే చేశారు)

అధ్యక్షా, ఒకసారి గమనించినట్లైతే అమ్మఒడి కార్యక్రమం ద్వారా 42,33,000 తల్లులకు రూ.6,349కోట్లు బటన్ నొక్కిన వెంటనే 42,33,098 అక్క-చెల్లెమ్మలకు నేరుగా బ్యాంకు అకౌంట్‌లోకి డబ్బులు వెళ్లిన పరిస్థితి. వైఎస్ఆర్ కాపు నేస్తం 3,27,862 మంది అక్కలకు రూ.491 కోట్లు బటన్ నొక్కిన వెంటనే నేరుగా వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లోకి వెళ్లాయి. వైఎస్ఆర్ చేయూత ద్వారా 24,55,534 మంది అక్కలకు బటన్ నొక్కిన వెంటనే రూ.4,604 కోట్లు నేరుగా వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లోకి వెళ్లాయి. ఎక్కడా కూడా మధ్యవర్తి, లంచాలు, కరప్షన్ లేదు. ఎక్కడా కూడా ఎవరి దగ్గరకు పోవలసిన పనిలేదు. గ్రామ సచివాలయం మరియు గ్రామ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా గ్రామ వాలంటీర్ దగ్గరకు వచ్చి వాళ్ల పేరు తీసుకుని వాళ్ల స్కీమ్ నేరుగా ఇంటికి వచ్చే కార్యక్రమం జరుగుతోంది. వైఎస్ఆర్ సున్నా వడ్డీ పథకం 90,37,255 మంది అక్క-చెల్లెమ్మలకు రూ.1400కోట్లు నేరుగా వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లోకి వెళ్లాయి. వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా ప్రతీనెలా 61,94,243 మందికి రూ.23,555కోట్లు. గత ప్రభుత్వంలో అయితే నెలకు రూ.500కోట్లు అంటే సంవత్సరానికి అయ్యే బడ్జెట్ రూ.6000కోట్ల కంటె తక్కువ. వైఎస్ఆర్ రైతు భరోసా అక్షరాలా 50,47,383మంది రూ.11,324కోట్లు, మత్స్యకార భరోసా

1,09,231మందికి రూ.211కోట్లు. జగనన్న వసతి దీవెన 15,56,956 మంది అక్షరాలా రూ.1220కోట్లు, జగనన్న విద్యా దీవెన 18,51,043 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.3857కోట్లు. విదేశీ విద్యా దీవెన ద్వారా 1645 మంది లబ్ధిదారులకు రూ.112కోట్లు. వైఎస్ఆర్ వాహన మిత్ర 2,74,015 మంది లబ్ధిదారులకు రూ.513కోట్లు, లా నేస్తం 2,012 మందికి రూ.9కోట్లు ఇవి 2019–20లో లబ్ధిదారుల వివరాలు, వారికి చెల్లించిన మొత్తం. వైఎస్ఆర్ నేతన్న నేస్తం 81,703మంది లబ్ధిదారులకు రూ.383 కోట్లు. ఇవన్నీ బటన్ నొక్కితే చాలు నేరుగా వాళ్ల బ్యాంక్ అకౌంట్‌లోకి వెళ్లిపోతాయి. MSME రీస్టార్ట్ 16,725 మందికి రూ.904కోట్లు. జగనన్న చేదోడు రజకులకు, ట్రేడర్లకు, నాయి బ్రాహ్మణుల సోదరులకు 2,98,428 మందికి అక్షరాలా రూ.298కోట్లు. వైఎస్ఆర్ ఆసరా 87,74,674 మందికి రూ.6,792కోట్లు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ 14,58,000 మంది రైతులకు రూ.1073కోట్లు, అగ్రిగోల్డ్– 3,34,160 మందికి రూ.236కోట్లు, వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా 2,60,683 మందికి రూ.164కోట్లు. ఇంతవరకూ 4,23,91,940మంది లబ్ధిదారులకు రూ.63,541కోట్లు బటన్ నొక్కితే నేరుగా వాళ్ల అకౌంట్లోకి వెళ్లింది.

రా.7.20

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద 7,70,582 మందికి రూ.18,064 కోట్ల లబ్ధి చేకూరింది. జగనన్న గోరుముద్ద గురించి ఇంతకు ముందే చెప్పడం జరిగింది. 32,51,714 మందికి రూ.750కోట్లు. వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద 30,16,000 మందికి రూ.1863కోట్ల లబ్ధి చేకూరింది. జగనన్న విద్యాకానుక కింద 42,34,322 మందికి రూ.647కోట్లు, ఇంటిస్థలాలు అప్పటికే 29,32,588 మందికి రూ.9,072 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఇందులో కొన్ని మార్పులు చేర్పులున్నాయి. అన్నీ కలిపితే 5,65,97,092 మందికి రూ.77,731 కోట్ల లబ్ధి చేకూరింది. నేరుగా ఒక్క బటన్‌ద్వారా లబ్ధిదారుల అకౌంట్లకు జమ అయిన మొత్తం రూ.63,451కోట్లు. మిగిలిన సంక్షేమ పథకాలైన గోరుముద్ద, ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, విద్యాకానుక, ఇంటిస్థలాలు కలుపుకుంటే మొత్తం రూ.14,169కోట్లు. అక్షరాలా రూ.77,731 కోట్లు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే పనిచేస్తున్న ప్రభుత్వానికి ఎపుడూ స్పర్శ ఉండాలి. ప్రభుత్వం ఉన్నది ప్రజల కోసమని తెలిసినపుడు ప్రజలకు ఖర్చు పెట్టేటప్పుడు ఎటువంటి అవినీతి లేకుండా శాచ్యురేషన్ విధానంలో లబ్ధిదారులకు మేలు చేసే కార్యక్రమంలో భాగంగా చేయగలిగితే వ్యవస్థను పూర్తిగా బాగుచేయవచ్చు. ఈ విషయాలపై మాట్లాడాలనుకుంటే ఎంత సేపైనా మాట్లాడవచ్చు.

ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు ఎంత చేశామని చెప్పుకుంటూ పోతే ఎంతసేపు మాట్లాడినా కూడా సరిపోదు. మనం ఏరకమైన చట్టాలు చేశామో అందరికీ తెలుసు. మన కేబినెట్‌లో ఐదుగురు డెప్యూటీ సీఎంలు ఉండగా ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు డెప్యూటీ సీఎంలుగా నలుగురు ఆయా వర్గాలవారే ఉన్నారు. మంత్రిపదవుల్లో కూడా అరవై శాతం పదవులు ఎస్సీలకు,

ఎస్టీలకు, బీసీలకు, మైనారిటీలకు, మహిళలకు కేటాయించాం. అణగారిన బీసీ కులాలను పూర్తిగా గుర్తించడమే కాకుండా ఆయా కులాలకు ఆత్మగౌరవం పెంచుతూ వారిని గుర్తించి వారికి ఒక సందేశం పంపించాం. అందుకోసం 56 బీసీ కార్పోరేషన్లు ఏర్పాటుచేశామని అందరికీ తెలుసు. ఎస్సీలు ఒకటిగా ఉండాలి, వారిలో విభేధాలు రాకూడదని, మాల, మాదిగ అని విడిపోయే పరిస్థితి రాకూడదని అందరూ ఒకటిగా ఉండాలని, వారి మధ్య చిన్న చిన్న విభేధాలు ఉంటే పరిష్కరించుకోవాలని, విడిపోకూడదని, కలిసి ఉంటే వారి జనాభా 18శాతం పైగా ఉంది కానీ వారు విడిపోతే వారు ఏడెనిమిది శాతానికి తగ్గిపోతారని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను. వారిని కలిపి ఉంచడానికి మాల కార్పోరేషన్, మాదిగ కార్పోరేషన్, రెల్లి కార్పోరేషన్ కూడా ఏర్పాటుచేసి వారికి తోడుగా ఉండి భరోసా కల్పించే కార్యక్రమం చేశామని అందరికీ తెలిసిన విషయమే. రాజ్యసభకు నలుగురిని పంపించగలిగాం, వారిలో ఇద్దరు వెనుకబడిన తరగతులకు చెందినవారు. కౌన్సిల్‌కు ఎంపికచేసిన వారిలో ఇద్దరు ఎస్సీలు కాగా, ఇద్దరు బీసీలు, ఒకరు మైనారిటీ వర్గానికి చెందినవారు. కార్పోరేషన్ చైర్మన్లు, ఆలయ(ట్రస్ట్ బోర్డు చైర్మన్, పాలకమండళ్ల సభ్యులను, మార్కెట్ యార్డు చైర్మన్స్, నామినేటెడ్ పదవులల్లో యాభైశాతం పదవులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఇచ్చే విధంగా చట్టం కూడా చేశాం. వాటి గురించి వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

గ్రామ సచివాలయాల ఉద్యోగాలలో కూడా మేం చొరవ తీసుకోవడంవల్ల 82శాతానికి పైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలవారే ఉన్నారు. లక్షా 26వేల గ్రామ సచివాలయ ఉద్యోగాలు, రెండు లక్షల 61వేల గ్రామ/వార్డు వాలంటీర్లు కలిపి సుమారుగా నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించాం. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంత చెప్పుకున్నా తక్కువే. మహిళలకు మన ప్రభుత్వం పెద్దపీట వేసి మహిళా పక్షపాత ప్రభుత్వమని మనం వేసే ప్రతి అడుగులో చూపించడం జరిగింది. మనం అమలుచేసే అన్ని పథకాలలో అక్కచెల్లెమ్మలే లబ్ధిదారులని గర్వంగా చెప్తున్నాను. 42లక్షల మంది తల్లులకు అమ్మఒడి పథకం ద్వారా రూ.6350కోట్లు ఇచ్చాం. 24,55,534 మంది 45 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయసుగల అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత ద్వారా రూ.4604కోట్లు ఇచ్చాం. ఆ డబ్బు వారికి ఇవ్వడమే గాకుండా వారిపై అదేపనిగా ధ్యాసపెట్టి అమూల్, ఐటిసి, రిలయన్స్, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, హిందుస్థాన్ లీవర్, అలా పలు సంస్థలతో ప్రభుత్వం చొరవ చూపించి వారితో ఒప్పందం చేసుకొని వారిద్వారా వీరు వ్యాపారం చేసుకొనే విధంగా అవకాశాలు కల్పించాం. రిటైల్ రంగంలో సుమారు 77వేల షాపులు అక్కచెల్లెమ్మలకు చేయూతద్వారా లబ్ధి జరిగింది. ఐటిసి, రిలయన్స్, ప్రాక్టర్ అండ్ గ్యాంబుల్, హిందుస్థాన్ లీవర్, అలా పలు సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకొని 77వేల షాపులు అక్కచెల్లెమ్మలకు తక్కువ ధరలకు వస్తువులు ఇప్పించి వారు ఆ వస్తువులను అమ్మే షాపులకు యజమానులుగా ఉన్నారు. 4,69,000 మంది అక్కచెల్లెమ్మలకు చేయూతద్వారా పాడి ఆవులు, పాడి గెదేలు అందించడం జరిగింది. 2,79,000 మంది అక్క చెల్లెమ్మలకు మేకలు, గొర్రెలు అందించాం, వాటిలో ఒకటి పొట్టేలు, 14 గొర్రెలు. ఒక్కో యూనిట్‌కు రూ.75వేల చొప్పున అందించి వారి కాళ్ల మీద

వారు నిలబడే విధంగా, భవిష్యత్తులో వారు లక్షాధికారులుగా తీర్చిదిద్దేందుకు రికరింగ్ ఆదాయం వచ్చేలా మార్గదార్శకాలు చేసున్నాం. వైఎస్సార్ ఆసరా ద్వారా 87లక్షల మంది అక్కచెల్లెమ్మలకు తోడుగా నిలబడుతూ వారికి చెప్పిన ప్రకారం రూ.6792కోట్లు విడుదల చేసి దానిని ఆసరాకు లింక్ చేస్తున్నాం. ఇంకొక విషయం కూడా చెప్పాలి. చేయూత విషయంలో 45 నుంచి 60 సంవత్సరాల వయసులో 6,82,467 మంది వితంతువులు పింఛను పొందుతున్నారు. వారికి పింఛను ఇస్తున్నామని చేయూత మొత్తాన్ని ఎగగొట్టాలని కొంతమంది నాకు సలహాలు కూడా ఇచ్చారు. మన ప్రభుత్వం అటువంటివారికి మరింత అండగా నిలబడాలని వారికి కూడా చేయూతనిచ్చి తోడుగా నిలబడతామని చెప్పాం. అంత చిన్న విషయాలలోకి కూడా వెళ్లి వారు వాళ్ల కాళ్ల మీద నిలబడేందుకు ఏమి చేయాలో అవి చేస్తూ మానవతా దృక్పథంతో అడుగులు వేస్తున్నామని అందరికీ తెలియచేస్తున్నాం. ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.3857కోట్లు, విద్యాదీవెన కింద, వసతి దీవెన కింద రూ.1221కోట్లు నేరుగా అక్కచెల్లెమ్మల అకౌంట్లలోకి నేరుగా జమచేసే కార్యక్రమం చేస్తున్నాం. వారే వారి పిల్లల ఫీజులు చెల్లిస్తున్నారు. విద్యాదీవెన కింద వచ్చే మొత్తంతో ఫీజులు కడతారు, వసతిదీవెన కింద వచ్చే మొత్తాన్ని ఆ పిల్లల ఖర్చులకు, తిండికి వినియోగిస్తారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 87లక్షల మంది అక్కచెల్లెమ్మలకు 1400కోట్ల రూపాయలు అందించి వారికి తోడుగా ఉండే కార్యక్రమం చేస్తున్నాం.

రా.7.30

అధ్యక్షా, కాపునేస్తం పథకం ద్వారా 31 లక్షల ఇళ్లు నేరుగా అక్క, చెల్లెమ్మల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమానికి నాంది పలుకుతున్నాము. ఇది అక్క, చెల్లెమ్మల ప్రభుత్వమని మనం వేరే చెప్పనక్కర లేదు. దిశ పోలీసు స్టేషన్ల ఏర్పాటు దగ్గరి నుంచి, దిశ యాక్టు వరకు చూసినా కూడా ఇవే కనిపిస్తాయి. చివరకు అక్క, చెల్లెమ్మలకు నామినేటెడ్ పదవుల్లోనూ, నామినేటెడ్ పనుల్లోనూ 50 శాతం రిజర్వేషన్ దక్కాలని ఏకంగా చట్టం చేసిన ప్రభుత్వం కూడా మనదేనని గర్వంగా చెబుతున్నాను. మద్యం మీద కూడా నాలుగు మాటలు మాట్లాడతాను.

అధ్యక్షా, ఒకసారి గమనించినట్లైతే మద్య నియంత్రణే ఒక పాలసీగా అడుగులు ముందుకు వేస్తున్నామని ఈరోజు గర్వంగా చెబుతున్నాను. అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపుగా 43 వేల బెల్టుషాపులు రద్దు చేశాము. ఈ బెల్టు షాపులన్నీ రద్దు కాకపోతే, గ్రామాలలో ఎక్కడా అక్క, చెల్లెమ్మలు సేఫ్‌గా ఉండే పరిస్థితి ఉండదనే ఉద్దేశంతో 43 వేల బెల్టుషాపులు రద్దు చేశాము. ఈ రద్దు పర్మనెంట్‌గా ఉండాలంటే, ఈ షాపులు ప్రైవేటు వాళ్లు నడిపితే ఆ ప్రైవేటు వాళ్ల చేతుల్లో ఈ షాపులు ఉంటే ఆ బెల్టుషాపులు లేకుండా ఉండే పరిస్థితి ఎప్పటికీ ఉండదు. మనం రెయిడ్ చేస్తే అప్పటికప్పుడు మూసేస్తారు. తరువాత మరలా బెల్టుషాపులు గ్రామాల్లోకి వస్తాయి. అందువలన ప్రైవేటు షాపులు ఉన్నప్పుడు ఆపేక్ష ఉంటుందని చెప్పి మొత్తం షాపులన్నీ గవర్నమెంటు టేకోవర్ చేసేటట్లుగా చేశాము. అంతేకాకుండా అధికారంలోకి వచ్చేనాటికి 4380 షాపులు ఉంటే 33 శాతం షాపులను ఏకంగా 2934

షాపులకు తగ్గించడం జరిగింది. టైమింగ్స్ కూడా గతంలో రాత్రి 11.00 గంటల వరకూ షాపులు తెరుస్తున్న పరిస్థితి నుంచి ఈరోజు రాత్రి 8.00 గంటలు అవుతూనే షాపులు మూసేసే కార్యక్రమం చేశాము.

అధ్యక్షా, ఇదొక్కటే కాదు. ఒకసారి గమనించినట్లైతే రేట్లు కూడా షాపు పెట్టే పద్ధతిలోనే పెట్టాము. దీనివలన ఏమి జరుగుతుందంటే 2018-19లో అంటే మన ప్రభుత్వం రాకముందు అక్టోబర్ నెలలో IMFL లిక్కర్ 32,28,000 కేసులు అమ్మితే 2020-21 అక్టోబర్‌లో 19,57,000 కేసులకి అమ్మకాలు పడిపోయాయి. అదే విధంగా బీర్ 23,86,000 కేసులు 2018-19 అక్టోబర్ మాసములో అమ్మితే, 2020-21 అక్టోబర్ మాసములో 6,55,000 కేసులకు అమ్మకాలు తగ్గిపోయాయి. అదే విధంగా 2018-19 నవంబర్‌లో 29,62,000 కేసులు లిక్కర్ అమ్మితే 2020-21 నవంబర్‌లో 19,43,000 కేసులు అమ్మడం జరిగింది. 2018-19 నవంబర్ మాసంలో బీర్ 17,80,000 కేసులు అమ్మితే ఈ నవంబర్‌లో 5,93,000 కేసులు అమ్మడం జరిగింది. ఎందుకు చెబుతున్నానంటే ఒకవైపు అమ్మకాలు తగ్గినా కూడా రేట్లు షాక్ కొట్టే విధంగా పెట్టాము కాబట్టి లిక్కర్ నుంచి వచ్చే ఆదాయం మాత్రం తగ్గలేదు. ఒకవైపు షాక్ కొట్టే విధంగా రేట్లు పెట్టి వాల్యూమ్స్ తగ్గించి మరొకవైపు ఆదాయం వచ్చినంత వరకే వస్తుందని అనుకుంటే దేవుడే ఆశీర్వదించి ఆదాయం తగ్గకుండా చేసాడు. కానీ మంచి మనస్సుతో నియంత్రించే కార్యక్రమం చేశాము. ఒక పద్ధతి ప్రకారం నియంత్రించే కార్యక్రమం జరుగుతున్నది కాబట్టే ఈరోజు గ్రామాల్లోకి వెళితే అక్క, చెల్లెమ్మలు సంతోషంగా వాళ్ల కుటుంబాలతో గడిపే పరిస్థితి కనబడుతోంది. ఈ విధంగా ప్రతీ కార్యక్రమంలోనూ మంచిగా ఆలోచన చేసి ఆ మంచి చేసే విధంగా అడుగులు వేస్తున్నామన్నది ప్రతీ ఒక్కరూ గమనించాలని కోరుకుంటూ ఈ విషయంలో ఎంత మాట్లాడినా కూడా తక్కువే అని మరొకసారి కూడా చెబుతూ, దేవుడు ఆశీర్వదించి ఇంకా గొప్పగా చేయించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, I would like to make an announcement.

ANNOUNCEMENT

I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Andhra Pradesh Legislative Council. In accordance with Rule - 153(1) of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return here with a copy of the following Bills passed in Andhra Pradesh Legislative Assembly at its sitting held on 2nd December, 2020 and transmitted to the Andhra Pradesh Legislative Council for its consideration and state that at its sitting held on 3rd December, 2020 has negatived and rejected the said Bills.

1. The Andhra Pradesh Value Added Tax (Second Amendment) Bill, 2020 (L.A.Bill No.23 of 2020).

2. The Andhra Pradesh Value Added Tax (Third Amendment) Bill, 2020 (L.A.Bill No.24 of 2020).

3. The Andhra Pradesh Tax on Professions, Trades, Callings and Employment (Amendment) Bill, 2020 (L.A.Bill No.25 of 2020).

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00AM tomorrow.

(The House then adjourned at 7.36PM to meet again at 9.00AM on Friday, the 4th December, 2020)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”